తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-2-2018 శుక్రవారం సంపుటి :24 సంచిక : 9 పేజీలు :16 వెల : 5.00



గురువారం న్యూఢిల్లీలో రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన మంత్రి కెటిఆర్

ఓ డిఐపి కారిడార్

తెలంగాణకివ్వండి

రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరిన మంత్రి కెటిఆర్

నేడు రాష్ట్రపతి కోవింద్‌ను కలవనున్న మంత్రి

హైదరాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో డిఫెన్స్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ (డిఐపి) కారిడార్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఐటి శాఖ మంత్రి కె.తారకరామారావు కోరారు. 2018-19 సంవత్సరానికిగానూ కేంద్ర బడ్జెట్‌లో రెండు డిఫెన్సు ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కారిడార్‌లను ఏర్పాటు చేసిన నేపథ్యంలో హైదరాబాద్‌లో ఒకటి ఏర్పాటు చేయాలని కోరారు. గురువారం ఢిల్లీ పర్యటలో మంత్రి కెటిఆర్ బిజిబిజిగా గడిపారు. పలువురు కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను వారికి దృష్టికి తీసుకుని వచ్చారు. రక్షణ రంగానికి హైదరాబాద్‌కు అనుబంధం ఉందని,అందులో భాగంగానే ≫2



విభజన హామీలు నెరవేర్చండి

లోక్ సభలో ఎంపి కవిత

కేంద్రం తీరుపై ఏపి ఎంపిల నిరసనకు మద్దతు..!

హైదరాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: విభజన సమయంలో తెలంగాణ, ఏపిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని టిఆర్ఎస్ నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత తెలిపారు. కేంద్ర ప్రభుత్వ తీరుపై ఏపి ఎంపీలు చేస్తున్న నిరసనను తమమద్దతిస్తున్నామని తెలంగాణ అధికార పార్టీ స్పష్టం చేశారు. గురువారం లోక్‌సభలో అమె మాట్లాడుతూ విభజన చట్టంలో రెండు రాష్ట్రాలకు ఇచ్చిన హామీలను కేంద్రం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మిత్రపక్ష ఎంపీలు ఈరకంగా నిరసన.. ఆందోళన చేపడుతుంటే దేశానికి ర్యాంగ్ మెసేజ్ వెళుతుందని.. అందువల్ల ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలని కోరారు. వ్యవసాయానికి కేంద్రం ప్రాధాన్యమివ్వాలని, ఎరువులు సబ్సిడీని రైతులకు నేరుగా ≫2

రైతు సమన్వయ సమితి

చైర్మన్ గుత్తా!





ఆయన చేజారకుండా కెసిఆర్ బుజ్జగింపు మంత్రం

కెటిఆర్ చొరవతో ఎప్పుడో సిద్ధమైన సిరిసిల్ల సమితి

మిగతా జిల్లా సమితుల కోసం మంత్రులపై వత్తిడి

నాటి కర్షక పరిషత్ తరహాలో సమితి ఏర్పాటుకు జిఒ

వై.నాగేశ్వరరావు / హైదరాబాద్

నల్లగొండ జిల్లాకు చెందిన ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి చేజారీ పోకుండా టిఆర్ఎస్ అధినేత, ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలుస్తోంది. నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ జోరు పెరుగుతున్న నేపథ్యంలో సుఖేందర్‌రెడ్డి తిరిగి కాంగ్రెస్ గూటిలోకి చేరే అవకాశం ఉందన్న అనుమానాలు రావడంతో ఆయనను క్యాంప్ ఆఫీస్‌కు పిలిపించుకుని బుజ్జగించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయనకు రాష్ట్ర రైతు సమన్వయ సమితి చైర్మన్ పదవిని అప్పగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సిఎం కెసిఆర్ ఇలా ఆయనను పిలిపించుకుని మాట్లాడటం ఇది రెండోసారి విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. కాగా, ఆయనను రాష్ట్ర స్థాయి రైతు సమన్వయ సమితి చైర్మన్ చేసే ముందు రైతు సమన్వయ సమితికి కార్పొరేషన్‌గా చట్టబద్ధత కల్పించనున్నారు.ముందు సమితికి చైర్మన్‌ను నియామకం చేసి తర్వాత సభ్యులను ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం ఎంపీగా ఉన్న గుత్తా సుఖేందర్‌రెడ్డికి రైతు సమన్వయ సమితి చైర్మన్ పోస్ట్ ఇవ్వడం వల్ల లాభదాయ పదవి కట్టబెట్టారనే వివాదం ఏర్పడుతుందా? ఆ పదవిలో ఉంటే కేవలం గౌరవ వేతనం ఇస్తే సరిపోతుందా? అప్పుడు లాభదాయక పదవుల సమస్య తలెత్తకుండా ఉంటుందా? అనే ప్రశ్నలపై కెసిఆర్ సర్కార్ మల్లగుల్లాలు పడుతోంది. కాగా, వారం, పది రోజుల లోపు జిల్లా రైతు సమన్వయ సమితుల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ భావిస్తోంది. ఈ మేరకు ఇప్పటికే జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు అందాయి. ఈ క్రమంలో సిరిసిల్ల జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుల ఎంపిక కూడా పూర్తయినట్లు తెలిసింది. ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఇత్తర్వుల ప్రకారం గ్రామ సమితుల్లో 15, మండల,జిల్లా రైతు సమితుల్లో 24,రాష్ట్ర రైతు సమితుల్లో 42 మంది ఉండాల్సి ఉంది.గ్రామ,మండలాలకు సంబంధించి సభ్యుల ఎంపిక ఇప్పటికే పూర్తయింది. 1.62 లక్షల మంది సభ్యులు నియమితులయ్యారు. గ్రామ రైతు సమన్వయ సమితి సభ్యుల నుంచి మండల రైతు సమన్వయ సమితి సభ్యులను, మండల రైతు సమితుల్లో ఉన్న సభ్యుల నుంచే జిల్లా రైతు సమన్వయ సమితులకు సభ్యులను ఎంపిక చేస్తారు. జిల్లా సమితి నుంచి రాష్ట్ర సమితి సభ్యులను సిఎం కెసిఆర్ ఎంపిక చేస్తారు. రాష్ట్ర స్థాయి సమితిని కార్పొరేషన్‌గా ఏర్పాటు చేశాక దానికి చైర్మన్‌ను నియమిస్తారు. అలాగే ఓ ఐఎఎస్ స్థాయి అధికారిని రాష్ట్ర స్థాయి రైతు సమన్వయ సమితికి ఎండిగా నియమిస్తారు.రాష్ట్ర స్థాయి సమితికి మూలధనంగా రూ.500 కోట్లు సమకూరుస్తామని సిఎం ≫2



ప్రతిపక్షాలన్నీ ఒక్కటవ్వాలి

బిజెపిని ఓడిస్తేనే దేశానికి ఆర్థిక ప్రగతి

కర్ణాటకలో మళ్లీ కాంగ్రెస్‌కే అధికారం: యుపిఎ చైర్ పర్సన్ సోనియా

8లో



బంగ్లా మాజీ ప్రధాని ఖలేదా జియాకు ఐదేళ్ల జైలు

అక్రమాస్తుల కేసులో నిందితురాలిగా కోర్టు తీర్పు

రైతులు కాని వ్యాపారులపై

క్రిమినల్ కేసులు



మార్కెట్ యార్డుల వెలుపల కొనుగోలు కేంద్రాలు వద్దు

మార్కెట్ కమిటీల్లో జరిగే క్రయవిక్రయాలపై గట్టి నిఘా

చెల్లింపుల సమాచారం ఆన్‌లైన్‌లో అప్‌లోడ్

విడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి హారీష్‌రావు

హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: రైతుల ముసుగులో క్రయవిక్రయాలు జరిపే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ మంత్రి టి హారీష్‌రావు అధికారులను ఆదేశించారు. రైతులు కాని వ్యాపారులపై క్రిమినల్ కేసులు కూడా పెట్టాలన్నారు. సచివాలయంలో గురువారం వీడియోకాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటువంటి నకిలీ రైతుల పట్ల జిల్లా యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్లు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. బహిరంగ మార్కెట్‌లో ధరలు తగ్గిన వెంటనే శెనగలు, వేరుశెనగ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. మార్కెట్ యార్డుల వెలుపల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చెయ్యవద్దని చెప్పారు. ప్రస్తుతం కందుల కొనుగోలుకై ఇప్పటికే నడుస్తున్న సొసైటీ కేంద్రాలను సమీపంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులతో అనుసంధానించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వ్యవసాయ విస్తరణ అధికారులచే ధృవీకరణ పత్రం పొందిన రైతుల వద్ద నుండి మాత్రమే కొనుగోళ్లు జరిగేలా చూడాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు రాకముందే వాటి ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కాగా కందుల సేకరణలో ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్‌లలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయని, వాటిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా స్థాయిలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి మార్కెట్ కమిటీల్లో జరిగే క్రయవిక్రయాలపై నిఘా ఉంచాలన్నారు. 25 క్వింటాళ్లకు మించి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన వ్యక్తులపై నిఘా పెట్టాలని, వారు ఎంత విస్తీర్ణంలో పండించారో తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు, చెల్లింపుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేయాలని పేర్కొన్నారు. రైతులకు మద్దతు ధరలు కల్పించే విషయమై వారికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ కార్యదర్శి పార్థసారధి, కమిషనర్ డాక్టర్ జగన్మోహన్, మార్కెటింగ్ డైరక్టర్ లక్ష్మీబాయి, జాయింట్ డైరక్టర్ లక్ష్మణుడు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల వద్ద వ్యాన్ బోల్తా

ముగ్గురు దుర్మరణం, 56 గొర్రెలూ మృత్యువాత 2లో



గురువారం పార్లమెంటు వద్ద నిరసన తెలుపుతున్న ఏపి టిడిపి ఎంపీలు

ఎపికి ఎన్నో ఇచ్చాం..

ఇంకా ఇస్తాం

లోక్‌సభలో పాతపాటే పాడిన కేంద్ర ఆర్థిక మంత్రి జైట్లీ

ఉభయసభల్లో గందరగోళం, పలుమార్లు వాయిదా

పార్లమెంటు వద్ద టిడిపి ఎంపీల నిరసన ప్రదర్శన

అమరావతి, ఫిబ్రవరి 8, ప్రభాతవా్త ప్రధాన ప్రతినిధి: బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి బడ్జెట్‌లో మొండిచేయి చూపడం,విభజన చట్టంలో పేర్కొన్న దిశగా అడుగులు వేయకపోవడం వంటి అంశాలతో బాటు రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు ఏపి,ఎంపీలు గురువారం ఉభయసభల్లో చేపట్టిన నిరసనలతో గందరగోళం ఏర్పడింది.ఎంపీలు నాలుగురోజులుగా చేపట్టిన ఎంపీల ఆందోళన వెనక్కు తగ్గలేదు. తమ వాణిని గట్టిగా వినిపించారు.గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ రాజకీయ పార్టీలు చేపట్టిన బంద్ విజయవంతం కావడంతో ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ లోక్‌సభలో గురువారం సాయంత్రం ప్రసంగిస్తూ పాతపాటే తప్ప,మళ్ళీ మొండిచేయి చూపారు.ఆయన ప్రసంగంలో పోలవరం ప్రాజెక్టు నిర్మానానికి రూ.45వేల కోట్లు ఇచ్చామని, రాజధాని నిర్మాణానికి,కేంద్ర సంస్థలకు నిధులను ఇస్తున్నామని,వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి నిధులు కేటాయించామని,రైల్వేజోన్,పెట్రో కారిడార్ లోటుబడ్జెట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు.రాష్ట్రాభివృద్ధికోసం నిధులు ఇవ్వడానికి కేంద్ర అధికారులు ఆంధ్రప్రదేశ్‌కు వెళుతున్నారని పాతపాటే పాడారు. దీంతో టిడిపిఎంపీలు, వైఎస్సార్సీ ఎంపీలు అగ్రహం వ్యక్తంచేయడం,అప్పటికే రాజ్యసభ, లోక్‌సభలో టిడిపి ఎంపీలు వెల్‌లోనికి వెళ్లి ప్లకార్డులతో పెద్దఎత్తున నిరసనవ్యక్తంచేశారు. రాజ్యసభ అధ్యక్షులు ఎం.వెంకయ్య నాయుడు,లోక్‌సభ స్పీకర్ సుమిత్రా ≫2



గురువారం హైదరాబాద్‌లో లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణతో సమావేశమైన జనసేన అధినేత పవన్ కల్యాణ్

తెలుగు రాష్ట్రాలకు న్యాయం కోసం

త్వరలో జెఎసి ఏర్పాటు

లోక్‌సత్తా అధినేత జెపితో పవన్‌కల్యాణ్ చర్చలు

హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: విభజన సమయంలో కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు న్యాయం చేయాలని లోక్‌సత్తా జాతీయ అధ్యక్షుడు జయప్రకాశ్‌నారాయణ్, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ బేగంపేట్‌లోని లోక్‌సత్తా కార్యాలయంలో జయప్రకాశ్‌నారాయణ్‌తో గురువారం పవన్‌కళ్యాణ్ భేటీ అయ్యారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన ప్రయోజనాలను సాధించుకోవడంలో భాగంగా చేయాల్సిన ప్రయత్నాలపై ఇరువురు మధ్య దాదాపు గంట సేపు చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపై చర్చించారు. అనంతరం జయప్రకాశ్ మీడియాతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు ఏమీ దక్కకపోవడం అన్యాయమన్నారు. వీటిని విస్మరిస్తే ప్రభుత్వాలు, పార్టీల మీద ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతుందని ≫2

వార్తాఫలం

మేషం: మానసిక భయాలకు అవకాశం. వ్యాపారం తగ్గును. ధనవ్యయం చేస్తారు. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

వృషభం: తొందరపాటు చర్యలకు పూనుకుంటారు. ధననష్టాలకు అవకాశం. వృత్తివ్యాపారంలో సామాన్య ధనలాభాలను పొందుతారు.

మిథునం: శక్తిసామర్థ్యాలు గుర్తింపు పొందుతారు. అధికార ప్రాప్తి. శత్రువుల వల్ల కొన్ని నష్టాలకు అవకాశం.

కర్కాటకం: వ్యాపారం, వృత్తిలో ధనలాభాలను పొందుతారు. వ్యతిరేకతలకు కూడా అవకాశం.

సింహం: బంధుమిత్ర కలహం, సౌఖ్యంతో రోజంతా గడుపుతారు. గౌరవాన్ని పొందుతారు. వృత్తిలో ధనలాభాలను పొందుతారు.

కన్య: బంధుమిత్రులతో కలహానికి అవకాశం. కావున జాగ్రత్తగా వుండడం మంచిది. కుటుంబ సదుపాయాలతో ఆనందిస్తారు.

తుల: కొన్ని ఆందోళనలకు అవకాశం. బంధుమిత్రులతో వైరానికి అవకాశం. శుభకార్యప్రాప్తి. సంతాన విషయ చర్చలు.

వృశ్చికం: శారీరక శ్రమలకు అవకాశం. భార్యాపుత్రులతో విరోధాలకు అవకాశం. తలచిన పనులు నెరవేరగలవు.

ధనుస్సు: వృత్తియందు ధనలాభాలను పొందుతారు. యత్నకార్యసిద్ధి. శత్రువుపై విజయాన్ని పొందుతారు. సామాన్య ఫలాలను పొందుతారు.

మకరం: ఆర్థిక బాధలు తీరతాయి. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. అధికార సందర్శనం చేస్తారు.

కుంభం: పుత్రపుత్రికల మనోవేదనలకు అవకాశం, శత్రువుల వల్ల కొన్ని నష్టాలకు అవకాశం.

మీనం: వివాహాది శుభకార్యచర్చలు చేస్తారు. వృత్తివ్యాపారంలో ధనలాభాలను పొందుతారు. విశేష ఆరోగ్యం.

- **పాలకుర్తి సంతోష శర్మ**, విజయపురి కాలనీ, హైదరాబాద్

వారం - వర్జ్యం

9-2-2018 శుక్రవారం
హేవళంబి నామ సంవత్సరం ఉత్తరాయణం
మాఘమాసం కృష్ణపక్షం
నవమి మ. 12.16
అనూరాధ సా. 4.56
రా. ఉ. 10.30-12.00
యమ. మ. 3.00-4.30
వ. రా. 11.13-1.01

నేటి నుండి విజయవాడలో గుణదలమాత మహోత్సవాలు

విజయవాడ, ఫిబ్రవరి8 ప్రభాతవార్త: దక్షిణ భారతదేశంలో రెండవ అతిపెద్ద కేథలిక్ పుణ్యాక్షేత్రంగా వెలుగొందుతున్న విజయవాడ గుణదల మాత పుణ్యక్షేత్రం మహోత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభం కానున్నాయి.

ఈనెల 9,10,11 తేదీలలోమూడురోజులపాటు అత్యంత వైభోపేతంగా జరగనున్న ఈ మహోత్సవాలకు సృష్టికర్త తల్లియైన మరియమాత దీవెనలు కోసం రెండు ఉభయ తెలుగు రాష్ట్రాలనుండి మాత్రమే కాకుండా దేశంలోని పలు రాష్ట్రాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరానున్నారు. లక్షాలా దిగా తరలిరానున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వహకులు పటిష్టమైన చర్యలు చేపట్టారు.

త్వరలో జెఏసి ఏర్పాటు

>> చెప్పారు. కొన్నింటిని చట్టంలో పెట్టకపోయినప్పటికీ సాక్షాత్తూ ప్రధాని, హోంమంత్రి పార్లమెంట్‌లో హామీల రూపంలో ఇచ్చారని, ఇప్పుడు చట్టంలో అవి లేవని దాటవేయడం దారుణమని అభ్యంతరం వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాలకు అర్థిక, అభివృద్ధి విషయాల్లో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే జోన్, ప్రత్యేక హోదా తదితర అంశాలు, తెలంగాణ రాష్ట్రంలో ఎయిమ్స్ తదితర అనుకున్న అంశాలను అమలు చేయలేదని విమర్శించారు. ఆయా వాటిపై రెండు రాష్ట్రాలకూ న్యాయం జరగాల్సి ఉందన్నారు. పార్లమెంట్‌లో లోతైనచర్చ జరిగాక వాటిని అమలు చేయకపోవడం ఎరుదాటాక తెప్ప తగలేసినట్లు ఉందని వ్యాఖ్యానించారు. దేశ ప్రజలకు రాతపూర్వకంగా నిర్దిష్ట హామీలు ఇచ్చారని, ఇప్పుడు వాటిని ఇవ్వలేకపోవడం ధర్మం కాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన సమయంలో ఇరు ప్రాంతాల మధ్య అగాధం ఏర్పడిందని, ఇప్పుడిప్పుడే వారిమధ్య సామరస్యం వెల్లివిరుస్తోందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల పేరుతో కావచ్చు, పౌర సమాజం పేరుతోకావచ్చు, పత్రికల పేరుతో కావచ్చు తమలాంటి అభిప్రాయాలు ఉనవారు అధికారమే పరమావధిగా భావించకుండా ఉండేవ్యక్తులంతా ఒక్కటై సమాజంకోసం ఏమేం చేయగలమనే విషయంపై చర్చించుకున్నామన్నారు. విభజనహామీలపైమాట్లాడుతూ ఒకసారి పార్లమెంట్‌లో చర్చించినతర్వాత చట్టంలో పేర్కొన్న హామీలను నెరవేర్చకపోవడం దారుణమైన విషయమని వ్యాఖ్యానించారు. ప్రజలకు కావాలినవి రావాలంటే అందరూ సమిష్టిగా పోరాడాలన్నారు. ఒకసారి చట్టంలో పెట్టాక ఆశలు, ఆకాంక్షలు అమలు చేయకపోవడం సరైంది కాదని చెప్పారు. ప్రత్యేక హోదా అనేది నష్టపోయిన ప్రాంతానికి ఆదుకోవడం కోసం మాత్రమేనని తెలిపారు. బుందేల్‌ఖండ్‌కు కేంద్రం నుండి 4 వేల కోట్ల రూపాయలు అందాయని, అయితే 10వేల కోట్ల రూపాయలని కేంద్రం చెబుతోందన్నారు. సినిమాల్లో మంచి గుర్తింపు తెచ్చుకుని చిన్న వయస్సులోనే రాజకీయాల్లోకి వచ్చిన పవన్‌కళ్యాణ్ కోరి కష్టాలను కొని తెచ్చుకుంటున్నారన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను కేంద్రం నెరవేర్చలేదని పవన్‌కళ్యాణ్ విమర్శించారు. హామీల అమలు సాధనకు జేఏసీని ఏర్పాటుచేసేదిశగా ప్రయత్నాలు చేసేందుకు జజయప్రకాశ్‌నారాయణ్‌ను కోరినట్లు ఆయన తెలిపారు. ఈ జేఏసీలో రెండు రాష్ట్రాల నాయకులను భాగస్వామ్యం చేస్తామని స్పష్టం చేశారు. ఒక సమూహంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అఖిలపక్ష భేటీ తర్వాత ప్రధానమంత్రినికలిసి అన్ని విషయాలను వివరించనున్నట్లుచెప్పారు. జెపితో విభజన హామీలు, ప్రత్యేక హోదాపై చర్చించినట్లు వెల్లడించారు. రాష్ట్ర విభజన చేస్తే ఎలాంటి సమస్యలు వస్తాయనేదాన్ని ఆయన ముందుగానే ఆలోచించారన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ, ఎపికి ఏమైతే హామీలు ఇచ్చిందో అవన్నీ అలాగే ఉండిపోయాయని, వాటినెవలరూ సరిగ్గా ముందుకు తీసుకెళ్ల లేదని పేర్కొన్నారు.



నల్లగొండ జిల్లా చిట్యాల మండలం దుర్ఘటనలో చెల్లా చెదురుగా పడిఉన్న మృతదేహాలు, గొర్రెలు

వ్యాన్ బోల్తా: ముగ్గురు మృతి

ఒకరి పరిస్థితి విషమం.. 56 గొర్రెలు మృతి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులో జాతీయ రహదారి 65పై తెల్లవారుజామున గోర్రెల లోడుతో వెళ్తున్న ఎపి 29 టి 8388 నెంబర్ గల డిసిఎం వ్యాన్ బోల్తాపడిన ఘటనలో 56 గొర్రెలతో పాటు ముగ్గురు మృతిచెందిన సంఘన చోటు చేసుకుంది. సిఐ పాండురంగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హైద్రాబాద్ వైపు వెళ్తున్న గోర్రెల వ్యాన్ వెలిమినేడు శివారులో అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న కల్వర్టులో పడిపోయింది. దీనిలో నలుగురు వ్యక్తులు, 104 గొర్రెలు ఉండగా, వరంగల్లు జిల్లాకు చెందిన కోల్లురు రాకేష్ (22), దోణికెకుమార స్వామి (40), మేకల మల్లయ్య (36)లు ప్రమాదంలో అక్కడికక్కడే మరణించారు. డ్రైవర్ మేడిపల్లి వెంకటేష్ పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, గొర్రెలు బతికి ఉన్న వాటిని మృతుల కుటుంబానికి అందజేశామని, మృతదేహాలను రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నామని సిఐ తెలిపారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వేంటనే సిఐ పాండు రంగారెడ్డి, ఎస్ఐ సైదాబాబా,పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

విభజన హామీలు నెరవేర్చండి

>> ఎందుకివ్వడం లేదని, ఫర్టిలైజర్ కంపెనీలకు సంబంధించి నాడు కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పులను నేడు బిజెపి ఎందుకు చేస్తుందని కవిత ప్రశ్నించారు. ఈఏడాది కేంద్ర బడ్జెట్‌ను చూసి రైతులు నిరుత్సాహం చెందారని కవిత పేర్కొన్నారు. తొలి బడ్జెట్‌లో రైతుల కోసం కృషి చేస్తామన్నారు కానీ..అలా జరగడం లేదని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. 2022లోపు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్నారు కానీ..బడ్జెట్ కేటాయింపులు ఆదిశగా లేమని ఆమె తెలిపారు. నోట్ల రద్దు, జీఎస్టీకి మద్దతు ఇచ్చామని, కానీ కేంద్రం రైతులకు అండగా నిలువలేకపోయిందన్నారు. ఎరువుల ఉత్పత్తులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సబ్సిడీపై రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఆమె ప్రశ్నించారు. తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం సబ్సిడి ఇస్తామన్నారు. వ్యాపార రంగానికి ఇచ్చిన ప్రాధాన్యత వ్యవసాయ రంగానికి ఎందుకు ఇవ్వడం లేదని ఆమె ప్రశ్నించారు. సాగునీటి రంగానికి కేంద్రం పెద్దగా నిధులు కేటాయించలేదన్నారు. 1968 నుంచి పెస్టిసైడ్స్ బిల్లు పెండింగ్‌లో ఉందని కవిత వెల్లడించారు.

SINGAM KUIL VIOLET THURSDAY
Draw No:139 DrawDate on:08/02/18

SINGAM SERIES	KUIL SERIES
1st Prize Rs.50,000/- 276296	1st Prize Rs.50,000/- 717416
2nd Prize Rs.7,000/- 03905	2nd Prize Rs.7,000/- 16472
3rd Prize Rs.3,500/-	3rd Prize Rs.3,500/-
04927 14596 21441 25901 29925	17395 30977 39392 60236 65626
31783 49505 77958 82322 91804	66135 72166 78170 91410 97908
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
1022 1507 3095 3871 4961 7664 7745	0152 0494 0526 3118 3693 3947 4958
8807 9126 9904	5148 7136 7374
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
1149 2758 3719 3939 4640 4699 7442	0414 3141 4226 4703 5543 5777 7110
7596 7619 9064	8436 9251 9331
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0116 1457 3213 4132 5246 7378 8670	0005 1173 3128 4655 5802 7572 9081
0176 1523 3264 4174 5338 7406 9313	0039 1323 3162 4939 6183 7691 9202
0484 1580 3357 4305 5602 7468 9392	0074 1333 3316 5091 6215 7866 9350
0543 1695 3372 4432 5745 7555 9584	0122 1396 3388 5143 6239 7890 9355
0623 1827 3466 4532 6017 7605 9635	0133 1498 3458 5154 6380 7994 9376
0784 2023 3468 4635 6130 7827 9642	0202 1623 3535 5165 6420 8049 9407
0807 2341 3471 4759 6295 7850 9842	0402 1641 3537 5207 6701 8207 9631
0843 2385 3502 4813 6350 7859 9909	0587 1957 3739 5289 6804 8354 9647
0846 2388 3675 4977 6725 7929 9967	0630 2072 3820 5292 6939 8540 9767
0875 2464 3686 5002 6841 8011 9989	0662 2161 4359 5353 7026 8562 9874
0983 2679 3696 5005 6922 8026	0715 2201 4417 5366 7087 8621
1015 2716 3979 5069 7040 8236	0751 2265 4470 5384 7128 8718
1058 2951 4002 5133 7123 8417	0757 2996 4504 5548 7324 8923
1119 3046 4032 5153 7129 8433	0939 3049 4511 5564 7371 9038
1219 3137 4049 5244 7348 8524	1112 3086 4577 5598 7420 9062

ROSA DEER PLATINUM THURSDAY
Draw No:139 DrawDate on:08/02/18

ROSA SERIES	DEER SERIES
1st Prize Rs.50,000/- 534735	1st Prize Rs.50,000/- 723650
2nd Prize Rs.7,000/- 31242	2nd Prize Rs.7,000/- 07525
3rd Prize Rs.3,500/-	3rd Prize Rs.3,500/-
06137 27090 32252 39578 46005	02247 02784 03864 13884 19043
50467 74605 87081 98964 99154	43321 52489 62050 67910 85415
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0362 4095 5914 7188 7203 7341 7875	0225 3539 4751 4753 7338 7359 8198
8740 9149 9705	8815 9203 9509
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0609 3335 3344 3985 4121 5189 5710	1297 3563 5032 5229 6689 7053 7259
6092 6709 8967	8195 9052 9220
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0015 1477 2771 4154 6450 7635 9028	0119 1426 2999 5013 6287 8309 9575
0055 1666 3119 4287 6645 7865 9046	0186 1444 3237 5093 6321 8313 9601
0306 1696 3175 4442 6675 7984 9303	0238 1545 3285 5199 6419 8604 9605
0392 1766 3317 4563 6799 8034 9455	0254 1663 3577 5299 6668 8683 9700
0539 1775 3443 4624 6800 8412 9587	0364 1901 3640 5424 7273 8717 9724
0624 2056 3453 4700 6842 8445 9707	0394 1998 3825 5654 7304 8753 9759
0626 2079 3494 4712 6909 8462 9734	0475 1999 3888 5719 7349 8784 9797
0706 2089 3499 4724 6954 8476 9805	0491 2246 4185 5810 7369 8836 9800
0841 2121 3647 5077 6981 8534 9888	0493 2263 4578 6011 7471 8986 9802
0852 2222 3691 5273 7340 8559 9959	0557 2407 4627 6095 7575 9088 9977
0894 2351 3705 5679 7364 8608	0688 2449 4657 6129 7591 9242
0987 2360 3735 5977 7385 8658	0917 2474 4667 6152 7693 9334
1076 2383 3806 6003 7428 8884	1086 2577 4760 6158 7765 9448
1093 2590 3995 6134 7440 8912	1107 2802 4845 6176 7888 9499
1255 2619 4102 6231 7545 9005	1181 2832 4863 6280 8196 9565


THANGAM NALLANERAM GAME THURSDAY
Draw No:139 DrawDate on:08/02/18

THANGAM SERIES	NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 787524	1st Prize Rs.50,000/- 879389
2nd Prize Rs.7,000/- 04604	2nd Prize Rs.7,000/- 26131
3rd Prize Rs.3,500/-	3rd Prize Rs.3,500/-
14471 22732 25836 52319 58519	02874 04236 16905 18258 26157
74338 78191 86997 90876 93938	27080 36190 48236 74148 90743
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0704 1778 2300 2480 2858 3467 5118	0041 1254 2696 3205 4243 5793 5970
6890 8348 8816	6323 7985 9737
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0252 1549 3291 6111 6240 6884 7774	1570 1936 2028 2498 3945 7101 7119
7814 7972 8735	7577 9328 9487
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0082 1361 2736 4181 5493 7086 8969	0010 1671 3076 5157 6553 8058 9216
0171 1513 2892 4276 5792 7163 9014	0181 1836 3280 5337 6612 8101 9484
0199 1559 3000 4311 5933 7336 9110	0421 1911 3336 5356 6669 8120 9556
0200 1697 3001 4329 6026 7432 9166	0440 2167 3470 5477 6702 8140 9589
0219 1973 3148 4361 6190 7686 9204	0578 2332 3496 5595 6852 8243 9636
0527 2016 3173 4411 6214 7893 9653	0582 2340 3829 5597 6956 8278 9651
0542 2074 3246 4661 6344 7941 9702	0683 2546 4179 5618 7003 8378 9686
0597 2082 3250 4761 6591 8047 9778	0834 2608 4299 5638 7077 8611 9810
0713 2133 3403 4850 6697 8134 9795	0949 2610 4530 5754 7124 8752 9854
0775 2157 3509 5117 6772 8149 9914	0969 2640 4623 5864 7170 8760 9930
0789 2219 3649 5132 6942 8193	1060 2715 4723 5885 7280 8917
0814 2220 3765 5136 6949 8455	1072 2731 4725 5938 7329 8937
1027 2398 3916 5296 6994 8523	1102 2861 4734 6331 7497 8947
1047 2420 3996 5340 7047 8636	1548 2905 4841 6414 7713 9113
1316 2518 4023 5355 7057 8863	1642 3074 4931 6428 7923 9125

KUMARAN VISHNU FIRE THURSDAY
Draw No:139 DrawDate on:08/02/18

KUMARAN SERIES	VISHNU SERIES
1st Prize Rs.50,000/- 689135	1st Prize Rs.50,000/- 523499
2nd Prize Rs.7,000/- 22212	2nd Prize Rs.7,000/- 70602
3rd Prize Rs.3,500/-	3rd Prize Rs.3,500/-
01114 04740 06869 26301 40219	22185 25415 27281 33354 37113
46799 59450 71285 78961 89860	43120 50522 63998 94981 98709
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
1504 2179 2582 3594 4488 4519 4671	0209 0870 1726 2227 3734 3858 6850
5475 5986 7632	7748 8380 9033
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
1555 4195 4376 4805 5849 6314 7382	0450 2122 2210 3919 3987 4630 5085
8682 9020 9074	6356 7529 9106
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0250 2213 3671 5309 6810 7786 9001	0051 2253 3465 4973 6032 7104 8512
0294 2349 3814 5430 6947 7801 9083	0080 2277 3760 4984 6094 7141 8595
0510 2568 3964 5544 7020 7921 9213	0195 2393 3879 4998 6138 7263 8701
0770 2623 4035 5577 7102 7936 9245	0246 2574 3948 5073 6282 7300 8840
1096 2624 4036 5639 7125 8039 9261	0316 2634 3982 5227 6286 7441 8997
1140 2649 4071 5730 7235 8092 9332	0377 2779 4231 5307 6298 7490 9063
1184 2653 4433 5978 7293 8110 9459	0665 2827 4280 5381 6482 7515 9423
1411 2655 4747 6061 7439 8138 9732	0776 2984 4293 5443 6556 7639 9742
1472 2793 4824 6182 7466 8343 9847	0928 3018 4336 5481 6598 7641 9744
1619 2856 4883 6446 7526 8570 9942	1039 3172 4358 5490 6743 7822 9812
1624 2948 4898 6601 7658 8582	1279 3216 4434 5506 6768 8003
1654 2971 4942 6641 7673 8592	1294 3254 4457 5588 6874 8132
1949 3278 4990 6666 7715 8644	1458 3263 4532 5758 6888 8253
2026 3348 5022 6732 7723 8872	2192 3345 4742 5771 6971 8362
2034 3659 5045 6749 7776 8999	2251 3399 4963 5912 7007 8367

పెనమలూరు ఎమ్మెల్యే గుండుతో నిరసన



గుండుకొట్టించుకుంటున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

విజయవాడ, ఫిబ్రవరి8 ప్రభాతవార్త: కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యా యాన్ని నిరశిస్తూ కేంద్రం తీరుకు నిరసనగా కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బోడే ప్రసాద్ వినూత్న నిరసన చేపట్టారు. ఉయ్యూరు సెంటర్‌లో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పాల్గొని గుండు గీయించుకుని తననిరసన తెలిపారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదు రోజులుగా ఎపికి న్యాయం చేయా లంటూ టిడిపి ఎంపీలు పార్లమెంట్ ఉభయ సభల్లోనూ నిరసన తెలియ జేస్తున్నా కేంద్రం ఏమాత్రం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని హేతుబద్ధంగా విభజన చేసి, ఏపీ ప్రజలకు నిలువ నీడ లేకుండా అప్పటికప్పుడు కట్టుబట్టలతో బయటకు నెట్టేసిందని, ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వం ఏపీకి రావాల్సిన నిధులు విడుదల చేయకుండా, విభజన హామీలు అమలు చేయకుండా రా ష్ట్రానికి అన్యాయం చేస్తోందని ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో విమర్శించారు.




గురువారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన తజకిస్థాన్ రక్షణమంత్రి లెఫ్టినెంట్ జనరల్ షెరాలిమిర్జా

కారిడార్ తెలంగాణకివ్వండి

>> కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన వాటిలో ఒక కేంద్రాన్ని హైదరాబాద్‌లో ఒకటి ఏర్పాటు చేయాలని కోరారు. రక్షణ రంగ సంస్థలు, రక్షణ రంగ పరికరాల తయారీలో హైదరాబాద్ ముందు వరుసలో ఉందని వివరించారు. రక్షణ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో ఇక డిఫెన్స్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఫిక్కి ఆధ్వర్యంలో ఈ నెల 14-19 వరకు హైటెక్స్‌లో జరిగే మైనింగ్ ఇంటర్‌నేషనల్ కాన్ఫరెన్సు ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవానికి రావాలంటూ కేంద్ర మంత్రి నరేంద్రసింగ్ తోమర్, హర్షవర్ధన్‌లను కోరారు. అతి పెదద మైనింగ్ ఇంటర్ నేషన్ కాన్ఫరెన్సు కమ్ ఎగ్జిబిషన్ ప్రారంభానికి రావాలని కోరారు. అనంతరం కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి మంత్రి హార్షవర్ధన్ కలిసి హైదరాబాద్‌లో ఫార్మాసిటీకి సహకరించాలని కోరారు. ప్రపచంలోనే అతి పెద్దదైన ఫార్మాసిటీ అనుమతులు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఫార్మాసిటీ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రత్యేకతలను కేంద్రమంత్రికి వివరించారు. కాలుష్యానికి ఏ మాత్రం తావు లేకుండా నిర్మించనున్న ఈ ఫార్మాసిటీతో తెలంగాణాతో పాటు దేశానికి ప్రయోజనం కలుగుతుందన్నారు. దేశంలో యాంటియబాటిక్స్, ఇతర ఔషదాలు 84శాతం వరకు విదేశాల నుంచి దిగుమతి అవుతున్నాయన్నారు. ఫార్మాసిటీతో ఔషదాల దిగుమతి చాలా వరకు తగ్గుతుందన్నారు. ఈ క్లస్టర్‌తో భారీగా పెట్టుబడులు రావడంతో పాటు యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయని వివరించారు. ఫార్మాసుటికల్ డిపార్ట్‌మెంట్ కూడా ప్రాజెక్టుకు మద్దతు ప్రకటించిందని గుర్తుచేశారు. ఇన్ని ప్రత్యేకతలున్న ఫార్మాసిటీకి వెంటనే పర్యావరణ అనుమతివ్వాలని హార్షవర్ధన్‌ను కోరారు. ఈ సందర్భంగా ఆయన వినతి పత్రాన్ని అందించారు. అదేవిధంగా కేంద్ర పెట్రోలియం, మైనింగ్ శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌తో సమావేశం అయ్యారు. కాగా శుక్రవారం ఉదయం 10.30గంటలకు రాష్ట్రపతి రామ్‌నాథ్ గోవింద్‌ను కలువనున్నారు.



కాంగ్రెస్ ఎంపీలు టిఎస్ఆర్, కెవిపి గురువారం పార్లమెంటు వద్ద నిరసన ప్రదర్శన జరిపిన దృశ్యం. చిత్రంలో కొణతాల తదితరులు

సమన్వయ సమితి చైర్మన్ గుత్తా!

>> గతంలో చెప్పినందున రైతు సమన్వయ సమితి కార్పొరేషన్‌కు విస్తృతమైన అధికారాలనే ఇవ్వనున్నారు.విత్తనం మొదలు పంటకు మార్కెట్లో గిట్టుబాటు ధర వచ్చే వరకు రైతులకు అండగా ఉండాలన్నదే కార్పొరేషన్ ముఖ్య ఉద్దేశం. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకుంటే అవసరమైతే కార్పొరేషన్‌నే కొనుగోలు చేస్తుంది.

కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రత్యేకంగా చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఉత్తర్వు సరిపోతుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటి రైతు సమన్వయ సమితి తరహాలోనే నాడు ఎన్టీఆర్ హయాంలో రైతుల సంక్షేమ కోసం ప్రస్తుత టిడిపి అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చైర్మన్‌గా కర్షక పరిషత్‌ను ఏర్పాటు చేశారు. అయితే సాంకేతిక లోపం ఉన్న కారణంగా ఆ కర్షక పరిషత్ నియమకాన్ని హైకోర్టు కొట్టేసింది. తర్వాత సాంకేతిక లోపాన్ని సరిదిద్దుతూ మరో ఉత్తర్వు జారీ చేసి చంద్రబాబును మరోసారి కర్షక పరిషత్ చైర్మన్‌ను నియమించారు. ఇప్పుడు ఏర్పడే రైతు సమన్వయ సమితి అనే కార్పొరేషన్ ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీని కోసం అసెంబ్లీలో ఎలాంటి బిల్లును ప్రవేశపెట్టకుండానే, ఒక జిఓ జారీతోనే రాష్ట్ర రైతు సమన్వయ సమితిని ఏర్పాటు చేయనున్నారు.

ఇదిలా ఉండగా, జిల్లా రైతు సమన్వయ సమితుల కోసం మంత్రులు ఎంపిక చేసిన సభ్యుల జాబితాను డిఏఓలు జిల్లా కలెక్టర్లకు సమర్పిస్తారు. అక్కడి నుంచి రా ష్ట్ర వ్యవసాయ శాఖకు సభ్యుల జాబితా చేరుతుంది. గ్రామ,మండల స్థాయిలోనే రైతు సమన్వయ సమితుల్లో చోటు కోసం తీవ్రంగా యత్నించిన టిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ఇప్పుడు జిల్లా సమితిలో చోటు కోసం ఎమ్మెల్యేలు, మంత్రులపై తీవ్ర వత్తిడి తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. ఎంపిక ప్రక్రియలో మంత్రులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి మంత్రులకు స్వయంగా ఫోన్ చేసి జిల్లా సమన్వయ సమితుల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.గత ఏడాది చివరి నెలల్లో ప్రభుత్వంగ్రామ,మండల సమన్వయ సమితులను ఏర్పాటు చేసింది. జిల్లా రైతు సమన్వయ సమితుల ఏర్పాటు బాధ్యత ఆయా జిల్లాల మ ంత్రులకు అప్పగించిన సంగతి తెలిసిందే. అయితే జిల్లా రైతు సమన్వయ సమితులలో చోటు కోసం పెద్ద ఎత్తున పైరవీలు నెలకొనడంతో అప్పట్లో తాత్కాలికంగా వాయిదా వేశారు. అయితే సిరిసిల్ల జిల్లా రైతు సమన్వయ సమితిని ఏర్పాటు చేస్తూ అక్కడి కలెక్టర్ వ్యవసాయశాఖకు నాలుగైదు రోజుల క్రితమే జాబితా పంపారు. ఇంకా 29జిల్లాల సమితులను నియామకం చేయాల్సి ఉంది. సూర్యపేట జిల్లాలో 8,గద్వాల జిల్లాలో 4 మండలాల సమన్వయ సమితుల ఏర్పాటు జరగలేదు. వాటిని కూడా వారం,పది రోజుల్లోనే పూర్తి చేయాలని వ్యవసయా శాఖ భావిస్తుంది. కాగా, రైతు సమన్వయ సమితుల సమక్షంలోనే రైతు పెట్టుబడి పథకాన్ని చేపట్టే అవకాశం ఉన్నందున సమితుల ఏర్పాటు కీలకంగా మారింది. ఏడాది యాసంగి నుంచే రైతులకు పెట్టుబడి పథకాన్ని ప్రభుత్వం అందించనుంది.

ఇంకా ఇస్తాం

>> మహాజన్‌లు ఎంపీలపై ఆగ్రహం వ్యక్తంచేసినా,సభలను వాయిదా వేసినా ఎంపీలు వారి మాటలను ఖాతరు చేయకుండా తమ నిరసనలను కొనసాగించారు.ఆ సమయంలో సభలో ఉన్న కాంగ్రెస్ నేత్రి సోనియాగాంధీ తెదేపా ఎంపీలతో గురువారం రాష్ట్రబంద్‌పై వాకబు చేసినట్లు తెలిసింది.కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ తన ప్రసంగంలో ప్రత్యేకహోదాపై కాకుండా,ప్యాకేజీ మాత్రమేనని వాటన్నింటిని అమలుచేస్తున్నామన్నారు.ఇదిలా ఉండగా రాష్ట్ర బంద్ విజయవంతం కావడానికి తోడు నాలుగురోజులుగా ఆంధ్రా ఎంపిలు చేపట్టిన ఆందోళనతో కేంద్ర దిగివస్తుందని గురువారం లోక్‌సభలో ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ రాష్ట్రానికి నిధులు ప్రకటిస్తారని అందరూ ఊహించారు.అయితే ఆయన ప్రసంగంలో పాతపాటే తప్ప నిధుల కేటాయింపు ఊసేకన్పించక పోవడంతో ఒక ఎంపీల పోరాటం ఉధృతం అయ్యే పరిస్థితులు నెలకొని ఉన్నాయి.దుబాయ్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్కడ నుంచి టిడిపి ఎంపీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ఆందోళన ఉధృతం చేయాలని ఆదేశించినట్లు వినికిడి.

టిడిపి ఎంపీలు మాత్రం ఉభయసభల్లో ప్రభుత్వంపై విరుసుకు పడుతూ ప్రసంగాలు చేయడం,నిరసనలను హోరెత్తించారు.వైసీపీ ఎంపీలు ఉభయసభలతో పాటు పార్లమె ంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం ఎదుట ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు.ఇక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో చాకచక్యంతో పోరాటం ఉధృతం చేయాలని తమ ఎంపీలకు దిశానిర్ధేశం చేస్తూ వచ్చారు.అయితే అరుణ్‌జైట్లీ ప్రసంగంపై బాబు తీవ్రఅసహనంగా ఇక తాడో,పేడో తెల్చుకోవడమేనని ఎంపీలతో అన్నట్లు తెలిసింది.ఇక కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కెవిపి రామచంద్రరావు తనదైన శైలీలో నిరసన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా గడిచిన నాలుగేళ్ళుగా ఏపీకి కేంద్రం తీరని ద్రోహం చేస్తోందిన ఇక ఉపేక్షిస్తే జనం క్షమించరనే ఆవేదనతో ఎంపీలు ఉభయసభల్లో గొడవను శుక్రవారం నుంచితీవ్రస్థాయిలో పోరాటం చేయనున్నారు.ఈ మారు ఏదోవిధంగా ఎంపీలను నిలవరించే ప్రయత్నాన్ని స్పీకర్‌తో బాటు,కేంద్రమంత్రులు చేస్తున్న బీద రాష్ట్రాన్ని ఆదుకోవాలని ఎంపీలు పట్టుబడుతున్నారు.ఏకంగా వెల్‌లోకి దిగి తమ ఆందోళన ఉధృతం చేస్తూ రాష్ట్ర ప్రయోజనాలపై గట్టిగానే పోరాటం చేస్తున్న ఇదే ఈ ప్రభుత్వానికి చివరి బడ్జెట్ సమావేశాలు అయినా ఇక ఆం ధ్రప్రదేశ్‌కు ఈ బడ్జెట్‌లో మొండిచేయి చూపిన నాలుగురోజులుగా ఆంధ్రప్రదేశ్ ఎంపీలు చేపట్టిన నిరసనలతో అరుణ్‌జైట్లీ గురువారం ప్రసంగంలో మళ్ళీ మొండిచెయి చూపారు.దీంతో రాష్ట్రానికి నిధులు కేటాయింపులు ఎండమావేనా అని అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.



ఆకాశం నుండి బాక్టీరియా వర్షం

సగానికిపైగా భూవాతావరణంలోనే నాశనం

మిగిలినవి సముద్రాలలోకి వచ్చి చేరిక

ప్రస్తుతానికి ప్రమాదకరం కావని అంటున్న శాస్త్రవేత్తలు

వార్త, సైన్స్‌డెస్క్: తరచి తరచి చూస్తే ఈ ప్రంచంలో సమాధనం దొరకని ప్రశ్నలు ఎన్నెన్నో. ఇటీవల బ్రిటన్‌కు చెందిన శాస్త్రవేత్తలు ఒక ఆసక్తి కరమైన విషయాన్ని కనుగొన్నారు. అంతరిక్షం నుండి కోట్లాది బ్యాక్టీరియాలు, వైరస్‌లు భూమి మీద ప్రతీ రోజు కుంభవృష్టిలా వచ్చి పడుతున్నాయట. సగటున వీటి సంఖ్య రోజుకు 80కోట్లు ఉంటుందట. వాటిలో దాదాపు సగానికి పైగా అంతరిక్షంలోని భూవాతావరణ అంచుల్లోనే నాశనమవుతున్నాయట. మిగిలిన బ్యాక్టీరియాలు, వైరస్‌లు భూవాతావరణంలో ఉన్న తేమతో కలసి సముద్రాలలోకి చేరుతున్నాయట. అయితే ఇప్పటికిప్పుడు ఇవేవి మనకు హానిచేసేవి కావట. బ్యాక్టీరియాలకు, వైరస్‌లకు చిన్ని తేడా ఉంది. బ్యాక్టీరియాలను ఎదుర్కోటానికి మందుల వాడకం కన్నా సహజసిద్ధమైన రోగ నిరోధకశక్తితో పాటు సాధరణ వైద్యం చేస్తే చాలట. అయితే వైరస్‌లను ఎదుర్కోనటానికి మాత్రం ఏంటీ బయాటిక్‌లు వాడాల్సిందే. ఇతర సౌర వ్యవస్థల లోనో, గ్రహాలలోనో ఉండి ఉంటారు అని భావిస్తున్న ఏలియన్లు, భూమి మీద దాడి చేసేందుకు వీటిని పంపించారా ?.. లేదా వాటంతట అవే అంతరిక్షంలోకి వచ్చి చేరాయా?.. లేదా అక్కడే పుట్టాయా?.. అన్న కోణంలో విస్తృత పరిశోధనలు చేస్తున్నామని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఈ లెక్కన అంతరిక్షం నుండి సముద్రంలోకి వచ్చి చేరిన వైరస్‌లను గుర్తించి వాటిని ఎదుర్కొనటానికి ప్రతేక పరిశోధనలు చేయటం కోసం శాస్త్రవేత్తలు సమాయత్తమవుతున్నారు.

కేంద్రంపై మంత్రి గంటా నిప్పులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించడానికి కేంద్రం తగినచర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ, మానవ వనరులశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తోందని ఆయన చెప్పారు. గురువారం ఇక్కడ విలేకర్లతో మాట్లాడుతూ గంటా తొలిసారిగా కేంద్రంపై తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు.

కేంద్రం బడ్జెట్‌లో రాష్ట్రానికి ఏమీ ఇవ్వలేదనడం కెటిఆర్ అవగాహనా రాహిత్యం

- రాష్ట్రంలో 23 పథకాలకు కేంద్రం నిధులిస్తోంది
- నిధుల ఖర్చులపత్రాన్ని సమర్పించకపోవడంతోనే మిగతా కేంద్ర నిధులు రాకుండాపోయాయి: డా. కె. లక్ష్మణ్

హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: కేంద్రం బడ్జెట్‌లో రాష్ట్రానికి ఏమీ ఇవ్వడం లేదని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అనడం హాస్యాస్పదంగా ఉందని ఇది ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శమని..చదువుకున్నప్పటికీ నిరక్షరాస్యుడిగా మాట్లాడుతున్నారని బిజెపి రాష్ట్ర అద్యక్షులు డా.కె. లక్ష్మణ్ తీవ్రంగా విమర్శించారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేసేలా ఉందన్నారు. బడ్జెట్‌లో ప్రజారోగ్యానికి, వ్యవసాయా రంగానికి కూడా ప్రాధాన్యత నిచ్చారన్నారు. అన్ని పంటలకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని, వ్యయసాయ రుణాలకు 11 లక్షల కోట్లు కేటాయించిందని తెలిపారు. 2020 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న సంకల్పంతో మోడీ ప్రభుత్వం ఉందన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు, మూడు పార్లమెంటు నియోజకవర్గాలకు ఒక వైద్య కళాశాల, కేవలం 330 ప్రీమియంతో 10 కోట్ల పేద కుటుంబాలకు 5లక్షల వరకు ఆరోగ్య బీమా సదుపాయం వల్ల 50 కోట్ల ప్రజలకు ప్రయోజనం కలలనుందని లక్ష్మణ్ స్పష్టం చేశారు. ప్రధాని సౌభగ్య పథకంలో భాగంగా 4 కోట్ల గృహాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు, ఉజ్వల యోజనంలో 8 కోట్ల మంది గ్రామీణ మహిళలకు గ్యాస్ కనెక్షన్లు ఇస్తోందన్నారు. కేంద్రం ఇవన్నీ ఇస్తుంటే టిఆర్ఎస్ అవగాహనరాహిత్యంగా మాటా్లడటం దారుణమన్నారు. 2014 ఎన్నికల్లో ప్రజలు టిఆర్ఎస్ బోటాబోటీ మెజారిటీ ఇస్తే..భారీ మెజారిటీ ఉందన్న భ్రమల్లో ఉన్నారనీ, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకున్నారని, వాపును బలంగా భ్రమిస్తున్నారనీ లక్ష్మణ్ పేర్కొన్నారు. 70 ఏళ్ల చరిత్రలో 19 రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిన పార్టీ బిజెపి మాత్రమేనని, సొంత మెజారిటీతో విజయం సాధించిన చరిత్ర బిజెపి ఉందనా న్నరు. తెలంగాణలో మహిళల వివస్త్రలను చేసి బతుకమ్మ



గురువారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న తెలంగాణ బిజెపి అధ్యక్షుడు లక్ష్మణ్

ఆడించిన నిజాం నవాబును కొనియాడిన టిఆర్ఎస్ నేతలకు జాతీయ స్ఫూర్తి గురించి, సమగ్రతపై మాట్లాడే హక్కు లేదన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బిజెపి సర్వత్రా విస్తరించిందని, ఉమ్మడి ఏపిలో టిఆర్ఎస్ పుట్టకముందే స్వతహాగా తెలంగాణలో బిజెపి పోటీ చేసి గెలిచిందని లక్ష్మణ్ గుర్తు చేశారు. ప్రపంచంలోనే అత్యంత ఆకర్షణ గల నాయకుడు ప్రధాని నరేంద్రమోడీ అని, ప్రజలకు సేవ చేయాలన్న తపన ఉన్న వ్యక్తి మోడీయేనన్నారు. మోడీ ప్రజాసంక్షేమం బడ్జెట్ ప్రవేశ పెడితే టిఆర్ఎస్ నేతలు మాత్రం అక కసుతో అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. కేంద్రంలో ప్రధాని మోడీ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేసుంటే..రాష్ట్రంలో కేసిఆర్ మాత్రం తన కుటుంబం కోసమే పనిచేస్తున్నారనీ, రాష్ట్రంలో నాలుగు స్తంబాలాట కొనసాగుతుందని లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. దత్తాత్రేయ గురించి మాట్లాడుతున్న వారు దళితుడైన డా. రాజయ్యను డిప్యూటీ సీఎం నుంచి ఎందుకు తొలగించారో ఇప్పటి వరకు సమాధానం చెప్పలేకపోయారన్నారు. కేటీఆర్ ముందు తన శాఖ గురించి పట్టించుకోవాలని, తర్వాత ఇతరుల గురించి మాట్లాడాలని లక్ష్మణ్ హితవు పలికారు. హైదరాబాద్‌లో ఎక్కడ గుంత కనపడ్డ లక్ష రూపాయలిస్తామన్నారనీ..అలా లక్ష రూ.లను ఇస్తే రాష్ట్ర బడ్జెట్ కూడా సరిపోదని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 23 పథకాలకు కేంద్రం నిధులిస్తోందని, కానీ రాష్ట్రం నిధుల ఖర్చులపత్రాన్ని సమర్పించకపోవడం వల్ల మిగతా నిధులు రాకుండా పోయాయన్నారు. వరంగల్‌కు 300 కోట్లు ఇస్తామని ప్రకటించిన కేసిఆర్ ఇంతవరకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం టిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్న బడ్జెట్‌లో కనీసం 60% కూడా ఖర్చు చేయలేకపోతున్నారన్నారు. రైల్వే బడ్జెట్‌లో కేంద్రం నిధులిస్తున్నా..ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం లేదని, దానివల్లే రైల్వే పనుల్లో పురోగతి లేదని కేంద్రం 100 కోట్లు కేటాయించేందుకు సిద్దంగా ఉందని లక్ష్మణ్ స ఏష్టం చేశారు. టిఆర్ఎస్ నేతలు తరుచుగా కేంద్రమంత్రులను కలుస్తామని చెబుతున్నారనీ, అది సంతోషదాయకమని, కానీ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ తనను కలిసేందుకు ఎమ్మెల్యేలు, మంత్రులకు ఎందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. కేసిఆర్ తర్వాత టిఆర్ఎస్ ఉనికి ఉండదని, ఆపార్టీ గతి నీటిబుడగేనని జోస్యం చెప్పారు. బిజెపి జాతీయ పార్టీ అని ఇది సిద్దాంతపరమైన పార్టీయన్నారు. నైతిక విలువలు, సిద్ధాంతాల కోసమే పనిచేసే నాయకత ్వం, కార్యకర్తలు బిజెపి సొంతమని స్పష్టం చేశారు. కార్మిక నేత నుంచి సిఎంగా ఎదిగిన టి. అంజయ్యను రాజీవ్‌గాంధీ అవమానించడం వాస్తవం కదా? ప్రశ్నించారు. నీలం సంజీవరెడ్డిని రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించి అవమానించారని, పివి. నరసింహారావును అవమానించిన పార్టీ కాంగ్రెస్ అని లక్ష్మణ్ పేర్కొన్నారు. పివి తెలుగువాడు కావడమే నేరమా? అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ తొలి ఉద్యమంలో 369 మంది..మలి ఉద్యమంలో 1200 మంది మరణించారని, దీనికి కారణం కాంగ్రెస్ కాదా? ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో టిఆర్ఎస్‌కు తామే ప్రత్యామ్నాయమని కా ంగ్రెస్ నేతలు పగటి కలలు కంటున్నారనీ, ముమ్మాటికి టిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపి మాత్రమేనని లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావటం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చింతా సాంబమూర్తి, ప్రేమేందర్‌రెడ్డి, మాజీమంత్రి అమర్‌సింగ్ తిలావత్, మాజీ ఎమ్మెల్యేలు బద్దం బాల్‌రెడ్డి, లింగయ్యదొర, కుంజా సత్యవతి, పార్టీ అధికార ప్రతినిధి ఎస్‌వి. సుభాష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అద్యక్షులు వేముల అశోక్, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బిక్కు నాయక్, మీడియా కమిటీ కన్వీనర్ సుధాకర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రేయసికోసం రన్‌వేపై ఉన్న విమానం ఎక్కబోయి..

షార్జా: అది షార్జా నగరం. అక్కడి విమానాశ్రయంలో ఓ 26 ఏళ్ల యువకుడు వున్నట్లుండి ప్రహరి గోడను దూకాడు. అనంతరం రన్‌వేపై ఇండియాకు వెళ్లేందుకు సిద్ధంగా వున్న ఓ విమానంలో ఎక్కేందుకు ప్రయత్నించాడు. ఇదంతా ఐదారు నిమిషాల వ్యవధిలో జరిగింది. అయితే ఈ యువకుడి తతంగాన్ని సిసి కెమెరాల ద్వారా అక్కడి భద్రతా సిబ్బంది గమనించి వెంటనే రన్‌వేపై వున్న పోలీసులను అప్రమత్తం చేయగా వారు అతన్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా నమ్మలేని ని జాలు చెప్పాడు. నేను భారత్‌కు చెందిన వాడినని, తన ప్రేయసి ఇండియాలో వుందని, తాను ఉద్యోగం కోసం షార్జాకు వస్తే కంపెనీ అధికారులు తన పాస్ పోర్టును లాగేసుకుందని తెలిపాడు. తాను భారత్‌కు వెళ్లాలని ఏడాదిన్నరగా ప్రయత్నిస్తున్నా కంపెనీ అధికారులు ససేమిరా అంటున్నారని, 15 సార్లు కాళ్లావేళ్లా పడ్డ క నికరించంలేదని అతగాడు వాపోయాడు. చివరకు చేసేదిలేక ఇలా సాహసం చేశానని, తన సాహసం ప్రమాదకరమన్న విషయం తెలుసునని, అయితే తాను ఇండి యాకు వెళ్లేందుకు ఇంతకు మించిన మార్గం కనిపించలేదని అతను చెప్పాడు. ఒకవేళ తాను పోలీసులకు పట్టుబడితే తన గోడును వెళ్లబోసుకోవాలని అనుకున్నానని తెలిపాడు. ఇతన్ని షార్జా పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. కోర్టులో తన గోడును చెపు ్కున్న ఆ యువకుడికి అక్కడి న్యాయమూర్తి కనికరం చూపా రు. అనంతరం అతనికి బెయిలు ఇచ్చి అతగాడి పాస్‌పోర్టు లాగేసుకున్న కంపెనీపై చర్యలు తీసుకుని పాస్‌పోర్టును ఇప్పించాలని న్యాయమూర్తి పోలీస లను ఆదేశిం చారు. మొత్తానికి ఇండియా రావాలన్న సదరు యువకుడి పథకం ఫలించింది.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి
తెలంగాణ హోంమంత్రి నాయిని



కరీంనగర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి: భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర హోం, కార్మిక ఉపాధికల్పనశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. గురువారం పద్మనాయక కళ్యాణ మండపంలో కార్మికశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భవన నిర్మాణ కార్మికుల నమోదు, పథకాల అవగాహన సదస్సు కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. కార్మికులందరు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇంతవరకు 10,86,192 మంది కార్మికులు నమోదు చేసుకున్నారని ఇంకా 10 లక్షల మంది నమోదు చేసుకోవలసి ఉందన్నారు. కరీంనగర్ జిల్లాలో లక్ష మంది భవన నిర్మాణ కార్మికులు నమోదు చేసుకున్నారని ఇంకా లక్ష మంది కార్మికులు నమోదు చేసుకోవలసి ఉందన్నారు. కార్మికుల సంక్షేమానికి తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసామని దాని ద్వారా కార్మికులు లబ్ది పొందవచ్చని సూచించారు. ప్రమాదవశాత్తు కార్మికులు మరణిస్తే గత ప్రభుత్వంలో 2 లక్షలు చెల్లిస్తే తెలంగాణ ప్రభుత్వం 6 లక్షలకు పెంచిందని తెలిపారు. అంగవైకల్యం చెందితే 5 లక్షలు చెల్లిస్తున్నామని సహజ మరణనికి 60 వేలు, అంత్యక్రియలకు 30 వేలు, వివాహ కానుక కింద 30 వేలు, ప్రసూతి సహాయ పథకం క్రింద 30 వేలు, తాత్కాలిక వైద్య సహాయం కింద గరిష్టంగా రోజుకు 300 చొప్పున నెలకు గరిష్టంగా 4,500 రూపాయలు చెల్లిస్తున్నామని మంత్రి తెలిపారు. కార్మికుల పిల్లలకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తున్నామని ఇందుకుగాను న్యాక్ సంస్థకు 10 కోట్లు కేటాయించామని తెలిపారు. పాత కార్డులు రెన్యువల్ చేసుకోవడానికి నెల రోజులు గడువు పెంచామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటోలకు పూర్తి టాక్స్ రద్దు చేసిందని తెలిపారు. అనంతరం మంత్రి స్టాళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి చేతులమీదుగా 63 మందికి 2.83 కోట్ల చెక్కులను అందజేసారు. రాష్ట్ర ఆర్థిక పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కార్మిక వర్గ శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని కార్మికులు తమ పేర్లను నమదు చేసుకునే తమ కుటుంబాలకు ప్రభుత్వ సపోర్టు దొరుకుతుందని సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. పేదరికం ఎవరికి శాపం కాకూడదని పేదరికంలో ఉన్నవారు ఆలోచించి విజ్ఞానంతో కసితో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిపుచ్చుకుని గొప్పగా ఎదగాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తుల ఉమ, కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శశాంక్ గోయెల్, జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్, ఐడిసి చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, కార్పొరేటర్లు జీవితమాల, సునిల్‌రావు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ తరలింపును అడ్డుకోండి

రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రభుత్వ పాలనపై విరుచుకుపడ్డ విపక్ష నేతలు
మన హైదరాబాద్‌కోసం పోరాడాలని పిలుపునిచ్చిన జెఎసి చైర్మన్ కోదండరామ్

పంజాగుట్ట, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: నగరం నడిబొడ్డున్న ఉన్న సచివాలయాన్ని ప్రభుత్వం తరలిస్తాననడం సరికాదని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వీ.హనుమంతరావు అన్నారు. రాజకీయ జేఏసీ హైదరాబాద్ శాఖఆధ్వర్యంలో గురువారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీహెచ్‌తోపాటూ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం, వివిధ పార్టీల నేతలు పాల్గొని మాట్లాడారు. ఈ సంధర్భంగా వీహెచ్ మాట్లాడుతూ తెలంగాణ సచివాలయం తరలింపును వ్యతిరేకిస్తూ తాను నగరంలో ఓపెన్ బ్యాలెట్ నిర్వహిస్తే ఓటు వేసిన వారిలో 90శాతం ప్రజలు సచివాలయాన్ని మారొద్దు అని ఓటు ద్వారా తెలియజేశారని అన్నారు. కేటీఆర్ చెప్పినందుకే వాస్తుపేరుతో సచివాలయాన్ని మార్చాలని చూస్తున్నారని ఆరోపించారు. దేవుడుపై భక్తి ఉన్న ముఖ్యమంత్రి ప్రజలను ఇబ్బంది పెట్టకూడదని సూచించారు. మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ పార్టీని లోఫర్ పార్టీ అనడాన్ని ఆయన ఖండించారు. కాంగ్రెస్ పార్టీ లోఫర్ పార్టీ అయితే గతంలో కేసీఆర్ కూడా ఈ పార్టీలోనే పని చేశారని, అలాంటప్పుడు కేసీఆర్, ఆయన కుటుంబం కూడా లోఫర్‌లు అవుతారని ఎద్దేవ చేశారు. నిజమైన తెలంగాణ ఉద్యమం చెన్నారెడ్డి హయాంలో జరిగిందని, తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. కేసీఆర్ మాటలకు సోనియాగాంధీ కూడా మోసపోయారని అన్నారు. కేసీఆర్ ఎప్పటికైన కోదండరాంను మోసం చేస్తారని గతంలోనే చెప్పానని అన్నారు. ఇంటికో ఉద్యోగం, పేదలకు ఇళ్ళు కట్టిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిందని మండిపడ్డారు. దళిత గిరిజన చదువుల పైసలు కూడా తింటునాన్నరని ఆరోపించారు. దళిత సంక్షేమానికి రెడ్డి వ్యక్తిని మంత్రి ఎలా చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకే47 లాంటి వెపన్‌ను సమాచార హక్కు చట్టం అందించిందన్నారు. ఈ చట్టంతోనే టీఎస్ స్టడీ సర్కిల్‌లో మోసం బయటపడిందని చెప్పారు. సమస్యల పరిష్కారంకోసం రైతులు ధర్నాలు చేస్తే సంకెళ్ళు వేసి జైలుకు ఎందుకు పంపించారని ప్రశ్నించారు. కాంగ్రెస్ నుంచి వెళ్ళిన వారికి కనీస ఒక కుర్చీ కూడా ఇచ్చారో లేదో అని ఎద్దేవ చేశారు. ప్రభుత్వంలో కనీసం మాట్లాడే హక్కుకూడా ఇవ్వడం లేదని, ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీకూడా మాట్లాడేందుకు భయపడుతున్నారని అన్నారు. కేటీఆర్ టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డిని శిఖండి అని ఎలా అంటారని మండిపడ్డారు. కేటీఆర్ అసలు శిఖండి అని, ఉత్తమ్, కేటీఆర్‌లకు చీరలు కట్టిస్తే ఎవరు శిఖండో తెలుస్తుందని ఎద్దేవ చేశారు. కేంద్రంపై పోరాడేందుకు ప్రభుత్వానికి దమ్ములేదని దుయ్యబట్టారు. పోరాడకుండా ఎందుకు నోరుమూసుకుని కూర్చున్నారని ప్రశ్నించారు. రోజురోజుకు పెరుగుతున్న ధరలను చూసి, ఏ ధరలు పెరిగినా మా పాస్ మార్కులు పెంచకూడదంటూ విధ్యార్థులు దేవుడికి మొక్కుతున్నారని అన్నారు. కోదండరాం నాయకత్వంలో ఢిల్లీకి వెళ్ళి ప్రధాన మంత్రి, రాజ్‌నాథ్‌లను కలుద్దామని సమావేశానికి హాజరైన వారితో అన్నారు. కేసీఆర్‌కు వాస్తుపిచ్చి పట్టిందని, ముఖ్యమంత్రితో తాడో పేడో తేల్చుకునేందుకు త్వరలో చలో ప్రగతిభవన్ కార్యక్రమం చేపడుదామని సూచించారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ సచివాలయ తరలింపును ప్రతి ఒక్కరు అడ్డుకోవాలని కోరారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పెరుగిపోతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పేదలకు ఇస్తానన్న డబుల్ బెడ్ రూంల విషయం ఇంకా పెండింగ్‌లోనే ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఆసుపత్రుల నిర్మాణం చేపట్టాలని సూచించారు. కొత్త సచివాలయ నిరామ్ణం అవసరం లేదని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గతంలోనే సూచించామన్నారు. ప్రస్తుతం ఉన్న సచివాలయం అందరికి అందుబాటులో ఉందని బైసన్‌పోలో గ్రౌండ్‌లో కొత్త సచివాలయం కడితే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతారని అన్నారు. సచివాలయాన్ని తరలిస్తే ప్రస్తుత స్థలంలో నిర్మాణాలు ఎందుకు చేపడుతారని ప్రజలు అడుతున్న ప్రశ్నలకు కేసీఆర్ జవాబు చెప్పాలన్నారు. సచివాలయం తరలింపు వెనుక పెద్ద కుట్రే ఉందని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న సచివాలయాన్ని తరలిస్తే ఆ స్థలాన్ని బహుల జాతి కంపెనీలకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం యోచిస్తుందని ఆరోపించారు. హుస్సేన్ సాగర్ పరిసరాలను కాపాడుకోకపోతే భవిష్యత్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు. అవసరమైతే సచివాలయ స్థలాన్ని పేదలకు దక్కేలా ఉండాలని సూచించారు. బహుళ జాతి కంపెనీలు సచివాలయ స్థలంలో నిర్మాణాలకోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని చెప్పారు. భవిష్యత్‌లో హుస్సేన్ సాగర్‌ను కూడా మాయంచేసే పరిస్థితులు కనిపిస్తున్నాయని సందేహం వ్యక్తం చేశారు. ఇది మా హైదరాబాద్, మన హైదరాబాద్ అంటూ అందరూ పోరాటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ చర్చను మరింత ఉద్ధృతంగా ముందుకు తీసుకెళ్ళాలని కోరా రు. అవసరమైతే ఢిల్లీకి వెళ్ళి కేంద్రంలో పెద్దలను కలిసి సచివాలయ తరలింపును అడ్డుకుందామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వివిదప్రజాసంఘాల నాయకులు, పలు రాజకీయ పార్టీల నేతలు పాల్గొనగా న్యూ డెమోక్రసీ నేత అనురాధ, అన్వేష్, హైదరాబాద్ జేఏసీ ప్రతినిధులు వెంకట్‌రెడ్డి ప్రభుత్వతీరుపై విరుచుకపడ్డారు.

కెసిఆర్‌కు వాస్తుపిచ్చి పట్టిందన్న విహెచ్



గురువారం హైదరాబాద్‌లో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న కోదండరామ్

కాంగ్రెస్ అధికారంలోకి రాకపోతే ఉత్తమ్‌తోపాటు రాజకీయ సన్యాసం చేస్తా

- కెసిఆర్! కొడుకును అదుపులో పెట్టుకో
- సిఎం చేతకానితనంవల్లే రాష్ట్రానికి రాని నిధులు: కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శాసనసభాపక్ష ఉపనేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం అసెంబ్లీ ప్రెస్‌హాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని కెసిఆర్ లోఫర్ పార్టీగా పేర్కొనడం సిగ్గుచేటని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని పప్పు అనడం కెటిఆర్ అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. కెటిఆర్ అని గూగుల్‌లో కొడితే దోపిడి దొంగ అని వస్తుందని ఎద్దేవా చేశారు. రాహుల్‌ది మీలా దోపిడీ దారులు కాదన్నారు. మిషన్ భగీరథలో సంగం కాంట్రాక్టులు కెటిఆర్‌కు చెందినవేనని, దోచుకున్న డబ్బును దాచుకునేందుకే తరచూ విదేశాలకు వెళ్తున్నారని ఆరోపించారు. సిఎం కెసిఆర్ చేతగాని తనం వల్లే బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్నారు.టిఆర్ఎస్ తలుపులు తట్టి తట్టీ కుదరక కోమటిరెడ్డి వెనక్కి పోయారు అన్న కెటిఆర్ వ్యాఖ్యలపై వెంకట్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. కెటిఆర్ తన ఆఫీసుకు వచ్చింది నిజమని, తనకు మంత్రి పదవి ఇస్తానని ఆఫర్ చేయడం వాస్తవమని కావాలంటే అందుకు సంబంధించిన సిసి ఫుటేజీ బయట పెడతానని కోమటిరెడ్డి వెల్లడించారు. తాను టిఆర్ఎస్‌కు రానని చెప్పానని, కెటిఆర్ పనికిరాని మాటలు మానుకోవాలని హితవు పలికారు. కొడుకును కెసిఆర్ జాగ్రత్తలో పెట్టాకోవాలని సూచించారు. కెసిఆర్ చేతకాని తనంతోనే నిధులు రావడం లేదని, మోడీని ప్రశ్నిస్తే కెసిఆర్ ఫ్యామిలీ మొత్తం జైల్లోకి వెళ్లడం ఖాయమన్నారు. దమ్ముంటే టిపిసిసి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చాలెంజ్‌ను స్వీకరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకపోతే ఉత్తమ్ మాత్రమే కాదు తాను కూడా రాజకీయాల నుంచి తప్పుకుంటానని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. తాము మాటకు కట్టుబడి ఉంటానని కెసిఆర్ సిద్ధమా అని ప్రశ్నించారు. ఓటుకు 25వేలు పెట్టేనా కొంటామన్న అహంకారం కెటిఆర్‌దని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి 70సీట్లకు పైగా వస్తాయని కాంగ్రెస్ అధికారంలోకి రాకుంటే రాజకీయ సన్యాసం తీసుకుంటామని ప్రకటించారు. నల్గొండ కాంగ్రెస్ నేత బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్య కేసుపై ధైర్యం ఉంటే సిబిఐ విచారణ చేయించాలని కోమటిరెడ్డి డిమాండ్ చేశారు. శ్రీనివాస్‌ది పొలిటికల్ మర్డర్ అని స్పష్టం చేశారు. సిబిఐ ధర్యాప్తులో వాస్తవాలన్నీ బయపడతాయని కోమటిరెడ్డి స్పష్టం చేశారు.



చంచల్‌గూడ జైలును సందర్శించిన ట్రైనీ ఐపిఎస్‌లు

హైదరాబాద్, పిబ్రవరి 8, ప్రభాతవార్త: నగంలోని చంచల్‌గూడ సెంట్రల్ జైలును ట్రైనీ ఐపిఎస్‌లు గురువారం సందర్శించారు. నగర శివార్లలోని శివరాంపల్లిలో గల సర్దార్ వల్లభ భాయి పటేల్ జాతీయ పోలీసు అకాడమిలో శిక్షణ పొందుతున్న 33 మంది ట్రైనీ ఐపిఎస్‌లు చంచల్‌గూడ జైలుకు రావడంతో పాటు ఇక్కడ ఖై దీలకు అమలవుతున్న నియమ నిబంధనలను అడిగి తెలుసుకున్నారు. జైలులో వున్న భద్రత, సంక్షేమ కార్యక్రమాలు, పరిపాలన గురించి సమగ్రంగా తెలుసుకునేం దుకు ట్రైనీ ఐపిఎస్‌లు ఇక్కడికి వచ్చారు. కాగా ట్రైనీ ఐపిఎస్ అధికారులకు జైలులో అమలవుతున్న కార్యక్రమాలను జైలు సూపరింటెండెంట్ అర్జున్ రావు పవర్ పా యింట్ ప్రజెంటేషన్ ద్వారా వెల్లడించారు. జైలులో వున్న ఖైదీల మానసిక పరిస్థితులు, న్యాయ వ్యవస్థ తీరుతెన్నులు, శిక్షా స్మృతి, ఖైదీల్లో మానసిక పరివర్తన తేవడం కోసం అమలవుతున్న పద్ధతులు, జైలు నుంచి విడుదల అవుతున్న ఖైదీల పునరావసం కోసం అమలవుతున్న పథకాల గురించి జైలు అధికారులు ట్రైనీ ఐపిఎస్ లకు వివరించారు ఖైదీల రోజువారి కార్యక్రమాలు, వారికి లభించే పెరోల్, ఇతరత్రా సెలవుల గురించి కూడా జైలు అధికారులు వివరించారు. ఇదే సమయంలో ట్రై నీ ఐపిఎస్‌లు జైలులో వున్న ఖైదీల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ సమయ్య తదితరులు పాల్గొన్నారు.

వార్త

ఏదో ఒక పనిలో నిరంతరం నిమగ్నమయిన వారికి కన్నీళ్లకు చోటులేదు.

-బైరన్

ధూమపానంతో కలుషితమవుతున్న పర్యావరణం

పొగాకు వినియోగాన్ని తగ్గించేందుకు పాలకులు చట్టాలుచేస్తున్నా, ప్రకటనలు, హెచ్చరికలు జారీ చేస్తున్నా ఆశించిన ఫలితాలు రావడం లేదు.పొగాకు వినియోగం అంతకంతకు పెరిగి పోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఈ ప్రభావం పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నదని పర్యా వరణ శాస్త్రజ్ఞులు ఎంతోకాలంగా హెచ్చరిస్తున్నారు. తెలు గు రాష్ట్రాల్లోనే కాదు భారతదేశంలోనూ ఆ మాటకొస్తే ఆగ్నేయాసియాలో గంటకు నూటయాభై మందికి పైగా మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ గతంలో వెల్లడిం చింది. పదకొండు దేశాల్లో దాదాపు ఇరవైనాలుగున్నర కోట్లమందికిపైగా ధూమపానం చేస్తుండగా ముప్పైకోట్ల మంది పొగాకును ధూమపానేతర ఉత్పత్తుల్లో ఉపయో గిస్తున్నారు. పొగాకు వినియోగం వల్ల ఏటా ఆగ్నేయా సియాలో పదమూడు లక్షల మంది మరణిస్తున్నట్లు డబ్ల్యు.హెచ్.ఓ. రికార్డులు వెల్లడిస్తున్నాయి.అయితే పొగా కు వినియోగాన్ని నియంత్రించేందుకు భారతదేశంలో చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. ధూమపానంవల్ల జరిగే నష్టాలను, ప్రధానంగా సోకే రోగాలను గూర్చి సవివరంగా ప్రకటన రూపంలో హెచ్చరికలు జారీ చేస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో పొగ నిషేధిస్తూ కేంద్రప్రభుత్వం ఏనాడో సమగ్రమైన చట్టమే చేసింది. కానీ ఈ చట్టం చేసేముందు అసలు ఈ చట్టంవల్ల ఎవరికి ఉపయోగం?ఎవరికి నష్టం? నష్టపోయిన వారి పునరావాసానికి తీసుకోవాల్సిన చర్యల గూర్చి ఏమాత్రం ఆలోచించకుండా చట్టం చేసేశారు. అందుకే ఆ చట్టం కాగితాలకే పరిమితమైపోయింది. వాస్తవంగా మద్యపానం, ధూమపానం రెండూ మానవ జాతిని పట్టిపీడిస్తున్న రెండు భూతాలు.ఒకటి బ్రహ్మరాక్షసి అయితే మరొకటి పిశాచం. ఇందులో మరోవాదనకు తావులేదు. మద్యపానాన్ని పోషిస్తూ ఆదాయ వనరులుగా మలుచుకుంటున్న పాలకులు ధూమపానం విషయంలో చట్టం చేయడం కొంతలోకొంత మేలనిచెప్పవచ్చు. ఊపిరితిత్తుల క్యాన్సర్, మరెన్నో రోగాలకు ధూమపానం కేంద్ర బిందువని ఎందరో వైద్య నిపుణుల అధ్యయనంలో తేలింది. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు నూట ముప్పై కోట్ల మందికి పైగా ధూమపానంలో మునిగితేలుతున్నట్లు డబ్ల్యు.హెచ్. ఓ. రికార్డులే వెల్లడిస్తున్నాయి.భారతదేశానికి సంబంధించి దాదాపు ఇరవై కోట్ల మందికి పైగా పొగాకు అలవాటు పడ్డారు. అందులో బీడీలు తాగేవారే ఎక్కువగా ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తరు వాత అలవాటుగా మారిపోతున్నది.పదిహేనేండ్ల వయసు లో ఇది ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. దేశ వ్యాప్తంగా కోట్లాది మంది ఇందువల్ల రోగాల బారిన పడుతుంటే అందులో లక్షలాదిమంది అసువులు బాస్తున్నారు.ఇదే పరిస్థితి కొనసాగితే ఈ వ్యసనానికి ఒక్క భారతదేశంలోనే పది లక్షల మందికి పైగా బలయ్యే అవకాశాలు ఉన్నట్లు న్యూ ఇండియన్ మెడిసిన్ జనరల్ అధ్యయనం వెల్లడించింది. సిగరెట్ పొగలో నాలుగు వేల ఎనిమిది వందలకు పైగా ప్రమాదకర విషవాయువులు ఉన్నాయని అవి అనేక రోగాలకు కారణం అవుతున్నాయి. పరిస్థితిని గమనించిన కేంద్ర పెద్దలు పొగాకును పారదోలేందుకు ప్రత్యేక చర్యలకు శ్రీకారం చుట్టారు. అయితే అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న కుటుంబాల గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. అప్పట్లో బీడీ కట్టల మీద భయంకొల్పే పుర్రెబొమ్మ,శవంబొమ్మ ముద్రించాలని ఉత్తర్వులు జారీచేశారు. దీంతో దేశవ్యాప్తంగా బీడీ కార్మి కుల నుంచి తీవ్రవ్యతిరేకత వ్యక్తమైంది.జీవనోపాధి కోల్పో తున్నామని ఆందోళనకు దిగి రోడ్లపైకి వచ్చారు. బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో,పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువును ఇస్తున్నదనేది కాదనలేని వాస్తవం. బీడీ ఆకుల సేకరణ,అడవుల్లో లక్షలాది కుటుంబాలకు ప్రధాన ఆదాయవనరుల్లో ఒకటి. కొన్నిశతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. మరొకపక్క బీడీలు చుట్టుకుంటూ లక్షలాది కుటుంబాలు జీవనం గడుపుతున్నాయి. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అవివేకమే అనిపిస్తున్నది. దీంతో వారంతా సంఘటితమై ఎదురు తిరగడం రాజకీయ వత్తిడులు తోడుకావడంతో విరమించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ తరువాత మళ్లీ గాంధీ జయంతినాడు, బహిరంగప్రదేశాల్లో ధూమపానాన్ని అప్పటి ప్రభుత్వం నిషేధిస్తూ ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం 2003 ప్రకారం ఆరోగ్యశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిపై పలు రాష్ట్రాల్లో భారత హోటళ్ల సంఘం, ఇతర సంస్థలు ఉన్నత న్యాయస్థానాల్లో కేసులు వేశారు. నోటిఫికేషన్ అమలు నిలిపివేయాలన్న అభ్యర్థనను న్యాయస్థానం తిరస్కరించడంతో చట్టం అమలుకు శ్రీకారం చుట్టారు.

బహిరంగ ప్రదేశాలంటే ఏమిటో, ఏమమేమి వస్తాయో విశదీక రించింది.ప్రయివేటు కార్యాలయాలు, ఆడిటోరియాలు,ఆస్ప త్రులు, ఆరోగ్య సంస్థలు,వినోదకేంద్రాలు, న్యాయస్థానాలు, విద్యాసంస్థలు, గ్రంథాలయాలు, వాణిజ్య సము దాయాలు తదితర అన్ని ప్రాంతాలను నోటిఫికేషన్‌లో చేర్చారు. దీన్ని ఉల్లంఘించినవారికి రెండు వందల రూపాయలు జరిమానా విధించేవిధంగా చట్టాన్ని రూపొందించారు. కార్యాలయాల్లో ఉల్లంఘన జరిగినట్లు రుజువయితే యాజమాన్యాలను కూడా బాధ్యులను చేసే విధంగా చట్టం రూపొందించారు. హోటళ్లు, కార్యాలయాల్లో పొగ తాగేందుకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని కూడా ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అయితే ఈ ఉత్తర్వులు అమలు చేయడం సాధ్యంకాదని కొన్ని రాష్ట్రాలు స్పష్టం చేయగా, మరికొన్ని రాష్ట్రాలు కొంత గడువు కావాలని అభ్యర్థిం చాయి.చట్టంలో కూడా కొన్ని లోపాలున్నాయి. బహిరంగ ప్రదేశాల్లో రోడ్లు చేర్చకపోవడం, రోడ్లపైకి వచ్చి తాగితే చట్టం ఏం చేయలేదని ధూమపాన ప్రియుల వాదన. అంతేకాదు చట్టం అమలుకు అవసరమయిన యంత్రాంగం కూడా లేదు. అసలు ఒక వ్యవస్థే లేదని చెప్పవచ్చు. ఏది ఏమయినా ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే జీవనోపాధి కోల్పో తున్నవారికి ప్రత్యామ్నాయం చూపి, పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను, వినియోగాన్ని భూటాన్ దేశంలోలాగా పూర్తిగా నిషేధించాలి. అప్పుడే దీనికో పరిష్కారం దొరుకుతుంది.



స్థానిక భాషలను హైకోర్టుల్లో అధికార భాషగా ఉపయోగించడం ఆదర్శవంతంగా ఉంటుంది.

ఎం.వెంకయ్యనాయుడు
ఉపరాష్ట్రపతి



మన దేశంలో బౌద్ధమతం విరాజిల్లుతున్న సమయంలోనే ప్రజాస్వామ్యం విరాజిల్లింది.కర్ణాటకలో 12వ శతాబ్దంలోనే జగద్గురు బసవేశ్వరుడు ప్రజాస్వామ్యాన్ని అమలు చేశారు.

నరేంద్రమోడీ
ప్రధాన మంత్రి

ప్రజావాక్కు



పాఠ్యాంశాల్లో మార్పులు అవసరం

విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో మార్పులు, చేర్పుల తతంగం క్రమం తప్పకుండా జరుగుతూనే ఉంది. కాని పాఠ్యాంశాలు విద్యార్థుల్లో ఆలోచన రేకెత్తించలేకపోతున్నాయన్నది వాస్తవం. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర సంస్కృతి, చరిత్ర, కవులు, సాహిత్యానికి సంబంధించిన పాఠ్యాంశాలను ప్రవేశపెట్టారు. పాఠ్యాంశాలైతే మార్చారు కాని విద్యాసామర్థ్యాలు, ప్రమాణాలు మాత్రం పాతవే ఉన్నాయి. జనాభా లెక్కలు, పంటల దిగుబడి, పశుసంపద వివరాలు అన్నీ పాత లెక్కలే. సామాజిక, శాస్త్రవిజ్ఞాన అంశాలు కూడా వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా ఉండవు. కేవలం సమాచారాన్ని గుప్పించడంతో సరిపెట్టుకోవడం తగదు. రేపటి పౌరులైన విద్యార్థులకు అవసరమైన అంశాలను బోధించాలి. పాఠశాలలో నైతిక విద్యను ప్రవేశపెట్టే ఆలోచన ఇంతవరకూ ఓ కొలిక్కిరాలేదు.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

స్వార్థప్రయోజనాలు

పవిత్రమైన దేవాయాలను స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకోవడంలో కొందరు నాయకులు ఉన్నారనడానికి విజయవాడ కనుకదుర్గమ్మ గుడిలో ఇటీవల జరిగిన క్షుద్రపూజల ఉదంతం వెలుగులోకి వచ్చి ప్రజలంతా ఆశ్చర్యపోయారు. ఈ సంఘటన భక్తుల హృదయాలను కలచివేసింది. ఇదంతా కుట్ర అని అప్పటి ఆలయ అధికారి కుంటిసాకులు చెప్పడం అర్ధరాత్రి గుడిలో పూజలు జరిగాయని ప్రాథమిక విచారణలో తేలడం అందరినీ నిర్ఘాంతపరిచింది. అర్ధరాత్రి గుడిలో పూజలు చేయడం ఏమిటి? ఆదాయంపై మావతో ప్రభుత్వాలు హిందూ ఆలయాలపై పెత్తనం చెలాయించడం వల్లనే ఇలాంటి దురాంతాలు జరుగుతున్నాయి. అధికారులు ఆలయాలను తమ సొంత ఇళ్లలా వాడుకుంటున్నారు.

-వులాపు బాలకేశవులు, గిద్దలూరు,ప్రకాశంజిల్లా

సర్పంచ్ పదవికి విద్యార్హత ఉండాలి

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు కనీసం పదవ తరగతిలో ఉత్తీర్ణత పొందిన వారే పోటీ చేసేలా నిబంధన ఏర్పాటు చేయాలి. గత కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి అర్హత లేకున్నా సర్పంచులుగా గెలుపొందుతున్నారు. అయితే అలా గెలుపొందిన వారికి అక్షరజ్ఞానం లేకపోవడం వల్ల చాలా గ్రామాల్లో అభివృద్ధి కునారిల్లుతోంది.

-శ్రీనివాస్ చిరిపోతుల, భూపాలపల్లిజిల్లా

కళ కోల్పోతున్న రహదారులు

ఒకప్పుడు రహదారులు రెండువైపులా పచ్చదనంతో కళకళలాడుతుండేవి. రానురాను రోడ్ల విస్తరణ పేరుతోను, మానవులు తమ స్వార్థప్రయోజనాల కోసం విచక్షణారహితంగా చెట్లను నరకడం, తిరిగినాటడంలో శ్రద్ధాలోపం వల్ల రహదారుల కళ కోల్పోయాయి.హరితహారం పేరిట చాలాచోట్ల మొక్కలు నాటించినా కొన్ని చోట్ల అవి పెరగకపోవడం, పర్యవేక్షణాలోపమో రహదారులు బోసిపోతున్నాయి. ఫలితంగా రహదారుల పక్కన గాలి,నీడ కరవై, ప్రయాణీకులు సేద తీరే అవకాశం లేకుండా పోతుంది.చెట్లు లేకపోవడం వాతావరణాన్ని దెబ్బతీసి, కాలుష్యాన్ని పెంచుతుంది. కాబట్టి తప్పనిసరిగా జాతీయ ,రాష్ట్ర గ్రామీణ రహదారులన్నింటికీ రెండువైపులా పచ్చని చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలి.

-సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

కల్తీని నిరోధించాలి

ప్రభుత్వం ఆహార కల్తీ నివారణ కోసం మొబైల్ ఫుడ్ టెస్టింగ్ బ్యాంక్ వాహనాన్ని ప్రారంభించింది. కల్తీ నివారణలో భాగంగా వినియోగదారుడు భాగస్వామ్యం తీసుకుని, అమ్మకందారులు, వ్యాపారులుకల్తీని అరికట్టడంలో నిజాయితీగా వ్యవహరించాలి. దీనివల్ల ప్రజలు కొంతలో కొంత ఆరోగ్యంగా పౌష్టికంగా బతకడానికి వీలుంటుంది. ఇటీవల నియమించిన టాస్క్‌ఫోర్స్ వారు కొన్నింటిపైన నిఘా వేసి పట్టుకోవడం, కేసులు పెట్టడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం మొత్తం సమగ్ర సర్వే నిర్వహించి ఏ సంస్థ అయితే ఆహారపదార్థాలను కల్తీ చేస్తుందో తెలుసుకొని బహిర్గతపరిచి వారిపైన చర్యలు తీసుకోవాలి.

-సింగు లక్ష్మీనారాయణ, కరీంనగర్

సమస్యలను పరిష్కరిద్దాం

మనకు స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు అవుతున్నా నిజమైన అభివృద్ధి జరగలేదన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. పేదరికం, ఆదాయాలలో అసమానతలు,తీవ్రస్థాయిలో అనారోగ్యాలు, మహిళలపైన, ఆడపిల్లలపైన ఎడతెరిపిలేని నేరాలు, మనుషుల అక్రమ రవాణా,లాభసాటి కాని వ్యవసాయం, రైతుల ఆత్మహత్యలు, అన్ని రకాలైన కాలుష్యాలు, నక్సలిజం, తీవ్రవాదం రాజకీయాలలో పతనమవుతున్న నైతిక విలువలు మన దేశాన్ని పట్టిపీడిస్తున్న ఈ సమస్యలు అన్నింటినీ రూపు మాపి ఒక కొత్త భారతదేశాన్ని సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాలి. దీనికిఅందరం కలిసికట్టుగా ఉండి సమస్యలను పరిష్కరించాలి.

-తిరుమల ప్రసాద్, చిత్తూరు జిల్లా

అదుపులేని నీటి వాడకం అనర్థదాయకం

పి.వి.ఆర్.మూర్తి

రెండు వేల ముప్పై సంవత్సరం వచ్చేసరికి కావలసిన నీటి సరఫరా కన్నా 50 శాతం తక్కువ కూడా సాధ్యం కాకపోవచ్చుని న్యూఢిల్లీకి చెందిన కౌన్సిల్ ఆన్‌ఎనర్జీ ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ అధ్యయనం హెచ్చరిస్తోంది. ఎక్కువగా పంటలు పండే రాష్ట్రాలు నేలపై ఉన్నవీ పాతాళంలో ఉన్నవీ అన్న తేడాలేకుండా నీటిని వాడుకుంటున్నాయి. హర్యానా, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో భూగర్భంలో లభిస్తున్న నీరుఎక్కువగా వాడుకుంటున్నారు.దక్షిణాదిలోని తమిళనాడు సాగునీటికోసం అల్లాడుతోంది. అత్యధిక జనాభాగల రాష్ట్రం ఉత్తరప్రదేశ్ సాగునీటి వినియోగానికి లెక్కంటూ లేదు. ఇలా ఎందుకు జరుగుతుందంటే రుతు పవనాలపై ఆధార పడటం కన్నా,భూగర్భజలాలే కామధేనువుగా భావించడం,వర్షాలు కురిసినా కురవకపోయినా భూగర్భజలాలను తోడి పంటలను పండించుకోవచ్చని అతి విశ్వాసం. ఈ అత్యాశ కారణంగా వ్యవసాయానికి 57 శాతం భూగర్భజలాలు ప్రాణం పోస్తున్నాయి. వర్షాలవల్ల వచ్చే నీరుకన్నా భూగర్భజలాల వాడకం మితిమీరిపోతుంది. నీటి సరఫరాలో అపసవ్య విధానాలు కూడా సమస్యలను ఉధృతం చేస్తున్నాయి.పంపుసెట్లకు విద్యుత్ మోటార్లు అమర్చి ఎప్పుడుపడితే అప్పుడునీటిని తోడుకుందామనే యత్నంలో ఉంటున్నాయి.ఈ చర్యలను నియంత్రించే వ్యవస్థసరిగ్గా లేదు. పైగా విద్యుత్ సరఫరా సరిగా లేనందున ముందు జాగ్రత్తగా నీటిని తోడుకుని పొలాలను తడపవలసి వస్తోందని రైతులు అంటున్నారు. ప్రణాళికల్లో నీటిపారుదలకు కొన్నివేల కోట్ల రూపాయలు కేటా యిస్తున్నారు. కానీ ఏం లాభం? చిల్లులు పడిన తొట్టెలో నీళ్లు నింపినట్లు ఉంటుంది. ఎంత కేటాయించినా ప్రయోజనం కంటి తుడుపే అవుతోంది. ప్రాజెక్టులు కొత్తవి నిర్మించడం ఎందుకు? ఇప్పుడున్న నీటిపారుదల కాలువలను చెరువులను సక్రమంగా అభివృద్ధి చేస్తే నీటికి ఢోకా ఉండదని నిపుణులు సూచిస్తున్నారు.

అలాగే నీటిపారుదల నిర్వహణ వ్యవస్థ ఎలాంటి లోపాలు లేకుండా సజావుగా అమలయితే ఇంత దుస్థితి ఎదురుకాదు. ప్రపంచంలో 76.8 కోట్ల మందికి తాగునీటి వసతి లేదు. సరికదా దొరికే కొద్దిపాటి నీటిలో నాణ్యత కనిపించడంలేదు.ఐక్యరాజ్యసమితి 122 దేశాల్లోని ప్రజలకు అందుబాటులో ఉన్ననీటి నాణ్యతను విశ్లేషించగా భారత్ అట్టడుగున 120 స్థానంలో నిలిచినట్టు తేలింది. మంచి నీళ్ల గుక్కెడు లభించడమే మహాభాగ్యమనుకుంటున్న దీనస్థితికి చేరుకున్న మనదేశంలో ప్రతి వ్యక్తికి రోజు110 లీటర్ల నీటిని సరఫరా చేస్తే కానీ కనీస అవసరాలు తీరవు. కానీ తలా ఒక్కింటికి రోజుకు మూడు నుంచి నాలుగు లీటర్ల వరకైనా నీరు అందడం లేదు.భూగర్భజలవనరులు ఇంకిపోతున్నాయి. చెరువుల చిరునామా చెరిగిపోతుంది. చెరువుల విస్తీర్ణం కబ్జాదారుల అక్రమ ఇల ఫలితంగా రోజురోజుకూ కుదించుకుపోతోంది. పాలక వర్గాలలో రాజకీయ పెత్తనం మితిమీరిన స్వార్థం లాభార్జన ఫలి తంగా చిత్తశుద్ధి కరువై అక్రమణలను నియంత్రించే శక్తి సన్నగిల్లు తోంది. గ్రామీణప్రాంతాల్లో 85 శాతం మంచినీరు బావుల నుంచే లభిస్తుండగా 88శాతం వ్యవసాయానికే వినియోగమవుతోంది. నగరాల జనాభాలో 48 శాతం మంది భూగర్భజలాలనే తమ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. కేంద్ర భూగర్భజల వనరుల మండలి ఇటీవల చేపట్టిన అధ్యనంలో 60శాతం వరకు దుర్వినియోగమవుతోందని వెల్లడయింది. అయితే ఇలా జరగడం ఇదే మొదటిసారి కాదు. గత కొన్నిదశాబ్దాలుగా సాగుతోంది. భూగర్భ జలాలను న్యాయబద్ధంగా వినియోగించుకోవాలని రాష్ట్రాలకు ప్రణాళిక విభాగం 1970 నుంచి మార్గదర్శకాలను నిర్దేశిస్తున్నా చాలా రాష్ట్రాలు పాటించడం లేదు. నీటిసంరక్షణలో పొదుపులో అక్రమ వినియోగ నిరోధంలో కఠినంగా వ్యవహరించకపోతే ఎలా పరిస్థితి దారుణంగా తయారువుతుందో 'లాతూరే' ప్రత్యక్ష సాక్ష్యం. ఉపరితల, భూగర్భజలవనరులపైనే మనం ఆధారపడుతున్నాం తప్పప్రత్యా మ్నాయ మార్గాలపై దృష్టి పెట్టడం లేదు. ముఖ్యంగా జలసంపద వినియోగంతో స్వార్థపరుల అత్యాశ రానురానూ అనర్థాలకు దారితీస్తోంది. అటువంటి అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయడం ప్రభుత్వ సాహసంతోనే సాధ్యమవుతుంది. జల సంపద సక్రమ వినియోగ లక్ష్యంతో చట్టాన్ని రూపొందించడానికి సాగే ప్రయత్నంలో భాగంగా జాతీయ జల విధానం-2012 ముసాయిదా నమూనాను ముందుగా తయారు చేశారు. దేశంలో జనాభా పెరు గుతుండడం, వ్యవసాయ పరిధి విస్తరించడం,నగరీకరణతో పాటు పారిశ్రామికీకరణ వేగం పుంజుకోవడంతో అదేనిష్పత్తితో నీటి అవసరాలు రెట్టింపవుతున్నాయి. నీటి కోసం డిమాండ్‌కు హద్దూపద్దూ ఉండటం లేదు. నదులు, వాగులు, ఎండిపోవడంతో పాటు భూగర్భ జలవనరులు ఇంకిపోతున్నాయి. వర్షంనీటిని నిల్వచేసుకునే మార్గా లు తెలిసినప్పటికీ వాటికన్నా సద్వినియోగ నిర్వహణ ముఖ్యం. ఇందులో సరైన నైపుణ్యం లోపిస్తోంది. ఈ సందర్భంగా జలవిధానం ముసాయిదాలోని అంశాలను సమీక్షించుకోకతప్పదు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఇండియన్ ఈజ్ మెంట్స్ చట్టం 1882- భూగర్భ జలాలను వినియోగించే హక్కు ఆ సంస్థల యజమానికే ఉందన్న సిద్ధాంతాన్ని సమర్థిస్తోంది. జాతీయ జల విధానం-2012 ముసా యిదా మాత్రం జలవనరులన్నీ సమాజ శ్రేయస్సుకే వినియోగం కావలని నిర్దేశిస్తోంది. జలసంపద జనం అందరిదీ కాబట్టి సమిష్టి ప్రయోజనాల కోసం ప్రభుత్వమే భూగర్భ జలాలను నియంత్రించే చట్టాలు గత దశాబ్దకాలంగా కేరళ (2002),ఆంధ్రప్రదేశ్(2002) ,గోవా (2007)లలో అమల్లో ఉన్నప్పటికీ సాధారణంగా వాడుకలో ఉన్న చట్టం(కామన్‌లా)లోని నిబంధన మాత్రం భూమి యజమాని హక్కును సమర్థించడం గమనార్హం. నగరాల్లోని పారిశ్రామిక అవసరాలకు, వాణిజ్యపంటల సాగుకు,నీళ్ల విక్రయ వ్యాపారాలకు భూగర్భ జలాలే అత్యధికంగా వినియోగపడుతున్నాయి. ఇవన్నీ ఆయా భూమి యజమానుల ఆర్థిక ప్రయోజనాలకే ఉంటున్నాయి తప్ప జనం అవసరాలు తీర్చడానికి కాదని స్పష్టంగా తెలుస్తోంది. భూగర్భజలాల పరిరక్షణలో వాననీటి సేకరణ విధానమే ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఇంటి పైకప్పు మీద2000లో ప్లాచిమెడ కేసులో కేరళ హైకోర్టు భూగర్భ జలాలున్న భూమి యజ మాని హక్కును సమర్థిస్తూ తీర్పుచెప్పింది.దీన్ని అడ్డం పెట్టుకుని పారిశ్రామిక అవసరాల కోసం విచక్షణారహితంగా భూగర్భజలాల ను వినియోగించడం పరిపాటి అయింది. భూగర్భజలాలను అవస రానికిమించి అత్యాశతో వినియోగించరాదని తీర్పు సారాంశం హెచ్చరించినా ఎవరూ ఖాతరుచేయడం లేదు. గ్రామీణప్రాంతాల్లో మంచినీటి పరిరక్షణ శూన్యమవుతుంది. పారిశ్రామిక కాలుష్యం విస్తరిస్తోంది. ఇలాంటి వాటిని చట్టపరమయిన అధికారాలు గల నీటి వినియోగ సంఘాలు నిర్వహిస్తే బాగానే ఉంటుంది. కానీ గ్రామాల్లో పంచాయితీ వ్యవస్థకు వీటికి మధ్య అనేక సందర్భాల్లో సంఘర్షణలు తలెత్తుతున్నాయి.ప్రభుత్వ ప్రైవేట్‌రంగాల భాగస్వామ్యంతో నీటి సరఫరాను సక్రమంగా నిర్వహించవచ్చు. కానీ నీటిసరఫరా వ్యవస్థ ప్రైవేట్ పరం అయితే ఇష్టారాజ్యంగా టారిఫ్ చార్జీలు పెంచేస్తారన్న భయం వినిపిస్తోంది. వాస్తవంగా నీటి సరఫరాకు అవుతున్న వ్యయానికి, ప్రైవేట్ పెంచే వ్యయానికి ఎక్కడా పొంతన కుదరదు. గ్రామీణ వాతావర ణంలో నీటి సరఫరాతో పాటు ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలను, చట్టపరమైన అధికారాలను నీటివినియోగ సంఘాల (వాటర్ యూ జర్ అసోషియేషన్లు)కు వర్తింపచేసారు. అంతవరకు బాగానే ఉన్నా, ఆచరణలో సాధ్యం కావడంలేదు. నీటివనరుల ప్రాజెక్టుల నిర్మాణంలో బాధితులైన కుటుంబాలకు పునరావాసం, నష్టపరిహారం చెల్లింపులో కూడా స్పష్టమయిన నిబంధనలు లేవు. ప్రాజెక్టు వల్ల ప్రయోజనం పొందే వారినుంచి బాధితులకు డబ్బు ఇప్పించాలని సూచిస్తున్నారు. మార్కెట్ ధరలతో నిమిత్తం లేకుండా ధరలు నిర్ణయించాలని అంటున్నారు. ఇవన్నీ ఆచరణలో సాధ్యమవుతాయా? నిర్వాసితుల హక్కులను రక్షిస్తాయా? నదుల్లోంచి ఇసుకను అడ్డగోలుగా తవ్వుతున్నారు. లారీల కొద్దీ తరలిస్తున్నారు. ఈ నిర్వాహకాలు నదుల పర్యావరణానికి ముప్పు తెస్తున్నాయి. తమిళనాడు రాష్ట్రాన్ని పరిశీలిస్తే నదులు ఎండిపోయాయి. భూగర్భజలాలు తరిగిపోయా యి. పరిసర ప్రాంతాల్లో మళ్లీనీరు చేరే అవకాశాలే కన్పించడం లేదు. ఇవన్నీ వాస్తవంగా సమీక్షించడానికి క్షేత్రస్థాయిలో పరిశీలన జరగాలి.కారణంలేకుండా నీటి సరఫరా,యాజమాన్య బాధ్యతలను ప్రైవేట్ వర్గాలను అప్పగించరాదు.

దిక్కులేని అనాథలౌతున్న వృద్ధులు


మోహన్‌రావు

దేశ జనాభాలో 10 శాతం మంది వయోవృద్ధులుండగా, ఓటర్ల జాబితాలో 14 శాతం వరకు వీరు ఉన్నారు. వైద్యసౌకర్యాలు, జీవనప్రమాణాలు పెరగడంతో రానురాను మనిషి ఆయుర్దాయం పెరిగి వృద్ధుల సంఖ్య కూడా భారీగా పెరుగుతోంది. 2050 నాటికి ప్రపంచ జనాభాలో అయిదోవంతు 60ఏళ్లు దాటిన వారే ఉంటారని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో జరిగిన చర్చల్లో 60ఏళ్ల వయస్సున్న వయోవృద్ధులు పెన్షన్‌కు అర్హులుగా ధ్రువీకరించారు. ప్రస్తుతం ఎనిమిది కోట్ల మంది వయో వృద్ధులుండగా వీరందరికీ నెలకు పెన్షన్ చెల్లించడానికి కొన్నివేలకోట్లు అవసరమవుతున్నాయి. ఇంత భారీగా నిధులు ఎలా సమకూర్చాలో ప్రభుత్వాలకు సమస్యాత్మకంగా తయారయింది. అయితే పెన్షన్ పొందడం వృద్ధుల హక్కుగా ఆ మేరకు ఇతర సౌకర్యాలు కూడా వారికి వర్తించేలా చూడాలని ప్రగతిశీల శక్తులు కోరుతున్నాయి. పెన్షన్ పథకానికి నిధుల కొరతగా రాష్ట్ర ప్రభుత్వాలు సాకులు చెబుతున్నాయి. అందరికీ జీవించడానికి కావలసిన అవసరాలు కల్పించడం ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత.ఇందులో వృద్ధులను వేరుగా చూడడం సమంజసం కాదు. అనేక పథకాలకు ఆర్థిక వనరులు సమకూరుస్తున్నప్పుడు పెన్షన్‌పథకానికి నిధులు ఎందుకు సమకూరవు?అన్న ప్రశ్న ఎదురవుతుంది.ముఖ్యంగా పేదరిక నిర్మూ లనకు ప్రభుత్వాలు చిత్తశుద్ధిగా ప్రయత్నిస్తే ఈ సమస్యలన్నీ వాటంతటవే పరిష్కారమవుతాయి. కార్మికులకు, ఉద్యోగులకు పెన్షన్లు ఏవిధంగా చెల్లిస్తున్నారో అదే విధంగా వయోవృద్ధులకు కూడా చెల్లించకతప్పదు.అయితే ప్రస్తుతం వయోవృద్ధులకు ప్రభుత్వం చెల్లిస్తున్న పెన్షన్ మొత్తాలు బహుస్వల్పమన్న అభిప్రాయం అంతటా వ్యక్తమ వుతుంది.అందుకని అవసరాలతో సంబంధంలేని ఒకే పెన్షన్ విధానాన్ని అంతటా అమలు చేయాలన్న డిమాండ్ తెరమీదకు వస్తోంది.వృద్ధులకు అవసరమైన వసతి, ఆహారం, వైద్య, ఆరోగ్య భద్రత కల్పించడం, ఆహ్లాదకర మైన జీవితాన్ని అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం సమగ్ర పథకం ప్రవేశపెట్టింది. సమాజానికి, ప్రభుత్వానికి వృద్ధాప్యం ఉపయోగపడేలా ప్రభుత్వ, స్వచ్ఛంద, పంచాయితీ రాజ్ స్థానిక సంస్థల సహకారంతో ఈ పథకం అమలు చేస్తారు. యువతరానికి, వృద్ధతరానికి మధ్యఉన్న అంతరాలను రూపు మాపి, ఆప్యాయత, అనురాగాలు పెంపొందించడం ఈ పథకంలోని ప్రధాన లక్ష్యాల్లో ముఖ్యమైనది.



ఈ పథకం కింద కనీసం 25మంది వృద్ధులకు నిత్యం నిబ్బరం కలిగించి ఉత్సాహపరిచేలా ఒక్కో వసతి గృహాన్ని నిర్వహిస్తారు. అలాగే వృద్ధులకు బహుళ ప్రయోజనాలు సమకూర్చే కేంద్రాలను కూడా నిర్వహిస్తారు. దృశ్య, శ్రవణ యంత్రాలను సమకూరుస్తారు. వార్తాపత్రికలు,పుస్తకాలు చదువుకొనే వీలు కల్పిస్తారు. మారు మూల గ్రామీణ ప్రాంతాల్లోని వైద్యులకు ఆరోగ్య భద్రత కోసం సంచార వైద్యశాలలు నిర్వహిస్తారు. అల్జిమర్స్, డిమెనిషియా వం టివ్యాధుల బాధితులైన వృద్ధులకు 24 గంటలూ వైద్యం అందేలా నర్సింగ్ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు నిర్వ హిస్తారు. వినికిడి లోపించిన వృద్ధులకు ఉపకరించే సాధనాలు సమకూరుస్తారు. ఫిజియోథెరపీ కేంద్రాలు నిర్వహిస్తారు. మానసిక రోగులైన వారికి మానసిక వైద్య నిపుణులచే చికిత్స చేయిస్తారు.వృద్ధులు తమకు తాము స్వయంగా పాటించాల్సిన జాగ్రత్తలు, వ్యాధుల నిరోధానికి సూచనలు అందిస్తారు. వృద్ధులు తమ సంతానంతో సత్సంబంధాలు పెంచుకొని సంతోషంగా ఉండేలా చూస్తారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 90 శాతం ఖర్చు భరిస్తుంది. మిగతా 10 శాతం ఖర్చును ఆయా సంస్థల నిర్వాహకులు భరించక తప్పదు. వృద్ధుల సేవేపరమా వధిగా పనిచేసే సంస్థలకు, విద్యాసంస్థలకు, యువజనకేంద్రాలకు నిర్వహణవ్యయంలో కేంద్రమే నూటికి నూరు శాతంభరిస్తుంది. ఈ పథకంకింద అందించే ఆర్థికసాయం పంచాయితీరాజ్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, వాటి అనుబంధ సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆస్పత్రులు, విద్యాసంస్థల ద్వారా వృద్ధుల సేవకు అందుతుంది. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలకు కూడా ఈ సహాయం అందిస్తారు. ఈ మేరకు అర్హత కలిగిన స్వచ్ఛంద సేవా సంస్థలను ఒక పద్ధతి ద్వారా ఎంపిక చేస్తారు. అయితే 1860 సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం కింద ఆయా సంస్థలు రిజిస్టర్ అయి ఉండాలి. లేదా ఏదైనా రాష్ట్ర ప్రభుత్వ సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టంలోని నిబంధనల ప్రకారం నమోదై ఉండి అప్పటికి రెండేళ్లుగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలి. పబ్లిక్ ట్రస్టుగా అప్పటికి అమలులో ఉన్న ఏదైనా చట్టంలో నమోదై ఉండి లేదా ధార్మిక సంస్థగా కంపెనీల చట్టం 1958 కింద సెక్షన్ 525 రిజిస్టర్ అయినవై ఉండాలి. ఈ పథకం పకడ్బందీగా సాగితే కొడుకులున్నా లేకున్నా అనాథలుగా బతుకులు సాగించ వలసిన దీనస్థితి దాపురించదు.

జైళ్లా! నరకానికి నకళ్లా!!



దామరపల్లి నర్సింహ్మారెడ్డి

జైళ్లలో కనీస సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని, ఖైదీలను గొలుసులతో బంధించడం వంటి కిరాతక చర్యలకు పాల్పడరాదని తదితర కొన్ని సూచనలు,నిబంధనలతో ఐక్యరాజ్య సమితి 1955లో రూపొందించిన తీర్మానాలను ఆమోదించిన దేశాల్లో భారత్ కూడా ఉన్నప్పటికీ ఆ నిబంధనలు ఎక్కడా సరిగ్గా ఆచరణలోకి రావడం లేదు. గత 63ఏళ్లుగా ఈ ఉదాసీనత కొనసాగుతోంది. ఖైదీని బంధించే జైలు గదిలో పరిశుభ్రత, గాలి, వెలుతురు ధారాళంగా ఉండాలని రూల్10 తెలియచేస్తోంది. ఖైదీలకు కావలసిన పోషకాహారాన్ని వేళమించి పోకుండా అందచేయాలని రూల్ 20 చెబుతోంది. ప్రతి జైలులో ఖైదీల మానసిక ఆరోగ్యాన్ని ప్రవృత్తిని ఎప్పటికప్పుడు పరీక్షించే మానసిక వైద్యుడు ఉండాలని, అత్యవసర వైద్యం కావలసి వస్తే బయట ఆస్పత్రులకు తక్షణం తరలించి వైద్య చికిత్స చేయించాలని రూల్ 22 స్పష్టం చేస్తోంది. ఖైదీల చేతులకు, కాళ్లకు సంకెళ్లు వేసి నిర్బంధించరాదని రూల్ 23 సూచిస్తోంది. విచారణలో ఉన్న ఖైదీలను నేరస్థులుగా పరిగణించరాదని రూల్ 24 చెబుతోంది. ఇటువంటి నిబంధనలన్నీ ఐక్యరాజ్యసమితి సూచించినవే. కానీ ఏం లాభం వాస్తవాలను పరిశీలిస్తే ఏవీ ఆచరణలోకి రావడం లేదనే చెప్పాలి. ఈ కారణంగానే అనేక దుర్ఘటనలు సంభవిస్తున్నాయి. బ్రిటిష్‌కాలం నాటి నిబంధనలే ఇంకా అమలులో ఉంటున్నాయి. మారిన పరిస్థితులకు అనుగుణంగా వీటిని మార్పు చేయడంఎంతో అవసరమని మేధావివర్గాలు ప్రజాస్వామ్య వాదులు గత కొన్నేళ్లుగా కోరుతున్నా, చెవిటి వాని ముందు శంఖమే అవుతోంది తప్ప ప్రయోజనం కనిపించడం లేదు.

దేశంలో చెప్పుకోదగిన జైళ్లలో కోల్‌కతాప్రెసిడెన్సీ జైలులో రెండు వేల మంది ఖైదీలకు సరిపడే చోటు ఉండగా నాలుగువేల మంది ఖైదీలు కిక్కిరిసి ఉంటున్నారు.పరిశుభ్రత లేదు. పారిశు ధ్యం అధ్వాన్నం. గాలి, వెలుతురు అందక ఖైదీలు నరకయాతన అనుభవిస్తున్నారు. వీరిలో కొందరు ప్రాణాలు కోల్పోయిన దుర్ఘట నలు కూడా జరిగాయి.ఆహారం సరిగ్గా అందడం లేదని ఆకలితో పస్తులుంటున్నారని ఖైదీలుగగ్గోలు పెడుతుండడం, వారిని అణచి వేయడానికి జైలు అధికారులు భౌతిక దాడులకు పాల్పడడం తరచూ జరుగుతోంది. నేరం ఏమిటో తేలక ఏళ్ల కొలది విచారణలు సాగడంతో విచారణ ఖైదీలు కొన్నేళ్లపాటు జైళ్ల జీవితాన్ని అనుభవించి చివరకు నిర్దోషులుగా బయటపడడమవుతోంది. మరి అన్ని సంవత్సరాల పాటు అనవసరంగా తమ జీవితాన్ని జైలు గోడల మధ్యనే గడిపారంటే వారి విలువైన జీవితకాలం ఎంతవృధా అయ్యిందో దీనికి మూల్యం ఎవరు చెల్లించాలో సమాధానం దొరకని ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి. ఖైదీలకు అందించే ఆహారంలో నాణ్యత ఏమాత్రమో ఎవరు చెప్పగలరు? 1969-70 ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ జైళ్ల తీరకు అద్దంపట్టే దుర్ఘటనలు కొన్ని జరిగాయి. వైద్యం, ఆహారం అందక 45 మంది ఖైదీ నక్సలైట్లు చనిపోయారు. వీరేకాక మరో 55 మంది సాధారణ ఖైదీలు వేరే కారణాల వల్ల చనిపోయారు. కొంత మంది ఖైదీలను తమ ఏజెంట్లుగా జైలు అధికారులు నియమించుకుని నిరసన, దీక్షలు చేసే రాజకీయ ఖైదీలపై దాడులు చేయించే దురాగతాలు కూడా గతంలో జరిగాయి. ఒకే గదిలో ఖైదీలను కుక్కడంతో పడుకోడానికి కూడా చోటుచాలక షిప్టుల పద్ధతిలో ఖైదీలు పడుకోవలసి వచ్చేది. 1974లో ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ రిపోర్టు ప్రకారం హజారాబాగ్ జైల్లో 51 రాజకీయ ఖైదీలకు బేడీలు వేసి నిర్బంధించిన దుర్మార్గం బయటపడింది. కాళ్లకు కూడా గొలుసులు వేసి బంధించారు. 1970 నుంచి 1972 వరకు 18 జైళ్లు పగులగొట్టిన సంఘటనలు జరిగాయి. 1970 డిసెంబర్ 10, 1971 ఫిబ్రవరి 4 తేదీల్లో మిడ్నాపూర్ సెంట్రల్ జైలులో ఘర్షణలు జరిగాయి. ఈ ఘర్షణల్లో 11 మంది ఖైదీలు మృతి చెందారు. 66 మంది తీవ్రంగా గాయపడ్డారు. 1971 ఫిబ్రవరి 20, 1972 సంవత్సరాల్లో బీహార్‌లోని వర్షిదాబాద్ జిల్లా జైలులో ఘర్షణలకు 10 మంది ఖైదీలు చనిపోగా 49 మంది తీవ్రంగా గాయపడ్డారు. 1971 మే నాలుగున డమ్‌డమ్ సెంట్రల్ జైలులో జరిగిన దాడిలో 32 మంది ఖైదీలు మృతి చెందారు. 75 మంది గాయపడ్డారు. జైలు అధికారులు మాత్రం 17 మంది చనిపోయినట్టు వివరణ ఇచ్చారు. 1971 జూలై 11న అలీపూర్ ప్రత్యేకజైలులో ఘర్షణలకు ఐదుగురు ఖైదీలు మృతి చెందగా, 20మంది గాయపడ్డారు. ఈ దుర్ఘటనలన్నిటికీ బాధ్యులు జైలు నిర్వాహకులే. ఖైదీలు కూడా మనుషులే అన్న ఇంగితజ్ఞానం లేక హింసించడం వల్లనే అనేక దుర్ఘటనలు దాపురించాయి. 1970 డిసెంబర్ నుంచి 1972 జూన్ మధ్యకాలంలో బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో 12 సంఘటనల్లో 88మంది ఖైదీలు చనిపోయారు. అయితే ఆమ్నెస్టీ నివేదిక మాత్రం వాస్తవానికి ఆ సంఖ్య మూడురెట్లు ఎక్కువే ఉంటుందని చెప్పింది. జైళ్ల నుంచి విచారణకు కోర్టులకు తీసుకువెళ్లేటప్పుడు ఖైదీలు తప్పించుకుని పరారైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. 1969అక్టోబర్ 10న విశాఖపట్నం సెంట్రల్ జైలు నుంచి 11 మంది రాజకీయ నక్సలైట్ ఖైదీలు తప్పించుకున్నారు. 1999 ఏప్రిల్‌లో నిజామాబాద్ జిల్లా జైలు నుంచి 72 మంది ఖైదీలు పరారయ్యారు.2016 డిసెంబర్‌లో వరంగల్ సెంట్రల్ జైలు నుంచి ఇద్దరు అంతరాష్ట్ర దొంగలు 2017 జూలైలో నాగోబా జైలు నుంచి 11 మంది ఖైదీలు పరారయ్యారు. చంచల్‌గూడ జైలు నుంచి ఖైదీలు పరారయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. 2009లో వరంగల్ జైలులో వైద్య చికిత్స అందక 11 మంది ఖైదీలు చనిపోయారు. 2017లో నిజామాబాద్ జిల్లా జైలులోరిమాండ్ ఖైదీ రమేష్, సిరిసిల్లా జైలులో ఖైదీ వెంకటేష్, దర్శిం జైలులో రిమాండ్ ఖైదీలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 2008లో అనంతపురంజైలులో మొద్దు శ్రీనుహత్యకు గురికావడంతెలిసిందే. 2009లో వరంగల్ జిల్లా గోసుకొండకు చెందిన భాస్కర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. చర్లపల్లి జైలు సిబ్బందిలో కొందరు ఈ మృతికి కారకులన్న ఆరోపణలు వచ్చాయి. ఖైదీలను చూడడానికి జైలుకు వచ్చేవారి భార్యలకు లైంగిక వేధింపులు ఎదురయ్యే సంఘటనలు కూడా జరిగాయి. ఇటువంటి సంఘటనకు సంబంధించి జైలు అధికారి చింత దశరథపై కుషాయి కూడా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. జైళ్ల సంస్కరణలు రూపొందినా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. జైళ్లలోనే ఖైదీలు ఎవరైనా చనిపోతే సుమోటోగా కేసులు నమోదు చేయాలని సుప్రీంకోర్టు ఏనాడో ఆదేశించింది. ఐక్యరాజ్యసమితి సూచనలు జైళ్లలో ఎంతవరకు అమలవుతున్నాయో ఎప్పటికప్పుడు పర్యవేక్షించవలసిన బాధ్యత జిల్లా కలెక్టర్ లేదా న్యాయమూర్తులకు ఉన్నా పని ఒత్తిడి కారణంగా ఎవరూ పరిశీలించలేకపోతున్నారు. అందుకే ఖైదీల పాలిట జైళ్లు నరకానికి నకళ్లుగా మారుతున్నాయి.



ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

పార్లమెంటులో కొత్త నాటకాలు ఆడుతోంది

టిడిపికి చిత్తశుద్ధి లేదు: ఎంపి విజయసాయిరెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీకి చిత్తశుద్ధిలేదని, పార్లమెంటులో నాటకాలు ఆడుతోందని రాజ్యసభలో రూల్ 238(2), 239ఎ, కింద వైఎస్సార్సీ ఎంపి విజయ సాయిరెడ్డి పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవనెత్తారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 74,75 ప్రకారం రాష్ట్రపతి ప్రసంగం మంత్రి వర్గంలో ఆమోదం పొందిన తరువాత కేంద్ర ప్రభుత్వంలోని కేబినెట్‌లో ఉన్న మంత్రులు వ్యతిరేకించడం నమ్మకం పోగొట్టుకున్నట్లు అవుతుంది, ఆర్టికల్ 74,72 ప్రకారం బిజెపి ప్రభుత్వంపై టిడిపి మంత్రులు విశ్వాసం కోల్పేయినట్లేనన్నారు. రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి వ్యతిరేకంగా ఎవరైనా మంత్ర వర్గంలో ఉన్న వ్యక్తి మాట్లాడే ముందు పలు నియమాలు పాటించాలన్నారు. ఎవరైనా కేబినెట్ నిర్ణయం సమిష్టి బాద్యతను కట్టుబడి ఉండకుండా విశ్వాసం లేకపోతే, రాజీనామా చేసి సభకు వచ్చి నిరసన తెలపాల్సి ఉంటుంది. అలా రాజీనామా చేయనప్పుడు ఆ మంత్రి విశ్వాసం కోల్పోయారని, వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నందుకు ఆ వ్యక్తిని డిస్మిస్ చేయాల్సి ఉంటుంది. కేబినెట్ నిర్ణయంపై విశ్వాసం లేనప్పుడు రాజ్యసభలో చైర్మన్ అవకాశం ఇవ్వరాదు. ప్రజస్వామ్య సాంప్రదాయాలకు విరుద్ధం, అందుకే సభ దృష్టికి తీసుకుని వచ్చినట్లు తెలిపారు. రాజ్యసభలో నన్ను సస్పెండ్ చేసిన ఎక్స్‌పెల్ చేసినా సరే పోరాడతానని, రాజ్యసభ చైర్మన్ ఇచ్చిన రూలింగ్ సభ సాంప్రదాయాలకు నిబంధనలకు వ్యతిరేకం, రాజ్యసభ చైర్మన్ సభ హక్కులను ఉల్లంఘిస్తే ఎవరిని అడగాలని విజయసాయిరెడ్డి ప్రశ్నించారు.

ప్రత్యేక హోదాను వదులుకునేది లేదు: అంబటి

హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రయోజనాలకోసం ప్రజలంతా రోడ్డెక్కితే సిఎంచంద్రబాబు విమానమెక్కి దుబాయి వెళ్లడం సిగ్గుచేటని వైఎస్సార్సీ అధికారప్రతినిధి అంబటి రాంబాబు అన్నారు. చంద్రబాబు బాధ్యతారాహిత్యంవల్లే రాష్ట్రానికి ఈ గతి పట్టిందన్నారు. బిజెపితో మిత్రపక్షంగా ఎందుకు ఉన్నారని అడిగితే రాష్ట్రానికి ఎక్కువ నిధులు తీసుకురావడానికి మిత్రపక్షంగా ఉన్నామని చంద్రబాబు చెప్పారని, మిత్రపక్షంగా ఉండి నాలుగేళ్లు గడుస్తుందని, ఇప్పటివరకు రాష్ట్రానికి ఏంసాధించావని చంద్రబాబుని ప్రశ్నించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, హక్కులు ఒక్కటికూడా చంద్రబాబు సాధించలేకపోయారన్నారు. అన్ని రాష్ట్రాలకు ఇచ్చినట్టే ఇవ్వటంలో ప్రత్యేకత ఏమీలేదన్నారు. రాష్ట్రంలో అత్యంత అవినీతిపరుడు చంద్రబాబేనన్నారు. రాష్ట్ర ప్రజలు బిజెపి, టిడిపిపై తీవ్రమైన వ్యతిరేకతతో ఉన్నారన్నారు. బిజెపిపై తప్పు చేసి చంద్రబాబు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దుర్మార్గపు ఆలోచన చేసి ఇప్పుడు మళ్లీ నాటకాలు ఆడుతున్నాడని మండిపడ్డారు. సిఎం చంద్రబాబు రాష్ట్రానికి సంబంధించి విషయాలను సీరియస్‌గా తీసుకోరని, ఓటుకు నోటు కేసు, అసెంబ్లీ సీట్ల పెంపు, కమిషన్‌ల విషయంలో మాత్రం సీరియస్‌గా ఉంటారని ఎద్దేవా చేశారు.

విభజన హామీలను కేంద్రం తక్షణమే పరిష్కరించాలి

పోలవరం ప్రాజెక్టుకు పూర్తిస్థాయి నిధులను వెంటనే మంజూరు చేయాలి

ముందుండి పోరాడాల్సిన ప్రతిపక్షం పారిపోయింది: మంత్రి సునీత



గురువారం రామగిరిలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ప్రదర్శనగా వస్తున్న మంత్రి పరిటాల సునీత

రామగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: విభజన హామీల్లో భాగంగా నవ్యాంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత అన్నారు పార్లమెంట్‌లో టీడీపీ ఎంపీల అందోళనలకు మద్ధతుగా రామగిరి మండల కేంద్రంలో విద్యార్థులు, టీడీపీ నాయకులు గురువారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో మంత్రి పరిటాల సునీత పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ బీఅర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. మంత్రి సునీత మాట్లాడుతూ నాడు పార్లమెంట్ సాక్షిగా కాంగ్రెస్‌పార్టీ అన్నదమ్ముల్లా ఉన్న ఉమ్మడి అంధ్రప్రదేశ్‌ను ప్రజల మధ్య చిచ్చుపెట్టి నిర్ధాక్షిణ్యంగా విడదీసిందన్నారు. కట్టుబట్టలతో బయటికి పంపినా పట్టుదలతో మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏపీని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి ఎంతో కృషిచేస్తున్నారన్నారు. ఈనేపథ్యంలో ఏపీకి ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. బుధవారం చేపట్టిన ఏపీ బంద్‌కు అన్ని వర్గాల నుంచి సంపూర్ణ మద్ధతు లభించడం హర్షణీయమన్నారు. ప్రజలు స్వచ్ఛందగా రోడ్లపైకి వచ్చి ప్లకార్డులతో నిరసన తెలిపారన్నారు. హామీల్లో భాగంగా విభజన చట్టంలోని 19 అంశాల్లో ఒక్కటీ అమలుకాలేదని, ఏపీకి కావలసి హామీలు కాదు.. పరిష్కారాలు కావాలన్నారు. మా ముఖ్యమంత్రి 29సార్లు ఢిల్లీకి వచ్చి అడిగినా సహకారం అందించకపోగా..కేంద్రం మా సహనాన్ని పరీక్షిస్తోందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి పూర్తిస్థాయి నిధులు కేటాయించాలని, విశాఖకు రైల్వేజోన్, ప్రత్యేక ప్యాకేజీ నిధులు తదితర హామీలను నెరవేర్చాలన్నారు. రెండేళ్ల క్రితం ప్యాకేజీ ప్రకటించినా నేటికీ ఏమీ చేయకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తాము పోరాడుతుంటే ప్రతిపక్షం డ్రామాలాడుతోందని విమర్శించారు. అంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై పార్లమెంటులో ఎంపీలు చేస్తున్న పోరాటానికి ప్రతి ఒక్కరూ మద్ధతు తెలపాలన్నారు. ప్రతిపక్షం ముందుండి పోరాడాల్సింది పోయి వెనక్కు పారిపోతోందని వ్యాఖ్యానించారు. పార్లమెంటులో ఎంపీలు చేస్తున్న పోరాటానికి ప్రతిఒక్కరూ కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పరంధామయాదవ్, మండల ఇంఛార్జి రామ్మూర్తినాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు ఎల్.నారాయణచౌదరి, కన్వీనర్ సుబ్బరాయుడు, నాయకులు, కస్తూర్బా, నసనకోట గురుకుల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

జననేత ముద్దుకు కన్నీటి వీడ్కోలు

- ప్రభుత్వ లాంఛనాలతో ఎమ్మెల్సీ కృష్ణమనాయుడి అంత్యక్రియలు

- పార్థీవ దేహాన్ని మోసిన వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు



గౌరవ సూచకంగా గాలిలోకి తుపాకులు పేల్చుతున్న పోలీసులు

రామచంద్రాపురం (చిత్తూరు జిల్లా), ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: జననేత, మాజీ మంత్రి, ఎంఎల్‌సి గాలి ముద్దుక్రిష్ణమ నాయుడికి జిల్లా ప్రజలు, అధికార యంత్రాంగం, ప్రతిపక్ష నాయకులు కన్నీటి వీడ్కోలు పలికారు. తమ ప్రియతమ నేతను గౌరవిస్తూ పార్టీలకతీతంగా స్వయంగా వైఎస్‌ఆర్‌సిపి ఎంఎల్‌ఏలు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నారాయణస్వామి, మాజీ ఎంఎల్‌ఏ భూమన కరుణాకర్‌రెడ్డి ముద్దు పార్థీవదేహాన్ని మోశారు. హిందూ సంప్రదాయం ప్రకారం వెంకట్రామాపురంలోని ముద్దు స్వగృహం నుండి అంతిమయాత్ర కార్యక్రమాలు ప్రారంభించి ఆయన పార్థీవదేహాన్ని పాడిపై వుంచారు. పాడిని వైకుంఠ రథంలో వుంచి పుష్పవర్షం మధ్యన శ్మశానవాటికకు యాత్ర ప్రారంభించారు. మధ్యలో దింపుడుగల్లెం వద్ద వుంచి లాంఛనాలు పూర్తిచేసి తిరిగి అంతిమ సంస్కారం వైపుకు అభిమానులు మోసుకువెళ్ళారు. ముద్దు స్వ ంత భూమిలో ఏర్పాటుచేసిన చితిపై వుంచి మంత్రులు అమరనాథరెడ్డి, అచ్చం నాయుడు, దేవినేని ఉమా, పత్తిపాటి పుల్లారావు, కలెక్టర్ ప్రద్యుమ్న, అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి, తదితరులు గౌరవ వందనం చేశారు. పోలీసులు గౌరవ సూచకంగా గాలిలోకి మూడు రౌండ్లు తుపాకులు పేల్చగా ముద్దు చిన్న కుమారుడు గాలి జగదీష్ తలకొరివితో చితికి నిప్పంటించి దహన సంస్కారాలను పూర్తి చేశారు. అభిమానులు ముద్దు అమర్‌రహే అంటూ జోహార్లు అర్పించి అంతిమ వీడ్కోలు పలికారు.

పలువురు రాష్ట్రష నేతలు ముద్దుకు ఘననివాళి

రాష్ట్రానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు ముద్దుక్రిష్ణమ నాయుడుకు ఘననివాళులర్పించారు. మాజీ స్పీకర్ అగరాల ఈశ్వర్‌రెడ్డి, ఎంఎల్ఏ శంకర్ యాదవ్, ఆర్‌కె రోజా, డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నారాయణస్వామి, ఎంఎల్‌సిలు బుద్ధా వెంకన్న, సతీష్‌రెడ్డి, యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, కత్తి నరశింహారెడ్డి, దొరబాబు, గౌనివాని శ్రీనివాసులు, కర్ణాటక మాజీ మంత్రులు రఘుపతి, దివాకర్‌బాబు, తిరుపతి మాజీ ఎంల్ఏలు మోహన్, శంకర్‌రెడ్డి, చదలవాడ క్రిష్ణమూర్తి, తదితరులు ముద్దు పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం వుంచి ఘననివాళులర్పించారు.

సిఎం చంద్రబాబు సొంత జిల్లాలో బడ్జెట్ బంద్ ప్రశాంతం

– తిరుమలకు పూర్తి మినహాయింపు

తిరుమలత్రిరుపతి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయింపుల్లో ఎలాంటి ప్రత్యేకత చూపకుండా తీవ్ర అన్యాయంచేయడంతో వామపక్ష పార్టీలు ఇచ్చిన బంద్ పిలుపునకు బిజెపి మినహా అన్ని రాజకీయ పార్టీలు ఐక్యంగా కదిలాయి. ప్రజాభీష్టంమేరకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సొంతజిల్లాలో చిత్తూరుజిల్లా వ్యాప్తంగా ఈ బంద్ పూర్తి విజయవంతమైంది. యాత్రాస్థలమైన తిరుపతి నగరంతోబాటు జిల్లా కేంద్రం చిత్తూరు, కుప్పం, పలమనేరు, మదనపల్లి, శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి ప్రాంతాల్లో పూర్తిగా రవాణా సౌకర్యం స్తంభించిపోయింది. డిపోల నుంచి ఆర్టీసి బస్సులను ముందస్తుగా బయటకు తీయలేదు. విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూతబడ్డాయి. సినిమా థియేటర్లు మధ్యాహ్నం వరకు మూసివేసి ఆందోళనకారులకు మద్దతు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఎపికి తీవ్ర అన్యాయం చేసిందని, ప్రజల అవసరాలకు తగ్గట్లు బడ్జెట్ ప్రవేశపెట్టకపోయిందని నిరసిస్తూ గురువారం వామపక్ష పార్టీలతోసహా అధికార తెలుగుదేశం, కాంగ్రెస్, వైఎస్సార్సీ నేతలు చేపట్టిన బంద్‌కు జిల్లా ప్రజలు కూడా పూర్తి మద్ధతు తెలిపారు. ఈ బంద్ నుంచి తిరుమలకు పూర్తి మినహాయింపునిచ్చారు. యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించలేదు. తిరుపతి సెంట్రల్ బస్టాండు, అలిపిరి లింకు బస్టాండు నుంచి యదావిధిగా తిరుమలకు ఆర్టీసి బస్సులు నడిచాయి. అత్యవసర సేవలకు జిల్లాలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తలేదు. జిల్లా వ్యాప్తంగా ఉదయం 6 గంటల నుంచే ఆందోళనకారులు ఆయా ప్రాంతాల్లో రోడ్లపైకి చేరి నిరసన తెలిపారు. జిల్లాలోని 14 ఆర్టీసి డిపోల వద్దకు చేరి ఒక్క బస్సు కూడా బయటకు రానీయకుండా అడ్డుకున్నారు. అంతేగాక బుధవారం రాత్రి తిరుపతికి చేరిన తమిళనాడు, కర్నాటక ఆర్టీసి బస్సులను పూర్తిగా బస్టాండుకే పరిమితం చేశారు. తిరుపతి నుంచి ప్రక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిన అన్ని ఎపిఎస్‌ఆర్టీసి సర్వీసులను రద్దుచేశారు. దీంతో తిరుపతితోబాటు చిత్తూరులోనూ ప్రయాణీకులు బస్టాండులో అవస్థలు ఎదుర్కొన్నారు. బడ్జెట్ బంద్‌నుంచి తిరుమలకు మినహాయింపునివ్వడంతో భక్తులకు ఇబ్బందులు తలెత్తలేదు.అయితే బంద్‌తో తిరుమలకు భక్తులు కూడా పెద్దగా రాలేదు. యధావిధిగా ఆర్టీసి బస్సులు నడిచాయి.

రెసిడెన్షియల్ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి



గురువారం సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న సిఎస్ జోషి

నాణ్యమైన భోజన, వసతిని కల్పించాలి

ఇంటర్ పరీక్షలు, సెట్ల నిర్వహణలో జాగ్రత్త తీసుకోండి

20శాతం విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం

వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోండి

టెండర్లు పూర్తయిన ఇళ్లకు పనులు వేగంగా జరిగేలా చూడండి

ఉన్నతాధికారులతో సిఎస్ డా.ఎస్.కె.జోషి సమీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.కె.జోషి అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, మహిళా సంక్షేమం, విద్యాశాఖ, ఇంధనం, గృహనిర్మాణం, రవాణ, మున్సిపల్, పంచాయితీరాజ్, పర్యాటకశాఖ, యువజన సంక్షేమం, వైద్య ఆరోగ్య శాఖ, కార్మికశాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి అడ్మిషన్ అందించేలా చర్యలు తీసుకోవడంతో పాటు హాస్టళ్లు, కళాశాలలు, పాఠశాలలకు గ్రేడింగ్ ఇచ్చే విధానాన్ని రూపొందించాలని సిఎస్ ఆదేశించారు. వివిధ సంక్షేమ శాఖల ద్వారా అమలవుతున్న స్వయం ఉపాధి పథకాలు శిక్షణా కార యక్రమాలు, విద్యా సౌకర్యాలు, విదేశీ విద్యా పథకం తదితర అంశాలపై చర్చించారు. గిరిజన సహకార సంస్థ ద్వారా ఆర్థిక కార్యకలాపాలను మరింత విస్తృతపరచాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ డెవలప్‌మెంట్ ఫండ్ నిధుల వ్యయాన్ని పెంచాలన్నారు. వివిధ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత విద్యాసంస్థలలో మరిన్ని సీట్లు పొందేలా చూడాలన్నారు. స్టడీ సర్కిళ్ల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ యువత ఉద్యోగ అవకాశాలు పొందేలా శిక్షణా కార్యక్రమాలను ఉండాలన్నారు. భూపంపిణీ పథకం ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారుల భూములను పరిశీలించి వ్యవసాయం చేసేలా సహకారం అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్, సాంకేతిక విద్యా కళాశాలలో అడ్మిషన్లు, ఉత్తీర్ణత, ఉపాధి శిక్షణ, పరిశోధన, ఎస్ఎస్ఏ, ఆర్ఎంఎస్ఏ నిధుల వినియోగం మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలపై సమీక్షించారు. నాణ్యమైన భోజన వసతిని కల్పించాలన్నారు. ఈ నెలలో ప్రారంభమయ్యే ఇంటర్ పరీక్షలు, వివిధ సెట్ల నిర్వహణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో వ్యవసాయానికి 24గంటల విద్యుత్ అందిసు ్తండడంతో పీక్ డిమాండ్ 9,460 మెగా చేరుకుందని, గత సంవత్సరంలో పోలిస్తే 20శాతం డిమాండ్ పెరిగిందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థలో 17,000 మెగా వాట్ల డిమాండ్‌ను తట్టుకునేలా పటిష్ట పరచాలన్నారు. ఈ వేసవిలో పీక్ డిమాండ్ 11వేల మెగావాట్లకు చేరుకుంటుందని అంచనా వేసినట్లు అధికారుల తెలిపారు. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకుని ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సిఎస్ అధికారులు సూచించారు. 2014లో రాష్ట్రంలో స్థాపిత సామర్థ్యం 7778 మెగా వాట్లు ఉంటే ప్రస్తుతం 15210 మెగావాట్లకు చేరుకుందన్నారు. 9780 మెగావాట్ల ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని అధికారులు వివరించారు. సోలార్ ద్వారా 3100 మెగా వాట్ల విద్యుత్ గ్రిడ్‌కు కనెక్ట్ చేశామన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి సంబంధించి రాష్ట్రంలో 1,73,406 గృహాలకు టెండర్లు ఫైనలైజేషన్ కాగా 1, 38,795 గృహాలు గ్రౌండ్ కాగా 5824 గృహాలు పూర్తయినట్లు సిఎస్ తెలిపారు. టెండర్లు పూర్తయిన గృహాలన్ని పూర్తి అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను కోరారు. డబుల్ బెడ్ రూం ఇండ్లకు సౌభాగ్య పథకం ద్వారా విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.రహదారులు, భవనాల శాఖకు సంబంధించి జాతీయ రహదారుల భూసేకరణ వేగవంతం చేయాలని సిఎస్ సూచించారు. రోడ్లు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రహదారులపై బ్లాక్ స్పాట్స్, బ్లైండ్ కర్వ్‌లను సరిచేయడంతో పాటు తగు సూచికలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టరేట్లు, ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయాల నిర్మాణాలను త్వరితగిన పూర్తిచేయాలన్నారు. రాష్ట్రంలో 7440 కోట్లతో 5150 కిలోమీటర్ల సింగిల్‌లైన్‌ను డబుల్ లైన్‌లుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించి 2890కిలోమీటర్లు పూర్తిచేశామన్నారు. మండలాల నుంచి జిల్లా హెడ్ క్వాటర్లకు డబుల్ లేన్‌కు సంబంధించి 950 కిలోమీటర్లు పూర్తిచేశామని, 163 బ్రిడ్జికమ్ చెక్ డ్యాంలు 5300 కిలోమీటర్ల మేర రహదారులను రెన్యువల్ చేశామని సిఎస్‌కు వివరించారు. పంచాయితీరాజ్ శాఖకు సంబంధించి వాటర్ షెడ్ పథకాల ద్వారా ఫలితాలను స్టడీ చేయాలన్నారు. పిఎంజిఎస్‌వై, డిడియు కెజివై, నరేగా, రూర్బర్, నీరాంచల్, పిఎంకె ఎస్‌వై, స్వచ్ఛ భారత్ మిషన్ తదితర అంశాలపై చర్చించారు. వడ్డీలేని రుణాలు, అభయహస్తం, భీమా యోజనపథకాలపై సమీక్షించారు మున్సిపల్ శాఖకు సంబంధించి మెట్రో వాటర్ వర్క్స్, స్మార్ట్ సిటీస్, అమృత్,మెప్మా, హెచ్ఎండిఎ, జిహెచ్ఎంసిలపై సమీక్షించారు. జలమండలి విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్‌లైన్ బిల్డింగ్ పర్మిషన్స్, ఎస్ఆర్‌డిపి, మాస్టర్ ప్లాన్, ఇంటిగ్రేటెడ్ లపై ప్రజెంటేషన్ ఇవ్వాలన్నారు. అర్బన్ లోకల్ బాడీల పనితీరుపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్‌ను తీసుకోవాలన్నారు. పర్యాటక శాఖకు సంబంధించి డ్రాఫ్ట్ పాలసీని రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక కార్యదర్శులు అజయ్‌మిశ్రా, చిత్రారామచంద్రన్, ముఖ్యకార్యదర్శులు సునీల్ శర్మ, వికాస్‌రాజ్, టిఎస్ ట్రాన్స్ కో సిఎండి ప్రభాకర్‌రావు, కార్యదర్శులు నవీన్‌మిట్టల్, వెంకటేశం, మహేశ్‌దత్ ఎక్కా, జగదీశ్వర్, అనితారాజేంద్ర, దానకిషోర్, చిరంజీవులు, జ్యోతి బుద్ధ ప్రకాష్‌లతో పాటు అశోక్, నీతు ప్రసాద్, క్రిస్టనా చొగ్త, ప్రవీణ్‌కుమార్, పౌలోమిబసు, రఘుమారెడ్డి, రమణారావు, గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గురువారం హైదరాబాద్‌లో వన్యప్రాణి, పర్యావరణ సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ మధుసూదనాచారి

పర్యావరణాన్ని కాపాడుకోవాలి: స్పీకర్

వన్యప్రాణి, పర్యావరణ అసెంబ్లీ కమిటీ సమావేశం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,ఫిబ్రవరి8: హరిత విప్లవం, అప్రమత్తత ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవాలని అసెంబ్లీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి పిలుపు నిచ్చారు. రెండు జీవనదులైన కృష్ణా,గోదావరి పరివాహక ప్రాంతం మధ్యలో విస్తరించి ఉన్న తెలంగాణలో అద్భుతమైన అటవీ ప్రాంతాలు, సహజ ఆవాసాలు,ప్రకృతి రమణీయ ప్రాంతాలు ఎన్నో ఉన్నాయని,వాటిని పరిరక్షించు కోవటంతో పాటు పర్యాటకంగా దేశంలోనే గొప్ప ప్రాంతాలుగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకోవాలని, అందుకోసం అటవీ శాఖ, పర్యాటక శాఖలు తోడు అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. వన్యప్రాణి, పర్యావరణ పరిర క్షణపై ఏర్పాటైన కమిటీ తొలి సమావేశం గురువారంనాడు అసెంబ్లీలోని కమిటీ హాల్‌లో జరిగింది. దీనికి స్పీకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ ప్రాణాల రక్షణకు తోడు,అటవీ సంపదను కాపాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం తీసుకోవాల్సి న చర్యలు, పెద్ద ఎత్తున ఎకోటూరిజం అభివృద్ధిపై సమగ్రమైన నివేదిక తయారు చేయాలని, దానిని అసెంబ్లీ కమిటీ తరఫున ప్రభుత్వానికి పంపుదామని స్పీకర్ కమిటీ సభ్యులకు సూచించారు.ప్రపంచాన్ని పీడిస్తున్న సమస్యల్లో ముఖ్యమైనది పర్యావరణ కాలుష్యం,పరిస్థితి ఇలాగే ఉంటే మనిషి భూమిని వదిలి వెళ్ళాల్సి వస్తుందని శాస్త్ర వేత్తలు చెప్పటం బాధాకరమన్నారు.అరుదైన జంతుజాలం అంతరించే పరిస్థితి వచ్చిందన్నారు. వన్యప్రాణి. పర్యావరణ పరిర క్షణకు అటవీశాఖ తరఫున చేపట్టిన కార్యక్రమాలు, పథకాలపై సమావేశంలో పిసిసిఎఫ్ పికె ఝా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. సభ్యులు అడిగిన పలు ప్రశ్నలు,అనుమానాలను అటవీశాఖ ముఖ్యకార్యదర్శి రజత్‌కుమార్, పిసిసిఎఫ్ పికె ఝా నివృత్తి చేశారు.వేట నియంత్రణకు పోలీసులు,అటవీ సిబ్బందితో ఉమ్మడి నియంత్రణకు చర్యలు తీసుకుంటామని, పర్యావరణ హిత టూరిజం అభివృద్ధికి త్వరలోనే ఒక సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపు తామని ముఖ్యకార్యదర్శి రజత్‌కుమార్ అన్నారు. భారీ ఎత్తు న 2077 మంది కొత్త నియామకాల ద్వారా అటవీశాఖ బలో పేతం అవుతుందని,కమిటీ సూచనలను పరిగణలోకి తీసుకుని సమర్థవంతంగా పరిరక్షిస్తామని పిసిసిఎఫ్ హామీ ఇచ్చారు. కోతుల బెడద, అడవి పందుల విధ్వంసం అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని,లోకోస్ట్ ప్రయోగాల ద్వారా త్వర లోనే పైలెట్ ప్రాజెక్టును మొదలు పెడతామన్నారు. అటవీ భూమిని కాపాడేందుకు ఇప్పటికే నాలుగు వేల రెండు వందల కిలోమీటర్ల మేర కందకాల తవ్వకం పూర్తి అయిందన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు పట్టణ ప్రాంతాలకు సమీ పంలో ఉన్న అటవీ ప్రాంతాల్లో అర్బన్ పార్కులను పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. అటవీశాఖ ఉన్నతా ధికారుల ఆహ్వానం మేరకు హరితహారం, అటవీ పునరుద్ధరణ చర్యలు, అర్బన్ పార్కుల సందర్శనను కమిటీ త్వరలోనే చేపడుతుందని స్పీకర్ ప్రకటించారు. అసెంబ్లీ కమిటీ హాల్‌లో జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్సీలు సభ్యులు లక్ష్మణ్‌రావు, ఫరీ దుద్దీన్, ఎమ్మెల్యేలు జలగం వెంకటరావు, కిషన్‌రెడ్డి, దివాకర్‌రావు, బాపూ రావు రాథోడ్,గువ్వల బాలరాజు హాజరయ్యారు. అటవీశాఖ ముఖ్యకార్యదర్శి రజత్‌కుమార్, పిసిసిఎఫ్ పికె ఝా, సిఎం ఓఎస్డీ ప్రియాంక వర్గీస్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు, అటవీ శాఖ ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులకు స్వర్ణయుగం

- జిల్లా ఆసుపత్రిలో ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు జర్నలిస్టులకు సేవలు అందించేందుకే వెల్‌నెస్ సెంటర్

- జిల్లాలో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు కార్యక్రమం ఏర్పాటు: మంత్రి హారీష్‌రావు

ప్రభాతవార్త ప్రతినిధి / సంగారెడ్డి

రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులకు స్వర్ణయుగం వచ్చిందని మంత్రి టి.హారీష్‌రావు అన్నారు. గురువారం జిల్లా కేంద్ర ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన వెల్‌నెస్ కేంద్రం ప్రారంభోత్సవ కార్యాక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డితో కలసి విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హారీష్‌రావు మాట్లాడుతూ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, జర్నలిస్టులకు వైద్య సేవలు అందించేందుకు వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వెల్‌నెస్ కేంద్రం ద్వారా సుమారు 63,686 మందికి వైద్య సేవలు అందించనున్నట్లు మంత్రి తెలిపారు. వారిలో 30,380 మంది ఉద్యోగులు, 27,456 మంది విశ్రాంత ఉద్యోగులు, 3,850 మంది జర్నలిస్టులు ఉన్నారని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో వైద్య రంగం నూతన శకానికి నాంది పలికిందన్నారు. జిల్లాలో మొట్టమొదటి ఐసియూ మాతా శిశు ఆసుపత్రి నవజాత శిశువుల ఇంటెన్సివ్ కేర్ యూనిట్ డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలో జిల్లా కేంద్ర ఆసుపత్రిలో కార్డియాలజీ యూరాలజీ విబాగాలను కూడ ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. పాత ప్రభుత్వాసుపత్రిని ఆధునీకరించేందుకు ఫేస్‌లిఫ్ట్ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. 30 ఏళ్లపై బడిన వారందరికి నాన్ కమ్యూనికబుల్ డిసెజెస్‌కు సంబంధించిన స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో 30 ఏళ్ల పైబడిన వారు సుమారు 9 లక్షల జనాభా ఉండగా వారిలో 2.10 లక్షల మందికి స్క్రీనింగ్ టెస్టు నిర్వహించడం జరిగిందన్నారు. స్రీనింగ్ టెస్టులో ఏదైన ఆరోగ్య సమస్య ఉన్నట్లు నిర్ధారణ అయితే వారిని రిఫరల్ క్యాంప్‌కు పంపడం జరుగుతుందన్నారు. దీనికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుందన్నారు. జిల్లాలో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు కార్యక్రమం చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఎలక్రానిక్ హెల్త్ రికార్డుతో జనాభాకు సంబంధించిన అన్ని వివరాలను నమోదు చేయడం జరుగుతుందని తద్వారా ఎప్పుడైన అస్వస్థతకు గురైతే ఆ రోగి యొక్క పూర్వ పరిస్థితిని ఎలక్ట్రానిక్ రికార్డు ద్వారా తెలుసుకునే సౌలభ్యం కలుగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా ఆసుపత్రిలో సుమారు 5,392ప్రసవాలు చేయడం జరిగిందన్నారు. సాధారణ ప్రసవాలకే మొగ్గు చూపుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయిన ప్రతి ఒక్కరికి కేసీఆర్ కిట్లను అందిస్తున్నామన్నారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై విశ్వాసం పెరిగిందన్నాడానికి ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల శాతమే నిదర్శనమన్నారు. వైద్య రంగానికి పూర్వవైభవాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం ఆహ్నారిషలు కృషి చేస్తున్నదన్నారు. జిల్లాలో గతంలో599 పడకలున్న ఆసుప్రతులు ఇప్పుడు 12 వందల పడకల ఆసుపత్రులుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగిందన్నారు. కరస్‌గుత్తి, మిర్జాపూర్, కల్హేర్ వంటి మారుమూల ప్రాంతాల్లో కూడ 3 పడకల ఆసుపత్రి నుండి 30 పడకల ఆసుపత్రికి అప్‌గ్రేడ్ చేయడడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రులకు త్వరలో వైద్య శాఖలో వివిధ హోదాలలో 10 వేల నియమాకాలు, చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎఎన్ఎంల సేవలు ప్రజలకు మరింత చేరువ అవ్వాలన్ని ఉద్దేశ్యంతో సంగారెడ్డి జిల్లాలో 242 మంది ఎఎన్ఎంలకు స్కూటీలు అందజేశామన్నారు. సంగారెడ్డి పట్టణానికి బైపాస్ రోడ్డుకావాలని స్థానిక శాసన సభ్యులు చింతాప్రభాకర్ కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. నేషనల్ హైవే ఆథారిటీ ఆప్ ఇండియా నిధులతో సుమారు 3,234 కోట్ల రూపాయలతో నాందేడ్ నుండి ఆకోలకు రోడ్డు పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు మంత్రి తెలిపారు. అందులో భాగంగా సుమారు 8.5 కిలో మీటర్ల బైపాస్ రోడ్డు సంగారెడ్డి రానున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చాల ఏళ్లుగా ప్రభుత్వాలతో ఉద్యోగుల ఆరోగ్య పథకం రూపొందించాలని ప్రయత్నించిన్పటికి ఫలితం లేకుండా పోయిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యానికి ఉన్న ప్రాముఖ్యతను గుర్తించి ఉద్యోగులు, జర్నలిస్టులు ఆరోగ్య పథకాన్ని దేశంలో ఎక్కడ లేని విదంగా రూపొందించడం జరిగిందన్నారు. ఇతర రాష్ట్రాలు కూడ ఇటువంటి పథకాన్ని ఆసక్తిగా ఆద్యాయనం చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి స్పెషాలిటీ ట్రిట్‌మెంట్‌లు చేయడం జరుగుతుందన్నారు. ఐ.సి. యూలు ఏర్పాటు చేసి కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. ఆసుపత్రుల అభివృద్ధిలో భాగంగా ఆధునాతన వైద్య పరికరాలు ,ప్రసవ గదుల ఆధునీకరణ, మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా గాంధీ ఆసుపత్రిలో ఇన్‌ఫెర్‌లిటీ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం రోగం వచ్చిన తరువాత చికిత్స కాకుండా రోగం రాకముందే నివారణ చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. రోగాల బారిన పడకుండా ఉండాలంటే ఆహార అలవాట్లు జీవన శైలీలో మార్పు అవసరమని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. శాసన సభ్యులు చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులు, జర్నలిస్టుల కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు వెల్‌నెస్ సెంటర్‌లో డాక్టర్లు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ఈ వెల్‌నెస్ సెంటర్‌లో వివిద రకాల మందులను అందుబాటులో పెటామన్నారు.ఈ పారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు చైర్‌పర్సన్ రాజమణి మురళీ యాదవ్, శాసన మండలి సభ్యులు భూపాల్‌రెడ్డి, పాతూరి సుధాకర్‌రెడ్డి, రాములు నాయక్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, ప్రెస్ ఆకాడమీ చైర్మన్ అల్లం నారాయణ,జిల్లా కలెక్టర్ మాణక్కరాజ్‌కణ్ణన్, జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు అసిస్టెంట్ కలెక్టర్ జితేష్, వి.పాటిల్ గ్రంథాలయ చైర్మేన్ నరహరి రెడ్డి సిడసి చైర్మేన్ విజయేందర్‌రెడ్డి, రాష్ట్ర బెవరేజేస్ కార్పోరేషన్ చైర్మన్ దేవి ప్రసాద్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజుగౌడ్, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



గురువారం సంగారెడ్డి వెల్‌నెస్ సెంటర్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి హారీష్‌రావు

ఆర్టీసి సిబ్బందికి, అధికారులకు ఉపయుక్తంగా డైరెక్టరీ: ఎండి. రమణారావు

హైదరాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: సరికొత్త హంగులతో రూపుదిద్దుకున్న టిఎస్ఆర్టీసీ టెలిఫోన్ డైరెక్టరీని సంస్థ ఎండి జివి. రమణారావు గురువారం ఆవిష్కరించారు. ఈడైరీలో సంస్థకు చెందిన ఉన్నతాధికారులు ఫోన్‌నెంబర్లతోపాటు జోనల్, రీజినల్ కార్యాలయాల్లోని ప్రధాన అధికారులతో పాటు అక్కడి ఫ్యాక్స్, ఇంటర్ కం నెంబర్లతో పాటు ముఖ్యమైన ప్రభుత్వ శాఖలు, కాంటాక్టు నెంబర్లను టెలిఫోన్ డైరెక్టరీతో పొందుపరిచారు. టిఎస్ఆర్టీసి ఆవిర్భవించిన తర్వాత తొలిసారిగా ఎండి ఆదేశాల మేరకు సంస్థకు చెందిన ప్రజా సంబంధాల శాఖ ఈసమగ్ర నెంబర్లతో కూడిన టెలిఫోన్ డైరెక్టరీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈసందర్భంగా ఎండి రమణారావు మాట్లాడుతూ గతంలో ఉమ్మడిగా ఉన్నప్పుడు ఎపిఎస్ఆర్టీసీ డైరెక్టరీ ఉండేదని, ఇప్పుడు ప్రత్యేకంగా టిఎస్ఆర్టీసీ టెలిఫోన్ డైరెక్టరీని రూపొందించి అందరికీ అందుబాటులోకి తీసుకరావడం జరిగిందన్నారు. ఎంతో ప్రయాసాలకోర్చి సమగ్రంగా టెలిఫోన్ నెంబర్లను సేకరించి డైరెక్టరీని రూపొందించడం అభినందనీయమంటూ సంస్థ ఉద్యోగులకు సిబ్బందికి, అధికారులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఈడిలు సత్యనారాయణ, రవీందర్‌లతోపాటు ఇతర ఉన్నతాధికారులు, సీనియర్ పబ్లిక్ రిలేషణ్ మేనేజర్ జి.ఆర్. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్‌కు సన్మానం

హైదరాబాద్, పిబ్రవరి 8, ప్రభాతవార్త: తెలంగాణ హోంగార్డుల సంఘం అధ్యక్షుడు, ఎం.ఎల్.ఎ శ్రీనివాస్ గౌడ్‌ను హోంగార్డుల సంఘం నేతలు గురువారం సన్మానించారు. నాంపల్లిలోని గృహకల్పలో గల శ్రీనివాస్ గౌడ్ కార్యాలయంలో ఈ సన్మానం జరిగింది. హోంగార్డుల సమస్యలను సర్కారు పరిష్కరించిన విషయంలో సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ చొరవ చూపినందుకు ఆయన్ను సన్మానించారు. హోంగార్డుల సంఘం అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రాజేందర్ సహా పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ హోంగార్డుల సమస్యలను సిఎం కెసిఆర్ ఎంతో ఆలోచించి పరిష్కరించారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా హోంగార్డులకు వేతనాలతో పాటు ఇతర అలవెన్సులు రాష్ట్రంలో లభిస్తున్నాయని ఆయన తెలిపారు. ఇందుకుగానూ సిఎం కెసిఆర్‌తో పాటు హోం మంత్రి నాయిని నరసింహా రెడ్డి, డిజిపి మహేందర్‌రెడ్డిలు ఎంతో కృషి చేశారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కాగా హోం గార్డులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా సర్కారు దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం అయ్యేలా చూస్తానని ఆయన చెప్పారు. హోంగార్డుల సమస్యలపై సర్కారు మొదటి నుంచి సానుకూలంగా వుందని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. హోంగార్డుల సంఘం అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ హోం గార్డుల సమస్యలపై సర్కారు స్పందించిన తీరును అభినందించారు. హోం గార్డులు కోరుకున్నదానికంటే సర్కారు ఎక్కువ ఇవ్వడం సంతోషకరమని అన్నారు. ఈ వి షయంలో సర్కారుకు హోంగార్డులు ఎల్లవేళలా రుణపడి వుంటారని ఆయన తెలిపారు.

రసాయనిక ఎరువుల వాడకంపై రైతుల్లో అవగాహన

హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: వ్యవసాయ పంటల సాగులో రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని తెలంగాణ వ్యవసాయ శాఖ నిర్ణయించింది. ఇందుకు రైతుల్లో అవగాహన తీసుకువచ్చేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్రంలో పంటల సాగుకు రైతులు రసాయనిక ఎరువులను మోతాదుకు మించి వాడుతున్నారు. దీంతో సారవంతమైన భూమి నిస్సారంగా మారుతోంది. మరికొద్ది రోజులు రసాయనిక ఎరువులను ఈవిధంగా వాడితే పురుగుమందుల అవశేషాలు పంట ఉత్పత్తిలో కలిసి ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపించే ప్రమాదం ఉందని ఇప్పటికే వ్యవసాయ రంగ నిపుణులు హెచ్చరించారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శాఖ ఆదిశగా చర్యలు చేపట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆహార పంటలైన వరి, మొక్కజొన్న, కందులు, పెసర, మినుములు, బొబ్బరతోపాటు, కూరగాయలను పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారు. అయితే చాలా కాలంగా సంప్రదాయ పద్ధతులకు అలవాటు పడిన రైతులు ఎప్పుడూ ఒకే రకమైన రసాయనిక ఎరువులను వినియోగించడం అలవాటు చేసుకున్నారు. దీంతో దుష్ఫలితాలు వస్తాయని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. గత ఖరీఫ్ సీజనులో ఒక్క వరి పంటపైనే మోతాదుకు మించి విష గుళికలను వాడినట్లు అధికారులు తేల్చారు. కాగా పురుగుమందుల వాడకాన్ని తగ్గించేందుకు భూసార పరీక్షలు కీలకం కానున్నాయి. అందుకే మండల వ్యవసాయ అధికారులకు మినీ భూసార పరీక్షల కిట్లను ప్రభుత్వం అందిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే అన్ని జిల్లాల్లో మినీ కిట్లను సరఫరా చేశారు. ఈ మినీ కిట్లతో మట్టి నమూనాలు సేకరించి నెల రోజుల్లోపునే రిజల్ట్ వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. మార్చి 30వ తేదీ వరకూ పరీక్షలు పూర్తి చేసి 30వ తేదీ నాటికి వాటి ఫలితాలు వచ్చేలా చర్యలు చేపట్టారు. వీటి ఆధారంగా సేంద్రీయ ఎరువులు ఏ మోతాదులో వాడాలో రైతులకు వివరించనున్నారు. రైతులకు సరైన సలహాలు, సూచనలు ఇచ్చే సిబ్బంది, అధికారులు లేకపోవడంతో రైతులు ఇప్పటి వరకూ తమకు తోచిన మందులనే వాడుతున్నారు. రైతులే స్వయంగా డీలర్ల వద్దకు వెళ్లి పంటల పరిస్థితిని వివరిస్తే వారిచ్చే మందులనే వినియోగించేవారు. దీంతో రసాయనిక ఎరువుల వాడకం నుండి రైతులను దూరం చేసి, సేంద్రీయ ఎరువల వైపు మళ్లేలా వారిని ప్రోత్సహించేందుకు సన్నద్ధమవుతోంది. అంతేకాకుండా వ్యవసాయ శాఖ అధికారలు సిఫారసు లేనిదే మందులు అమ్మరాదని డీలర్లకు కూడా నోటీసులు జారీ చేయాలని నిర్ణయించారు. పశువులనుండి వచ్చే పేడ, ఇతర వ్యర్థ పదార్ధాలను సేంద్రీయ ఎరువులుగా పంటలకు వాడుకోవాలని చెబుతున్నారు.

కెటిఆర్‌పై కాంగ్రెస్ నేతల ముప్పేట దాడి

సిబిఐ కేసు భయంతోనే మోడీ వద్ద మోకరిల్లిన వైనం

దోచుకున్న సొమ్ము దాచుకునేందుకే విదేశీటూర్లు: రేవంత్‌రెడ్డి

దేశం కోసం ప్రాణాలిచ్చిన పార్టీ కాంగ్రెస్

మోసాలు అబద్ధాల చరిత్ర టిఆర్ఎస్‌ది: దాసోజు

సంస్కారహీనుడు కెటిఆర్: మర్రి శశిధర్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: ఐటి, పరిశ్రమల మంత్రి కెటి రామారావు వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు ముప్పేట దాడికి దిగారు. మూకుమ్మడి విమర్శలు చేయడంతోపాటు కెటిఆర్ సవాల్‌కు సైఅన్నారు. కాంగ్రెస్ పార్టీ లోఫర్ పార్టీ అన్న కెటిఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు వేర్వేరు సమావేశాల్లో విమర్శలు గుప్పించారు. అసెంబ్లీ ప్రెస్‌హాల్‌లో రేవంత్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం నుంచి తెలంగాణకు రావాల్సిన వాటాపై టిఆర్ఎస్ ఎంపిలు ప్రశ్నించకుండా మోడీకాళ్ల వద్ద మోకరిల్లారని, పార్లమెంట్‌లో ఆంధ్రా ఎంపిలు పోరాడుతూ ఉంటే టిఆర్ఎస్ ఎంపిలు మాత్రం మోడీకి మద్దతు పలికారని విమర్శించారు. సిబిఐ కేసుల భయంతోనే సిఎం తనపార్టీ ఎంపిలకు ఆదేశాలు ఇచ్చారని ఆరోపించారు. తెలంగాణకు మొదటి సిఎం దళితున్ని చేస్తానన్న కెసిఆర్ మాట ఎటు పోయిందని ప్రశ్నించారు. డిసెంబరు 31,2017లోగా మిషన్ భగీరథతో నీళ్లు ఇస్తామని లేక పోతే ఓట్లు అడగమని అన్న కెసిఆర్ సవాల్ ఏమైందని, దీనిపై కెటిఆర్ స్పందించాలన్నారు. రెండు లక్షల డబుల్ బెడ్‌రూమ్‌లు కట్టిస్తామన్న లేకపోతే ఓట్లు అడగ నన్నది కెసిఆర్ అన్నది నిజం కాదా అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ అంటేనే లత్కోరు పార్టీ అని, దాన్ని నడుపుతున్నది చీటర్స్ ఫ్యామిలీ అన్ని విమర్శించారు. దోచుకున్న సొమ్మును విదేశాల్లో దాచుకునేందుకే కెటిఆర్ విదేశీటూర్లకు వెళుతున్నారని ఆరోపించారు. మంత్రి కెసిఆర్ విదేశీ పర్యటనల్లో ఎంత ఖర్చు చేశారు, ఎన్ని పెట్టుబడులు తెచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంస్కార హీనుడు కెటిఆర్, సహార కుంభకోణం, ఇఎస్ఐ కేసుల్లో కెసిఆర్ జుట్టు మోడికీ చిక్కిందని, అందుకే భయపడి కెసిఆర్ మోడీకి మోకరిల్లుతున్నారని రేవంత్ ఆరోపించారు.

చిట్టినాయుడులా మాట్లాడుతున్న కెటిఆర్: దాసోజు శ్రవణ్

అధికార మదంతో కెటిఆర్‌కు పైత్యం పెరిగి సినిమాల్లో చిట్టినాయుడులా మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌ను లోఫర్ అన్న కెటిఆర్ వైట్ కాలర్ దొంగ అని, టిఆర్ఎస్ బ్రోకర్ల రాష్ట్ర సమితి అని విమర్శించారు. తెలంగాణను మోడీ కించ పరిస్తే కెటిఆర్‌కు కనబడదా, టిఆర్ఎస్, మోడీ రహస్య ఎజెండా ఏంటని అని ప్రశ్నించారు. కేంద్రం నుంచి నిధులు సాధించలేని దద్దమ్మ కెసిఆర్ అని విమర్శించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన పార్టీ కాంగ్రెస్ అని, ప్రాణత్యాగాలకైనా సిద్ధపడి సైన్యంలో పని చేసిన ఉత్తమ్‌ను విమర్శించే స్థాయి కెటిఆర్‌ది కాదన్నారు. తెలంగాణకు ఐటిఆర్‌ను తీసుకురాని సన్నాసి కెటిఆర్ అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ లోఫర్ అయితే అదే పార్టీలో పుట్టిన కెసిఆర్ కూడా లోఫరేనా అని ప్రశ్నించారు. దుబాయ్‌కి మనుషులను రవాణా చేసిన చరిత్ర, దొంగనోట్ల మార్పిడి చరిత్ర కెసిఆర్‌దని ఆరోపించారు. టిఆర్ఎస్‌లో చేరిన డి.శ్రీనివాస్, కె.కేశవరావు, ఎంపిలు సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు లోఫర్‌లేనా కెటిఆర్ చెప్పాలన్నారు. వారికి ఏమాత్రం ఆత్మగౌరవం ఉన్నా టిఆర్ఎస్ నుంచి బయటికి రావాలన్నారు. ఉద్యమ కారులను రెచ్చగొట్టి 1500మందిని ఆత్మహత్యలకు ఉసిగొల్పిన నరహంతక చరిత్ర కెసిఆర్‌దని విమర్శించారు. రాయలసీమ ఫ్యాక్షనిజం పోయి టిఆర్ఎస్ ఫ్యాక్షనిజం మొదలైందని, నర హంతక పార్టీగా మారిందన్నారు. కెటిఆర్ ఓడి పోతామనే ఫ్రస్టేషన్‌తో పిచ్చిపిచ్చిగా మాట్లాడు తున్నారని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి ఇంజెక్షన్‌లు ఇప్పించాలని సూచించారు. చాలెంజ్ చేసే నైతికత కెసిఆర్‌కు, కెటిఆర్‌కు లేదన్నారు. దేశం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టిన పార్టీ పార్టీ అని, మోసాలు అబద్ధాల చరిత్ర టిఆర్ఎస్‌దని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిందని, తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని, ఉద్యమ ఫలితాలను హోల్‌సేల్‌గా తెలంగాణ ద్రోహులకు తాకట్టుపెట్టిన ద్రోహుల పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని విమర్శించారు.మంత్రి పదవిలో ఉంటూ గాదెకింద పందికొక్కులా తెలంగాణను దోచుకుంటు న్నారని దాసోజు విమర్శించారు.

సంస్కారహీనుడు కెటిఆర్: మర్రి శశిధర్‌రెడ్డి

మంత్రి కెటిఆర్ చాలా దిగజారి పోయి మాట్లాడు తున్నారని మాజీమంత్రి మర్రి శశిధర్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్‌ను లోఫర్ పార్టీగా మాట్లాడడం కెసిఆర్ పెంపకానికి, కెటిఆర నడవడికి నిదర్శనమన్నారు. మోడీ సొంత రాష్ట్రంలో ముచ్చెమటలు పట్టించిన ఘనత రాహుల్‌దని నువ్వెంత, నీ అయ్యెంత అనడం అనడం సంస్కారంగా ఉందా, ఇదేనా రాజకీయాలలో ఒరవడిఅని ప్రశ్నించారు. గొప్ప చరిత్ర కాంగ్రెస్ పార్టీదని పేర్కొన్నారు. కెటిఆర్ సవాల్‌ను ఉత్తమ్ సవాల్‌గా తీసుకుంటే శికండి రాజకీయాలు అనడాన్ని ఎలా తీసుకోవాలన్నారు. తెలంగాణ ఇచ్చిన తరువాత కెసిఆర్ కుటుంబం అంతా సోనియాను కలిసిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు.

లెహంగా సోయగం



పెళ్లి అనగానే అనేకులు లెహంగా చోళీలతో ఉన్న డ్రెస్‌లనే ధరిస్తున్నారు. వీటిని కూడా లెహంగా డ్రెస్‌లనే అంటారు. పెళ్లి కూతురు ఈ డ్రెస్‌లో నిండుగా, మెరిసే ముత్యంలా కనిపిస్తుంది. సంప్రదాయబద్ధంగా కనిపించడమే. మరి మీరు పెళ్లికి వెళ్లేం దుకు సిద్ధపడుతున్నారా? అయితే ఆలస్యం ఎందుకు షాపింగ్ చేసేయండి...

యాపిల్, బాదం హల్వా

కావలసినవి



యాపిల్ పండ్లు-నాలుగు, పంచదార-ముప్పావు కప్పు, పాలపొడి-కప్పు, యాలకులపొడి-చెంచా నెయ్యి-పావు కప్పు, బాదం-కప్పు కేసరి రంగు-కొద్దిగా.

తయారుచేసే విధానం: వేణ్నీళ్లలో బాదం నానబెట్టి ఉంచాలి. రెండు గంటలయ్యాక మిక్సీలో మెత్తని ముద్ద చేసుకోవాలి. తరువాత యాపిల్ చెక్కు తీసి సన్నగా తురిమి పెట్టుకోవాలి. ఇప్పుడు బాణలిలో నెయ్యి వేసి పొయ్యి మీద పెట్టాలి. అది కరిగాక యాపిల్ తురుము వేయించుకోవాలి. తురుము వేగి కమ్మని వాసన రావడం మొదలుపెట్టాక పంచదార వేయాలి. ఐదారునిమిషాలయ్యాక బాదం ముద్ద వేసి కలియతిప్పాలి. ముద్ద, యాపిల్ తురుము బాగా ఉడికాక పాలపొడి చేర్చాలి. పది నిమిషాలయ్యాక యాలకులపొడి వేసి దించేస్తే సరిపోతుంది.

ఒకరికి ఒకరు తోడుంటే...




తెలియని ప్రదేశానికి వెళ్లే ముందు మనం ఆ ప్రదేశం గురించి ఒకటికి పదిసార్లు అడిగి తెలుసుకోవడం వల్ల ఎలాంటి సమస్యలు ఎదురైనా సమర్థంగా ఎదుర్కోవచ్చన్నది మనం ముందుచూపు. మరి జీవితాంతం కలిసి చేయాల్సిన ప్రయాణంలో ఒడిదుడుకులను తట్టుకోవాలంటే ఒకరిని గురించి ఒకరు తెలుసుకోవాల్సిన అవసరం ఉంటుంది కదా! కాస్త ఆప్యాయత, కాస్త అర్థం చేసుకునేతత్వం, కొద్దిగా సర్దుకు పోయే గుణం ఉంటే పెళ్లి అనే బంధానికి మరింత దృఢత్వం చేకూరుతుంది. వీటితో పాటు ఈమధ్యకాలంలో మ్యారేజ్ కౌన్సెలింగ్ కూడా ఎక్కువైంది. రెండు వేర్వేరు ఆలోచనలు, సంప్రదాయాలు కలిగిన వ్యక్తులు కలిసి జీవించబోయే ముందు తెలుసుకోవాల్సిన కొన్ని విషయాలను వివరించేందుకు ఈ కౌన్సెలింగ్ ఉపయోగపడుతోంది. సంప్రదాయ భారతీయ సమాజంలో పెళ్లికి ముందే యువతీ, యువకులు కౌన్సెలింగ్ కోసం ధైర్యం డాక్టరు దగ్గరికి వెళ్లగలిగే పరిస్థితి లేదు. దీన్నొక అవమానకర విషయంగా భావించేవారి సంఖ్యే ఎక్కువ. ఢిల్లీకి చెందిన మ్యారేజ్ కౌన్సెలర్ డా॥ఎస్.కె.శర్మ దీని గురించి ఇలా వివరించారు. కౌన్సెలింగ్‌లో రెండు ముఖ్యవిషయాలుంటాయి. హెల్త్ కౌన్సెలింగ్, రిలేషన్ కౌన్సెలింగ్. ఆరోగ్య సంబంధ విషయాలు తెలుసుకోవడం ద్వారా కొన్ని సమస్యల నుండి బయటపడవచ్చు. రిలేషన్ కౌన్సెలింగ్ వల్ల కొత్త వాతావరణంలో అడుగుపెట్టిన అమ్మాయి పరిస్థితులకు తగ్గట్టు ఎలా నడుచుకోవాలో అర్థం చేసుకుంటుంది.

హెల్త్ కౌన్సెలింగ్: కౌన్సెలింగ్ కోసం వచ్చిన పెళ్లిచేసుకోబోయే అబ్బాయి, అమ్మాయికి హెల్త్ కౌన్సెలింగ్‌లలో చెప్పే మొదటి విషయం ఇద్దరిని ఆర్‌హెచ్ ఫ్యాక్టర్ పరీక్ష చేయించుకోమనడం. ఈ పరీక్ష వల్ల ఇద్దరి బ్లడ్‌గ్రూప్‌లు మ్యాచ్ అయ్యాయా లేదా అన్న విషయం అర్థం అవుతుంది. రక్తం మ్యాచ్ అవ్వని సందర్భాల్లో పుట్టబోయే పిల్లలకు వ్యాధులు సంక్రమించే అవకాశం ఎక్కువ. కనుక ఈ టెస్ట్‌ను తప్పనిసరిగా చేయించుకోమని సలహా ఇస్తారు మ్యారేజ్ కౌన్సెలర్‌లు. హెచ్.ఐ.వి, బి.పి, డయాబెటిస్ దీనితో పాటు చేయించుకోవాల్సిన మరికొన్ని ముఖ్య పరీక్షలు. ఈ పరీక్షల వల్ల తెలిసిన వాస్తవాలను ఆధారంగా చేసుకుని ఇద్దరూ ఇష్టమో కాదో నిర్ణయించుకోగలుగుతారు. పెళ్లి తరువాత ఏదైనా విషయం తెలియడం వల్ల ఎదురయ్యే సమస్యల కన్నా ఇది ఉత్తమం. ఈ విషయంలో ఇద్దరూ ఒక అభిప్రాయానికి రాగలగాలి. వివాహం తరువాత సంసార జీవనంలో ఏదైన సమస్య అనిపిస్తే భార్యాభర్తలిద్దరూ కలిసి చర్చించుకోవడం వల్ల సమస్యలు చాలా వరకూ తీరిపోతాయంటారు కౌన్సెలర్లు. ఒకరినొకరు ఏ విషయాన్ని పంచుకోకుండా భయంతోనో, మరేదైనా కారణంగానో మౌనంగా ఉండిపోవడం వల్ల ప్రయోజనం ఉండదు. మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా, ఆలోచనాపరంగా సంసిద్ధులమని తెలిసినప్పుడే వివాహానికి ముందుకు రావాలని వారు సలహా ఇస్తున్నారు. ఎందుకంటే అమ్మాయి గర్భం ధరించినప్పుడు పై కారణాలన్నీ ఆమె బిడ్డపై ప్రభావం చూపిస్తాయి

రిలేషన్ కౌన్సెలింగ్: ఇందులో మొదటిది ఒకరినొకరు అర్థం చేసుకోవడం, రెండోది మిగిలిన సంబంధీకులను తెలుసుకోగలగడం. ఒకరికొకరు సాధారణంగా పెళ్లికి ముందు అమ్మాయి, అబ్బాయి ఒకరికొకరు తమలోని మంచి గుణాలను మాత్రమే బహిర్గతం చేసుకుంటారు. పెళ్లి జరిగిన తరువాత లోటుపాట్లు కనిపించినప్పుడు ఒకరినొకరు దూషించుకోవడం మొదలౌతుంది. ఇద్దరి మధ్య దూరం పెరుగుతుంది. ముందుగానే తమ గుణగణాలను, ఇష్టాఅయిష్టాలను ఎదుటివారికి విప్పి చెప్పడం వల్ల వారిని అర్థం చేసుకోవడం తేలికౌతుంది. రెండు భిన్న కుటుంబాలు, వేరువేరు సాంప్రదాయాల్లో పెరిగిన వారు ఒక్కటైనప్పుడు ఎదుటివారి జీవన విధానాలను అవగతం చేసుకోవాలి. తల్లిగారింట్లో గారాబంగా, ఏ పనీ తెలియకుండా పెరిగిన అమ్మాయికి అత్తవారింట్లో ఎక్కువ బంధుగణం ఊపిరి సలపని పని ఎదురైనప్పుడు ఆ పరిస్థితిని తట్టుకోవడం కాస్త ఇబ్బందికరమే. అబ్బాయి అత్తగారింటి సాంప్రదాయాలను గౌరవించాలనే స్పృహను కలిగి ఉండాలి.

ఆధ్యాత్మికం అందరికీ మదిలో దేవుడు

మనిషి ఎన్ని ఉన్నత చదువులు చదివినా, ఎన్ని ఆస్తిఅంతస్థులు సంపాదించినా, ఎంత ప్రగతి సాధించినా, ఎన్ని ఉత్తమ పదవులు అధిరోహించినా అతడు బలహీనుడే. నిస్సహాయుడే. అగత్యపరుడే. దేవుని కరుణాకటాక్షాల మీదనే ఆధారపడుతున్నాడు మనిషి. ఆయన కరుణ, దయాదాక్షిణ్యాలు లేనిదే ఆశలు నెరవేరవు. కోరికలు ఫలించవు. కాంక్షలు తీరవు. ఆయన నిరపేక్షాపరుడు. ఏ అక్కర లేనివాడు. లోకంలోని జనులంతా ఆయన విధేయతను ఆజ్ఞల ముందు తలవంచినా ఆయన శక్తియుక్తులలో కలిగే వృద్ధి అంటూ ఏదీలేదు. అవిధేయతకు ఒడిగట్టినవారు తమ ఆత్మలకే అన్యాయం చేసుకుంటారు. విధేయత చూపి, ఆయన ధ్యానం చేసినవారు తమ స్వయానికే మేలు చేకూర్చుకున్నవారవుతారు. యదార్థం ఏమిటంటే విశ్వమంతటికీ అధిపతి, సార్వభౌమాధికారి అల్లాహ్ మాత్రమే. ఈ విశ్వంలో సర్వత్రా ఆయన తలచుకున్నదే జరుగుతుంది. రాజ్యాధికారాన్ని అనుగ్రహించేవాడు, పదవీచ్యుతుణ్ణి చేసేవాడు ఆయనే. గౌరవప్రతిష్టలు ప్రసాదించే వాడు, పరాభవం పాల్జేసేవాడు ఆయనే. మేలు చేసేవాడు, కీడు చేసేవాడూ ఆయనే. ఆరోగ్యాన్ని ప్రసాదించే వాడు మృత్యువును చవిచూపించేవాడూ ఆయనే. అందుకే దైవప్రవక్తలు, సజ్జనులు, సత్పురుషులు, సర్వాధికారియైన అల్లాహ్ ఔన్నత్యాన్ని గుర్తించారు. ఉన్నతిని, శ్రేయాన్ని, ఆరోగ్యాన్ని, సంతానాన్ని ప్రసాదించమని విశ్వప్రభువునే వేడుకున్నారు. కొన్ని ఉదాహరణలు గమనించండి.



1. దైవప్రవక్తల పితామహులైన హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాం తన వృద్ధాప్యంలో అల్లాహ్ ఇలా మొరపెట్టుకున్నారు: "ఓ అల్లాహ్! నన్ను ఒంటరివాణ్ణి చేయకు. నీ ధర్మోన్నతి కోసం నాకు తోడుగా ఉండటానికి నాకొక సంపన్నుడైన కుమారుడ్ని ప్రసాదించు". కారుణ్య ప్రభువైన అల్లాహ్ ఆయన మొరను ఆలకించి హజ్రత్ ఇస్మాయెల్ అలైను అనుగ్రహించాడు. దైవప్రవక్త అయ్యూబ్ (అలై) తీవ్రమైన జబ్బుకు గురయ్యారు. శరీరంలో వ్రణం పుట్టి, శరీరమంతా కుళ్లి కంపు కొట్టసాగింది. ఆయన మాత్రం నిరాశ చెందలేదు. సహనాన్ని వీడకుండా దీనాతిదీనంగా అల్లాహ్‌ను వేడుకున్నారు. "ఓ నా ప్రభూ! నేను భయంకరమైన జబ్బువాతపడ్డాను. నీవు అందరికంటె గొప్ప దయామయుడివి"అని. దయాసాగరుడైన అల్లాహ్ ఆయన ప్రార్థనను ఆలకించి ఆరోగ్యాన్ని ప్రసాదించాడు. తన జాతి ప్రజలపై కినుక వహించి వెళ్లిపోయిన దైవప్రవక్త హజ్రత్ యూనుస్ అలైహిస్సలాంనే చూడండి. సముద్రంలో ఆయన్ని చేప మింగేసింది. చేప కడుపులోంచి ఆయన ఇలా ప్రార్థించారు: "ఓ దేవా! నీవు తప్ప మరో ఆరాధ్యుడు లేదు. నీవు పరమపవిత్రుడవు. నిజానికి తప్పు నాదే!" సముద్రపు అట్టడుగు భాగంలో చేపకడుపులోంచి చేయబడిన ఈప్రార్థన ఊర్ధ్వలోకానికి కలకలం రేపింది. దైవకారుణ్యం ఉప్పొంగింది. ఎట్టకేలకు అల్లాహ్ ఆయన్ని చేప కడుపులోంచి తీయడమే గాక, ఆయన్ని తన కార్యం కొరకు ఎన్నుకున్నాడు.

- షేఖ్ అబ్దుల్ హాఖ్

పెరట్లో వంటింటి మొక్కలు



అందంకోసం ఇంటి ముందో, వెనకో రకరకాల పూలమొక్కలు పెంచడం సహజమే. కొంతమంది టెర్రస్ మీద కూడా మొక్కలు పెంచేస్తున్నారు. ఇంకొందరు వంటింటి బాల్కనీలోనూ లేదంటే కిటికీల్లోనూ ప్రత్యేకంగా మొక్కలు పెంచుతున్నారు. ఇవి వంటింటి మొక్కలు....వంటకు అవసరమైన మొక్కలు...! వంటచేస్తున్నప్పుడే కొన్ని విషయాలు గుర్తొస్తాయి. అదేమిటంటే కొత్తిమీర లేదనో, కరివేపాకు లేదనో! కాని ఇప్పుడు అలా నిరుత్సాహ పడాల్సిన అవసరం లేకుండా ఈ మొక్కలను మీ పెరట్లోనే పెంచుకుంటే ఘుమఘుమలాడే వంటకాలు తయారుచేసుకోవచ్చు. మీ పెరట్లో కేవలం కరివేపాకే కాదు కొత్తిమీర, పుదీనా, పాలకూర, మెంతికూర, తోటకూర, వాము, ఉల్లికాడ ఇలా రోజూ వంటలో అవసరమయ్యేవన్నీ పెంచుకుంటే చాలా మంచిది. ఈమధ్య చాలామంది తమ వంటింటి బాల్కనీలో రకరకాల మొక్కల్ని ఎంతో ఇష్టంగా పెంచుకుంటున్నారు. ఉన్న కొద్దిస్థలంలోనే చిన్నా పెద్ద కుండీలు పెట్టేసి ఇంటికి అవసరమైన ఆకుకూరల్నీ, కూరగాయల్నీ పండించేస్తున్నారు. కూరల్లో సువాసన, రుచికోసం వాడుకునే కొత్తిమీర, పుదీనా, కరివేపాకు, మెంతి, సోయాకూరలతో పాటు పాలకూర, తోటకూర, చుక్కకూర వంటి ఆకుకూరల్నీ పెంచుతున్నారు. పచ్చిమిర్చి, టమాట, వంకాయలు, క్యాప్సికమ్ వంటి కూరగాయల్ని కాయించే వాళ్లూ ఉన్నారు. మరీ ఔత్సాహికులయితే అల్లం, వెల్లుల్లి బంగాళాదుంపల్నీ నాటేస్తున్నారు. ఎలాంటి కృత్రిమ ఎరువులూ లేకుండా పెంచే వాటికి కాసే కూరల రుచీ వాటిల్లోని ఆరోగ్యమూ ఇప్పుడిప్పుడు అందరికీ అనుభవైక్య వేద్యమే. అందులో భాగంగానే అన్ని రకాలూ పెంచేస్తున్నారు.

కనీసం రెండు గంటలు: వాము ఆకుల మొక్కని ఓ మూల కుండీలో పెట్టేస్తే ఎప్పుడు కావాలంటే అప్పుడు వేడివేడి బజ్జీ వేసేసుకోవచ్చనే వాళ్లు కొందరు. కాసిని తాజా పుదీనా ఆకుల్ని టీలోనూ వేసుకోవచ్చనే వాళ్లు ఇంకొందరు. మనం పూజించే తులసితో బాటు అచ్చంగా వంటల్లో వాడే థాయ్ తులసి వంటి రకాలను ఇంట్లో పెంచుకుంటే దగ్గులూ, జలుబులూ, జ్వరాలూ రాకుండా ఉంటాయనీ లేదంటే ఉదయాన్నే రెండు మూడు ఆకుల్ని తుంచుకుని నములుతూ పనిచేసుకుంటే మరీ మంచిదనేవాళ్లు ఇంకొందరు. పుదీనా వంటి మొక్కల్ని ఇంట్లో ఏదో ఒక మూల పెంచుకోవచ్చు. ఇవి సువాసనలు వెదజల్లే రూమ్ ఫ్రెషనర్లుగానూ పనిచేస్తాయి. అయితే ఆకుకూరల మొక్కలు వేటికయినా కనీసం రెండు గంటలు ఎండపడేలా చూడాలి. కాయగూరలయితే ఎండలో ఉంటేనే మంచిది. అప్పుడే చక్కగా పెరుగుతాయి. ఎండ సౌకర్యం లేనివాళ్లయితే కృత్రిమ కాంతిని అందజేసే లైట్లను అమరుస్తున్నారు.

రకరకాల కుండీలు: మొక్కలకోసం కుండీలను ఎంపిక చేసుకునే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్లాస్టిక్ కుండీలకన్నా టెర్రకోట, రాతికుండీలను వాడటం వల్ల మొక్కకు గాలి బాగా తగిలి ఆరోగ్యంగా పెరుగుతాయి. చెక్క కుండీలు వాడినా మంచిదే. కుండీ ఏదైనప్పటికీ అడుగున ఓ ప్లాస్టిక్ ప్లేటు ఉంచితే నీరు, మట్టి చిందకుండా ఉంటాయి. విరిగిపోయిన బకెట్లూ, వైరు బుట్టల్నీ వృథాగా పారేయకుండా వాటిల్లోనూ మట్టి నింపితే వంటకి పనికొచ్చే మొక్కల్ని పెంచుకోవచ్చు. కుండీలు కొనేటప్పుడు రంగులవీ చుక్కల డిజైను ఉన్నవీ ఎంపిక చేసుకుంటే అందంగాను కనిపిస్తాయి. పెద్ద సైజు కప్పులు, గిన్నెలు, బేసినల్లలో మట్టిపోసి కొత్తిమీర, సోయాకూర వంటి వాటిని పెంచుకోవచ్చు. వీటికి రసాయన ఎరువులు వేయాల్సిన అవసరం లేదు.



వరో హీరో సాయిధరమ్‌తేజ్, స్టార్ డైరెక్టర్ వివి వినాయక్ కలిసి చేసిన చిత్రం 'ఇంటిలిజెంట్'. ఈచిత్రం ఈనెల 9న (శుక్రవారం) నేడు విడుదల కానుంది.. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

ఒక రకంగా మాకిది పరీక్ష

సినిమా కాన్సెప్ట్ ఏమిటి?

జీవితంలో మనం ఎదగటానికి కొందరు చాలా సహాయం చేస్తారు. అలాంటి వాళ్లు కష్టాల్లో ఉనపుడు వాళ్ళకి మంన కూడ సహాయం చేయాలి.. ఆ సాయం చేయటానికి ఎంత దూరమైనా వెళ్లాలి.. అనేదే ఈసినిమా కాన్సెప్ట్..

ఇందులో మీ క్యారెక్టర్?

ఇందులో నేనొక సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా కన్పిస్తాను. ఒక అనుకూల వాతావరణలో ఉండే కుర్రాడు కొన్ని కారణాల వల్ల వాటిని వదిలి బయటికొచ్చి తన వాళ్ల కోసం ఎలా పోరాడ తాడు.. కష్టాలను ఎలా తప్పించు కుంటాడు అనేదే నా పాత్ర చిత్రీకరణ..

వినాయక్‌తో చేయటం ఎలా ఉంది?

నిజంగా వినాయక్ గారితో సినిమా చేస్తానని అస్సలు ఊహించ లేదు.. వరుస ఫ్లాపుల్లో ఉన్న నన్ను ఖైదీ నెం 150 లాంటి భారీ హిట్ అందుకున్న తర్వాత పిలిచి మరీ సినిమా చేయడమనేది ఆయన గొప్పతనం.. ఆయనతో వర్క్ చేసినందుకు చాలా సంతోషంగా ఫీలవుతున్నాను..

ఈసినిమాను వినాయక్ చేయమన్నారని చేశారా? కథ నచ్చి చేశారా?

నేను ఈసినిమా చేయటానికి మొదటి కారణమైతే వినాయక్‌గారే.. అలాగే కథ నచ్చటం రెండో కారణం.. దర్శకుడు ఎవరైనా కథనేది ఉండాల్సిందే.



మీ వరుస పరాజయాలకు కారణం?

అంటే మేము తీసిన సినిమాలు జనాలకు సరిగా కనెక్ట్ కాకపోవటమే పైగా మేము అనుకున్నది అనుకున్నట్టు స్క్రీన్‌పై రాకపోవటంతో అవి ప్రేక్షకులకు నచ్చలేదు.

మీరు యాక్షన్, కమర్షియల్ చట్రం నుంచి బయటకు రాలేకపోతున్నారెందుకు?

నాకు భిన్నమైన సబ్జెక్టులు చేయాలనే ఉంది.. కానీ నా దగ్గరకు వచ్చే వాళ్లు కమర్షియల్ సినిమాలతోనే వస్తున్నారు. అందుకే అవే చేస్తున్నాను.. అవకాశం వస్తే తప్పకుండా భిన్నమైన రీమిక్స్ చేయాల్సి వస్తోంది.

చిరంజీవిగారి పాటలన్నిటినీ మీరే రీమిక్స్ చేస్తున్నట్టున్నారు?

అలా ఏం లేదండి.. నాతో సినిమాలు చేసే దర్శకుల డిమాండ్ వల్లే ..మావయ్య పాటల్ని రీమిక్స్ చేయాల్సి వస్తో ంది.


మెగా హీరోలు పెరిగిపోతున్నారు.. మరి విడుదల సమయంలో క్లాషెస్ ఎక్కువవుతాయి కధా?

నిజమే ..ఇపుడు వరుణ్ సినిమాకు, నా సినిమాకు వచ్చినట్టే రిలీజ్ సమయంలో ఇబ్బందులు వస్తాయి.. వాటన్నిటినీ ఎలాగోలా అడ్జెస్ట్ చేసుకుని చేయాలి.. ఒక రకంగా మాకిది పరీక్ష లాంటిదనొచ్చు..

చివరగా.. మెగా అభిమానులకు ఏం చెప్తారు?

నా సినిమా 9న, వరుణ్‌సినిమా 10న రిలీజ్‌కానున్నాయి.. మెగా అభిమానులంతా రెండు సినిమాల్ని థియేటర్లలోనే చూడండి.. పైరసీని అస్సలు ఎంకరేజ్ చేయొద్దు.

'2.0'పై రజనీ క్లారిటీ



దక్షిణాది ప్రేక్షకులతోపాటు భారతీయ సినీ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన 2 పాయింట్ ఈసినమాను కొన్ని రోజులు ఏప్రిల్ 14న రిలీజ్ చేస్తామని, ఆ తర్వాత తేదీ ఏప్రిల్ 27న మారిందని చెప్పగా ఇపుడు సినిమా వేసవి ఆఖరున లేదా ఆగస్టులో రిలీజ్ అవుతుందని సమాచారం.. తాజాగా జరిగిన మీడియా సమావేశంలో రజనీ దీనిపై మాట్లాడారు.. విఎఫ్ఎక్స్ పనులు మిగిలున్నాయన్నారు. టీమ్ వాటిని అనుకున్న సమయానికి పూర్తిచేయటానికి చాలా కష్టపడుతోందన్నారు. ఇంకో రెండు రోజుల్లో కచ్చితమైన ప్రకటన ఉంటుందన్నారు. ఈ భారీ బడ్జెట్ చిత్రానికిక శంకర్ త్రీడిలో చిత్రీకరించగా, హాలీవుడ్‌కు చెందిన విఎఫ్ఎక్స్ నిపుణులు ఈసినిమాపై పనిచేస్తున్నారు.



ఫ్యాన్సీ ఆఫర్‌తో దండుపాళ్యం-3



దండుపాళ్యం బ్యాచ్ అంటే సినిమా జనాల్లో ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. దండుపాళ్యం1, దండుపాళ్యం2, ఆరీ ఓపెనింగ్స్‌తో సూపర్ సక్సెస్ సాధించినప సంగతి తెలిసిదే.. విభిన్నమైన కథాంశంతో సహజమైన సన్నివేశాలతో భావోద్వేగతమైన నటనతో దండుపాళ్యలం చిత్రాలు క్రేజ్ సంపాదించుకున్నాయి.. ఇదే ఊపులో దండుపాళ్యం3 చిత్రం కూడ రిలీజ్‌కు సిద్ధమైంది.. శ్రీనివాసరాజు దర్శకత్వంలో రూపొందిన ఈ సెన్సేషనల్ చిత్రం మార్చి 2న తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది.. ఈచిత్రాన్ని క్రేజీ ఆఫర్ ఇచ్చి దక్కించుకోవటం విశేషం.. ఈచిత్రం తెలుగు హక్కులకు ఏర్పడ్డ క్రేజీ దృష్ట్యా ఫ్యాన్స్ రేట్ ఆఫర్ చేసినట్టు నిర్మాతలు చెబుతున్నారు.. శ్రీ క్షీరన రామలింగేశ్వరస్వామి ఆశీస్సులతో సాయి కృష్ణ ఫిల్మ్స్ సమర్పణలో శ్రీ వాడపల్లి వెంకటేశ్వర క్రియేషన్స్ , బ్యానర్‌పై శ్రీనివాస్ మీసాల, రజనీ తాళ్లూరి సంయుక్తంగా తెలుగు ప్రేక్షకులకు చిత్రాన్ని అందిస్తున్నారు.. సాయికృష్ణ పెండ్యాల కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. బొమ్మాళి రవిశంకర్, పూజాగాంధీ, మకరంద్ దేశ్‌పాండే, రవికాలే ఇందులో ప్రధాన పాత్రలు పోషించారు.

రామలక్ష్మిగా అమ్మడు రాబోతోంది

స్టార్ హీరోయిన్ సమంత రామ్‌చరణ్ 'రంగస్థలం'లో నటిస్తున్న సంగతి తెలిసిందే.. బుధవారమే తన పాత్ర తాలూకూ షూటింగ్ ముగించిన ఆమె ప్రస్తుతం విహారంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. గ్రామీణ నేపథ్యంలో ఉండనున్న ఈచిత్రంలో సమంత పాత్ర ఎలా ఉంటుందో చూడాలని ఆమె అభిమానుల్లో , ప్రేక్షకుల్లో మొదటి నుంచి ఆసక్తి నెలకొంది.. దానిక ఇతోడు ఇటీవల బయటికొచ్చిన కొన్ని వర్కింగ్ స్టిల్స్ పాత్ర పట్ల ప్రేక్షకుల అతృతను ఇంకాస్త పెంచాయి.. తాజాగా చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాలో సమంత పాత్ర పేరు రామలక్ష్మి అని , రేపు 11 గంలకు ఆమెను కలుసుకోండి అని ప్రకటించింది.. దీన్ని బట్టి గతంలో చరణ్ పాత్రను పరిచయం చేస్తూ రిలీజ్ చేసిన టీజర్ లాగానే రేపు సమంత పాత్రను వివరిస్తూ ఇంకో టీజర్‌ను విడుదల చేస్తారేమోనని భావిస్తున్నారు.. మరి మన రామలక్ష్మి ఎలా సందడి చేయనుందో వేచిచూడాల్సిందే. సుకుమార్ దర్శకత్వంలో చాలాకాలం పాటు చిత్రీకరణ జరుపుకున్న ఈచిత్రాన్ని మార్చి 30న ప్రేక్షకులకు అందించనున్నారు.

కార్తీక టీజర్



బేబీ అవంతిక ఆర్ట్స్ సమర్పణలో నిర్మాత మచెందర్ నట్టాల నిర్మిస్తున్న చిత్రం కార్తీక విజయ్‌భాస్కర్ రెడ్డి, ప్రియాక శర్మ. సింధు హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈచిత్రం టీజర్‌ను వివి వినాయక్ చేతులమీదుగా ఇటీవలే విడుదలై ప్రశంసలు అందుకుంటోన్న సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మ్యూజిక్ డైరెక్టర్ సుభాష్ ఆనంద్ లిరిక్స్ రైటర్ హరీష్‌రావు, కోప్రొడ్యూసర్ వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.. ఈ నేపథ్యంలో నిర్మాత మాచెందాల్ నట్టుల మాట్లాడారు.. ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేసిన దర్శకుడు వినాయక్‌గారికి ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.. సుభాష్ మంచి మ్యూజిక్ అందించాడని అన్నారు. సినిమా కోసం అందరూ కష్టపడ్డారన్నారు. త్వరలో ఆడియో వేడుకలో ప్రేక్షకుల మందుకు వస్తామన్నారు.. డైరెక్టర్ కొత్త పరశురామ్ మాట్లాడుతూ, వినాయక్‌గారి సపోర్టును మరువలేమన్నారు.. టీజర్‌కు మంచి స్పందన లభిస్తోందన్నారు.. చిత్రంలో ప్రధ్యానంగా ఒక చిన్నపిల్ల పాత్ర ఉంటుందన్నారు. బేబీ వెన్నెల అద్భుతంగా నటించిందన్నారు.. కార్యక్రమంలో హీరోయిన్ ప్రియాంక, హీరో విజయభాస్కర్ రెడ్డి తదితరులు మాట్లాడారు.

16న 'సోడా గోలీసోడా'



ఎస్‌బి ఆర్ట్ క్రియేషన్స్ పతాకంపై చిక్రసీద్ సమర్పణలో మల్లూరి హరిబాబు దర్శకత్వంలో నిర్మాత భువనగిరి సత్య సింధూజ నిర్మించి చిత్రం సోడా గోలీ సోడా.. మానస్, నిత్య నరేష్,. కారుణ్య హీరోహీరోయిన్లుగా నటించిన ఈచిత్రం అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకుని ఫిబ్రవరి 16న విడుదల కాబోతోంది.. ఈసందర్భంగా నిర్మాత భువనగిరి సత్య సింధూజ మాట్లాడారు. పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రంగా తెరకెక్కిన ఈచిత్రంలో అన్ని వర్గాలను ఆకర్షించే కంటెంట్ ఉందన్నారు.. కమర్షియల్ విలువలతో ఎక్కడా వెనుకాడకుండా ఈచిత్రాన్ని నిర్మించామన్నారు.. దర్శఖుడు అద్భుతంగా చిత్రాన్ని తీర్చిదిద్దారని సెన్సార్ నుంచి క్లీన్ యు సర్టిఫికెట్ వచ్చిందన్నారు.. ప్రస్తుతం అని న్ కార్యక్రమాలు పూర్తయ్యాయని అన్నారు. ఫిబ్రవరి 16న ఈచిత్రాన్ని గ్రా ండ్‌గా రిలీజ్ చేస్తామన్నారు. సోడా గోలీ సోడా అందరికీ నచ్చుతుందని ఆశిస్తు న్నామన్నారు.. మానస్, నిత్య నరేష్, కారుణ్య, బ్రహ్మానందం, ఆలీ, కృష్ణభగవాన్ తారాగణం.

డబ్బింగ్ పూర్తిచేసిన యువహీరో



రాహుల్ రవీంద్రన్ డైరెక్టర్‌గా మారి చేస్తున్న సినిమా 'చి.ల.సౌ (చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి),, సుశాంత్ హీరోగా నటిస్తున్న ఈసినిమా షూటింగ్ పూర్తయింది.. ఈ ఏడాది వేసవిలో ఈచిత్రం విడుదల కానుంది.. ఇటీవల డబ్బింగ్ కార్యక్రమాలు మొదలుపెట్టిన హీరో సుశాంత్ శుక్రవారంతో పూర్తిచేశారు.. తేజ్‌వీర్ నాయుడు సమర్పణలో తెరకెక్కుతున్న ఈచిత్రానికి భరత్ కుమార్ మ లశాల, హరి పూలిజల, జస్వంత్ నాడిపల్లి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.. లవ్‌స్టోరీగా తెరకెక్కోతున్న ఈ సినిమాకు ఎం.సుకుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.. ప్రశాంత్ విహారి స్వరాలు సమకూరుస్తున్నారు.. ఈ సినిమా ఫస్ట్‌లుక్, రిలీజ్ డేట్‌ను త్వరలో ప్రకటించనున్నారు.

బిట్‌కాయిన్ పెట్టుబడులతో పదిమంది బిలియనీర్లు

అమెరికా ఫోర్బ్స్ తాజా నివేదిక



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: క్రిప్టోకరెన్సీ లావాదేవీలు నిర్వహించేవారు గత ఏడాది బిలియనీర్లుగా కూడా మారారు. బిట్‌కాయిన్ బిలియనీర్లుగా చెప్పుకుంటున్న వారి జాబితాను ఎట్టకేలకు అంతర్జాతీయ పత్రిక ఫోర్బ్స్ వెల్లడించింది. గతేడాది క్రిప్టోకరెన్సీలు భారీ ఎత్తున వృద్ధిచెందాయి. బిట్‌కాయిన్ పరంగా ఆరువేల నుంచి 20వేల డాలర్లకుసైతం ఎగబాకింది. అయితే గడచిన కొద్దివారాల్లోనే బిట్‌కాయిన్ గణనీయంగా పడిపోయింది. ఈ సంస్థలో పెట్టుబడులు పెట్టేవారుసైతం అదృష్టవంతులుగా మారారు. అమెరికన్ బిజినెస్ మ్యాగజైన్ మొట్టమొదటిసారి క్రిప్టోకరెన్సీ మార్కెట్‌లో బిలియనీర్ల జాబితాను వెల్లడించింది. బిట్‌కాయిన్ ధరలు 8,111 డాలర్లుగా నిలిచినరోజు నుంచి మొత్తం పది మంది బిట్ కాయిన్ ధనవంతులుగా మారారు. 57 ఏళ్ల క్రిస్ లార్సెన్ రిప్పిల్ సహవ్యవస్థాపకులుగా ఉన్నారు. బ్లాక్‌చైన్ టెక్నాలజీలో అంతర్జాతీయ చెల్లింపుల సంస్థ నిర్వహించారు. ఆయన క్రిప్టోకరెన్సీ సంపద విలువలు 5నుంచి ఎనిమిది బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. లార్సెన్ రిప్పిల్‌కు మాజీ సిఇఒగా కూడా పనిచేసారు. ఇక జోసెఫ్ లూబిన్‌ఎథెరిమ్ సహ వ్యవస్థాపకులు. కాన్సెన్సస్ వ్యవస్థాపకులుగా ఉన్నాయి. క్రిప్టోకరెన్సీ పరంగా ఆయన సంపద ఐదు బిలియన్ డాలర్ల వరకూ ఉంది. గోల్డ్‌మాన్ శాక్స్ మాజీ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేసారు. ఛాంగ్‌పెంగ్ ఝావో బినాన్స్ కంపెనీ సిఇఒగా ఉన్నారు. ఆయన సంపద 1.2 బిలియన్ డాలర్లుగా నిలిచింది. కేవలం ఏడునెలల్లోనే ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీని ఏర్పాటుచేసిన ఘనత ఆయనకే దక్కింది. కేమరాన్ అండ్ టైలర్ వికిల్‌వోస్ ఈ కవలలిద్దరు వికిల్‌వోస్ క్యాపిటల్ వ్యవస్థాపకులు 900మిలియన్ డాలర్ల సంపద ఉంది. క్రిప్టోకరెన్సీ సంపదపరంగా 1.1 బిలియన్‌డాలర్లుగా నిలిచింది. బిట్‌కాయిన్‌లో పెట్టుబడుల ద్వారా వీరంతా బిలియనీర్లుగా మారారు. ఫేస్‌బుక్ సిఇఒ మార్క్‌జుకర్‌బెర్గ్‌ను కోర్టుకు లాగడం ద్వారా వీరు ప్రచారంలోనికి వచ్చారు. మాథ్యూ మిలన్ క్రిప్టోకరెన్సీ సంపద 100 కోట్ల డాలర్ల క్రిప్టోకరెన్సీ సంపదతో ఉన్నారు బ్రియాన్‌ఆర్మ్‌స్ట్రాంగ్ కాయిన్‌బేస్ క్రిప్టోకరెన్సీ కిసిఇఒగా ఉన్నారు. ఆయన సంపద బిలియన్‌డాలర్లుగా ఉంటుందని అంచనా. మాథ్యూ రోస్‌జాక్ బ్లాక్ సహవ్యవస్థాపకులుగా ఉన్నారు. ట్యాలీ కేపిటల్‌నుసైతం ఆయన స్థాపించారు. ఈయన సంపద కూడా బిలియన్‌డాలర్లుగానే ఉంది. ఇక ఆంథోనిడి లోరియో సంపద కూడా బిలియన్‌డాలర్లతో ఉంది. బ్రోక్ పియర్స్ బిట్ కాయిన్ ఫౌండేషన్ ఛైర్మన్‌గా ఉన్నారు. 700 మిలియన్ డాలర్లనుంచి బిలియన్‌డాలర్లవరకూ ఆర్జించినట్లు సమాచారం. మైఖేల్ నోవోగ్రాట్జ్ గెలాక్సీ డిజిటల్ నిర్వహిస్తున్నారు. ఆయన సంపద కూడా 700 మిలియన్ డాలర్ల నుంచి బిలియన్‌డాలర్ల విలువైన క్రిప్టోకరెన్సీ ఉందని ఫోర్బ్స్ మ్యాగజైన్ అంచనా వేసింది. ఓపక్క బిట్‌కాయిన్ వంటి డిజిటల్ కరెన్సీలు తమదేశంలో చెల్లుబాటు కావని అధిక శాతం దేశాలు నిషేధం ప్రకటిస్తుంటే అగ్రరాజ్యాల్లో కొన్ని దేశాలువీటిపట్ల అనుసరిస్తున్న సానుకూల వైఖరి ఇన్వెస్టర్లను బిలియనీర్లుగా మార్చేస్తోందని అంచనాలున్నాయి. భారత్‌తో సహా సుమారు పదిదేశాలు బిట్‌కాయిన్‌ను డిజిటల్ సేవల విభాగంగానే పరిగణిస్తామని, కరెన్సీగా కాదని వెల్లడించాయి. రష్యా,చైనా వంటి దేశాలు తమ దేశంలో లావాదేవీలు కేవలం రూబుల్స్ ద్వారాను, యువాన్‌ల ద్వారా మాత్రమే జరగాలని, ఇతరత్రా బిట్‌కాయిన్‌ఉపయోగించి లావాదేవీలు నిర్వహించడం చట్ట వ్యతిరేకంగా భావించాయి. మరికొన్ని దేశాల్లో అయితే అటు నిషేధం కానీ ఇటు చెలామణీ కావచ్చని కానీ తమతమ అభిప్రాయాలను ప్రకటించ లేకపోయాయి. దీనితో డిజిటల్ కరెన్సీగా బిట్‌కాయిన్ వంటి క్రిప్టోకరెన్సీలను భారీఎత్తున చెలామణి చేస్తున్నారు. బిట్ కాయిన్ మొత్తం టర్నోవర్ 280 బిలియన్ డాలర్లకు మించి ఉంటుందని నిపుణుల అంచనా.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
జెట్‌ఎయిర్‌వేస్	776.80	4.28
అంబుజాసిమెంట్స్	261.65	6.62
సన్‌ఫార్మా	583.40	6.32
అపోలోటైర్స్	270.55	3.72
జిందాల్‌స్టీల్	266.05	5.43
హావెల్స్	521.10	3.63
ఇండిగో	1254.00	3.51
ఇన్‌ఫ్రాటెల్	349.95	3.37
ఇక్రా	3950.00	3.27
గ్రాసిమ్	1112.00	4.91
హాత్‌వే	38.85	3.19

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

అరబిందోఫార్మా	601.90	-2.41
ఐటిసి	273.65	-0.40
నెస్లేఇండియా	7002.10	-0.17
భారతిఎయిర్‌టెల్	429.50	-0.08
హిండాల్కో	245.60	-0.08
ఒఎన్‌జిసి	188.55	-0.66
ఎన్‌టిపిసి	163.65	-0.70
టాటామోటార్స్	374.85	-0.70
జిడిఎల్	218.55	-0.16
విజయాబ్యాంకు	60.15	-1.15
అదానిపోర్ట్స్	405.00	-0.43

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	66
డ్రెస్స్‌డ్	(Dressed)	88
విత్ స్కిన్	(with skin)	128
స్కిన్‌లెస్	(Skinless)	145

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (9 - 2 - 2018) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	345	Hyderabad
(రిటైల్ ధర రూ.4.05		(Retail Price Rs.4.05)
విజయవాడ	335	Vijayawada
గోదావరి	335	Godavari
విశాఖపట్నం	340	Visakha
వరంగల్	347	Warangal
చిత్తూరు	373	Chittoor
చెన్నై	380	Chennai
ముంబయి	390	Mumbai
న్యూఢిల్లీ	365	New Delhi
కోల్‌కతా	373	Kolkata
బెంగళూరు	365	Bangalore
నమక్కల్	365	Namakkal

బులియన్ ధరలు

	8 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30790	30910
22 క్యారెట్లు (10గ్రా)99.5	28910	29030
వెండి .999 (కేజి)	41547	42476
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30750	30890
22 క్యారెట్లు (10గ్రా)99.5	28870	29010
వెండి .999 (కేజి)	41532	42465
చెన్నయ్		
24 క్యారెట్లు10గ్రా)	30770	30930
22 క్యారెట్లు	28890	29050
వెండి బార్ (కేజి)	41566	42477
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30810	30940
22 క్యారెట్లు (10గ్రా)	28930	29060
వెండి (కేజి)	41570	42490
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30770	30930
22 క్యారెట్లు (10గ్రా)99.5	28890	29050
వెండి .999 (కేజి)	41547	42476
విశాఖపట్నం		
24 క్యారెట్లు10గ్రా)	30770	30930
22 క్యారెట్లు	28890	29050
వెండి బార్ (కేజి)	41547	42476

ఏడురోజుల నష్టాల నుంచి లాభాల్లోకి..!



ముంబయి, ఫిబ్రవరి 8: స్టాక్ మార్కెట్లు ఏడురోజుల నష్టాలనుఅ ధిగమించి లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ 482పాయింట్ల గరిష్టంగాను, నిఫ్టీ 10,600 పాయింట్లకు గరిష్ఠస్థాయిని నమోదు చేసాయి. ఐటి, రియాల్టీ, ఫార్మా రంగాలు మంచి బూస్ట్ ఇచ్చాయి. మార్కెట్ భారీసంస్థ ఇన్ఫోసిస్ రెండుశాతం పెరగడం మార్కెట్లకు ఊతం ఇచ్చింది. బిఎస్ఇ సెన్సెక్స్ 500 పాయింట్లవరకూ లాభపడి 34,634 స్థాయికి చేరింది. నిఫ్టీ 50సూచి కూడా ఇంట్రాడేలో గరిష్టంగా 10637 స్థాయిని నమోదు చేసింది. ట్రేడింగ్ ఆసాంతం లాభాలదిశగానే సాగడంతో సెన్సెక్స్ 330 పాయింట్లు లాభపడి 34,413 వద్ద స్థిరపడితే నిఫ్టీ 50సూచీ 137.6 పాయింట్లుపెరిగి 10,576 పాయింట్లవద్ద నిలిచింది. ఇతర సూచీల స్టాక్స్ పరంగా సన్‌ఫార్మా, రెడ్డీస్, భారతీయ స్టేట్ బ్యాంకు, యాక్సిస్‌బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సిలు 1.5నుంచి 6.1శాతం వరకూ లబ్ధి పొందాయి. దేశంలోని నాలుగో అతిపెద్ద ఔషధ కంపెనీ రాబడులు ఏడుశాతం ముందుకు దూకాయి. ఆసియా మార్కెట్లషేర్లు కూడా ఆరువారాల కనిష్టస్థాయికి నమోదయినప్పటికీ దేశీయ మార్కెట్లు మాత్రం ముందుకు నడిచాయి. మోర్గాన్ స్టేన్లీ కేపిటల్ ఇంటర్నేషనల్ సూచి ఆసియా పసిఫిక్‌షేర్లు జపాన్ బైటప్రాంతంలో స్వల్పంగా మారాయి. అమెరికా బాండ్ల రాబడులు నాలుగేళ్ల గరిష్టానికి చేరాయి. ఇతర ప్రాంతీయ సూచీలపరంగా నిక్కీ225, స్ట్రెయిట్‌టైమ్స్, కోస్పి, హ్యాంగ్‌సెంగ్ వంటివి 0.4 నుంచి 1.2శాతానికి పెరిగాయి. అంతకుముందు రోజే ఆర్‌బిఐ గవర్నర్ మానిటరీ పాలసీ కమిటీ సమీక్షలో కీలక రెపోరేట్లను స్థిరంగా కొనసాగించడం వంటి వాటివల్లనష్టాలను చవిచూసినమార్కెట్లు భారత్‌మార్కెట్లలో కొన్ని విలువలతో కూడిన కొనుగోళ్లు మాత్రమే చేసారు. ఈ నెల 2నుంచి ఆరవ తేదీవరకూ ఎదుర్కొన్న భారీ నష్టాల నుంచి మార్కెట్లు కోలుకున్నాయి. సిప్లా కంపెనీ భారీగా లాభపడింది. సిప్లా షేర్లు నిఫ్టీలో 8.41శాతం పెరిగి 617.15కు పెరిగాయి. ఇండియా బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, డా.రెడ్డీస్, బిపిసిఎల్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్ర, హెచ్‌సిఎల్ టెక్, హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, భారతి ఇన్‌ఫ్రాటెల్, బోష్, హెచ్‌పిసిఎల్, యుపిఎల్, కోటక్ మహీంద్ర బ్యాంకు, ఎస్‌బ్యాంకు, హిందూస్థాన్ యూనిలీవర్, జీ ఎంటర్‌టైన్‌మెంట్, ఎల్‌అండ్‌టి, బజాజ్‌ఫైనాన్స్, మారుతిసుజుకి, బజాజ్‌ఆటో, విప్రో, గెయిల్, ఇండిగో, బిహెచ్ఇఎల్, మదరర్‌సన్‌సుమి, సన్‌టివి, అవెన్యూసూపర్ మార్ట్స్, ఐడియా సెల్యులర్, సెఒయిల్,ఎల్‌ఐసి హౌసింగ్ ఫైనాన్స్, హ్యావెల్స్, డిఎల్‌ఎఫ్ వంటివి -6శాతానికి పెరిగాయి. వేదాంత, ఎన్‌టిపిసి, హిందూస్థాన్ జింక్, టాటాస్టీల్ వంటివి రెండు శాతానికి దిగజారాయి. మార్కెట్లలోని అన్ని విభాగసూచీలు, మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు సైతం పెరిగాయి. నిఫ్టీలోని అన్ని సూచీలు కూడా పెరిగాయి.మిడ్‌క్యాప్50, నిఫ్టీ స్మాల్100 సూచీలు కూడా 1నుంచి 2.5శాతానికి పెరిగాయి. ఇతర ఎన్ఎస్ఇ సూచీలు మధ్యాహ్నం వరకూ భారీగాపెరిగాయి. నిఫ్టీ ఫార్మా, నిఫ్టీ ఐటి, బ్యాంక్ నిఫ్టీ, ఆటోనిఫ్టీ, మీడియా, పిఎస్‌యుబ్యాంకు, ప్రైవేటు బ్యాంకులు 1-3శాతం మేర పెరిగాయి. నిఫ్టీ ఎఫ్‌ఎంసిజి, నిఫ్టీ మెటల్ సూచీలు స్వల్పంగా పెరిగాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 25.4 పాయింట్లు లాభపడింది. నిఫ్టీ 41.8 అదనపు పాయింట్లు జోడించింది. అమెరికా స్టాక్ మార్కెట్లు దిగువస్థాయిలోనే బుధవారం ముగిసాయి. టెక్, విద్యుత్‌షేర్లపరంగాచూస్తే ఇన్వెస్టర్లు అనిశ్చితి మార్కెట్ పట్ల వెనుకంజ వేసినట్లు స్పష్టం అయింది. డౌజోన్స్ 19.7పాయింట్లు దిగజారింది. ఎస్‌అండ్‌పి 500 13.51 పాయింట్లు నష్టపోయింది. నాస్‌డాక్ కాంపొజిట్ సైతం 63.90 పాయింట్లు బుధవారం నష్టపోయినట్లు గణాంకాలు చెపుతున్నాయి.

హెరిటేజ్‌ఫుడ్స్ నికరలాభం రూ.578.93 కోట్లు

హైదరాబాద్,ఫిబ్రవరి 8: హెరిటేజ్‌ఫుడ్స్ మూడో త్రైమాసికంలో రాబడులు 26.94శాతం వృద్ధి చెందాయని కంపెనీ ప్రకటించింది. డైయిరీ కంపెనీగా అగ్రస్థానంలోకి వచ్చిన హెరిటేజ్ తన మూడోత్రైమాసిక ఆర్థికఫలితాలను ప్రకటించింది. రాబడులు 26.94శాతం పెరిగి రూ.578.93 కోట్లకు పెరిగాయి. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో 456.05 కోట్లకు చేరాయి. నికర లాభాలు రూ.16.71కోట్లుగా నిలిచాయి. ఇక స్టాండ్ ఎలోన్ రాబడులు 571.52కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు ఏడాది ఆర్జించిన 450.11కోట్లతో పోలిస్తే 26.97శాతంపెరిగాయి. నకరిలాభం కూడా 15.02 కోట్లుకు పెరిగాయి. కంపెనీ దేశవ్యాప్త విస్తరణ కారణంగా ఆర్థికంగా వృద్ధిని సాధించిందని వెల్లడించింది. కొత్త ఉత్పత్తులను సమయానుకూలంగా విడుదలచేయడంవల్ల కూడా మరికొంత లాభం కలిగింది. హెరిటేజ్ నోవాండీ ఫుడ్స్ కంపెనీ కంపెనీలచట్టం ప్రకారం జాయింట్ వెంచర్ కంపెనీగా వచ్చింది. హెరిటేజ్ నోవాన్‌డీ ఫ్రాన్స్ కంపెనీలమధ్య 50శాతం వాటాలతో పెరుగు ఇతర పాల ఉత్పత్తుల వ్యాపారాల్లోనికి వచ్చాయి. ఆర్థిక ఫలితాలపై కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌నారా



బ్రాహ్మణి మాట్లాడుతూ మాఅన్నికొనుగోళ్లను ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో పునరేకీకరించామని, అందువల్లనే మాఉత్పత్తులునేడు దేశవ్యాప్తంగా విస్తరించేందుకు దోహదంచేసాయన్నారు. దేశవ్యాప్త విస్తరణ వల్లనేరాబడుల్లో వృద్ధి నమోదయిందని వెల్లడించారు.

ఎయిర్‌ఇండియా
నిర్వహణ లాభం రూ.298 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: ప్రభుత్వరంగంలోని ఎయిర్‌ఇండియా నిర్వహణ లాభం రెట్టింపు అయింది. గత ఆర్థికసంవత్సరంలో 298 కోట్ల రూపాయలకు చేరిందని వెల్లడించింది. సంస్థ మొత్తం లావాదేవీల పనితీరును మరింతగా మెరుగుపరుచుకుంటున్నది. ప్రభుత్వరంగంలోని ఈ ఎయిర్‌లైన్ నికరనష్టం 5765.16 కోట్లుగా ఉంది. పెట్టుబడుల ఉపసంహరణవైపు వడివడిగా నడుస్తున్న ఎయిర్ ఇండియా నిర్వహణ లాభం 105 కోట్లు 2015-16లో ఆర్జించింది. ఆర్థికరంగపరంగాను, నిర్వహణ పరంగాను పనితీరు మెరుగుపరుచుకుంటున్నది. ప్రభుత్వం సంస్థకు టర్న్‌ఎరౌండ్ ప్లాన్‌ను ప్రకటించినప్పటి నుంచి పనితీరు మెరుగుపడుతున్నట్లు పౌర విమానయానశాఖ మంత్రి జయంత్‌సిన్హా లోక్‌సభలో లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. 2015-16లో ఎయిర్ ఇండియా నిర్వహణ లాభం105కోట్లుగాఉంది. నికరనష్టం 3836.77 కోట్లుగా ఉంది. యుపిఎ ప్రభుత్వంలో ఎయిర్ ఇండియాకు ఈక్విటీ నిధులకింద రూ.30,231 కోట్లు అందించింది. 2021వరకూ ఈ ప్లాన్ అమలవుతుందని అంచనా. ఈ మొత్తంలో 26,545.21కోట్లు ఎయిర్‌లైన్‌కు ఇప్పటికే నిధులు అందాయి. మొత్తంరుణాలపరంగాచూస్తే గత ఏడాది చివరినాటికి రూ.48,447.37 కోట్లు రుణాలున్నాయి. ఎయిర్‌క్రాఫ్ట్ కొనుగోళ్ళ, వర్కింగ్ కేపిటల్ రుణాలు 17,539.61 కోట్లు,



31,087.76 కోట్లుగా ఉన్నాయి. జూన్‌నెలలో కేబినెట్ కమిటీ ఎయిర్‌ఇండియాలో పెట్టుబడులు పసంహారణకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఎయిర్ ఇండియా సంస్థకు ఉన్న ఐదు అనుబంధ సంస్థలను కూడా విక్రయిస్తోంది. ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ అధ్యక్షతన ఎఐఎస్‌ఎం కమిటీని ఏర్పాటుచేసింది. ఈప్యానెల్ ఆధ్వర్యంలో వాటాలు తగ్గించడమా లేక మొత్తం విక్రయమా అన్నది నిర్ణయిస్తుంది. మొత్తం ఎంతమేరకు పెట్టుబడుల ఉపసంహరించాలి? ఎంతమేర బిడ్డర్లకు కేటాయించాలన్న అంశాలను కూడా ఐసమ్ నిర్ణయిస్తుంది. పెట్టుబడుల ఉపసంహారణ వల్ల ఎయిర్‌ఇండియా మ్యూజియం ప్రాజెక్టును నిలిపివేసింది. ఎయిర్‌ఇండియా నుంచి సేకరించిన చిత్రాలతోను, వస్తువులు, ఉత్పత్తులతో ముంబైలో ఒక పురావస్తుశాలను ఏర్పాటు చేయాలని చూసారు. అయితే పెట్టుబడుల విక్రయం వల్ల వీటిని ఉపసంహరించుకున్నది.

ఎన్‌సిఆర్ నుంచి చిన్నఎటిఎంలు

ముంబయి,ఫిబ్రవరి 8: ఎటిఎంల తయారీ కంపెనీ ఎన్‌సిఆర్ కొత్తగా ఎంపికచేసిన చిన్న ఎటిఎంలను మారుమూల, గ్రామీణప్రాంతాలు, ఇప్పటివరకూ ఎటిఎంలులేని ప్రాంతాలకోసం విడుదల చేసింది. కొత్త ఎన్‌సిఆర్ ఎటిఎం బయోమెట్రిక్ గుర్తింపు డిజైన్‌చేసినట్లు తేలింది. ఎన్‌సిఆర్ కార్పొరేషన్ ఒమ్మిన ఛానెల్ పరిష్కారాలకింద సెల్ఫ్‌సెర్వ్ ఎంపికచేసిన క్యాస్, ఎస్ఇ రిసైకిల్ ఎటిఎంలను విడుదలచేసింది. దేశంలోని బ్యాంకింగ్ సౌకర్యంలేని 19శాతం జనాభా అవసరాలకోసం వీటిని ఉత్పత్తి చేసినట్లు వెల్లడించింది. బ్యాంకులు ఈ ఎటిఎంలద్వారా గ్రామీణ ప్రాంతాలకు మరింత నగదుసేవా సౌకర ఆయలను పంపించే అవకాశం ఉంది. భారత్‌లో రిటైల్ లావాదేవీలు 50శాతం జరుగుతున్నాయని, వీటన్నింటిని నగదురూపంలోనే చేస్తున్నారనిఅన్నారు. మొత్తం రూ.18,500 కోట్ల రూపాయలు ఎటిఎంల నుంచి 2018లోనే విత్‌డ్రాచేసినట్లు తేలిందన్నారు. ఈ విత్‌డ్రాలు 2022నాటికి 2600 కోట్ల రూపాయలకు చేరే



అవకాశం ఉందని ఎన్‌సిఆర్ అంచనావేసింది. ఎన్‌సిఆర్ రీసైకిల్ ఎటిఎంలు, వాటితోపాటే ఎన్‌సిఆర్ ఆప్టిక్యాష్ మదింపు పరిష్కారాలు, వంటివి ఎక్కువ అమలుచేస్తున్నట్లు ఎన్‌సిఆర్ వెల్లడించింది. రీసైకిల్ చిన్న మెషిన్ల ద్వారా చిన్న వ్యాపారులు, వినియోగదారులు తమ డిపాజిట్లు చేసుకునేందుకు అవకాశం కలుగుతోందని ఎన్‌సిఆర్ వెల్లడించింది. రిటైల్, ఫైనాన్షియల్, ట్రావెల్, ఆతిధ్యరంగం, టెలికామ్, టెక్నాలజీ, చిన్న వ్యాపారాలకు సంబంధించి ఎన్‌సిఆర్ ఎటిఎంలద్వారా రోజువారి 70 కోట్ల లావాదేవీలు జరుగుతున్నాయని అంచనా వేస్తోంది. అట్లాంటా కేంద్రంగా 30వేల మంది ఉద్యోగులతో నడుస్తోంది. 180 దేశాల్లో వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది.

సంస్థాగత ప్లేస్‌మెంట్‌లో రూ.21వేల కోట్ల సమీకరణ

ముంబయి,ఫిబ్రవరి 8: భారతీయ సంస్థలు డిసెంబరు త్రైమాసికంలో సంస్థాగత ఇన్వెస్టర్లకు వాటాలు జారీ చేయడం ద్వారా రూ.21వేల కోట్లను సమీకరించాయి. గత ఏడాదితో పోలిస్తే నిధుల సమీకరణ 13 రెట్లు పెరిగినట్లు అంచనా. గత ఏడాది భారత్‌కార్పొరేట్లు 1576 కోట్లు మాత్రమే నిధులు సమీకరించాయి. సెబి గణాంకాలను చూస్తే జాబితా అయిన కంపెనీలు సంస్థాగత అర్హులైన ఇన్వెస్టర్లప్లేస్‌మెంట్ మార్గంలో 21,058 కోట్లు సమీకరించాయి. మొత్తం గత ఏడాది పూర్తిగా నిధులు సమీకరించిన 8464 కోట్లకంటే రెండురెట్లు ఎక్కువ అని వెల్లడి అయింది. వ్యాపార విస్తరణ, రుణాలకు రీఫైనాన్సింగ్, మూలధన అవసరాలు, ఇతర సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలకు ఈనిధులు వినియోగిస్తామని వెల్లడించారు. క్యూఐపిజాబితా కంపెనీలకు నిధుల సమీకరణకు దేశీ



య మార్కెట్లలో క్యూఐపిద్వారానే సులువుగా సమీకరించేందుకు వీలుకలుగుతుంది. డిసెంబరుత్రైమాసికంలో మొత్తం 21 ఇష్యూలు వచ్చాయి. అంతకుముందు ఏడాది ఐదు మాత్రమే జారీ అయ్యాయి.

భారత్‌లో ఓలా తొలి రివర్‌టాక్సీ

గౌహతి, ఫిబ్రవరి 8: యాప్ ఆధారిత టాక్సీ సేవల సంస్థ ఓలా భారత్‌లో తొలిసారి జలరవాణా సర్వీసును ప్రారంభించింది. అసోం రాజధాని గౌహతి నగరంలో ఈ ఓలా బోట్‌షికారు ప్రారంభమైంది. నగరంలో ఫ్యాన్సీ బజార్ మార్కెట్ ప్రాంతంలోని లచిత్ ఘాట్ నుంచి గౌహతి అంతర్జాతీయ విమానాశ్రయానికి ఓలారివర్ టాక్సీ సర్వీసును ప్రారంభించింది. ఈమార్గంలో విమానాశ్రయానికి పపడవ పదిహేను నిమిషాల సమయం పడుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి సోనోవాల్ పడవ సర్వీసును ప్రారంభించి అందులో ప్రయాణించారు. మెషీన్‌తో నడిచే బోట్లను ఇందుకోసం ఉపయోగిస్తున్నారు. గంటకు 30కిలోమీటర్ల వేగంతో వెళ్తాయి. వర్షాకాలంలో ఓలా ఈ పడవ సేవలను నిలిపేస్తుంది. అలాగే మచ్‌కోవా ఘాట్ నుంచి గౌహతి ఉత్తర ప్రాంతానికి ఓలా హైస్పీడ్ బోట్లను నడపనుంది. దీంతో ప్రయాణ సమయం బాగా తగ్గనుంది. స్టీమ్ బోట్లలో 45నిమిషాలు పడుతుండగా హైస్పీడ్ బోట్‌లో పది నిమిషాలు పడుతుంది. ఇటీవల అసోం గ్లోబల్ ఇన్వెస్టర్‌స సదస్సులో



రాష్ట్ర రవాణా మంత్రి చంద్ర మోహన్ పటోవారీ, ఓలా ఆపరేషన్ వైస్ ప్రెసిడెంట్ విజయ్ ఘాడ్గే రివర్ టాక్సీ సేవల ఒప్పందంపై సంతకం చేశారు. అసోంలో 2014లో ఓలాటాక్సీ సేవలను ప్రారంభించింది.

ఆటో ఎక్స్‌పోలో మారుతి స్విఫ్ట్ కొత్తమోడల్

నోయిడా, ఫిబ్రవరి 8: స్విఫ్ట్ అభిమానుల ఎదురు చూపులకు నేటితో స్వస్తి పలుకబోతుంది మారుతి సుజుకీ. మూడో జనరేషన్‌కు చెందిన కొత్త స్విఫ్ట్ హ్యాచ్‌బ్యాక్‌ను నేడు ఆటో ఎక్స్‌పో 2018లో మారుతిసుజుకి లాంచ్ చేస్తోంది. ఈ కొత్త వాహనం ధర రూ.5లక్షల నుంచి ప్రారంభమవుతోంది. పాత మోడల్‌తోనే ఇప్పటికే పాపులర్ కారుగా పేరు తెచ్చుకున్న స్విఫ్ట్, కొత్త రూపకల్పనతో మరింత ఆకట్టుకోబోతుంది. ఈ కొత్త స్విఫ్ట్ పాత దానికంటే మరింత ప్రీమియంగా ఉండబోతుంది. 1.21వీటీవీటీ పెట్రోల్ ఇంజిన్‌ను ఇది కలిగి ఉంది. పాత స్విఫ్ట్ కంటే 7.8శాతం ఎక్కువ మైలేజ్‌ను ఇది అందిస్తోంది. డీజిల్ డిడిఐఎస్ 190ఇంజిన్‌ను కూడా ఇది కలిగి ఉంది. పాత దానికంటే 12.7 శాతం ఎక్కువ మైలేజ్‌ను ప్లాట్‌ఫామ్‌పై మారుతి సుజుకి దీన్ని అభివృద్ధి చేసింది. ఇప్పటివరకు ఉన్న మోడల్స్‌ను పూర్తిగా భిన్నంగా మోడరన్ లుక్స్‌లో, స్పోర్టీగా, మోర్ ప్రీమియంగా ఈ



స్విఫ్ట్‌ను ప్రవేశపెడుతోంది. కొత్త స్విఫ్ట్ పొడవులో 10ఎంఎం ఉన్నది. ప్రస్తుతమున్న మోడల్‌తో పోలిస్తే 40ఎంఎం వెడల్పు, 35ఎంఎం లోయర్, 20ఎంఎం లాంగర్ వీల్‌బేస్‌ను ఇదిఆఫర్ చేస్తుంది.

కవాసాకి బైక్స్ హాల్‌చల్

హైదరాబాద్, ఫిబ్రవరి 8: ఎన్నో రోజులుగా వస్తున్న ఊహాగానాలకు కవసాకి చెక్ పెట్టిందిఇ. దేశీయ టూ-వీలర్ మార్కెట్‌కు రెండు సరికొత్త బైక్‌సను ఆటో ఎక్స్‌పో 2018లో పరిచయం చేసింది. దానిలో ఒకటి నింజా హెచ్2 ఎస్‌ఎక్స్, మరొకటి హెచ్2 ఎస్‌ఎక్స్‌ఎస్‌ఈ ధర 26.8లక్షల నుంచి మొదలవుతోంది. సిబియూ మార్గం ద్వారా నింజా హెచ్2బైక్‌ను భారత్‌లో కంపెనీ విక్రయించనుంది. ఎస్‌ఎక్‌స రేంజ్ బైక్స్‌ను ఇటీవలే అంతర్జాతీయంగా కవసాకి తీసుకొచ్చింది. సూపర్ ఛార్జ్‌డ్ ఇంజిన్‌తో కవసాకి హెచ్2 ఎస్‌ఎక్స్ రూపొందించింది. స్పోర్ట్స్ టూరింగ్ సెగ్మెంట్‌లో వచ్చిన తొలి వాహనం ఇదే కావడం విశేషం. ఈ కొత్త కవసాకి హెచ్2 ఎస్‌ఎక్స్‌బైక్, హెచ్2 కంటే 18కేజీలు ఎక్కువ బరువు ఉంది. ప్రతిరోజూ రైడింగ్ చేసే వారిని దృష్టిలో ఉంచుకుని ఈ సూపర్ ఛార్జ్‌డ్ ఇంజిన్‌ను కవసాకి అభివృద్ధి చేసింది. ఈ ఇంజిన్ కొత్త సిలిండర్ హెడ్, పిస్టోన్, క్రాంక్‌షాఫ్ట్, కామ్ షాఫ్ట్, థ్రొరెటెల్ బాడీని కలిగి ఉండనుంది. సిక్‌స స్పీడ్ గేర్‌బాక్స్‌తో ఇది రూపొందింది. నింజా హెచ్2 ఎస్‌ఎక్స్ ఎస్‌ఈకి ఎల్‌ఈడి కార్నింగ్ లైట్స్ కూడా ఉన్నాయి. నింజా హెచ్2 ఎస్‌ఎక్స్‌లో ఇంధ సామర్థ్యాన్ని మెరుగుపరిచింది. దూరప్రయాణాలకు ఇది ఎంతో ఉపయోగపడనుంది. నింజా హెచ్2



ఎస్‌ఎక్స్‌తో పాటు కవసాకి వాల్కన్ ఎస్ 650క్రూయిజర్‌ను కూడా కవసాకి ప్రదర్శించింది. ఇటీవల లాంచ్‌చేసిన జడ్900, జడ్‌ఎక్స్- 10ఆర్‌లను కూడా ఈ ఆటో ఎక్స్‌పోలో ప్రదర్శించింది.

సిటీయూనియన్ బ్యాంకు రాబడులు రూ.987.05కోట్లు

చెన్నై, ఫిబ్రవరి 8: సిటీయూనియన్ బ్యాంకు మూడోత్రైమాసిక నికరలాభాలు 22శాతం పెరిగాయి. నికరవడ్డీ ఆదాయం పెరగడం వల్లనే లాభాల్లో వృద్ధి కనిపించింది. బ్యాంకు మొత్తం రాబడులు సైతం 3శాతం పెరిగి 987.05 కోట్లకు చేరాయి. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో 953.81 కోట్ల వరకూ వచ్చాయి. సంతృప్తికరమైన పనితీరుతో బ్యాంకు నిరర్ధక ఆస్తులను కట్టడిచేయగలదన్న భావన వ్యక్తం అవుతోంది. నికరలాభం 22శాతం పెరిగి 154.80 కోట్లకు పెరిగింది. తమిళనాడు కేంద్రంగా ఉన్న ఈ బ్యాంకు గత ఏడాది 126.62కోట్లుగా ఉన్నది. బ్యాంకు ఎండి సిఇఒ ఎన్ కామకోడి మాట్లాడుతూ అడ్వాన్సులో భారీ వృద్ధి ఉందని, గడచిన మూడు త్రైమాసికాల్లో వడ్డీ రాబడులు పెరిగాయని అన్నారు. వడ్డీ ఆదాయం 19శాతంతో నికరలాభం 22శాతం పెరిగిందన్నారు. నికరవడ్డీ ఆదాయం 365.14 కోట్లుగా ఉంది. ఇక వడ్డీ ఆదాయం కూడా ఏడుశాతం పెరిగి 865.36 కోట్లకు చేరింది. మొత్తం బ్యాంకు రాబడులు మూడుశాతం పెరిగి 987.05 కోట్లకు చేరాయని అంచనావేసింది. గత ఏడాది ఇదేకాలంలో 953.81కోట్లుగా ఉన్నాయి. బ్యాంకు సంతృప్తికరమైన పనితీరును చూపించింది. స్థూల నిరర్ధక ఆస్తులు మొత్తం అడ్వాన్సుల్లో 3.3శాతం, నికర నిరర్ధక ఆస్తులు 1.74శాతంగా ఉన్నాయని వెల్లడించింది. బ్యాంకు రెండు కంపెనీలను ఎన్‌సిఎల్‌టికి విచారణకు నివేదించింది. ఆర్చిడ్ ఫార్మా, లోహ్ ఇస్పాత్ కంపెనీల రానిబాకీల వసూళ్లకు ఎన్‌సిఎల్‌టికి నివేదించినట్లు వెల్లడించింది. ఈ రెండు కంపెనీలు మొత్తం రూ.40 కోట్లు చెల్లించాల్సి ఉంది. తొమ్మిదినెలల అడ్వాన్సులపరంగా కూడా 26,089 కోట్లుగా ఉన్నాయి. డిపాజిట్లు సైతం ఐదుశాతం పెరిగి రూ.31,339 కోట్లకు చేరాయి.



బంగ్లా మాజీ ప్రధాని ఖలేదా జియాకు ఐదేళ్ల జైలు

ఢాకా, ఫిబ్రవరి 8: బంగ్లాదేశ్ ప్రతిపక్ష నాయకురాలు ఖలీదాజియాను అవినీతికేసులో ఒక బంగ్లా న్యాయమూర్తి ఐదేళ్ల జైలుశిక్షను విధించారు. దీనితో పోలీసులకు ఆమె మద్దతుదారులకు కోర్టు బయట భారీ స్థాయిలో ఘర్షణ జరిగింది. రెండుసార్లు ప్రధానిగా పనిచేసిన ఖలీదా అనాథ శరణాలయానికి సంబంధించిన నగదువినియోగంలో అవకతవకలకు పాల్పడ్డారని అభియోగాలు నమోదు చేసారు. ఈ ఆరోపణలు రాజకీయంగా కుట్రపూరితంగా చేసినవేనని ఖలీదా దుయ్యబట్టారు. బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ నేతగా ఉన్న జియా కోర్టుతీర్పుపై అప్పీలు చేస్తామని ప్రకటించారు. అయితే వచ్చే డిసెంబరులో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఆమె పోటీచేసేందుకు ప్రతిబంధకమవుతుందని నిపుణుల అంచనా. ఇదొక అబద్ధపు కుట్రలతో నమోదైన కేసు. ఐనప్పటికీ కోర్టు తీర్పును అంగీకరిస్తున్నామని బిఎన్‌పి సెక్రటరీ జనరల్ ఫక్రుల్ ఇస్లామ్ ఆలంగిర్ పేర్కొన్నారు. జియా న్యాయవాది ఖాండ్‌కర్ మహబూబ్ హోస్సియాన్ మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే ఈ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎగువ కోర్టులో వీగిపోగలదన్న ధీమా వ్యక్తం చేసారు. కోర్టు విచారణ సందర్భంగా ఎదురైన అల్లర్లను అదుపుచేసేందుకు పోలీసులు టియర్‌గ్యాస్ ప్రయోగించారు. వేలాదిమంది ప్రతిపక్ష కార్యకర్తలు జియా కారుకు ఎస్కార్టుగా నిలిచి కోర్టువద్దకు తెచ్చారు. సమోయ్ ప్రైవేటు టివిస్టేషన్ తన ప్రసారాల్లో ఐదుగురు పోలీసు అధికారులు గాయాలపాలయ్యారని, రెండు మోటారుసైకిళ్లు దగ్ధమయ్యాయని వెల్లడించింది. కోర్టు ఆవరణ నుంచి కొన్ని కిలోమీటర్ల వరకూ ఈ ఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి. ఉద్రిక్తతలు మరింత చెలరేగే అవకాశం ఉందని నగరంలో బందోబస్తును పెంచారు. జియా ఆధ్వర్యంలోని బిఎన్‌పి ఇస్లామిస్టు అనుబంధ సంస్థలు గతంలో 2014, 2015లో కూడా భారీఎత్తున ఉద్రిక్తతలు చోటుచేసుకున్న అనుభవాలతో భారీ బందోబస్తు ఏర్పాటుచేసారు. అప్పట్లో 200 మంది మృతి చెందారు. సుమారు 3,500 మందికిపైగా ప్రతిపక్ష కార్యకర్తలు, అధికారులను సెక్యూరిటీ దళాలు అరెస్టులు చేసారు. బిఎన్‌పి అధికార ప్రతినిధి రిజ్వి అహ్మద్ మాట్లాడుతూ మరికొన్ని అరెస్టులు చేస్తున్నారని అన్నారు. ఢాకాలో సుమారు 5000 మందికిపైగా పోలీసులను నియమించారు. 72 ఏళ్ల జియా ఒకప్పుడు బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాకు మిత్రపక్షంగా మెలిగిన ఆమె ఆ తర్వాత ప్రత్యర్థిగా మారారు. 2014 ఎన్నికలను ఆమె పార్టీ బహిష్కరించింది. హసీనా తిరిగి ఎన్నికయ్యారు. ఈసారి సార్వత్రిక ఎన్నికలకు జియా మళ్లీ పోటీచేస్తారన్న సమాచారం ఉంది. 1980 మధ్యస్తంలో జియా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆమె మిలిటరీ నియంతలాంటి భర్తను తిరుగుబాటుదారుల దాడిలో హత్య చేసారు. అంతేకాకుండా డజన్లకొద్దీ ప్రత్యేక కేసులు నమోదయ్యాయి. హింస, అవినీతి ఆరోపణలే వీటిలో ఎక్కువ ఉన్నాయి. అయితే వీటిపై జియా మాట్లాడుతూ రాజకీయాలనుంచి తనను, తన కుటుంబాన్ని తొలగించేందుకే ఈ కేసులు బనాయించారని అన్నారు. ఆమె కుమారుడు రహమాన్ లండన్‌లో ఆశ్రయం పొందుతున్నారు. మనీలాండరింగ్ కేసులో 2016లో ఆయనకు శిక్షపడింది. గత నెలలోనే ప్రాసిక్యూటర్లు రెహమాన్‌కు మరణశిక్ష విధించాలని, 2004లో గ్రేనేడ్లతో హసీనాపై దాడిచేసి గాయపరిచిన కేసులో మరణశిక్ష వేయాలని డిమాండ్ చేసారు. జియా ఆమె కుమారుడిని ఆర్మీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం 2007లో అదుపులోకి తీసుకుంది. ఏడాదిన్నరకాలంపాటు సైన్యం అదుపులోనే ఉన్న ఆమెపై విచారణ పెండింగ్‌లో ఉంది. ఇపుడు కోర్టులను ఆయుధంగా తనపై కుట్రలు చేస్తున్నారని, ఎన్నికలు, రాజకీయాల నుంచి తనను దూరంచేసేందుకే ఈ కుట్రలు చేస్తున్నారని ఖలీదా జియా ఆరోపించారు. మానవహక్కులసంస్థ హ్యూమన్ రైట్స్ వాచ్ గురువారం ఒక ప్రకటన చేస్తూ ఏకపక్షంగా అరెస్టులు, అదుపులోకి తీసుకోవడాలు నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా ఏర్పడినదని, రాజకీయ అసమ్మతిని అణగదొక్కేందుకు ఇటువంటి విధానాలు మంచివి కాదని, వాచ్ గ్రూప్ ఆసియా డైరెక్టర్ బ్రాడ్ ఆడమ్స్ వెల్లడించారు. ఉద్రిక్తతలు, హింసను తగ్గించేందుకు ప్రభుత్వానికి బాధ్యత ఉందని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించారు. తీర్పు వెలువడటంతో మరింత ఉద్రిక్తతలు పెరుగుతాయన్న అంచనాలతో రవాణా సంస్థలు రోజుమొత్తం కార్యకలాపాలు బంద్‌చేసాయి. పోలీసులు కీలకకేంద్రాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటుచేసారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే బిఎన్‌పి మద్దతుదారులు, ఇస్లామిస్ట్ మిత్రపక్షాల కార్యకర్తలను రాజధానికి రాకుండా అదుపుచేసారు. బెంగాలీ భాషలోని దినపత్రిక ప్రోథోమక్ష ఆలో ఢాకా ఇతర ప్రాంతాల నుంచి కట్ అయిందని, ప్రజలు తీవ్రస్థాయి సమస్యలతో ఉన్నారని మొదటి పేజీ హెడ్‌లైన్ శీర్షికతో వార్తలు వెలువరించింది.



బంగ్లాదేశ్ ప్రతిపక్ష నాయకురాలు ఖలేదాజియా

బడ్జెట్‌పై చిదంబరం ప్రసంగానికి అడ్డుతగిలిన అధికారపక్షం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం బడ్జెట్‌పై ప్రసంగించేందుకు లేవగానే అధికార పక్ష సభ్యులే పెద్దఎత్తున రాజ్యసభలో నిరసన నినాదాలకు దిగారు. మధ్యాహ్నం తర్వాత జరిగిన సమావేశాల్లో అధికారపక్ష సభ్యులే నిరసనలకు దిగడం సభ్యులను ఆశ్చర్యపరిచింది. బడ్జెట్‌పై చర్చకు ప్రభుత్వమే వెనుకంజవేస్తోందని ప్రతిపక్షం దుయ్యబట్టింది. మధ్యాహ్నం రెండు గంటలకు సభ సమావేశం కాగానే చిదంబరం పేరును ఛైర్మన్ పిలిచారు. వాస్తవానికి చిదంబరం బడ్జెట్‌పై ప్రసంగించాల్సి ఉంది. చిదంబరం తన ప్రసంగం చేసేందుకు లేచి నిలబడగానే అధికారపక్ష సభ్యులు కొందరు లేచి నిలబడి నిరసన నినాదాలుచేసారు. నిమిషం తర్వాత పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి అనంత్‌కుమార్ సభలోకి రాగానే అధికారపక్ష ఎంపిలు ఒక గ్రూప్‌గా ఏర్పడి వెల్‌లోకి వచ్చారు. ప్రతిపక్షనేత గులామ్ నబీ ఆజాద్ అనంత్‌కుమార్‌తో మాట్లాడుతూ అధికారపక్ష సభ్యులే సభానిర్వహణకు అడ్డుతగులుతున్నారని ఆరోపించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రివైపు ఆజాద్ చూస్తే ఎంతో కష్టంతో ఛైర్మన్ ప్రతిపక్ష పార్టీలుసైతం సభా నిర్వహణ కొనసాగించాలన్న నిర్ణయానికి వచ్చాయని, అందుకు అనుగుణంగానే ఏఒక్క ప్రతిపక్ష సభ్యుడుసైతం లేచినిలబడలేదని అయితే అధికార పక్షంనుంచి సభ్యులు నిరసన ప్రకటించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. మొట్టమొదటిసారిగా అధికార పార్టీ చర్చించేందుకు నిరసన వ్యక్తం చేయడం వైఫల్యానికి నిదర్శనంగా వెల్లడించారు. ఆజాద్ విమర్శలు అర్ధరహితమని, సభ్యులకు వివిధ సమస్యలు లేవనెత్తేందుకు పూర్తి హక్కులున్నాయన్నారు. ప్రతిపక్ష పార్టీనేత పదేపదే అధికార పార్టీకి సభానిర్వహణ ఇష్టంలేదని చెపుతున్నారని, బడ్జెట్‌పై పూర్తి స్థాయి చర్చజరగాలని కోరుకుంటున్నామని అన్నారు. సభ్యులపరంగా ఏవైనా సమస్యలుంటే వారికి లేవనెత్తేందుకు అవకాశం హక్కులు సైతం ఉన్నాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి వెల్లడించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపేందుకు ప్రధాని మోడీ ప్రసంగిస్తున్న సమయంలో ప్రతిపక్షాలు అడ్డుతగిలాయని, ప్రతిపక్ష సభ్యులకు ఆ పార్టీనేత వారికికూడా సర్దిచెప్పాలని ముక్తాయింపునిచ్చారు. టిఎంసి ఎంపి డెరెక్ ఓబ్రైన్ మాట్లాడుతూ బిజెపి, ఎన్‌డిఎ సభ్యులు సభకు అంతరాయం కలిగిస్తున్నారని, ప్రతిపక్షం వేసే ప్రశ్నలను ఎదుర్కొనేందుకు వారిలో సత్తా లేదని అన్నారు. వచ్చిమాతో బడ్జెట్‌పై దమ్ముంటే చర్చించాలని కోరారు. ప్రధాని సమాధానంపై లోక్‌సభలో కాంగ్రెస్ నిరసన తెలిపిందని, ప్రధానికి దేశానికిసైతం కాంగ్రెస్ క్షమాపణలుచెప్పాలన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆనంద్‌శర్మ మాట్లాడుతూ పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి స్వయంగా అధికారపక్ష సభ్యులను ప్రోత్సహిస్తున్నారని సిగ్గుచేటన్నారు. రాజ్యసభను నడిపిస్తున్న టికె రంగరాజన్ సభా సమావేశాలను పది నిమిషాలపాటు వాయిదా వేసారు.

ప్రధాని మోడీ, కిరణ్ రిజిజులపై సభా హక్కుల నోటీసు?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: పార్లమెంటులో తనను అవమానించినందుకుగాను ప్రధాని నరేంద్ర మోడీ, హోంశాఖ సహాయ మంత్రి కిరణ్ రిజిజులపై సభా హక్కుల నోటీసు ఇస్తామని పార్లమెంటు సభ్యురాలు రేణుకా చౌదరి పేర్కొన్నారు. ముందురోజు రాజ్యసభలో ప్రధాని మోడీ తనను రామాయణ సీరియల్‌లో నవ్వులు చూసామని, మళ్లీ ఇపుడే రేణుకాజీ నవ్వుతుంటూ చూస్తున్నారంటూ చమత్కరించి మొత్తం స్త్రీజాతిని అవమానించారని ఆమె ఆరోపించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రసంగిస్తున్న సమయంలో మోడీ ప్రత్యేకించి తనను కించపరిచారని అందువల్లనే ఆయనపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ప్రతిపాదిస్తామని ఆమె అన్నారు. రాజ్యసభ ఛైర్మన్ ఎం వెంకయ్యనాయుడిని కలిసి ప్రధాని వ్యంగ్యోక్తులపై నిరసన వ్యక్తంచేసారు. పార్టీ నాయకత్వంతో చర్చించిన తర్వాత ఆమె సభాహక్కుల ఉల్లంఘన నోటీసు జారీచేస్తామని ప్రకటించారు. ప్రధాని వెంటనే తమకు క్షమాపణలు చెప్పాలని మహిళా ఎంపిల ప్రతినిధివర్గం డిమాండ్ చేసింది. మహిళా వ్యతిరేకులు చేసే తరహాలోనే ప్రధాని తమను కించపరిచారని వారంతా పేర్కొన్నారు. నేను ఇద్దరు కుమార్తెల తల్లినని కేవలం తననే కాకుండా ప్రధాన మంత్రి మొత్తం మహిళా లోకాన్నే అవమానించారని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన అందరు మహిళా ఎంపిలు రాజ్యసభ ఛైర్మన్‌ను కలిసి ప్రధాని నుంచి క్షమాపణలు చెప్పించాలని కోరామని కుమారి షెల్జా మీడియాకు వివరించారు. ఈ అంశాన్ని మరింత పెద్దది చేయవద్దని ఎన్‌సిపి నేత డిపి త్రిపాఠి కాంగ్రెస్‌నేతలకు సూచించారు. కాంగ్రెస్‌పార్టీ ఏనిర్ణయం తీసుకున్నా తాము వెన్నంటే ఉంటామని ప్రకటించారు. ప్రతిపక్ష ఐక్యతా పరంగా తాము కాంగ్రెస్ పార్టీతోనే ఉంటామని, ఏ నిర్ణయం తీసుకున్నాసరే వెన్నంటి ఉంటామన్నారు. బుధవారం ప్రధాని మోడీ రేణుకా చౌదరిపై వ్యంగ్యోక్తులు విసిరారు. ఆధార్‌ను అటల్ బీహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలోనే అమలుచేయాలన్న ఆలోచన వచ్చిందన్నారు. ఛైర్మన్ సర్ రేణుకాజీని ఆపకండి రామాయణ సీరియల్ చూస్తున్న తరహాలోనే మొదటిసారి నాకు ఆ తరహాలో ఆమె నవ్వులు చూసే అవకాశం వచ్చిందని పేర్కొన్నారు. దీనితో బిజెపి సభ్యులంతా ఒక్కసారిగా బల్లలపై చరుస్తు తమ మద్దతును ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ఆధార్‌ను తామే తెచ్చామని చెపుతున్న మోడీ చేసిన వ్యాఖ్యలపైనే రేణుకా చౌదరి నవ్వారు. అలాగే కేంద్ర మంత్రి రిజిజు రేణుకాచౌదరి నవ్వును సూర్పణకతో పోల్చారు. అందుకు సంబంధించిన వీడియో విస్తృతంగా చెలామణి అయిన తర్వాత ఇపుడు నిలిపివేసారు. ఈ పోస్టులో రేణుకాచౌదరి పేరును ఉటంకించనప్పటికీ ఖచ్చితంగా తనను ఉద్దేశించి చేసిందేనని రేణుక పేర్కొన్నారు. మహిళను అవమానపరచడం, కించపరచడం అత్యంత ఆక్షేపణీయమని, అందువల్లనే తాను సభాహక్కుల నోటీసును ప్రతిపాదిస్తానని ఆమె అన్నారు. తన ప్రసంగంలో ముందురోజు ప్రధాని మోడీ అప్పటి హోం మంత్రి ఎల్‌కె అద్వానీ బహుళప్రయోజనాలున్న జాతీయ గుర్తింపు కార్డులను ప్రతిపాదించారని, అదే ఆధార్‌కు పునాదులువేసిందని పేర్కొన్నారు. దీనితో రేణుకా చౌదరి మరింత బిగ్గరగా నవ్వారు. అప్పటికే సభా ఛైర్మన్ వెంకయ్యనాయుడు జోక్యం చేసుకుని నవ్వడం నిలిపివేయాలని చురకలు వేసారు.



రేణుకా చౌదరి

ప్రతిపక్షాలన్నీ ఒకే వేదికపైకి రావాలి

యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: దేశవ్యాప్తంగా వచ్చే ఏడాదిజరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకంకావాలని యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం దిశగా భారత్‌ను పునరుద్ధరించే లక్ష్యంతో అన్ని పార్టీలు ఒకే వేదికపైకి రావాల్సి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ సమావేశాల్లో సోనియామాట్లాడుతూ మోడీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి వస్తే.. ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయమేనని అన్నారు. బిజెపిని ఓడించినపుడే భారత్ ఆర్థికరంగపరంగా ప్రగతిపథంలో ఉంటుందని, ప్రజాస్వామ్యయుతంగా పూర్తిస్థాయిలో మనగలుగుతుందని అన్నారు. గుజరాత్ ఎన్నికల్లో కొంతమేర స్పష్టమైందని, రాజస్థాన్‌లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపట్ల ప్రజలు ఆదరణ చూపించారని అన్నారు. ప్రజల్లో మార్పువస్తోందని, ఇది ఎన్నికల్లోనే స్పష్టం అవుతోందన్నారు. పార్టీ అధ్యక్షుడు, మరికొందరు సహచరులతో చర్చలు జరిపి భావసారూప్యత కలిగిన రాజకీయ పార్టీలను వచ్చే ఎన్నికలకు ఒకేవేదికపైకి తీసుకువచ్చేందుకు కృషిచేస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి ఓటమి లక్ష్యంగా కృషి జరగాలని అన్నారు. ఎన్నికల కసరత్తును అంచనావేస్తూ సోనియా పార్టీ ఇటీవలి ఎన్నికల్లో పనితీరును ప్రశంసించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందస్తుగానే పార్టీకేడర్ సన్నద్ధం కావాలని కోరారు. సంక్లిష్ట పరిస్థితుల్లోసైతం పార్టీపరంగా మంచి పనితీరు కనబరిచారని అన్నారు. గుజరాత్, రాజస్థాన్‌లలో పార్టీ కేడర్ కృషి మరువలేనిదని అన్నారు. కర్నాటకలో కూడా ఇదేవిధమైన ఫలితాలు వస్తాయని, కాంగ్రెస్ అక్కడ మళ్లీ అధికారంలోనికి వస్తుందన్నారు. గుజరాత్‌లో కాంగ్రెస్, మిత్రపక్షాలు 20 స్థానాలు గెలుచుకున్నాయని, ప్రధాని సొంత రాష్ట్రంలోనే కాంగ్రెస్ మెరుగుపడిందని అన్నారు. కాంగ్రెస్ ఇటీవలే బిజెపి ఆధ్వర్యంలోని రాజస్థాన్‌లో రెండు సీట్లను గెలుచుకున్నదని ఆమె గుర్తుచేసారు. జాతీయ స్థాయిలో సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని కోరారు. 2004నాటి పరిస్థితులను పునరావలోకనం చేసుకోవాలని సూచించారు. 2004లో కాంగ్రెస్ బిజెపిని ఓడించింది. ఆరు నెలలకు ముందే సార్వత్రిక ఎన్నికలకు సంసిద్ధతను ప్రకటించి ఓటమి షాక్‌కు గురైందన్నారు. వామపక్ష పార్టీలు కూటమితో యుపిఎ పదేళ్లపాటు దేశాన్ని పాలించిన అంశాన్ని ఆమె గుర్తుచేసారు. 2014 ఎన్నికలు పార్టీకి భారీ షాక్‌నిచ్చాయని, అయితే అన్నివర్గాల ప్రజల్లో మోడీ ప్రభుత్వంపై సదభిప్రాయం లేదని అన్నారు. ఈ అసంతృప్తిని మనం సాకుగా మలుచుకుని ముందుకువెళ్లాలని ఆమె సూచించారు. అంతకుముందు కూడా మన సమర్ధతను చాటిచెప్పామని, ఇపుడు కూడా అదేస్థితిలో ముందుకుపోవాలని సోనియా గాంధీ కోరారు. చిన్న ప్రభుత్వంతో భారీ పబ్లిసిటీ చేసుకుంటూ ప్రభుత్వం నడుస్తోందని, మోడీ ప్రభుత్వం ఎక్కువ ప్రచారంతోనే నడుస్తోందని అన్నారు. మార్కెటింగ్ ఎక్కువ, పంపిణీ వ్యవస్థ తక్కువని ఎద్దేవా చేసారు. పార్లమెంటు, జ్యుడిషియరీ మీడియా, పౌర సమాజం బిజెపి హయాంలో భారీ దాడులకు గురయ్యాయన్నారు. విచారణ ఏజెన్సీలను రాజకీయ ప్రత్యర్థులపై ప్రయోగిస్తున్నారని ఆమె ఆరోపించారు. దేశం మొత్తం అన్నిరంగాల్లో ఒకవిధమైన భయం, ఆందోళన నెలకొన్నదని ఇదంతా బిజెపి చలవేనని అన్నారు. మాజీ కాంగ్రెస్ అధ్యక్షురాలు మాట్లాడుతూ మైనార్టీలు, దళితులు, మహిళలపై ఎక్కువ హింసాత్మక చర్యలు జరుగుతున్నాయని ఈ రంగాలకు దేశంలో భద్రత లేదన్నారు. మైనార్టీలు, దళితులపై దాడులు కేవలం రాజకీయంగా లబ్దిపొందడానికే ఈ ప్రభుత్వ హయాంలో జరిగాయన్నారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లలో ఎక్కువ జరుగుతున్నాయని ఇపుడు కర్నాటక కు పాకాయని అన్నారు. ఆర్థిక వ్యవస్థలో క్షీణత, వ్యవసాయరంగంలో అసహనం, నిరుద్యోగం పెరిగిపోవడానికి మోడీ ప్రభుత్వమే కారణమని అన్నారు. బిజెపి నేతలకు ఉన్న అహంభావం, అగౌరవంవంటి వాస్తవాలను మోడీ ప్రభుత్వం తెలుసుకోవడం లేదని చెపుతోందని ఆమె అన్నారు. కేవలం సొంత ప్రచారంతో అబద్దాలు వల్లెవేస్తోందన్నారు. జమ్ముకాశ్మీర్‌లో హింసపెరగడానికి ప్రస్తుత ప్రభుత్వమే కారణమని, కాల్పుల విరమణ ఉల్లంఘనలు ఇప్పటికీ సరిహద్దుల్లో జరుగుతున్నాయన్నారు. రాఫెల్ డీల్, నాగా శాంతి ఒప్పందం, వంటివాటిపై ఇప్పటికీ పెదవి విప్పడం లేదన్నారు. అలాగే కొన్ని సునిశిత కేసులపై పెదవి విప్పడం లేదని, ఆకేసుల్లో నోరు విప్పితే.. బిజెపి నేతలే ఇరుక్కుంటారన్న భావన ఆ పార్టీలోనే వ్యక్తం అవుతున్నదన్నారు.



తాజ్ పరిరక్షణకు విజన్ డాక్యుమెంట్ దాఖలుచేయండి

యుపి ప్రభుత్వానికి సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: చారిత్రక కట్టడం తాజ్‌మహల్ పరిరక్షణ, సంరక్షణకు ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం తన విజన్ డాక్యుమెంట్‌ను నాలుగువారాల్లోపు దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తాజ్‌మహల్ పరిసరాల్లో తోళ్ల పరిశ్రమలు, హోటళ్ళు ఎందుకు వస్తున్నాయని, టాజ్‌ట్రేపిజియమ్ (టిటిజడ్), తాజహమహల్ చుట్టూ ఇటీవల జరుగుతున్న కార్యకలాపాలపై కూడా సుప్రీం ప్రశ్నించింది. మొత్తం 10,400 చదరపు కిలోమీటర్లమేర టిటిజడ్ ప్రాంతం నెలకొన్నదని, ఆగ్రా, ఫిరోజాబాద్, మథుర, హత్రాస్, ఎటా జిల్లాలను కవర్‌చేస్తున్నట్లు వెల్లడించారు. రాజస్థాన్‌లోని భరత్‌పూర్ కూడా టిటిజడ పరిధిలోనికే వస్తున్నదని సుప్రీం పేర్కొంది. జస్టిస్ ఎంబిలోకూర్, దీపక్ గుప్తాలతో కూడిన బెంచ్ యుపి ప్రభుత్వం తన విజన్ డాక్యుమెంట్‌ను నాలుగు వారాల్లో దాఖలుచేయాలని ఆదేశించింది. ఇటీవలే టిటిజడ్‌పరిధిలో కార్యకలాపాలు లావాదేవీలు పెరిగాయని, ఇందుకు ఏమైనాప్రత్యేక కారణాలున్నాయనా, తోళ్ల పరిశ్రమలు, హోటళ్లు ఎక్కువ వస్తున్నాయని ఇలా ఎందుకు జరుగుతోందని అదనపు సిలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ప్రశ్నించింది. మెహతామాట్లాడుతూ టాప్‌కోర్టు సూచనలను ప్రభుత్వానికి నివేదించి నివేదికలు రప్పిస్తామని అన్నారు. ఆగ్రానగరానికి పైపులైన్లు వేసేందుకుగాను 234 వృక్షాలను నరకివేసినట్లు ప్రభుత్వం ప్రత్యేక దరఖాస్తుచేసింది. టిటిజడ్‌లో ఎన్ని మొక్కలను నాటారో తెలియజేయాలని కోరింది. విచారణను నాలుగువారాలపాటు వాయిదా వేసింది. తాత్కాలిక చర్యలు తాజ్‌మహల్ పరిరక్షణకు ఏమాత్రం సరిపోవమని కొన్ని వందల ఏళ్లనాటి తాజ్‌వమల్‌ను పరిరక్షించేందుకుప్రభుత్వం విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించి అమలుచేయాలని, 17వ శతాబ్దంనాటి చారిత్రక కట్టడాన్ని భావితరానికి సైతంచూపించాలనిసుప్రీం బెంచ్ కోరింది.

పర్యావరణవేత్త ఎంసి మెహతా తాజ్‌మహల్‌ను పరిరక్షించాలని కోరుతూ సుప్రీంలో పిటిషన్ దాఖలుచేసారు. చుట్టూ ఉన్న వృక్షాలను నకిరివేయడంవల్ల అనేకఅనారోగ్య పరిస్థితులు అలుముకుంటున్నాయని, టిటిజడ్ పర్యావరణపరంగా సున్నితమైనప్రాంతమని, ప్రభుత్వం తాజ్‌మహల్ పరిరక్షణకు సమగ్ర విధానంతోముందుకురావాలని కోరారు. మొఘల్ చక్రవర్తి షాజహాన్ తన భార్య ముంతాజ్‌కోసం ఈ మహల్‌ను 1631లో నిర్మించారు. యునెస్కో చారిత్రక కట్టడాలజాబితాలో తాజ్‌మహల్ నిలిచింది.

పన్నుల ఎగవేత కేసుల్లో శాంసంగ్ ఛైర్మన్



శాంసంగ్ ఛైర్మన్ లీకున్ హీ

సియోల్, ఫిబ్రవరి 8: శాంసంగ్ ఛైర్మన్ లీకున్ హీ 7.5 మిలియన్ డాలర్ల పన్నుల ఎగవేత కేసుల్లో నిందితునిగా ఉన్నట్లు దక్షిణకొరియా పోలీసులు ప్రకటించారు. ఉద్యోగుల బ్యాంకు ఖాతాలసాయంతో ఈ పన్నుల ఎగవేతకు పాల్పడినట్లు తేలింది. శాంసంగ్ కుటుంబంపై ఇటీవలికాలంలో కొన్ని కుంభకోణాలు వెలుగుచూసాయని అంచనా. ఛైర్మన్‌కుమారుడు జె,వై.లీ ని ఈ వారంలోనే నిర్బంధం నుంచి విడుదలచేసారు. అవినీతి, లంచాలిచ్చికేసులో వైలీ శిక్షను రెండున్నరేళ్లకు కుదించింది. గతంలో విధించిననాలుగేళ్ల శిక్షను తగ్గించింది. 2014లో గుండెపోటు రావడంతో పెద్దాయన లీని ఆసుపత్రిలో చేర్చారు. జైలుశిక్షకు ముందువరకూ జె.వై.లీ డిఫ్యాక్టో ఛైర్మన్‌గా గ్రూప్‌లో వ్యవహరించారు. ఆరోగ్యపరిస్థితికారణంగా పెద్ద ఛైర్మన్ లీని విచారించలేమని పోలీసులు తెలిపారు. అయితే శాంసంగ్ మాత్రం స్పందించేందుకు నిరాకరించింది. లీకున్ హీ మరొక శాంసంగ్ ఎగ్జిక్యూటివ్ కలిసి 260 ఉగ్యోగుల బ్యాంకుఖాతాలను తెరిచారు. మొత్తం 72 మంది ఎగ్జిక్యూటివ్‌లపేరిట ఖాతాలు తెరిచి పన్నుల ఎగవేతకు పాల్పడినట్లు తెలిపారు. కొరియా కరెన్సీ 89.2 బిలియన్ వన్‌లను ఎగవేసారు. ఈ ఖాతాల్లో 400 బిలియన్‌ల వన్‌లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. లీ కుటుంబం, నివాసం ఆధునీకరణకు అవకతవకల చెల్లితంపులు జరిగినట్లు ఈ ఖాతాల్లోచూపించారు. కుటుంబలో యువకుడైన లీ గత ఏడాదే అరెస్టు అయ్యారు. మాజీ అధ్యఓఉడు పార్క్‌గ్యూన్‌హై శాంసంగ్‌ను పారదర్శకంగా, కార్పొరేట్ సుపరిపాలన అమలుచేసి గ్రూప్‌హెడ్‌లకు మరింత స్వేచ్ఛను ఇచ్చారు. ఈగ్రూప్ 2017లో తన కార్పొరేట్ వ్యూహకర్తల కార్యాలయాన్ని మూసివేసింది. కొరియా అధ్యక్షునిగా మూన్‌జైఇన్ ఎన్నికైన తర్వాత శాంసంగ్‌పై పటిష్టమైన నిఘా కొనసాగింది. వైట్‌కాలర్‌నేరాలకుగాను కార్పొరేట్ దిగ్గజాలను సైతం జైళ్లకు పంపించింది. ఈనెల ఐదవ తేదీ జె.వై.లీని విడుదలచేసారు. కొరియన్ బిజినెస్ కమ్యూనిటీపరంగా ఆయన్ను మళ్లీ వ్యాపార నిర్వహణ చేపట్టాలని కోరాయి. మరింతగా పెట్టుబడులుపెట్టి ఉపాధికల్పన పెంచాలని ఎకోరాయి. జైలునుంచి తిరిగి వచ్చిన తర్వాత యువ లీ తాను చేసిన తప్పిదాలకు క్షమాపణచెప్పారు. ఆయన జైలులో ఉన్న సమయంలోనే శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ సెమికండక్టర్స్ తయారీ సంస్త రికార్డుస్థాయి లాభాలనార్జించింది. సూపర్‌సైకిల్‌మెమరీచిప్‌ల తయారీలోఎ అగ్రగామిగా నిలిచింది. అయితే పెద్దకుమారుడు లీని పన్నుల ఎగవేతపై దర్యాప్తుచేయడం ఇదేమీ కొత్తకాదు. 2009లో ఒకసారి ఆయనకు శిక్షపడింది. నమ్మకస్తులైన ఉద్యోగుల సాయంతోనే ఆయన పన్నుల ఎగవేతకు పాల్పడుతున్నట్లు తేలింది. శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ 1.1శాతం పెరిగింది. బ్లూచిప్ టెక్ కంపెనీ స్టాక్స్ తిరిగి కోలుకున్నాయి. ఇన్వెస్టర్లు ప్రస్తుత విలువలు ఆకర్షణీయంగా ఉన్నాయని ప్రకటించారు.

రెండు వారాల్లోపు ఆంగ్ల తర్జుమా దస్త్రాలు దాఖలుచేయండి

పార్టీలకు సుప్రీం ఛీఫ్ జస్టిస్ బెంచ్ ఆదేశం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: బాబ్రీ మసీదు, రామ జన్మభూమి కేసు విచారణలో అలహాబాద్ హైకోర్టులో వేసిన కేసు పిటిషన్‌దారుల దస్త్రాలకు సంబంధించిన ఇంగ్లీషు తర్జుమా కాపీలను రెండు వారాల్లోపు దాఖలు చేయాలని సూచించింది. ఛీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా ఆధ్వర్యంలోని ప్రత్యేక బెంచ్ న్యాయమూర్తులు ఈ కేసును విచారిస్తూ మార్చి 14న ఈ అప్పీళ్లను విచారిస్తామని అయితే రోజువారీ విచారణమాత్రం చేయబోమని స్పష్టం చేసారు. జస్టిస్ అశోక్ భూషన్, ఎస్‌ఎ నజీర్‌లతో కూడిన ఈ బెంచ్ ఈ కేసు విచారణను కేవలం భూవివాదంగా పరిగణించి విచారిస్తామని వెల్లడించారు. ఈ కేసులో చేరదలిచిన అభ్యర్థుల ఇంప్లీడ్‌మెంట్ దరఖాస్తులు అలహాబాద్ హైకోర్టులో లేని వాటిని తదుపరి విచారణ చేస్తామన్నారు. వ్యవహారిక పుస్తకాల్లోని ముఖ్యాంశాలుసైతం ఈకేసులో కీలకమని, అంతేకాకుండా దరఖాస్తులు పిటిషన్లు మొత్తం ఇంగ్లీషుకు తర్జుమాచేసి రెండు వారాల్లోపు దాఖలుచేయాలని ఆదేశించారు. అంతేకాకుండా సుప్రీం రిజిస్ట్రీ వీడియో క్యాసెట్ల కాపీలనుసైతం కేటాయించాలని, హైకోర్టు రికార్డుల్లో ఇవి కూడా ఉన్నందున పార్టీలకు వాస్తవ ఖర్చును వసూలుచేసి అందచేయాలని కోరింది. మొత్తం 14 అప్పీళ్లను హైకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా దాఖలైన వాటిని పరిగణలోకి తీసుకుంది. హైకోర్టు తీర్పును నాలుగు సివిల్ కేసులుగా అభివర్ణించింది. అలహాబాద్ హైకోర్టు ముగ్గురు న్యాయమూర్తుల బెంచ్ 2:1 నిష్పత్తి మెజార్టీలో రూలింగ్ ఇచ్చింది. 2010లో ఈ భూమిని మానంగా మూడు పార్టీలకు విభజించాలని, ఒకటి సున్నీ వక్ఫ్ బోర్డు, నిర్మోహి అఖారా, రామ్‌లల్లాలకు మూడు భాగాలుగా కేటాయించాలని తీర్పు చెప్పింది.

వ్యాపం కేసులో ఎం.పి మంత్రిపై ఛార్జిషీట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: వ్యాపం కేసులో మధ్యప్రదేశ్ మంత్రి లక్ష్మీకాంత్ శర్మతోపాటు ఆయనవద్ద పనిచేసిన ఓఎస్‌డి మరో 85 మంది ఇతరులపై సిబిఐ ఛార్జిషీటు దాఖలుచేసింది. గ్రేడ్-2 కాంట్రాక్టు టీచర్ల నియామకం వ్యాపం ద్వారా 2012లో చేసిన నియామకాల్లో అనేకఅవకతవకలు చోటు చేసుకున్నాయని విమర్శించింది. భోపాల్‌ప్రత్యేక కోర్టులో ఈ ఛార్జిషీటు దాఖలుచేసింది. మధ్యప్రదేశ్ వృత్తి విద్యా కోర్సుల కంట్రోలర్ పంకజ్ త్రివేదిని సైతం చేర్చింది. అలాగే ప్రిన్సిపల్ సిస్టమ్స్ అనలిస్టు నితిన్ మోహింద్రా, 72 మంది అభ్యర్థులు, ఇద్దరు వ్యాపం అధి కారులు, 11 మంది మధ్యదళారీలు వారిలో శర్మను కూడా చేర్చినట్లు తేలింది. శర్మకు ఓఎస్‌డిగా పని చేసిన ఒపి శుక్లాను సైతం ఛార్జిషీటులో చేర్చారు. మొహీంద్ర, త్రివేదిలు అభ్యర్థుల మార్కులను తారుమారుచేయంలో సహాఖరించారని, సిబిఐ వెల్లడించింది. సిబిఐ తన దర్యాప్తులోశర్మ త్రివేదిని కంట్రోలర్ ఎగ్జామినేషన్స్‌గా నియమించారని, కీలకమైన పోస్టుకు ఉన్న జాబితాలో ఆయన పేరు లేకపోయినప్పటికీ ఆయన్నే నియమించారని సిబిఐ వివరించింది. త్రివేది మోహింద్ర ద్వారా ఈ మొత్తం వ్యవహారం నడిపారని అభ్యర్థుల మార్కులను తారుమారుచేసి పోస్టులకు వారిని ఎంపికయ్యేవిధంగా వ్యవహరించారని అభియోగించింది. ఓఎంఆర్ షీట్లను ఫోరెన్సిక్ పరీక్షద్వారా పరిశీలించిన సిబిఐ అభ్యర్థులకు వాస్తవంగా వచ్చిన మార్కులు, ఫలితాల్లో చూపించిన మార్కులకంటే తక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. అంతేకాకుండా మార్కుల షీట్ల వివరాలనుసైతం మార్చారని మోహిందర్ లాప్‌ట్యాప్‌లో మారినట్లు సిబిఐ ఛార్జిషీటులో వెల్లడించింది.



ఆరెకటికల సంక్షేమానికి పాటుపడతాం : మంత్రి ఈటల రాజేందర్



జ్యోతిప్రజ్వలన చేస్తున్న మంత్రులు ఈటెల రాజేందర్, జోగు రామన్నలు

ఎల్‌బినగర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: ఆరెకటికల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని మంత్రులు ఈటెల రాజేందర్, జోగురామన్నలు పేర్కొన్నారు. ఛలో హైదరాబాద్ ఆరెకటికల శంఖారావం కార్యక్రమం గురువారం సాయంత్రం సరూర్‌నగర్ స్టేడియంలో ఆరెకటిక పోరాటసమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరెకటికల ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్తామని హామీఇచ్చారు. అదేవిధంగా రూ.500ల కోట్ల కేటాయింపుపై కూడా తాము ముఖ్యమంత్రితో చర్చిస్తామన్నారు. ఆరెకటికలకు ప్రాధాన్యతను ఇస్తూ నామినేటెడ్ పదవులు ఇస్తామన్నారు. రానున్న ఎన్నికలలో అసెంబ్లీ సీట్లను కేటాయింపు విషయమై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. టిటిడిపి రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ మాట్లాడుతూ ఆరెకటికలకు టిడిపి అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికలలో ఆరెకటికలకు మొట్టమొదటి అసెంబ్లీ సీటును కేటాయిస్తామని హామీఇచ్చారు. అంతకుముందు ఆరెకటిక పోరాటసమితిరాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ఆరెకటికల సమస్యలను కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ఇప్పటికైనా పట్టించుకుని మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. తెలంగాణ రాష్ట్రసాధనలో తాము కీలకపాత్ర పోషించామని ఆర్థిక రాజకీయ, విద్యరంగాలలో తాము అణచివేతకు గురయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. 18 రాష్ట్రాలలో ఎస్సి సామాజిక వర్గంలో ఉన్న ఆరెకటికలు అన్నిరంగాలలో అభ్యున్నతి సాధించారని దాన్ని దృష్టిలో పెట్టుకుని ఆరెకటికల కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఆరెకటికలకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి రూ.500ల కోట్లు ప్యాకేజిని ప్రకటించాలని, కసాయి, కటిక పదాలను వాడి ఆరెకటికవారిని కించ పరిచేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్‌లోని జియాగూడ కమేలాను త్వరగా ఆధునీకరించి ఆరెకటికల ఆధీనంలో నడిపేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఆధునిక వసతులతో అన్నిజిల్లాలలో మండిలను ఏర్పాటు చేయాలని, ప్రైవేటు సంస్థల ఆరెకటిక వృత్తిని దోపిడీచేస్తున్నాయని, అన్నిజిల్లాల్లో కమ్యూనిటి భవనాలను నిర్మించాలని విద్యార్థులకు వసతి గృహాలను ఏర్పాటు చేయాలని, విద్యాసంస్థలలో తమ విద్యార్థులకు ఉపకారవేతన సౌకర్యాన్ని కల్పించాలని, 50సంవత్సరాలు పైబడిన కులవృత్తిదారునికి రూ.3వేలు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్‌లో ఆరెకటిక భవనాన్ని నిర్మించాలని, గొర్రెల పెంపకం కోసం ఆరెకటికలకు ఎకరాల భూమిని కేటాయించాలని ఆరెకటిక పోరాటసమితి పలు డిమాండ్లను మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కళాకారులు ఆట, పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో టిటిడిపి రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ, ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్, బిసి కమిషన్ సభ్యుడు వకుళ వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ చెరోకార్ శ్రీనివాస్, ఎంపిపి ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్, సమితి రాష్ట్ర నాయకులు గోగికర్ సుధాకర్, మారాకోకర్ శ్రీనివాస్, మండికార్ బాలాజీ, మల్కైడికర్ గురువరాజ్, గౌరికార్ అనిల్, మల్లుకార్ మహేందర్, మురాధికార్ ప్రశాంత్, అత్తికారి మల్లేష్, మిర్యాల్‌కార్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మారంగంలో విదేశీప్రత్యక్ష పెట్టుబడులను ఉపసంహరించుకోవాలి

ఎఫ్ఎంఆర్ఎఐ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చటర్జీ, విశ్వనాథన్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: ఫార్మారంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ప్రవేశపెట్టకుండా కేంద్రంలో అధికారంలో ఎన్డీఏ ప్రభుత్వంలో చర్యలు తీసుకోవాలని ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెంటేటివ్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా(ఎఫ్ఎంఆర్ఎఐ) జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంతను చటర్జీ, ఆర్.విశ్వనాథన్ డిమాండ్ చేశారు. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎఫ్ఎంఆర్ఎఐ జాతీయ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సంతను చటర్జీ, ఆర్.విశ్వనాథన్ మాట్లాడుతూ ఫార్మారంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు అమలు జరిగే దేశంలో ఉన్న ఇతర ఫార్మా రంగంపైన పరిస్థితి ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఉంటుందని, ప్రధానంగా దేశంలో ప్రభుత్వ రంగంలో ఉన్న ఫార్మా కంపెనీలకుని యంత్రణ ఉండేలేని పరిస్థితి ఉంటుందని, ఫలితంగా నాణ్యమైన మందులను, ప్రజలకు అందుబాటులో ఉన్న ధరలకు మందులను విక్రయించకుండా పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా మందులను ఆన్‌లైన్ ద్వారా విక్రయించి పద్ధతిని ఉపసంహరించుకునేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఈ విధంగా చేయడం మూలంగా ఔషధనియంత్రణ చట్టం-1940ను ఉల్లంఘించినట్టవుతుందని, దీంతో దేశీయ ఫార్మా కంపెనీలతో విదేశీ రంగ ఆధిపత్యం కొనసాగే అవకాశం ఉంటుందన్నారు. ఫార్మారంగంలో ప్రస్తుతం మందుల ధరలను మరింత తగ్గించాల్సిన అవసరం ఉందని, నకిలీ మందులను అరికట్టాలని, ప్రధానంగా మందులతో పాటు పరికరాలపై 12శాతం జీఎస్టీని 70 శాతం మందులపై అమలు చేస్తున్నారని, దీంతో ఆయా కంపెనీలు సొమ్ము న్యాయికి పెంచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఆయా మందులపై విధించిన జీఎస్టీని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ అండ్ సేల్స్ రెప్రెజెంటేటివ్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎంఆర్ఎఐ) జాతీయ కార్యదర్శి కామేశ్వర రావు, కార్యనిర్వాహక కార్యదర్శి ఏ.రాజాభట్, కె.సునీల్‌కుమార్, పి.మురళీ, సంయుక్త ప్రధాన కార్యదర్శి ముకుంద్ కులకర్ణి, తెలంగాణ శాఖ ప్రధాన కార్యదర్శి ఎ.నాగేశ్వరరావు,

నిషేధిత ప్లాస్టిక్ కవర్లపై జరిమానా

రూ.25.52లక్షలు వసూలుచేసిన జిహెచ్ఎంసి



హైదరాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్తహైదరాబాద్ నగరంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిచడంతో పాటు 50 మైక్రాన్లు ఉన్న తక్కువ పరిమాణం కలిగిన ప్లాస్టిక్ కవర్లను ఉపయోగిస్తున్న వారి నుంచి రూ.25. 52 లక్షలను జరిమానాలను జిహెచ్ఎంసి అధికారులు వసూలు చేశారు. ప్లాస్టిక వినియోగం తగ్గించడం, 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల కవర్ల నిషేదంపై జిహెచ్ఎంసి విస్తృత స్థాయిలో ప్రచారోద్యమాన్ని నిర్వహిస్తుంది. అందులో భాగంగా డిప్యూటీ కమిషనర్లు, మెడికల్ అధికారులు, ఎంటమాలజీ, స్వచ్ఛ్ దూత్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది నగరంలోని ప్రతి షాపుకు వెళ్లి ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తున్నారు. ప్రధానంగా కర్రీపాయింట్లు, మటన్, చికెన్ దుకాణాల వద్దకు వెళ్లి 50మైక్రాన్ల లోపు ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించవద్దని, ఉపయోగిస్తే భారీ జరిమానాతో పాటు చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. అయినప్పటికీ 50మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న కవర్లను ఉపయోగిస్తున్న దుకాణాలు, మార్కెట్లు, వ్యాపారుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఇప్పటి వరకు 25,51,860 రూపాయలను జిహెచ్ఎంసి అధికారులు వసూలు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంబమైన ఈ జరిమానాల విధింపులో అత్యధికంగా రాజేంద్రనగర్ సర్కిల్‌లో రూ. 2.50లక్షలు,జుబ్లిహిల్స్ సర్కిల్‌లో రూ. 2. 23లక్షలు,మూసాపేటసర్కిల్‌లో రూ.1.69 లక్షలు, గోషామహల్‌సర్కిల్‌లో రూ.1.72లక్షలు, కాప్రా సర్కిల్ రూ.1.65లక్షలు, శేరిలింగంపల్లి రూ.1. 56 లక్షలు, ఖైరతాబాద్ సర్కిల్‌లో రూ. 1.50 లక్షలు, గచ్చిబౌలి సర్కిల్ రూ.1.25లక్షలను జరిమానాలు అధికారులు వసూలు చేశారు. హైదరాబాద్ నగరంలో 20 లక్షలకు పైగా గృహాలు ఉన్నాయి. వీటిలో నివాసం ఉంటున్న 50లక్షల కుటుంబాలు కనీసం 20లక్షల మంది ప్రతి రోజు కూరగాయాలు, నిత్యావసర వస్తువులు, కొనుగోలు దుకాణాలకు వెళ్తుంటారు. వీరిలో ఒక్కొక్కరు ఒక ప్లాస్టిక్ కవర్‌లో కూరగాయలు, నిత్యావసర వస్తువులకు వినియోగించడం ద్వారా వారానికి 1.40 లక్షల కోట్ల కవర్లు, సంవత్సరానికి 73కోట్ల కవర్లు పంపిణీ అవుతున్నాయి. ఈ కవర్లలో అధిక శాతం 50శాతం కంటే తక్కువ పరిమాణంలో ఉన్న కవర్లు ఉంటున్నాయి. ఈ కవర్లలో ఒక్క కవర్ నాలాలో పడితే అది మురుగునీటి ప్రవాహానికి అడ్డంపడి మ్యాన్‌హోల్ జామ్ అవుతూ రహదారిపై మురునీటి ప్రవాహానికి కారణం అవుతుంది. ప్రధానంగా మటన్, చికెన్ షాపులు, కర్రీ పాయింట్లలో 50మైక్రాన్ల లోపు కవర్ల వినియోగం అధికంగా ఉంది. దీంతో నిర్వహణపరమైన ఇబ్బందులతో పాటు పర్యావరణ సంబంధిత సమస్యలు అధికమవుతున్నాయి. వీటి నివారణకు ప్లాస్టిక్ వినియోగంపై పెద్ద ఎత్తున అవగాహన, ప్రచార కార్యక్రమాలతో పాటు 50మైక్రాన్ల కంటే తక్కువ పరిమాణంలో ఉన్న ప్లాస్టిక్ కవర్లను వినియోగించే షాపులపై తనిఖీలు నిర్వహించి, జరిమానాలు విధించే ప్రక్రియను జిహెచ్ఎంసి చేపట్టింది. నగర వాసులను మార్కెట్‌లలో ప్లాస్టిక్ నిషేదంపై స్వచ్ఛదూత్‌ల ప్రచారం న్విహిస్తున్నారు. మార్కెట్ల ద్వారా వచ్చే కూరగాయల వ్యర్థాలను స్థానికంగానే కంపోస్టు యూనిట్ల ఏర్పాటు చేయించడం, మార్కెట్‌లలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులపై బల్దియా ప్రచారం నిర్వహిస్తుంది.

శంకర్ ఆశయాలను ముందుకు తీసుకుపోతాం

సంస్మరణ సభకు హాజరైన ఆర్‌కృష్ణయ్య, ఎమ్మెల్సీ రామచందర్‌రావు, గద్దర్



కార్యక్రమంలో మాట్లాడుతన్న ఆర్ కృష్ణయ్య

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం అందడానికి, రాజ్యాంగం ప్రకారం అందాల్సిన రిజర్వేషన్లు అమలుకు అలుపెరగకుండా పోరాడిన గొప్ప బహుజన ఉద్యమ నాయకుడు వై శంకర్ అని వక్తలు పేర్కొన్నారు. బహుజన మిత్రులు, సహచరులు, ఓయూ అధ్యాపకులు, విద్యార్థులు, క్రాంతి సంగ్రామ్ పరిషత్ వ్యవస్థాపకులు, భహుజన ఉద్యమ నాయకుడు వై శంకర్ సంస్మరణ సభను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల రూమ్ నెంబర్ 57లో గురువారం డా.ధర్మతేజ అధ్యక్షతన సభను నిర్వహించారు. ఈ సభకు హాజరైన బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎమ్మెల్యే ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ అంకితభావంతో బడుగు, బలహీన వర్గా ప్రజల అభివృద్ధికి కృషిచేసిన గొప్ప ఉద్యమనాయకుడు వై శంకర్ అని కొనియాడారు. ప్రజా గాయకుడు గద్దర్ మాట్లాడుతూ ఎస్సీలను, బిసిలను సమన్వయపరుస్తూ బహుజన ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయిన శంకర్ ఉద్యమ చరిత్రను అభినందించారు. ఎమ్మెల్సీ రామచందర్‌రావు మాట్లాడుతూ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రిజర్వేషన్ పెంపుకు మురళీధర్‌రావు కమీషన్ సిఫారసుల అమలుకు, మండల్ కమీషన్ అమలుకు సిద్ధాంతాలకు అతీతంగా పనిచేసిన గోప్ప నాయకుడని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపొయినపుడే ఆయనకు నిజమైన నివాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొ. నాగేశ్వర్, ప్రొ.కృష్ణారావు, ప్రొ. సత్యనారాయణ, ప్రొ. లక్ష్మన్, అడ్వకేట్ సంతోష్, డా.పరుశురామ్, డా.తిరుపతి, డా.ఓ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

రాఫెల్ రహస్యంపై మోడీ ఎందుకు స్పందించరు?

ఎవరినో రక్షించుకోవాలనే ప్రభుత్వ తాపత్రయం

డీల్ కాంగ్రెస్ హాయాంలో జరిగిందని మాపై బురద జల్లుతోంది



న్యూఢిల్లీ,ఫిబ్రవరి8,ప్రభాతవార్త ఫ్రాన్సు నుండి 36 రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోళ్లలో ప్రభుత్వం ఏదో రహస్యాని దాచిపెడుతోందని అందుకే ప్రధాని మోడీ కూడా పార్లమెంటులో సమాధానం చెప్పటానికి సిద్ధంగా లేరని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఏదో కుట్ర జరిగింది దాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం జరిగి... అదికూడా ముగిసిపోయి ఉండవచ్చు.. అందుకనే అటు రక్షణమంత్రి ఇటు ప్రధాని మోడీ మౌనం వహిస్తున్నారు అంటూ గురువారం ట్విట్టర్‌లో విమర్శలు చేసారు. నవంబరు,2017లో ఎర్‌క్రాఫ్ట్ డీల్ గురించి అన్ని వివరాలు తెలియచేస్తాం అని రక్షణమంత్రి చెప్పారు.. ఫిబ్రవరి, 2018 వచ్చేసరికి మాత్రం దేశ అంతర్గత భద్రతా విషయంగా మారిపోయింది. ఎందుకు? అంటూ మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్న వేసారు. అందులో అవినీతి, మోడీని రక్షించటంకోసం,మోడీ స్నేహితులను రక్షించటంకోసం..నాలుగవ ఛాయిస్‌గా పైవన్నీ అంటూ ట్విట్టర్‌లో విమర్శలు గుప్పించారు. అసలు దేశ సమస్యల పట్ల పార్లమెంటులోనూ ప్రజలవద్ద సమాధానం చెప్పేందుకు మోడీకి అసలు ఇష్టమే లేదని అన్నారు. పైగా భారత్-ఫ్రాన్సుల మధ్య 2008లోనే కాంగ్రెస్ హయాంలోనే ఈ ఒప్పందం కోసం సంతకాలు జరిగాయి ఇప్పుడు కొత్తగా చెప్పేందేంలేదు అన్నట్లు రక్షణమంత్రి వ్యవహార శైలి ఉందని విమర్శించారు. కాంగ్రెస్ అప్పుడూ ఇప్పుడూ ఎప్పుడూ ప్రజలకు జవాబుదారిగానే ఉందని అన్నారు.

బుధవారం మోడీ ప్రభుత్వం రాఫెల్ డీల్‌పై ప్రతిపక్షాలపై ఎదురు దాడి చేసింది. గత కాంగ్రెస్ హామాంలో జరిగిన ఒప్పందం కాంగ్రెస్ పూర్తిచేయలేకపోయిందని ఒక ప్రకటనలో విమర్శించింది. అప్పట్లో జరిగిన ఒప్పందం ప్రకారం కాలాను గుణంగా వచ్చే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించవచ్చని అప్పుడు ఒప్పందంలో కొన్ని మార్పులు అవసరమవుతాయని వివరించారు.ఆ క్రమంలో 2016లో కొన్ని సవరణలు జరిగాయేతప్ప అవినీతి జరగలేదని వివరించింది. అయితే ప్రతిక్షాలు దాన్ని ప్రజలకు భూతద్దంలో నుండి చూపించి బిజెపి అవినీతికి పాల్పండింది అని ప్రచారం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ప్రభుత్వం విపక్షాలను విమర్శించింది.

కోదండరామ్ పార్టీతో కలసిరాని జెపిసి నేతలు ఎవరు?

కొత్త పార్టీ అవసరమేమిటంటున్న నేతలే అధికం

పార్టీ...జెపిసిని సమాంతరంగా

ఎలా నడుపుతారని కొందరి సందేహాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త : తెలంగాణలో కొత్త పార్టీతో ప్రజల ముందుకు రానున్నట్లు జేఏసీ చైర్మన్ ప్రొ.కోదండరాం ప్రకటించిన నేపథ్యంలో ఆ పార్టీ ఎలా ఉండబోతున్నది? దాని సిద్ధాంతాలేమిటి? అనే అంశాలపై జోరుగా చర్చలు సాగుతున్నాయి. పార్టీ జెండా, ఎజెండాతో పాటు మిగతా అన్ని అంశాలపై ఈనెలాఖరులోగా స్పష్టత ఇవ్వనున్నట్లు కోదండరాం స్వయంగా ప్రకటించారు. కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుపై గత కొంతకాలంగా చేస్తున్న కసరత్తు ఓ కొలిక్కి రావడంతో పాటు ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని అంతా భావిస్తున్నందున ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా కొత్త పార్టీ పేరును ప్రకటించడమే మంచిదన్న నిర్ణయానికి కోదండరాం వచ్చారు. అయితే, కోదండరాం కొత్త పార్టీ ఏర్పాటు ప్రకటన నేపథ్యంలో కొందరు జేఏసీ నేతలు దాని భవిష్యత్తుపై పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. కొత్త పార్టీతో పాటు జేఏసీ కూడా యధావిధగా కొనసాగుతుందని కోదండరాం స్పష్టం చేయడంతో అటు పార్టీ ఇటు జేఏసీ రెండింటిని సమాంతరంగా ఎలా నడుపుతారని ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. రాజకీయ పార్టీ ఏర్పాటుతో జేఏసీ అవసరం ఉండదనీ, దానిని పూర్తిగా రద్దు చేయాలని సూచిస్తున్నట్లు సమాచారం. జేఏసీ చైర్మన్ పదవికి కోదండరాం రాజీనామా చేసిన పక్షంలో ప్రస్తుతం కీలక నేతలుగా కొనసాగుతున్న రఘు లేదా పురుషోత్తంకు ఆ బాధ్యతలు అప్పగించనున్నట్లు కొందరు నేతలు భావిస్తున్నారు. అయితే, జేఏసీ తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న కారణంగా విపక్ష పార్టీలైన కాంగ్రెస్, టిడిపి, బిజెపి, లెఫ్ట్ పార్టీలు అంశాల ప్రాతిపదికన మద్దతిస్తున్నాయి. కొత్త పార్టీ ఏర్పాటైతే ఇక జేఏసికి ఆ పార్టీకి మద్దతు ఇస్తాయా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. మరో వైపు, కోదండరాం ఇతర పార్టీలలోని సీనియర్లు కొందరిని కలుపుకుని తనతో కలసి వచ్చే నేతలతో ఇప్పటికే చర్చించిన కోదండరాం మరికొంత మందితో సంప్రదింపులు జరిపే దిశగా అడుగులను వేగవంతం చేశారు. కాంగ్రెస్, టీడీపీలోని సీనియర్ నేతలతో ఈమేరకు పలు దఫాలుగా చర్చలు జరిపినట్లు సమాచారం. అయితే, కోదండరాం కొత్తగా రాజకీయ పార్టీని ప్రకటించడంతో అది వచ్చే ఎన్నికలలో అధికార టీఆర్ఎస్‌పై ఏమేరకు ప్రభావం చూపనుందనే చర్చ రాజకీయ వర్గాలలో ఊపందుకుంది. జేఏసీ పార్టీ కార్యాలయాన్ని కూడా ఎక్కడ ఏర్పాటు చేయాలి అనే అంశంపై కూడా ఇప్పటికే ఆలోచనలు జరిగినట్లు సమాచారం.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడం లేదనీ, కేవలం కొద్దిమంది కాంట్రాక్టర్లకు ఆర్థిక లబ్ది కలిగించే విధ:గా పరిపాలన సాగిస్తున్నదని కోదండరాం విమర్శిస్తున్నారు. అలాగే, రైతు సమస్యల పరిష్కారానికి సైతం ఆయన పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టారు. అలాగే, తెలంగాణ ఉద్యమ నినాదమైన నీళ్లు, నిధులు, నియామకాలను వదిలేని సీఎం నియంతృత్వ పాలనను సాగిస్తున్నారని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న లక్షలాది పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్న డిమాంతో భారీ బహిరంగ సభను సైతం నిర్వహించారు.

ఈ సభకు విద్యార్థులు, నిరుద్యోగులు, యువత భారీ సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సభలో కోదండరాం సీఎం కేసీఆర్ ప్రభుత్వంపై గతంలో ఎన్నడూ లేని స్థాయిలో విరుచుకు పడ్డారు. సీఎం నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నారనీ, ప్రజాస్వామ్య విధానాలకు తిలో దకాలిచ్చి కేవలం కుటుంబ సభ్యులను అందలం ఎక్కించారని ఆరోపించారు.

ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయాలకు విలువ ఇవ్వని ప్రభుత్వాలకు మనుగడ లేదనీ, వచ్చే ఎన్నికలలో అధికార టీఆర్ఎస్‌ను ఇంటికి పంపాలని నిరుద్యోగ యువత, విద్యార్థులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజానీకానికి అందుబాటులో ఉండే పాలన కావాలనీ, ప్రజాస్వామీకరణ లక్ష్యంగానే కొత్త పార్టీ ఏర్పాటు లక్ష్యమని కోదండరాం ప్రజలకు వివరించనున్నట్లు సమాచారం.

తెలంగాణ ప్రజలు సహ కరిస్తున్నందువలననే పార్టీ పెట్టాలన్న ఆలోచన తనకు వచ్చిందనీ, ప్రజలు కలలు గన్న తెలంగాణ స్థాపనే లక్ష్యంగా కొత్త పార్టీని స్థాపించి ప్రజలలోకి రావాలని కోదండరాం భావిస్తున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతుండటం విశేషం. రాజకీయ పార్టీని ప్రకటించిన వెంటనే ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కాగా, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్న విశ్వసనీయత ప్రజలలో కోదండరాంకు ఉందనీ, ఇది తనకు కలసి వచ్చే అంశమని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

ఈ నేపథ్యంలో పలు పార్టీలలోని కొందరు సీనియర్ నేతలు కోదండరాం ప్రకటించనున్న కొత్త పార్టీ వైపు చూస్తున్నట్లు సమాచారం.

ప్రేమపేరుతో మోసం

మతం మారిన తరువాత మోసం చేసిన ప్రియుడు



ప్రేమించి మోసం చేసిన అబ్బాస్ జైది

మల్కాజిగిరి,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుంటానని మతం మార్పించి చివరకు భార్యపైనే దొంగతనం కేసుపెట్టి వేధింపులకు గురి చేయడంతో బాధితురాలు మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో మీడియాను ఆశ్రయించిన సంఘటన గురువారం మల్కాజిగిరిలో జరిగింది. బాధితురాలి వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. మల్కాజిగిరికి చెందిన ఓ యువతి పాత బస్తీకి చెందిన సబ్బర్ అబ్బాస్ జైధి 28 నాలుగు సంవత్సరాల క్రితం ఇద్దరు ఒకే కంపెనీలో పనిచేశారు. ఆ సమయంలో ఇద్దరు ప్రేమించుకున్నారు. అబ్బాస్ జైధి దుబాయ్‌కు ఉద్యోగానికి వెళ్ళాడు. కొంత కాలం తరువాత ఆ మహిళ కూడా ఉద్యోగం కోసం దుబాయ్ వెళ్లింది. వావాహం చేసుకోవాలంటే మతం మారితేనే మా ఇంట్లో ఒప్పుకుంటారని చెప్పాడు. దీంతో ఆ మహిళ 2014 జూలై నెలలో అక్కడే ఆ యువతి మతం మారింది. ఈ ఏడాది ఏప్రిల్ 17 తేదీన అక్కడ వివాహం చేసుకొని ఏప్రిల్ 28వ తేదీన రిసెప్షన్ ఏర్పాటు చేస్తామని యువతికి నచ్చజెప్పాడు. పెళ్లికి ఇంట్లో వారు ఒప్పుకోవడం లేదని, మతాచారాలను పాటించలేదని పెళ్లి చేసుకోనని చెప్పాడు. అదే సమయంలో అబ్బాస్ జైది తండ్రి సబ్బర్ అబ్బాస్ నాంపల్లిలోని హాజ్ హౌజ్‌కు యువతి తల్లిదండ్రులను పిలిపించి కొన్ని పత్రాలమీద సంతకాలు చేయించుకున్నారు. జనవరి 29వ తేదీన ఇండియాకు యువతి వచ్చే సమయంలో ల్యాప్‌టాప్ దొంగిలించిందని ఫిర్యాదు చేశాడు. మల్కాజిగిరికి వచ్చిన బాధితురాలు కుటుంబ సభ్యులతో కలిసి తనకు అన్యాయం జరిగిందని, మోసం చేశాడని మల్కాజిగిరి పోలీసుస్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వెళితే ఇన్‌స్పెక్టర్ కొమురయ్య అబ్బాయి దుబాయ్‌లో ఉన్నాడని, ఇక్కడ కేసు పెట్టడం సాధ్యం కాదని చెప్పారన్నారు. ఇన్‌స్పెక్టర్ పట్టించుకోలేదని డిసిపిని కలువడానికి వెళితే అతను వేరే కేసుల దర్యాప్తులో ఉన్నారని అధికారులు చెప్పారన్నారు. తనకు రక్షణ కల్పించాలని, మతం మారిన తనను మోసం చేశాడని బాధితురాలు పేర్కొన్నారు. బాధితురాలు మీడియా సమావేశం ఏర్పాటు చేసి తనకు జరిగిన అన్యాయాన్ని చెప్పడంతో మల్కాజిగిరి ఇన్‌స్పెక్టర్ గురువారం కేసు నమోదు చేశారు. మల్కాజిగిరి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కేంద్ర మంత్రులను కలసిన ఎమ్మెల్యే ప్రభాకర్



మంత్రి గడ్కరీకి వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

హైదరాబాద్, ఫిబ్రవరి8 ప్రభాతవార్తతెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, పీయూష్ గోయల్, సుజనా చౌదరిలను బిజెపి శాసన సభపక్ష ఉపనాయకులు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ కలసి చర్చలు జరిపారు. కేంద్ర రహదారులు, నౌకాయాన, రవాణాశాఖా మంత్రి నితిన్ గడ్కరీని కలసి రూ.900 కోట్లతో చేపట్టనున్న ఉప్పల్-నారాపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులకు టెండర్లను పిలవాలని ఆయన కోరారు. అందుకు మంత్రి స్పందిస్తూ పరిపాలన, సాంకేతిక అనుమతులను ఈ వారం రోజుల్లో పూర్తి చేసి వెంటనే టెండర్లను పిలుస్తామని మంత్రి తెలియజేసినట్లు ప్రభాకర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణను వేగవంతం చేసే విధంగా చూడాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. కేంద్ర రైల్వే శాఖా మంత్రి పీయూష్ గోయల్‌ను కలసి చెర్లపల్లి రేల్వే టెర్మినల్ ఏర్పాటు, స్టేషన్, అభివృద్ధి, మౌలాలి స్టేషన్‌కు సంభందించిన సమగ్ర అభివృద్ధి కోసం రైల్వే బోర్డు తయారు చేసిన పూర్తి స్థాయి అభివృద్ధి నివేదికను అందించి, అందుకు కావలసిన నిధులను కేటాయించాలని ఎమ్మెల్యే ప్రభాకర్ మంత్రిని కోరారు. ఎంఎంటిఎస్ పనులపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఉప్పల్ జంక్షన్ అభివృద్ధి కోసం వాక్‌వే ఏర్పాటు కోసం భూమిని కేటాయించాలని మంత్రి సుజనా చౌదరిని కలసి కోరగా అందుకు సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

2016 అమెరికా ఎన్నికలలో రష్యా ప్రమేయం ఉంది : మాజీ అధ్యక్షుడు జార్జి బుష్

సొంత ఇంటి సమస్యలను ఎదుర్కోనలేక కుట్రలు

అబుదాబె,ఫిబ్రవరి8,ప్రభాతవార్త 2016లో అమెరికా అధ్యక్ష ఎన్నిలలో రష్యా తన స్వార్థ ప్రయోజనాల కోసం కల్పించుకుంది అన్నదానికి అమెరికా వద్ద స్పష్టమైన సాక్షాలు ఉన్నాయని అమెరికా 43వ అధ్యక్షుడు,2001 నుండి 2009 వరకూ అమెరికా అధ్యక్షుడిగా పనిచేసిన జార్జి బుష్ వ్యాఖ్యానించారు. గురువారం సౌది అరేబియాలోని అబుదాబెలో కాలిఫోర్నియాకు చెందిన ఆర్థిక సంస్థ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ప్రపంచంలో అత్యంత పెద్ద ప్రజాస్వామ్య దేశమైన అమెరికా ఎన్నికలలో ఇతర దేశాలు కల్పించుకోవటం జీర్ణించుకోలేని నిజమని అన్నారు. ఇప్పటికే రష్యాలో పుతిన్ అక్కడి సమస్యలను పరిష్కరించలేక పీకల లోతులలో కూరుకు పోయారని, తనను తాను రక్షించు కొనేందుకే ఇలాంటి పన్నాగాలు పన్నుతున్నారని విమర్శించారు. అయితే రష్యా అమెరికా అధ్యక్షుడు ఎన్నికలలో కల్పించుకొని పరోక్షంగా ఓటర్లపై ప్రభావం చూపించిందనటానికి అమెరికా వద్ద ఖచ్చితమైన సాక్షాలు ఉన్నాయని అన్నారు. అయితే ఇది ట్రంప్‌కు ఎలా కలిసివచ్చింది అన్నదాన్ని ఆయన స్పృశించలేదు. నాటో దళాల అవసరం అమెరికాతో పాటు ప్రపంచ దేశాలకు ఉందని..ఇటువంటి కుట్రల నుండి ప్రపంచాన్ని కాపాడేందుకు అవసరమవుతుందని అన్నారు. ట్రంప్ వీసా విధానాలపై జార్జిబుష్ అసహనం వ్యక్తం చేసారు.

అమెరికాలో ఉద్యోగాలకు వచ్చిన వారి పిల్లలు అమెరికా స్థిరపడేందుకు వీసా ఇవ్వటం సబబే అన్నారు. అమెరికా వారి సొంత ఇల్లులాంటిది అని వ్యాఖ్యానించారు.

భారత్‌లో మైనర్ బాలికలపై పెరుగుతున్న లైంగిక దాడులు

15 ఏళ్లలోపు బాలికల్లో ప్రతి ముగ్గురిలో ఒకరు బాధితురాలుగా నిర్ధారణ

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో వెల్లడైన దారుణ నిజాలు



ఢిల్లీ:ఫిబ్రవరి 8: దేశంలో మహిళలకు భద్రత కరువవుతుందని ఓవైపు రాజకీయ పార్టీలు, మహిళా సంఘాలో ఘోషిస్తూనే వున్నా అంతకంటే భయంకరమైన నిజాలు తాజా గా వెలుగు చూశాయి. 15 ఏళ్లలోపు మైనర్ బాలికలపై లైంగిక దాడులు అమానుషంగా వుంటున్నాయని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎచ్ఎఫ్ఎస్-4) వెల్లడించింది. ఓవైపు మహిళలపై పెరిగిపోతున్న లైంగిక దాడులు ఆందోళనకరంగా వుంటే అభం శుభం తెలియని మైనర్ బాలికలకు కూడా రక్షణ లేదని ఆ సర్వేలో తేలింది. ప్రతి ముగ్గురు బాలికల్లో ఒకరు లైంగిక దాడి కేసులో బాధితురాలుగా వుంటున్నారని ఆ సర్వేలో తేలింది. లైంగిక దాడి బాధిత మహిళలు భౌతికంగా కూ డా హింసకు గురవుతున్నారని ఆ సర్వే తేల్చింది. పట్టణ ప్రాంతాలకంటే గ్రామీణ ప్రాంతాలలో బాలికలపై దాడులు అధికంగా వున్నాయని తేలింది ఇదే సమయం లో గృహ హింస గ్రామీణ ప్రాంతాలలో 29 శాతం వుంటే పట్టణ ప్రాంతాలలో 23 శాతం వుండడం గమనార్హం. గృహ హింస వరకు వస్తే కట్టుకున్నవాడే య ముడుగా మారుతూ భార్యలను రాచిరంపాన పెడుతున్నారని తేలింది. 31 శాతం కేసుల్లో పెళ్లైన మహిళలు తమకు ఇష్టం లేకున్నా భర్తల చేత దౌర్జన్యంగా లైంగిక దాడులకు గురవుతున్నారని, ఇదే సమయంలో భౌతిక దాడులకు గురవుతూ దాడులకు బలవుతున్నారని తేలింది. జీవిత భాగస్వాముల నుంచి మహిళలకు చాలా తక్కువ సందర్భాలలోనే ప్రేమా అప్యాయతలు లభిస్తుండడం విశేషం. ఇక 15 ఏళ్లలోపు పెళ్లయిన బాలికల పరిస్థితి నరక ప్రాయంగా వుంటోందని తేలింది. ఈ తర హా ఘటనల్లో 83 శాతం మంది బాలి కలు తమ భర్తల చేతిలో ఓవైపు బలవంతపు లైంగిక దాడులు మరోవైపు భౌతిక దాడులకు గురవుతున్నట్లు తేలింది. ఇక వి వాహం కాని బాలికలు, యువతుల పరిస్థితి కూడా దాదాపు ఇదే విధంగా వుందని ఆ సర్వేలో తేలింది. చాలా మంది బాలికలు, యువతులు కన్న తల్లి, సవతి త ల్లి (56 శాతం), కన్న తండ్రి, సవతి తండ్రి (33 శాతం), సోదరులు (27 శాతం), ఉపాధ్యాయులు (15 శాతం) రూపాలలో హింసలకు బలవుతున్నారు. హింసలకు బలవుతున్న బాధి తులకు న్యాయం అందక పోవడం పెద్ద వెలితిగా చెప్పాలి.

లైంగిక దాడులు దారుణంగా వున్నాయి

ఇక మహిళలపై లైంగిక దాడుల విషయానికి వస్తే ఇవి మరింత దారుణంగా వున్నాయి. ఆరు శాతం మంది మహిళలు జీవితాంతం లైంగిక దాడలకు గురవు తున్నట్లు తేలింది. ఇందులో 83 శాతం మంది మహిళలు తమ భర్తల నుంచి, తొమ్మిది శాతం మంది మాజీ భర్తల నుంచి దాడులకు గురవుతున్నారు. ఇక శారీర క కలయికల గురించి చాలా మంది భర్తలు తమ భార్యలను నిత్యం వేధిస్తూనే వున్నారు. ఇక పెళ్లికాని యువతుల విషయంలో లైంగిక దాడులు మరింతగా వున్నా యి. ఇందులో 27 శాతం కేసు ల్లో బంధువులు, 18 శాతం బాయ్ ఫ్రెండ్స్, 17 శాతం స్నేహితులు, 11 శాతం కుటుంబ స్నేహి తుల రూపంలో వున్నాయని ఆ సర్వేలో తేలింది. ఈ తరహా ఘటనల్లో చాలా వరకు పోలీసు స్టేషన్ల వరకు వెళ్లడం లేదని తేలింది.

ఇక మహిళలపై జరు గుతున్న లైంగిక దాడుల కేసుల్లో చట్టాలు వునా అవేవి బాధి తులకు ఉపయోగపడడం లేదు. జీవిత భాగస్వామి అనుమతి లేకుండా ఆమెతో లైం గిక చర్యలో పాల్గొంటే భారతదేశంలో ఇది నేరం కాదు. ఇదే సమయంలో భార్య వయస్సు 15 ఏళ్ల లోపు వుంటే అది నేరంగా పరిగణిస్తారు. ఈ తరహా కేసుల్లో మహిళకు మరింత న్యాయం అందాల్సిన అవసరం ఎంతైనా వుంది.

త్రిపుర ప్రజలను మోసం చేస్తున్న మాణిక్: ఎన్నికల ప్రచారంలో ప్రధానిమోడీ



ప్రధాని మోడీ

అగర్తలా,ఫిబ్రవరి 8: ఈశాన్యరాష్ట్రంలో అభివృద్ధి జరిగితే దేశం మొత్తం అభివృద్ధిసాధిస్తుందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. త్రిపుర ఎన్నికలకోసం బిజెపి ఎన్నికల ప్రచారాన్ని ఆయన రాష్ట్రంలో షురూచేసారు. మాణిక్‌సర్కార్‌ను గద్దె దించి కమలంకు ఓటువేసి గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమి టో చూపిస్తామని అన్నారు. రెండు దశాబ్దాలకుపైగా త్రిపురప్రజలు మాణిక్‌డూప్‌లో పడిపోయారని, త్రిపుర ప్రజలు మార్పుకోరుకుంటే వజ్రాన్ని సాధిస్తారని ఆయన చమత్కరించారు. మాణిక్ అంటే బెంగాలిలో విలువైన రంగురాళ్లను సంభోదిస్తారు. అగర్తాలకు 60 కిలోమీటర్ల దూరంలోని సోనాముర‌ాలో జరిగిన బహిరంగసభలో మోడీ పాల్గొనిప్రసంగించారు. మాణిక్‌సర్కార్ పోటీ చేస్తున్న ధన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గం సోనాముర సబ్‌డివిజన్‌పరిధిలోనికి వస్తుంది. హీరా అంటే హైవే, ఇంటర్నెట్‌వే, రోడ్‌వే, ఎయిర్‌వేలుగా సంభోదించారు. అలాగే వాణిజ్యం, శిక్షణ, పర్యాటకరంగాలు ప్రజల జీవనశైలిని మార్చివేస్తాయన్నారు. వామపక్ష పార్టీప్రభుత్వంపై ఆయన విమర్శల దాడి చేసారు. రోజ్‌వ్యాలీ స్కీంతో ప్రజలనుంచి కోట్లాది రూపాయలు సేకరించి మోసం చేసారని అన్నారు. మాణిక్‌సర్కార్ ధరించే తెల్లనికుర్తా వెనుక చీకటి తెరకూడా ఉందని, ఆయనప్రభుత్వం ప్రజలకు తక్కువ వేతనాలు చెల్లిస్తోందని, అదే తన ప్రభుత్వంలో ఉద్యోగులకు ఎక్కువ జీతాలు చెల్లిస్తోందన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే త్రిపురలో కార్మికవేతనాలు తక్కువని మోడీ గుర్తు చేసారు. ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించలేకపోతోందని, మహిళలకు రక్షణ కొరవడిందని ఆయన అన్నారు. వామపక్ష పాకులను శిక్షించి కమలానికి ఓటువేయాలని ప్రధానికోరారు. మాజీ ప్రధానమంత్రి అటల్‌బిహారి వాజ్‌పేయి హయాంలోనే ఈశాన్యప్రాంతాలను అభివృద్ధి చేయాలనినిర్ణయించారని, ఒక్కొక్క మంత్రిత్వశాఖనుంచి నిధులను ఈశాన్యంకోసం కేటా యించారన్నారు. ఢిల్లీకి నేరుగా రైలు ప్రయాణం, అగర్తల ఎయిర్‌పోర్టు ఆధునీకరణ, అగర్తలాలో మూడో ఇంటర్నెట్‌గేట్‌వే ప్రారంభించడం వంటిపనులను ఆయన వివరించారు. మోడీ సోనాముర సబ డివిజన్ తర్వాత కైలాషహార్‌లో కూడా ప్రసంగించారు. తిరిగి ఈనెల 15వ తేదీ త్రిపురలో మోడీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు.

చదువు ఎనిమిదో తరగతి,రూ.290 కోట్లకు అధిపతి



షిల్లాంగ్,ఫిబ్రవరి 8: మేఘాలయ ఎన్నికల్లో అందరి కంటే సంపన్నుడైన అభ్యర్థికి రూ.290 కోట్ల విలువైన స్థిరాస్తులున్నాయి. అంతేకాకుండా ఈ అభ్యర్థి పదోతరగతి కూడా దాటని అభ్యర్థికావడం గమనార్మం. నేషనల్ పీపుల్స్ పార్టీకి చెందిన ఎన్‌గైత్లాంగ్‌ధర్‌కు 144 వాహనాలున్నాయి. వీటిలో 100కుపైగాట్రక్కులు, ఒక మెర్సిడిస్ బెంజ్‌కారు, బిఎండబ్ల్యుకారు, టయోటా ఎస్‌యువి వంటివి ఉన్నాయి. వీటితోపాటు ఇతర స్థిరచరాస్తులు సైతం మెండుగా ఉన్నాయి. నామినేషన్లు దాఖలు చేసిన మొత్తం 443 మంది అభ్యర్థుల్లోకెల్లా ఆయనే సంపన్నుడైన అభ్యర్థిగా నలిచారు. తన అఫిడవిట్‌లో ధర్ ఈ మొత్తం వివరాలను పొందుపరిచాడు. రీభోయ్‌జిల్లాలోని ఉమ్రోయ్ స్థానం నుంచిధర్ పోటీచేస్తున్నారు. 49 ఏళ్ల ధర్ మంచి వ్యాపార వేత్త. నిర్మాణరంగం, రవాణారంగాల్లో అందెవేసిన చేయి. 2013లో కూడా కాంగ్రెస్ టికెట్‌పై పోటీచేసి గెలుపొందారు. ఆయన నికర సంపద విలువలు 235 కోట్లుగా అప్పట్లో ఉండేవి. 69 పేజీల అఫిడవిట్‌లో ఆయన ఆస్తులను వెల్లడించారు. ఎనిమిదోతరగతి వరకూ మాత్రమే చదువుకున్న ధర్ తన స్థిరాస్తుల వివరాలు 219 కోట్ల మేర ఉంటాయని వెల్లడించారు. చరాస్తులు రూ.71 కోట్ల వరకూ ఉంటాయన్నారు. నగదు రూపంలో 15 లక్షలు, రూ.1.4 కోట్లు వివిధ బ్యాంకుఖాతాల్లో ఉన్నాయి. మూచువల్‌ఫండ్స్‌లో రూ.43కోట్లు పెట్టుబడులుపెట్టారు. 15 వ్యవసాయ క్షేత్రాలు, 36 వ్యవసా యేతర ఫ్లాట్లు మేఘాలయలోని వివిధ ప్రాంతాల్లో ఉన్నాయి. గుర్‌గావ్‌లో నాలుగు అంత స్తుల వాణిజ్యభవనం ఉంది. వీటి విలువ 5.25 కోట్లుగా ఉంటాయి. నాలుగు నివాసిత ఆస్తులు షిల్లాంగ్‌లో ఒక ఇల్లు రూ.4.48 కోట్లుగా ఉన్నట్టు తెలిపారు. గౌహతిలో ఉన్న ఫ్లాట్ విలువ రూ.1.05 కోట్లు ఉంటుంది. ధర్ అప్పులు రూ.3.95 కోట్లవరకూ ఉన్నాయి. భారీ వాహనాల కొనుగోలుకు ఈ రుణాలు తీసుకున్నారు. ఆయన భార్య మిమి లామారే స్థిరచరాస్తులు మొత్తం 4.92 కోట్లుగా ఉన్నాయి. ఇక ధర్ 25 ఏళ్ల కుమారుడు దసఖియాత్బా లామారే మావ్‌హతి స్థానంనుంచిఎన్‌పిపి టికెట్‌పై పోటీచేసున్నారు. ఆయన సోదరుడు స్నివాభలాంగ్ కూడా నారియాంగ్ స్థానం నుంచి 2013లో ఎన్నికయ్యారు. అంతేకాకుండా కాంగ్రెస ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసారు. అదేస్థానంనుంచి ఇపుడు కూడా పోటీ చేస్తున్నారు. సినయావాబ్‌లాంగ్ బావమరిది వాయిలాడ్‌మికి పైల్లా జోవాయ్ స్థానంనుంచే ఎన్‌పిపి టికెట్‌పై పోటీచేస్తున్నారు. ధర్ కుమారుని మొత్తం ఆస్తులు రూ.40 కోట్లకుపైబడి ఉన్నాయి. ఆయన సోదరుని ఆస్తులురూ.3.84 కోట్లుగా ఉనంటే పైల్లా మొత్తం ఆస్తులు 20 లక్షల రూపా యల వరకూ ఉన్నట్లుఅఫిడవిట్లలో పేర్కొన్నారు. మాజీ స్పీకర్ పిఎ సంగ్మా కోన్రాడ్ సంగ్మా ఎన్‌పిపికి అధినేతగా ఉన్నారు. ఎన్‌డిఎ పక్షానికి మిత్రపక్షంగా కొనసాగుతోంది. ఐదేళ్లక్రితం ఎన్‌పిపి కేవలం 60సీట్లలో రెండుమాత్రమే గెలిచింది. అనేక మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు వచ్చిచేరడంతో ఎన్‌పిపి బలంపుంజుకుంది. పార్టీపరంగా 53స్థానాల్లో పోటీ చేస్తోంది. కాంగ్రెస్ తర్వాతస్థానంలో ఉంది. కాంగ్రెస్ పార్టీ 59స్థానాలకు అభ్యర్థులను నిలిపింది. ఎన్‌పిపి బిజెపి ఆధ్వర్యంలోని ఈశాన్యప్రజాస్వామ్య కూటమి ఏర్పాటులో భాగస్వామిగా నిలిచింది. బిజెపికి మణిపూర్‌ప్రభుత్వం ఏర్పాటులో భాగస్వామిగా నిలిచింది. మేఘాలయలో మాత్రం పొత్తుకు దూరంగా ఉంది. ఎన్నికల తర్వాతనే పొత్తులు ఉంటాయని ప్రకటించింది. మేఘాలయలో 27వ తేదీ ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే.

12 మంది ఐపిఎస్ అధికారులకు జెడి హోదా కల్పిస్తూ ఉత్తర్వులు

ఆరుగురు ఐపిఎస్‌లకు సీనియర్ ఎస్పీలుగా పదోన్నతులు

హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: తెలంగాణ పోలీసు శాఖలో పదోన్నతుల ప్రక్రియ ఎట్టకేలకు మొదలైంది. గ్రూప్ వన్ అధికారులుగా ఎంపికై పోలీసు శాఖలో నేరుగా డిఎస్‌పిలుగా చేరిన 12 మంది ఐపిఎస్ అధికారులకు జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ హోదా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇ దే సమయంలో ఆరుగురు అధికారులకు సీనియర్ ఎస్‌పిలుగా పదోన్నతులు ఇస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. 1994లో ఉమ్మడి ఎపిలో పోలీసు శాఖలో డిఎస్‌పిలుగా చేరిన వి.శివకుమార్ (ప్రస్తుతం సిద్దిపేట్ పోలీసు కమిషనర్‌గా వున్నారు), వి.బి కమలాసన్ రెడ్డి (ప్రస్తుతం కరీంనగర్ పోలీసు కమిషనర్‌గా వున్నారు), ఎస్.చంద్రశేఖర్ రెడ్డి (ప్రస్తుతం సంగారెడ్డి ఎస్‌పిగా వున్నారు), ఏ.ఆర్ శ్రీనివాస్ (ప్రస్తుతం సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపిగా వున్నారు), పి.విశ్వప్రసాద్ (ప్రస్తుతం మాదాపూర్ డిసిపిగా వున్నారు), ఎం.రమేష్ (ప్రస్తుతం డిజిపి కార్యాలయంలో ఎఐజిగా వున్నారు), కె.కమేష్ నాయుడు (రాచకొండ ట్రాఫిక్ డిసిపిగా వున్నారు), ఎ.వి రంగనాథ్ (సిటీ ట్రాఫిక్ డిసిపిగా వున్నారు), బి.సుమతి (ఉత్తర మండల డిసిపిగా వున్నారు), ఎం.శ్రీనివాసులు,(పూర్వపు ఆదిలాబాద్ ఎస్‌పి), వి.సత్యనారాయణ (దక్షిణ మండల డిసిపిగా వున్నారు), ఎ.వెంకటేశ్వరరావు (పశ్చిమ మండల డిసిపిగా వున్నారు)లకు జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ హోదా ఉత్తర్వులు జారీ అయ్యాయి. వాస్తవానికి వీరికి మూడేళ్ల క్రితమే ఈ హోదా రావాల్సి వున్నా సాంకేతిక కారణాల వల్ల ఆలస్యం అయ్యింది. కాగా ఇందులో శివకుమార్, కమలాసన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఏ.ఆర్ శ్రీనివాస్, విశ్వప్రసాద్, ఎం.రమేష్‌లకు సీనియర్ ఎస్పీలుగా పదోన్నతులు లభించాయి. వీరంతా 2005 ఐపిఎస్ బ్యాచ్ అధికారులు. వచ్చే ఏడాది జనవరి నెలలో వీరంతా డిఐజిలుగా పదోన్నతులు అందుకుంటారు. కాగా 2006ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన మిగతా అధికారులు వచ్చే ఏడాది జనవరిలో సీనియర్ ఎస్పీలుగా పదోన్నతులు అందుకుంటారు. జెడి హోదా అందుకున్న ఐపిఎస్ అధికారుల్లో 11 మంది 1994 నుంచి 2000 బ్యాచ్ డిఎస్‌పిలు కావడం గమనార్హం.

పశ్చిమ మండల డిసిపిగా పని చేస్తున్న ఎ.వెంకటేశ్వరరావు 1985లో పోలీసు శాఖలో ఎస్ఐగా చేరి అంచలంచలుగా ఎదిగి, విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరచి ఐపిఎస్ హోదా అందుకున్న అధికారి.

డేరా బాబా ఆశ్రమంలో బయటపడ్డ మరో ఘోరం

పురుషులుగా ఉన్న శిష్యుల్లో చాలా మందిని నపుంసకులుగా మార్చినట్లు వెల్లడి

విషయం తెలుసుకుని ఎదురు తిరిగిన శిష్యులను అంతమొందించిన వైనం

భూ ఆక్రమణలకు వీరిని వాడుకున్నట్లు తేల్చిన సిబిఐ



హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: ఇద్దరు మహిళా శిష్యులపై అత్యాచారం జరిపిన కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష పడి ఊచలు లెక్కపెడుతున్న హర్యానకు చెందిన గుర్మీత్ రాం రహీం సింగ్ అలియాస్ డేరా బాబా అరాచకాల జాబితా చిట్టాలో మరో ఘోరం చేరింది. ఇప్పటికే అత్యాచారాలు, భూ ఆక్రమణల సహా అనేక నేరాల్లో నిందితుడుగా వున్న డేరా బాబా తన ఆశ్రమంలో చేరిన పురుష శిష్యుల్లో మెజారిటీ శిష్యులను నపుంసకులుగా చేసినట్లు సిబిఐ విచారణలో తేలింది. తన నేరాల్లో వారికి భాగస్వామ్యం కల్పించేందుకు, భూ అక్రమణల్లో వుండేలా చేసేందుకు నపుంసకులుగా మారిన శిష్యులను వాడుకునే వాడని సిబిఐ తేలి ్చంది. ఒక పథకం ప్రకారం పురుష శిష్యుల్లో చాలా మందిని జీవితాంతం ఆశ్రమంలో వుండి పోయేలా ముందుగానే ఆరోగ్య తనిఖీల పేరిట ఆసుపత్రులకు తరలించి అక్కడ వారికి తెలియకుండానే నపుంసకులుగా మార్చేసేవాడు డేరా బాబా. తాము నపుంసకులుగా మారిన విషయం చాలా మంది శిష్యులకు చాలా కాలం పాటు తెలియక పోవడం విశేషం. ఈ విషయం తెలుసుకున్న శిష్యుల్లో ఎవరైనా ఎదురు తిరిగితే వారిని వెంటనే చంపేసి శవాలను మూడో కన్నుకు తెలియకుండా దహనం చేయడం లేదా ఖననం చేయడం వంటివి చేసేవాడు డేరా బాబా. ఇలా తనకు ఎదురు తిరిగిన వందలాది మంది శిష్యులను డేరా బాబా చంపేసినట్లు సిబిఐకి ఆధారాలు లభించాయి. తాము నపుంసకులుగా మారిన విషయం తెలుసుకుని గప్‌చిప్‌గా వున్న శిష్యులను తన అక్రమాలకు డేరా బాబా వాడుకున్నట్లు సిబిఐ తేలి ్చంది. హరియానలోని పంచకుల, సిర్సా ప్రాంతంలో గల డేరా బాబా ఆశ్రమం పరిసరాల్లో వేలాది ఎకరాల సరా ్కరు, ప్రైవేటు భూములను గుర్మీత్ సింగ్ ఆక్రమించుకున్నట్లు స్థానికులు చాలా కాలంగా ఆరోపిస్తున్నారు. ఇలా తాను ఆక్రమించిన వేలాది ఎకరాల భూములను డేరా బాబా మొదట తన వద్ద నపుంసకులుగా వున్న శిష్యుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించి, ఆ తరువాత వాటిని తన పేరిట గిఫ్ట్ డీడ్‌లుగా మార్చుకునే వాడని సిబిఐ విచారణలో తేలింది. ఇలా వేలాది ఎకరాల సర్కారు, ప్రైవేటు భూములను డేరా బాబా పక్కా వ్యూహంతో తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు సిబిఐ తేల్చింది. తన శిష్యుల చేత తెల్ల కాగితాలు, బాండ్ పేపర్ల మీద డేరా బాబా సంతకాలు తీసుకునే వాడని సిబిఐ నిగ్గు తేల్చింది. ఇలా ఎందుకు చేస్తున్నారని ఎవరు అడిగే వారు కారని సిబిఐ విచారణలో తేలింది. ఇలా 17 భూ లావాదేవీలను డేరా బాబా నిర్వహించినట్లు తేలింది. కాగా సిబిఐ విచారణకు డేరా బాబా ఆశ్రమం వున్న సిర్సా పట్టణంలోని రెవెన్యూ అధికారులు, రిజిస్ట్రేషన్ కా ర్యాలయ అధికారులు, న్యాయవాదులు, స్థానికులు సహకరించి తమ వంతుగా డేరా బాబా అడ్డగోలు వ్యవహారాలపై ఆధారాలు అందించారు.

శిష్యులు ఇళ్లకు వెళ్లకుండా...వైవాహిక జీవితం వైపు చూడకుండా వుండేందుకు నపుంసకులుగా మారుస్తున్నట్లు వెల్లడి

ఇదిలావుండగా డేరా బాబా శిష్యులను నపుంసకులుగా మార్చడం వెనుక సిబిఐ అనేక ఆధారాలు సేకరించింది. పురుష శిష్యులు జీవితాంతం తనకు ఊడిగం చేసే వి ధంగా మార్చాలన్నది డేరా బాబా లక్ష్యంగా సిబిఐ అధికారులు చెబుతున్నారు. ఇదే సమయంలో వీరు తమ ఇళ్లకు వెళ్లకుండా, వైవాహిక జీవితం వైపు చూడకుండా వుండేందుకు డేరా బాబా వారిని నపుంసకులుగా మార్చేవాడని సిబిఐ తేల్చింది. తన వద్ద శిష్యులుగా పనిచేసిన వారు బయటకు వెళితే ఇక్కడి అరాచకాలు వెలుగు చూ సే వీలుండడంతో అతను ఇలా చేసేవాడని సిబిఐ పక్కా ఆధారాలు సేకరించింది. ఈ ఆధారాలను సిబిఐ పంచకుల సిబిఐ కోర్టుకు సమర్పించింది.

కర్నూలు జిల్లాలో బంద్ సంపూర్ణం

కర్నూలు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధికేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి నిరసిస్తూ వామపక్షపార్టీలు, రాజకీయ పార్టీలు చేపట్టిన రాష్ట్రబంద్‌లో భాగంగా గురు వారం కర్నూలు జిల్లాలో బంద్ సంపూర్ణంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొన్నా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు. బంద్‌కు ప్రతి ఒక్కరు సంపూర్ణ సహకారం అందించటంతో విజయవంతం అయిందని చెప్పవచ్చు. జిల్లాలోని కర్నూలు నగరంతోపాటు నంద్యాల, ఆదోని, డోన్,



బంద్‌తో ఆగిన ఆర్‌టిసి బస్టాండు

ఆత్మకూరు, శ్రీశైలం, నందికొట్కూరు, ఆళ్లగడ్డ, బనగానపల్లె, కోడుమూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆలూరు నియోజకవర్గాల్లో బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా పలుచోట్ల ఆటోలను అడ్డుకోవటం, దుకాణాలు, బ్యాంకులను మూసివేయించటంలో చిన్నపాటి విభేదాలు కనిపించినా సమిసిపోయాయి. ఎమ్మిగనూరులోని వైకాపా నా యకులను పోలీసులు స్టేషన్‌కు తరలించి వదిలేశారు. ముందుగానే బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో వాణిజ్య, వ్యాపార దుకాణాలు, బ్యాంకులు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, హోటళ్లు సంపూర్ణంగా బంద్ చేశారు. వ్యాపారులు స్వచ్ఛందంగా సహకరించారు. వామపక్షపార్టీలు, విద్యార్థి, యువజన, మహిళా, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు డిపోల ముందు బైఠాయించటంతో ఆర్‌టిసి బస్సులు రోడ్డుపైకి రాలేక పోయాయి. వాహనాల రాకపోకలు నిలిచిపోవటంతో రోడ్లు బోసిపోయి కనిపించాయి. అలాగే కర్నూలు కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం బంద్‌తో బోసిపోయింది. ముఖ్యంగా జిల్లాలోని 12 ఆర్‌టిసి డిపోలోని 884 బస్సుల్లో 365 బస్సులు నిలిచిపోవటంతో వీటివల్ల దాదాపు ఆ సంస్థకు రూ.50లక్షలు నష్టం వాటిల్లిందని ఆర్ఎం చంద్రశేఖర్ తెలిపారు. ప్రధానంగా వామపక్షపార్టీలు ఇచ్చిన బంద్‌లో కర్నూలు నగరంలో జరిగిన బంద్‌కు సిపిఐపార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు. ఆయనతోపాటు సీనియర్ నాయకులు రామచంద్రయ్య, జిల్లానాయకులు రామాంజినేయులు, ఎంఎల్‌సి చం ద్రశేఖర్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ప్రభాకర్‌రెడ్డి, షడ్రక్, నిర్మలమ్మ, రామాంజినేయులు పాల్గొన్నారు. అలాగే పార్లమెంట్, రాజ్యసభలో నిరసనలు తెలుపుతున్న ఎంపిలకు మద్దతుగా తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆ పార్టీ మాజీమేయర్ బంగిఅనంతయ్య నిరసనను తెలిపారు. బంద్‌కు మద్దతుగా తెలుగుదేశంపార్టీ ఎంఎల్‌సి కెఇ ప్రభా కర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంక టేశ్వర్లు, పార్టీ ప్రధాన జిల్లా కార్యదర్శి నాగే శ్వరయాదవ్, కెడిసిసి బ్యాంకు చైర్మన్ మల్లి కార్జునరెడ్డి, కర్నూలు ఎంఎల్‌ఏ ఎస్‌వి మో హన్‌రెడ్డి, కోడుమూరు ఎంఎల్ఏ మణిగాంధీ, యువ పారిశ్రామికవేత్త టిజి భరత్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లాబకాష్, తదితర నా యకులు ఆందోళనలో పాలు పంచుకున్నారు. వీరితో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ, కాంగ్రెస్ పార్టీ, జనసేనపార్టీల నాయకులు బంద్‌లో పాల్గొన్నారు.

అఖిలపక్షాలను సిఎం చంద్రబాబు ఢిల్లీకి తీసుకుపోవాలి : రామకృష్ణ

విభజన చట్టంలోని హామిలను అమలు చేయటంలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు చేసిన అన్యాయాలను నిలదీసేందుకు తక్షణమే సిఎం చంద్రబాబునాయుడు అఖిలపక్షాలను ఢిల్లీకి తీసుకుపోవాలని సిపిఐపార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. బంద్‌లో భాగంగా కర్నూలులో జరిగిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన దేవిఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు

విశాఖ ఏజెన్సీలో బంద్ విజయవంతం

పాడేరులో బంద్‌తో స్తంభించిన జనజీవనం

వాహన రాకపోకలు బంద్

పాడేరు (విశాఖపట్నం), ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్ర రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరగడాన్ని నిరసిస్తూ వామపక్షాలు ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపు విశాఖ మన్యంలో విజయవంతం అయింది. రాష్ట్ర బంద్ కారణంగా విశాఖ మన్యంలో జనజీవనం స్తంభించిపోగా వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడంతో రహదారులు నిర్మా ఌష్యంగా మారాయి . రాష్ట్ర బంద్‌లో భాగంగా వ్యాపారులు, ప్రైవేటు వాహనాలు, ఆర్టీసి బస్సులు, ఆటో యజమానులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని విజయవంతం చేశారు. విశాఖ మన్యంలో ఉన్న 11 మండలాల్లో వామపక్షాలు ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపుతో పాటు ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు మద్దతు ఇవ్వ డం జరిగింది. దీంతో ఏజెన్సీ వ్యాప్తంగా రాష్ట్ర బంద్ విజయవంతం అయింది. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందో బస్తుతో మన్యంలో ప్రశాంతంగా రాష్ట్ర బంద్ విజయవంతం అయింది. రాష్ట్ర బంద్ కారణంగా ఏజెన్సీ డివిజన్ కేంద్రమైన పాడేరు పట్టణంలో బంద్ విజయవంతం ప్రశాంతంగా జరిగింది. రాష్ట్ర బంద్ కారణంగా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పాడేరు ఆర్టీసి డిపో యాజమాన్యం బస్సు సర్వీసులను డిపోలో నిలిపివేశారు. పాడేరు నుంచి ఎక్కడికి బస్సులు నడపలేదు. బంద్ కారణంగా ప్రయాణికులు.. బస్సులు నడపక పోవడంతో పాడేరు ఆర్టీసి కాంప్లెక్సు నిర్మాఌష్యంగా మారింది. కాంప్లెక్సు వద్ద ఆందోళనకారులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ప్రత్యేక పోలీసు బలగాలతో భారీ బందో బస్తు నిర్వహించారు. పాడేరు పట్టణంలో ఉన్న కిరాణా షాపులు, హోటళ్లు, టీ దుకాణాలు, పెట్రోల్ బంకులు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు, వైన్ షాపులు బంద్ కారణంగా మూసివేసారు. ప్రైవేటు వాహనాలు జీపులు, ఆటోలు తిరగకపోవడంతో పట్టణంలో ఉన్న రహదారులన్నీ జన సంచారం లేక నిర్మాఌష్యంగా మారాయి. పాడేరు పట్టణంలో షాపులు, పెట్రోల్ బంకులు, విద్యా సంస్థలు, బ్యాంకులు, ఎటిఎంలు, వాహనాలు నడవకుండా బంద్ విజయవంతం అయ్యేలా వామపక్ష పార్టీలు పాడేరు పట్టణంలో అర్ధనగ్నంతో చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలుపుతూ బంద్ విజయవంతం అయ్యేందుకు కృషి చేశారు.

బంద్‌కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, జనసేన పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాడేరు పట్టణంలో ర్యాలీలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్ర బంద్‌లో సిపిఎం పార్టీ నాయకులు పి.అప్పలనర్స, పాలిక లక్కు, ఎంఎం శ్రీను, సుందరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు నాయుడు, నర్స య్య, గిరిజన సంఘం అధ్యక్షులు చిట్టిబాబు, బొజ్జన్న, సూరిబాబు, నర్స య్య, వరహాల్ బాబు, సిపిఎం, ఎస్ఎఫ్ఐ, గిరిజన సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొనగా కాంగ్రెస్ పార్టీకి చెందిన



పాడేరు ఆర్టీసి కాంప్లెక్సు వద్ద భారీ పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్న దృశ్యం

బూరా దేముళ్లు, పాంగి నాగరాజు, మినుములు కన్నా పాత్రుడు, తమర్బ కృష్ణవేణి, బోధ నారాయణ, పాంగి సత్తిబాబు, శరభ సూర్య నారాయణ, సీదరి మంగ్లన్న దొర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అడపా బొజునాయుడు, లకే రత్నాబాయి, లకే బాలయ్యదొర, ఎంపిటిసి గిడ్డి విజయలక్ష్మి, సతక బుల్లిబాబు బంద్ విజయవంతానికి పాడేరు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. వామపక్ష పార్టీలతో కలసి జనసేన పార్టీ నాయకులు కిట్లంగి పద్మ ర్యాలీలో పాల్గొని మద్దతు తెలిపారు. రాష్ట్ర బంద్‌లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాడేరు పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎం.రామారావు ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. రాష్ట్ర బంద్‌లో వ్యాపారులు, అన్నివర్గాల ప్రజలు స్వచ్ఛంధంగా బంద్‌లో పాల్గొని బంద్‌ను విజయవంతం చేశారు.

భక్త కన్నప్ప ధ్వజారోహణతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తూ పూజలందుకున్న దివ్య క్షేత్రం శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలు గురువారం భక్తుడు కన్నప్ప ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి.

కన్నుల పండువగా భక్త కన్నప్ప ధ్వజారోహణం: చిత్తూరుజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం సాయంత్రం బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది. మొదటి పూజలు భోళాశంకరుడు తన భక్తుడు తిన్నడు అనే భక్తకన్నప్పకు ప్రసాదించారు. ఈ నేపథ్యంలో సాయంత్రం భక్తకన్నప్ప కొండపై శాస్త్రోక్తంగా పూజలుజరిపి ధ్వజారోహణ కార్యక్రమాల్ని జరిపారు. భక్తకన్నప్ప విగ్రహాన్ని కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు ముస్తాబు చేసి కొండపైకి తీసుకెళ్ళారు. అక్కడి ఆలయం వద్ద ప్రతిష్ఠించి ఆలయప్రధానార్చకులు ఎస్ఎంకె సదాశివగురుకుల్ కలశస్థాపన చేయగా వేదపండితులు వేదమంత్రాల్ని పఠిస్తుండగా శాస్త్రోక్తంగా పూజలు జరిపారు. అనంతరం ధ్వజస్థంభంపై వస్త్రాన్ని అధిరోహించారు. ఈ కార్యక్రమాల్లో హర హర మహాదేవ శంభోశంకరా అంటూ నినాదాలు చేస్తూ ధ్వజారోహణ జరిపారు. ఈ పూజలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది. అనంతరం భక్తకన్నప్పను పట్టణంలో ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమాల్లో ఇఒ డి.భ్రమరాంబ తదితరులు హాజరయ్యారు. శుక్రవారం ఉదయం ఆలయంలో శ్రీకాళహస్తీశ్వరుని ధ్వజారోహణ జరుగుతుందని ఆలయ అధికారులు తెలిపారు.

అందరి సహకారం - భక్తులకు సదుపాయం: ఇఒ

ఈ మేరకు ఏర్పాట్లకు సంబంధించి ఆలయ కార్య నిర్వహణాధికారి డి.భ్రమరాంబ వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. మూడు సంవత్సరాలుగా ఇక్కడ పని చేస్తున్న ఇఒ డి.భ్రమరాంబ నెల రోజులుగా తన సిబ్బంది, అధికారులతో చర్చించుకుంటూ అందరు సహకరిస్తే గతంలో కన్నా భిన్నంగా భక్తుల మనోభావాలకు అనుగుణంగా విజయవంతంగా నిర్వహిస్తామని సూచించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలను రూ.2.2కోట్ల బడ్జెట్‌ను అనుమతించారు. ఈ మేరకు ఏర్పాట్లును చేపట్టారు. బడ్జెట్ తో భక్తుల మనోభావాలకు అనుగుణంగా



శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్త కన్నప్ప ధ్వజారోహణం దృశ్యం

మహాశివరాత్రి రోజు భక్తులకు సుదర్శనంతో సంతృప్తి పరచుటకు చర్యలు తీసుకుంటామని వివరించారు. దేవాదాయశాఖ కమిషనర్ అనుమతించిన బడ్జెట్‌తోనే గతంలో ఎన్నడూ నిర్వహించని రీతిలో ఉత్సవాలు నిర్వహించుటకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. యాత్రికులకు

బస సదుపాయం, ఉచిత భోజన సదుపాయం:- ఉత్సవాల సందర్భంగా ప్రతి రోజూ రెండు వేల మంది భక్తులకు అన్నదానంలో అవకాశం కల్పించుటకు చర్యలు తీసుకున్నామని శివరాత్రి జనజాగరణ రోజు పదివేల మందికి అన్నదానం నిర్వహించుటకు ఏర్పాట్లు చేసామన్నారు. వచ్చే యాత్రికులకు బస సదుపాయం కల్పించామన్నారు. వారికి కనీస సదుపాయాలు చేపట్టామన్నారు. తాత్కాలిక స్నానఘట్టాలను సువర్ణముఖి నదిలో ఏర్పాటు చేసామన్నారు. మంచినీటి సదుపాయం, మరుగుదొడ్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ ఏడాది ఉత్సవాల్ని ఎలాంటి వివాదాలు, విమర్శలకు అవకాశం లేకుండా నిర్వహించుటకు అందరు సహకరించాలన్నారు.

తిరుపతిలో బంద్ జయప్రదం



గురువారం తిరుమలలో బంద్ నిర్వహిస్తున్న టిడిపి నేతలు

తిరుపతి,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్ర ప్రదేశ్‌కు అన్యాయం చేయడంపై అధికార టిడిపి నాయకులు బంద్‌నిరసన తెలిపారు. గురువారం తిరుపతిలో ఎన్టీఆర్‌విగ్రహం వద్ద చేతుల్లో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ప్రధాని మోడీ నేతృత్వంలో కేంద్రబడ్జెట్ కేటాయింపుల్లో ఎలాంటి ప్రత్యేకత చూపకుండా తీవ్ర అన్యాయంచేయడంతో బడ్జెట్‌ప్రతిపాదనలపై ఇప్పటికే టిడిపి ఎంపిలు పార్లమెంట్,రాజ్యసభల్లో తమ నిరసన వినూత్నంగా తెలియజేస్తుండగా వారికి మద్దతుగా తిరుపతిలో టిడిపి నాయకులు తమ నిరసన తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వాల్సిన డిమాండ్ చేశారు. నిధులుకేటాయించాలన్నారు. ఈ నిరసనలో తిరుపతి ఎమ్మెల్యే ఎం.సుగుణమ్మ, రాష్ట్ర పార్టీ నాయకులు నీలంబాలాజీ, నరసింహయాదవ్, డాక్టర్ రాళ్ళపల్లిసుధారాణి,రవినాయుడు పాల్గొన్నారు.

ఏడుకొండల్లో పెరిగిన భక్తులు



తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి: కలియుగ వైకుంఠం తిరుమలలో గురువారం సాయంత్రానికి భక్తులు బాగా పెరిగారు. సాధారణంగా వారాంతపురోజుల్లో శని,ఆదివారాల్లో తిరుమలలో భక్తుల రద్దీ కనిపిస్తుంది. గురువారం సాయంత్రానికి భక్తులు మోస్తరుగా వుండటంతో వైకుంఠం-2లో 31కంపార్ట్‌మెంట్లో భక్తులుండి సర్వదర్శనం 10గంటలు సమయం కేటాయిస్తున్నారు. బంద్‌ప్రభావం తిరుమలలో చూపకపోవడంతో భక్తులు పెరిగారు. గురువారం సాయంత్రం 6గంటలవరకు సుమారు 38,704వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి హుండీ లెక్కింపుల్లో ఆదాయం 2.81కోట్లరూపాయలువేచేకూరింది.

టిటిడి ట్రస్టులకు చెన్నైవాసి రూ.కోటి విరాళం

తిరుమల,ఫిబ్రవరి 8ప్రభాతవార్తప్రతినిధి: చెన్నైకి చెందిన గురుచంద్రిక సమితి ట్రస్టు ఛైర్మన్ కె.వెంకటేశన్ 1.10కోట్లరూపాయలు విరాళం ఇచ్చారు. తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజుకు గురువారం ఉదయం ఈ విరాళాలను అందజేశారు. టిటిడి ఎస్వీ వేదపరిరక్షణట్రస్టుకు అందించారు. అలాగే కృష్ణాజిల్లా పామర్రుకుచెందిన వ్యాపారవేత్త ఖాజా పెద్దవెంకటేశ్వరరావు 10లక్షలు రూపాయలు అన్నప్రసాదం ట్రస్టుకు విరాళంగాఅందజేశారు.

తిరుమలలో టిటిడి పంచాంగం ఆవిష్కరణ

తిరుమల,ఫిబ్రవరి 8 ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి ముద్రించిన విళంబినామసంవత్సరం పంచాంగాన్ని తిరుమలలో ఆవిష్కరించారు టిటిడి ఇవో ఎకెసింఘాల్, తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు, ఆలయ డిప్యూటీ ఇఓ హరీంద్రనాథ్,పిఆర్వో డాక్టర్ రవి తదితరులు. ఈపంచాంగం తెలుగువారికి అనువుగా వుందని అందుబాటులో వుంటుందని తెలిపారు.



గురువారం తిరులలో పంచాంగాన్ని తిరుమలలో ఆవిష్కరించిన టిటిడి ఇవో ఎకెసింఘాల్, తదితరులు

కొనసాగుతున్న నారాయణరెడ్డి ఆమరణ నిరాహార దీక్ష



గురువారం నారాయణరెడ్డి దీక్షకు సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట సత్యం

అనంతపురం, ప్రభాతవార్త: రాయలసీమలో హైకోర్టు కోరుతూ న్యాయవాదులు చేస్తున్న దీక్షలకు భారీగా మద్దతు లభిస్తోంది. నగర ప్రజల్లో ఎక్కడ చూసినా న్యాయవాదుల ఆందోళన గురించే చర్చించుకోవడంతో రాజకీయపార్టీలు దీక్ష శిబిరం వద్దకు వరుసకట్టి వచ్చి, తమ మద్దతు తెలియజేస్తున్నాయి. వివరాలు తెలుగుదేశం ఎంఎల్ఏ ప్రభాకర్ చౌదరి కూడా దీక్ష శిబిరం వద్దకు చేరుకొని తన మద్దతు తెలిపారు. న్యాయవాది నారాయణరెడ్డి ఆమరణ నిరాహార దీక్ష రెండవ రోజుకు చేరుకోవడంతో రాజకీయ పార్టీలు, వివిధ ప్రజాసంఘాలు, విద్యార్థి నేతలు, వ్యాపారవర్గాల వారు పరామర్శి, హైకోర్టు ఏర్పాటుకు తమ మద్దతు తెలిపారు. దీక్ష శిబిరంలో నగర ఎంఎల్ఏ ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ న్యాయబద్ధమైన న్యాయవాదుల డిమాండ్‌ను చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. రాయలసీమలో హైకోర్టు ఏర్పాటుచేయాలని న్యాయవాదులు ఉద్యమాలు చేయడానికి అభినందిస్తున్నాన్నారు. ఈవిషయంలో అసెంబ్లీలో ప్రస్తావించడంతోపాటు విభజన చట్టంలోని హామీలను నెరవేర్చే విషయంలో ఎమ్మెల్యేగా తమవంతు కృషిచేస్తానని తెలిపారు. సీమ ప్రజల ఆకాంక్ష హైకోర్టు అనే విషయాన్ని వైకాపా తరఫున మాజీ ఎంపి అనంతవెంకటరామిరెడ్డి, ఎంఎల్సీ విశ్వేశ్వర్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త నదీం, వైకాపా సంయుక్త కార్యదర్శి శివారెడ్డిలు దీక్ష శిబిరం వద్దకు చేరుకొని తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోకుండా శంకుస్థాపనకు తేదీలు ఖరారు చేస్తుండడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రజల మధ్య అంతరం పెంచే విధంగా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆయన ఆరోపించారు. రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలనేది చాలా న్యాయమైందని, ఈవిషయంలో ఆందోళన చేస్తున్న న్యాయవాదులను అభినందిస్తున్నామన్నారు. 13జిల్లాలను సమానంగా అబివృద్ధి చేయడమనేది ప్రభుత్వ బాధ్యతని, ఈవిషయంలో విభజన చట్టంలో పేర్కొన్న హామీలను అమలు చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని వారు డిమాండ్ చేశారు.

కాంగ్రెస్‌కు ఏడు సీట్లు వస్తే గొప్పే !

బంగారు తెలంగాణకు సిఎం కెసిఆర్ విశేషకృషి

-మంత్రి తలసాని శ్రీనివాస్

హైదరాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: 'కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో 70 సీట్లు కాదు కదా..7 సీట్లు వస్తేనే గొప్పేనని' అని తెలంగాణ రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జోస్యం చెప్పారు. గడ్డలు..మీసాలు పెంచితే.. అధికారంలోకి రారని. అలా అయితే అందరూ అలా చేస్తే..రని ఎద్దేవా చేశారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా..ఆకుపచ్చ తెలంగాణగా రూపుదిద్దేందుకు ముఖ్యమంత్రి కేసిఆర్ అహర్నిశలు కష్టపడుతుంటే..ఆయన చేస్తు..న్న విశిష్టమైన దేశవ్యాప్తంగా వస్తున్న ప్రశంసలను చూసి తట్టుకోలేక కాంగ్రెస్ రాజకీయాలు దివాలాకోరు విమర్శలు చేస్తున్నారని తలసాని మండిపడ్డారు. గురువారం ఆయన పత్రికా ప్రతినిధులతో చిట చాట్ చేశారు. రాష్ట్రంలోని జనాభాలో మెజారిటీగా ఉన్న బడుగు, బలహీన వర్గాల సమగ్రాభివృద్ధికి సిఎం వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో మెజారిటీ కులాలైన యాదవ, కురుమ, మత్స్యకారులు, ముదిరాజ్‌ల కులవృత్తులను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో వారికి ఎక్కువ సబ్సిడీతో గొర్రెల ..,చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. దీంతో రానున్న కాలంలో మాంసం..చేపల ధరలు తగ్గడంతోపాటు. విదేశాలకు కూడా ఎగుమతి చేసుకునే అవకాశాలు ఏర్పడనున్నాయని తలసాని తెలిపారు.

రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా రూపుదిద్దేందుకు ప్రతి ఏటా వృధాగా సముద్రంలోకి పోతున్న గోదావరి, కృష్ణా నదులపై రీడిజైనింగ్‌తో కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, తదితర ప్రాజెక్టులను చేపట్టారని శ్రీనివాస్‌యాదవ్ వివరించారు. గిట్టుబాటు ధరల లేక నష్టాలు. .ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు ఏడాదికి రెండుసార్లు ఆయా పంటల సాగుకు రూ.8 వేలను పెట్టుబడిగా అందించేందుకు సిఎం నిర్ణయించారనీ, ఇది దేశంలనే సంచలనంగా మారనుందని..అన్నీ రాష్ట్రాల్లోని రైతులు ఈవిధానకం కోసం డిమాండ్ చేసే పరిస్థితి త్వరలోనే వస్తుందన్నారు. పండిన పంటలకు కూడా గిట్టుబాటు ధర కల్పించేందుకు గ్రామాల్లో..మండలాల స్థాయిల్లోనే కొత్తగా రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశారన్నారు. పట్టణాల్లోనే ఉండే ఇంటింటికి నల్లా నీరు..మిషన్ భగీరథ పేరుతో రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి..ఇంటికి త్వరలో అందించనున్నారని ఆయన వెల్లడించారు.

లక్షా 14 వేల ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని..ఇందులో భాగంగా ఇప్పటికే వివిధ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వేశామన్నారు. ఇంకొక ఉద్యోగాలకు విపక్షాల డిమాండ్ అర్థరహితమని..కోటి కుటుంబాలు ఉండే కోటి ఉద్యోగాలు ఇస్తారా? అని విపక్షాలనే సాధ్యంకాదని మండిపడ్డారు. 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఇవ్వలేని ఉద్యోగాలు మూడున్నర లక్షల లోపు ఉద్యోగాలను భర్తీ చేశారని..ఈ మూడున్నరేళ్ల పాలనలో టిఆర్ఎస్ ప్రభుత్వం వేగంగా ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. పాడిపరిశ్రమను మరింత అభివృద్ధి చేయాలనే..కొత్త ప్లాంటను నిర్మాస్తామన్నారు. 1000 అవుట్‌లేట్లను తొందరలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లకు రూ.9 లక్షల వరకు ఖర్చు అవుతుందని..దశలవారీగా నిర్దేశిత లక్ష్యం మేరకు ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. కేసిఆర్ కుటుంబంపై విపక్షాల విమర్శలు అర్థరహితమని..వారు కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే ఎమ్మెల్యేలుగా గెలిచాని..ఇప్పుడు కొత్తగా రాలేదన్నారు. మంత్రులుగా కేటిఆర్, హరీష్‌రావులు ఎంతో చురుగ్గా పనిచస్తున్నారనో అందరికీ తెలుసునన్నారు. కేటిఆర్ చొరవతో రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తరలి వచ్చాయని ప్రశంసించారు. హరీష్‌రావు రాత్రి ంబవళ్లు ప్రాజెక్టుల వద్దనే ఉంటూ వాటి సకాలంలో పూర్తికి శ్రమిస్తున్నారని కొనియాడారు. మొత్తం దాదాపు నాలుగేళ్ల టిఆర్ఎస్ పాలనలో సిఎం కేసిఆర్ మార్గనిర్దేకత్వంలో ప్రతి పేద కుటుంబానికి..రైతులకు..అన్ని వర్గాల అభివృద్ధిక..బంగారు తెలంగాణ..ఆకుపచ్చ తెలంగాణ దిశగా పురోగతి సాధిస్తోందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు.

'అనంత' వ్యాప్తంగా బంద్ ప్రశాంతం, సంపూర్ణం

అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నదని, బడ్జెట్‌లో ఏ మాత్రం నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త బంద్‌కు అనంతపురం జిల్లాలో సంపూర్ణ మద్దతు లభించింది. వామపక్షాల ఆధ్వర్యంలో జరిగిన ఈ బంద్‌కు వైకాపా, ఎస్‌యుసిఐ, జనసేన మద్దతు ప్రకటించింది. బ్యాంకులు మూతపడడంతో వాణిజ్య కార్యకలాపాలు నిలిచిపోయాయి. జిల్లా వ్యాప్తంగా చెదురుముదురు సంఘటనలు మినహా బంద్ ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కేంద్రంలో వ్యాపారులు స్వచ్ఛందగా దుకాణాలు మూసివేసి బంద్‌కు తమ మద్దతు తెలిపారు. వస్త్ర వ్యాపారులు, వ్యాపార సంస్థల వారు ర్యాలీగా నిరసన తెలియజేస్తూ సీమలో హైకోర్టు ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న నారాయణరెడ్డిని పరామర్శించి, తమ మద్దతు తెలియజేశారు. చెవిటి, మూగ, ఉపాధ్యాయ సంఘాలు కూడా ఈ బంద్‌లో పాలుపంచుకోవడం విశేషం. నగరంలో పోలీసుల సహాయంతో లారీలు తిరుగుతున్నాయని ఆరోపిస్తూ , శ్రీకంఠం సర్కిల్ వద్ద లారీ అద్దాలను ఆందోళన కారులు పగులగొట్టారు. నగరంలో జరిగిన బంద్‌ను వైకాపా మాజీ ఎంపి అనంతవెంకటరామిరెడ్డి, వైకాపా సమన్వయకర్త నదీం ఆహ్మద్, రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి శివారెడ్డి ఆ పార్టీ తరుపున పర్యవేక్షించారు. సిపిఎం తరుపున జిల్లా కార్యదర్శి రాంభూపాల్, సిపిఐ తరుపున నారాయణస్వామిలు బంద్‌ను విజయవంతం చేసేందుకు కృషి చేశారు. అలాగే సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, వివిధ విద్యార్థి, ప్రజాసంఘాలు బంద్‌లో పాల్గొని విజయవంతం చేశాయి. రాప్తాడు నియోజకవర్గంలో వామపక్షాలు హైవే దిగ్బంధించడంతో వాహన రాకపోకలు స్థంభించాయి. కేంద్ర అన్యాయం చేసిందని ఆరోపిస్తూ టిడిపి నాయకులు ఎంపిడిఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశాయి. పెనుకొండలో ఎంఎల్ఏను ఘెరావ్ చేయడానికి ప్రయత్నించగా, ఎంఎల్ఏ ఆందోళన కారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

నెల్లూరు జిల్లాలో ఆందోళన, రాస్తారోకోలు

నెల్లూరు,ఫిబ్రవరి8 ప్రభాతవార్తం: కేంద్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రాకు మొండిచేయి చూపించాయంటూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గురువారం రాష్ట్రవ్యాప్తంగా బంద్‌ను నిర్వహించారు. ఈ బంద్‌లో భాగంగా శ్రీపోటి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో నిర్వహించిన బంద్ సంపూర్ణం, ప్రశాతంగా సాగింది. వామపక్షాలు నిర్వహించినబంద్‌కు వైకాపా, కాంగ్రెస్, జనసేన పార్టీలు పూర్తి మద్దతును ప్రకటించగా తెలుగు దేవం పార్టీ నాయకులు సైతం కొన్న ప్రాంతాల్లో బంద్‌కు మద్దతిచ్చి ఆందోళణ బాటపట్టారు. జిల్లా వ్యాపతంగా విద్యా, వ్యాపర్తా సంస్థలు మూతపడగా సినిమాహాళ్ళ నిర్వాహకులు, చిల్లర వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. బంద్‌దృష్ట్యా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఇంటర్ ప్రాక్టికల్స్‌ను అధికారులు వాయిదావేశారు.నెల్లూరు రీజియన్ పరిధిలోని 10డిపోల్లో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం కాడా సుమారు 20లక్షలమేర సంస్థకు నష్టం వాటిల్లిందని సంస్థ అధికారులు పేర్కొన్నారు. ఉదయం 5గంటలనుండే వామపక్ష పార్టీ నాయకులు నెల్లూరు నగరంలోని ప్రధాన కూడళ్ళతోపాటూ జిల్లాలోని అనక ప్రధాన ప్రాంతాల్లో ధర్నాణాందోళనలు, రాస్తారోకోలు నిర్వహించారు.భారీగా ర్యాలీలు, ప్రదర్శలను నిర్వహించి ఆంధ్రాకు ప్రేత్యక హోదాను ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైకాపా, కాంగ్రెస్ పార్టీల నాయకులు నగరంలోని గాంధీబొమ్మసెంటర్‌లో రాస్తారోకో నిర్వహించి నినాధాలుచేశారు. జనసేన నాయకులు వినూత్న రీతిలో నగర రోడ్లపై కబడ్డీ ఆడి వారి నిరసననను తెలిపారు. నెల్లూరు జిల్లాలో ప్రజా సంకల్పయాత్ర నిర్వహిస్తున్న వైపాకా అధినేత వైఎస్ జగన్ బంద్‌కు మద్దత్తుగా యాత్రకు విరాయం ప్రకటించారు. దగదర్తి మండలం దుండిగం ప్రాంతంలో స్థానిక కళాశాల విద్యా ర్థులతో కలిసి జగన్ ప్తాకార్డులతో కేంద్రప్రభుత్వతీరుపై నిరసన తెలిపారు. ఈ సందర్బంగా జగన్ మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనపై ఉండే కేసులకు బయపడి కేంద్ర ప్రభుత్వం ముందు తెలుగువారి ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టారని దుయ్యబట్టారు.



గురువారం నెల్లురులో ధర్న నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టి నాయకులు

గనుల శాఖ మంత్రికి గంపెడు సమస్యలతో వినతిపత్రాలు

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: ప్రపంచంలో ప్రఖ్యాతిగాంచిన మంగంపేట ముగ్గురాయి గనులను ఆకస్మికంగా మొట్టమొదటిగా గనులను పరిశీలించేందుకు వచ్చిన రాష్ట్ర గనుల శాఖ మంత్రి విజయసుజికృష్ణరంగారావుకు గంపడు సమస్యలు వినతిపత్రాలతో మిల్లుల యజమానులు డేంజం జోన్ గ్రామ నాయకులు హోరతిపట్టారు. మంగంపేటకు వచ్చిన గనుల శాఖ మంత్రి ప్రధమంగా భారీగా ఖనిజాన్ని ఉత్పత్తి చేసి ప్రపంచ స్థాయిలో పేరుగాంచిన ముగ్గురాయి గనిని పరిశీలించారు. దీని గురించి సంస్థ జిఎం కేదార్‌నాథ్‌రెడ్డి క్షున్నంగా వివరించారు. అదే విధంగా గనుల నుంచి వెలికి తీసిన వివిధ రకాల గ్రేడ్‌ల ముగ్గురాయిని కూడా మంత్రికి చూపి వాటి నాణ్యత, వాటి గ్రేడ్‌ల గురించి వివరించారు. అనంతరం స్థానిక ఎపిఎండిసి అతిధి భవనంలో మిల్లుల యజమానులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మిల్లుల యజమానుల అధ్యక్షుడు విశ్వేశ్వరనాయుడు మిల్లుల యజమానులు పడుతున్న అవస్థల గురించి మంత్రికి వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రస్తుత ఎండి వెంకయ్యచౌదరి ముగ్గురాయి టన్ను ధరను వెయ్యి రూపాయలు తగ్గించి మిల్లుల యజమానులకు అందచేస్తున్నప్పటికీ ఎగుమతులు లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. దీంతో సుమారు 165మిల్లులు ఉండగా, 70మిల్లులకు పైగా 5రోలర్ మిల్లుల యజమానులు ముగ్గురాయినే పౌడర్ చేయలేకపోవడం ఒక ఎత్తు అయితే వాటికి వచ్చే విద్యుత్ చార్జీలు మిల్లుల యజమానుల నడ్డిని విరుస్తున్నాయన్నారు. మిల్లులు ఆడనప్పటికీ మినిమమ్ చార్జి కాకుండా ప్రతి నెలా లక్షా10వేలు రూపాయలు విద్యుత్ చార్జీలు చెల్లించాల్సి వస్తుందన్నారు. ఒక వైపు మిల్లులు నిర్మించేందుకు బ్యాంకుల్లో తెచ్చుకున్న రుణాలకు కంతులు కట్టలేక దీంతో పాటు అదనంగా పడే విద్యుత్‌చార్జీలుచెల్లించలేకయజమానులు ఎదుర్కొంటున్న సమస్యలు అంతా ఇంతా కాదన్నారు.

ఏసిబి వలలో రిమ్స్ ఎఒ

కడప క్రైం, ఫిబ్రవరి 8ప్రభాతవార్త: . అనంతపురం జిల్లా ప్రభుత్వ మెడికల్ డిపార్ట్‌మెంట్ నుండి కడపకు బదిలీ అయిన సి. సురేష్‌కుమార్‌రెడ్డి ఎవో నుండి 60 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నామన్నారు. సురేష్‌కుమార్‌రెడ్డి 2017 నవంబర్ 21న బదిలీలో భాగంగా కడప రిమ్స్‌కు రావడం జరిగింది. అయితే ఆయనకు ఇంత వరకు సీటు అలాట్‌మెంట్ గాని, జీత బత్యాలకు సంబంధించి జీతాలు చెల్లించడం గాని చేయకుండా రిమ్స్‌లో అడ్మిని స్ట్రేషన్‌గా ఆఫీసర్‌గా పనిచేస్తున్న భరత్‌మోహన్ సింగ్ కాలయాపన చేస్తూ సురేష్‌కుమార్‌రెడ్డిని వేదనకు గురి చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయమై ఎవోను సురేష్‌కుమార్‌రెడ్డి పదేపదె ఆఫీసర్‌ను తనకు సీటు అలాట్‌మెంట్, అదే విధంగా పెండింగ్‌లో ఉన్న జీతాలను మంజూరు చేయాలని కోరగా ఆయన లక్ష రూపాయలు లంచం ఇస్తే చేస్తానని చెప్పడం జరిగిందన్నారు. 10 రోజులకు లీవ్‌కు సంబంధించి కూడా మంజూరు లేటర్ ఇవ్వలేదన్నారు. అయితే అంతమొత్తం ఇవ్వలేనని 60 వేలు ఇస్తానని ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా బాధితుడు సురేష్‌కుమార్‌రెడ్డి గత రెండు రోజుల కిందట ఏసిబి అధికారులను సంప్రదించాడని పథకం ప్రకారం వలపన్ని గురువారం ఉదయం 11 గంటలకు పట్టుకున్నామన్నారు. బాధితులు సురేష్‌కుమార్‌రెడ్డిని విచారించగా గత 4 నెలలుగా ఆఫీసుకు వచ్చి ఎక్కడ కూర్చోవాలో తెలియక ఏ పని చేయాలో తెలియక బిక్కుబిక్కుగా ముఖం పెట్టుకొని ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిగాపులు కాశారన్నారు.

శోభాయమానం-శివయ్య తిరునాళ్లు

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: చిత్తూరుజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శోభాయమానంగా ప్రారంభమయ్యాయి. గురువారం వామపక్షాలు బంద్ పిలుపునిచ్చానా భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు. ఆలయంలో శివయ్య తిరునాళ్ళకు ఆలయాన్ని చక్కగా ముస్తాబు చేస్తున్నారు. ఈ నెల 13న మహాశివరాత్రి పర్వదినంగా నిర్వహించుటకు నిర్ణయించారు. మొదటి రోజు నుంచే ఆలయానికి సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతున్నారు. ఓ వైపు పూల ముస్తాబులు. మరో వైపు విద్యుత్ దీపాలంకరణలతో దేదీప్యమానంగా అలంకరించారు. పట్టణమంతా పండగ వాతావరణం చోటు చేసుకుంది. ఆలయాన్ని సన్నిధివీధిని, భరద్వాజతీర్థాన్ని, నాలుగుమాడావీధుల్లో గురువారం ఉదయం చూచిన జనం విస్తుపోయారు. 'నిత్యకళ్యాణం పచ్చతోరణం 'అన్నట్లు తీర్చి దిద్దారు. ఎటుచూసినా మామిడి తోరణాలు, విద్యుత్ స్థంభాలకు అరటి మాకులు కట్టారు. అలాగే ఆలయంలోని బిక్షాల గాలిగోపురం వద్ద పూల ముస్తాబులు, స్వ్ధపద మండపం వద్ద పూల స్వాగతం ఆర్చిలు, స్వ్ధపద మండపం నుంచి ఆలయంలోపల గురుదక్షిణామూర్తి ఆలయం వరకు పుల తోరణాలు కనువిందు చేస్తున్నాయి.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో పూల శోభ

ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన సుమారు రెండున్నర లక్షల మంది భక్తులు హాజరు కావచ్చునని అంచనా. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న ఏర్పాట్లను సూచించారు. దాంతో అధికారులు పరుగులు తీస్తున్నారు. అంతేకాక ఈ సారి శివరాత్రి బ్రహ్మోత్సవాలు అధికారుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు కాబట్టి ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడా భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా ఆలయ ఇంజనీరింగ్ విభాగం క్యూలైన్ల రూపకల్పనలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

తల్లికి బరువైన ఆడ శిశువు

పుట్టిన వెంటనే మురికికాలువ పాలు

ధర్మవరం, (అనంతపురం జిల్లా) ఫిబ్రవరి 8 ప్రభాతవార్త 'తల్లికి బిడ్డ బరువా..! చెట్టుకు కాయ బరువా..!! అని అడిగితే అదేం మాట.. అంటారు ఎవరైనా. బిడ్డ పెరిగి పెద్దదై బతుకుబాట పట్టేవరకూ తల్లిదండ్రులు సంరక్షించడం తమ బాధ్యతగా భావిస్తారు. ఇది పేగుబంధం. చెట్టులోని కాయ పండి పడిపోయేవరకూ చెట్టు మోస్తూ కాపాడుతుంది. ఇది ప్రకృతి ధర్మం. ఇదేమి వికృతో ఏమో కాని ఇటీవల పేగుబంధం తిరగబడుతోంది. తనయులకు తల్లిదండ్రులు బరువుగా మారుతున్నారు. తల్లులకూ పిల్లలు బరువవుతున్నారు. అవసాన దశలో తల్లిదండ్రులకు సేవ చేసి రుణం తీర్చుకోవాల్సిన సంతానం కాదు పొమ్మంటున్నారు. తమ బాధ్యతలనుండి తప్పుకొంటున్నారు. ఏమి ఘోరమో..ఏమి కలికాలమో గాని ఆదరించాల్సిన పిల్లలు కన్నవారిని సైతం హత్యలు చేయడం పరిపాటి అయ్యింది. కాగా ఇటీవల సమాజంలో ఆడపిల్లలపట్ల వివక్ష పెళ్ళుభికిపోతోందనడానికి అనేక నిదర్శనాలు. కళ్ళుతెరవని పసిగుడ్డని చూడకుండా పొదలపాలు, డ్రైనేజీ కాలువల పాలు చేస్తున్నారు. పేగును వేరుచేసిన తక్షణం రక్తపుగుడ్డును గుడ్డలోచుట్టి విచక్షణారహితంగా పారవేస్తున్నారంటే ఆ తల్లిదండ్రుల కసాయితనం అర్థం చేసుకోవచ్చు.

ఐటిఐ పరీక్షల్లో జోరుగా మాస్ కాపీయింగ్

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 8ప్రభాతవార్త: పరీక్షలంటే ఏడాది నుండే రెండేళ్లుగా కష్టపడి కళాశాలలకు వెళ్లి చదువుకొని ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం కట్టుదిట్టమైన ఏర్పాట్లతో పరీక్షలు రాయవలసి ఉంటుంది. విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పరీక్షల్లో అన్ని ప్రశ్నలకు సక్రమంగా సమాధానం రాసిన విద్యార్థులకు వారి మార్కులను బట్టి ఉత్తీర్ణత శాతాన్ని అమలు పరచడం జరుగుతుంది. అలా కాకుండా పరీక్షా కేంద్రాలకు గేట్లు వేసి ప్రశ్నించిన వారికి కాసులు ఇస్తూ పత్రికలకు డబ్బులు ఇచ్చామంటూ యధేచ్ఛగా ఐటిఐ పరీక్షలలో మాస్‌కాపింగ్ జరిపిస్తున్నట్లు ఆరోపణలు అధికంగా ఉన్నాయి. పర్వేక్షించాల్సిన అధికారులు ప్రశ్నించకపోవడంతోనే విచ్చలవిడిగా మాస్ కాపింగ్ జరుగుతున్నట్లు విమర్శలు వినవస్తున్నాయి. గత రెండు రోజులుగా జిల్లాలో ఐటిఐ పరీక్షలు జరుగుతున్నాయి. పరీక్ష పాస్ చేయించేందుకు విద్యార్థుల వద్ద నుండి ప్రైవేటు ఐటిఐ యాజమాన్యాలు ఎగ్జామ్ హెల్పింగ్ ఫీజు పేరుతో నజరా వసూళ్ళ చేసినట్లు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ప్రశ్నించిన వారికి, పత్రికల వారికి డబ్బులు ఇచ్చామని పరీక్షా కేంద్రాల వద్ద ఇన్‌ఛార్జ్‌లు డబ్బులు ఇచ్చిన వారి పేర్లు కూడా చూపిస్తున్నారు. డబ్బులు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించగా వారి వద్ద నుండి సమాధానం రాలేదు. ఇలా చేయడం వల్ల విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది. కాపీలు జరిపించి ప్రాక్టికల్స్ లేకుండా కేవలం సర్టిఫికేట్‌తో సంబంధిత ఉద్యోగులకు వెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశాలు మొండుగా ఉన్నాయి. విద్యార్థులు కళాశాలలకు వెళ్లకున్నా, వచ్చినట్లు రికార్డులు నమోదు చేసి పరీక్షలు రాయిస్తున్న సంఘటనలు చూస్తేనే వ్యక్తమవుతున్నది.

ఎనుమాముల మార్కెట్‌లో రైతు దుర్మరణం

నిద్రిస్తున్న రైత్కపై న్కండి వెళ్లిన వ్కిర్చిలోడ్ లారీ

రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం : ఎమ్మెల్యే ఎర్రబెల్లి

కాశిబుగ్గ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు పత్తి విక్రయించేందుకు వచ్చిన ఓ పత్తిరైతు దుర్మరణంపాలైన సంఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. జనగామ జిల్లా దేవురుప్పుల మండలంలోని దేవునిగుట్టకు చెందిన బానోత్ రవి అనే గిరిజన రైతు తమ తండ్రి ముంజ్యా, ఇద్దరు సోదరులతో కలిసి 150 బస్తాల పత్తిని బుధవారం ఉదయం ఓ ట్రేడర్స్ అడ్తీకి విక్రయించేందుకు తీసుకువచ్చారు. పత్తిలో తేమగా ఉండడంతో వ్యాపారులు కొనుగలు చేయడానికి నిరాకరించారు. అయితే పత్తిని ఆరబోస్తే తెల్లవారు కొనుగోలు చేస్తామని తెలపడంతో రోజంతా ఆరబెట్టుకుని రాత్రి సమయంలో తండ్రి, ఇద్దరు అన్నలతో కలిసి నిద్రిస్తున్నాడు. ఈ క్రమంలో రాత్రి సమయంలో ఏటూరునాగారం నుండి మార్కెట్‌కు గజేంద్ర అడ్తీకి మిర్చీ లోడ్‌తో అమ్మకానికి వచ్చిన డిసిఎం నడిపే డ్రైవర్ శ్రీనివాస్ నిర్లక్ష్యంగా నిద్రిస్తున్నవారిని గమనించకుండా వేగంగా రవి కాళ్లపై నుండి దూసుకువెళ్లింది. దీంతో రవి కేకలు వేయడంతో కుటుంబసభ్యులు లేచి సెక్యూరిటీగార్డులకు సమాచారం అందించారు. చికిత్స పొందుతూ రవి మృతిచెందాడు.

బ్రిడ్జిపై నుంచి పడి వృద్ధ దంపతులు మృతి

ప్రభాతవార్త, విశాఖపట్నం: విశాఖ జిల్లా అనకాపల్లిలోని శారదా నదిపై గల రైల్వే బ్రిడ్జి పైనుంచి పడి వృద్ధ దంపతులు మృతి చెందారు. మూడు రోజుల కిందట అనకాపల్లికి చేరుకున్న ఈ వృద్ధ దంపతులు ఎవరు వద్దకు వచ్చారన్నది తెలియరాలేదు. రైల్వే స్టేషన్‌లో తిరిగి వారి గ్రామానికి టికెట్టు తీసుకున్నట్టు వారి జేబులో లభించిన టికెట్ల ఆధారంగా గుర్తించారు. రైలు ఎక్కి వీరు విశాఖ మీదుగా ప్రయాణించాల్సి ఉంది. వీరు అనకాపల్లి నుంచి రాజమండ్రి వైపుగల శారదానదిపై ఉన్న బ్రిడ్జి మీద నుంచి దూకి కావాలని ఆత్మహత్య చేసుకున్నారన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

కోదండరామ్ రాజకీయ పార్టీ ఎందుకు పెడుతున్నారో చెప్పాలి

తెలంగాణ ఇంటి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ చెరకు సుధాకర్ డిమాండ్

సైఫాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: తెలంగాణ జెఎసి ఛైర్మన్ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ రాజకీయ పార్టీ పెడుతున్నామని ప్రకటించారని, ఆ రాజకీయ పార్టీ ఎవరి కోసం పెడుతున్నారో స్పష్టంగా ప్రకటించాలని తెలంగాణ ఇంటి పార్టీ డిమాండ్ చేసింది. గతంలో వైకాపా అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తాను ముఖ్యమంత్రి కావడం కోసమే పార్టీ పెడుతున్నానని ప్రకటించారని, అదే విధంగా కోదండరామ్ సిఎం అవడానికే పార్టీ పెడుతున్నారా? లేదా ఎవరికోసం పెడుతున్నారో స్పష్టంగా చెప్పాలని ఇంటి పార్టీ నాయకులు కోరారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఇంటి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్, మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, తదితరులతో కలిసి మాట్లాడుతూ తాము తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్రను పోషించామని, అందువల్ల తాము కోదండరామ్‌ను అడిగే హక్కును కలిగియున్నామని, ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటీల కోసమే పార్టీని పెట్టాలని, బిసిలకు నాయకత్వం అప్పగించాలని, అలా అయితే తమ పార్టీ ఎంతటి త్యాగానికైనా సిద్ధమేనని తెలిపారు. ధృతరాష్ట్రుడు ముఖ్య మంత్రి కెసిఆర్ కౌగిలి నుంచి రాష్ట్రంలోని ప్రజలను కాపాడేందుకు ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ ఏర్పాటు కోసం గతంలో తాము ఈ విషయంపై చర్చించేందుకు అందరిని ఆహ్వానించడం జరిగిందని, చాలా మంది వచ్చారని, కాని కోదండరామ్ రాలేదని విచారం వ్యక్తం చేశారు.0.4 శాతం ఉన్న కెసిఆర్ సామాజికి వర్గం రాష్ట్ర ప్రజలను శాసిస్తున్నదని, ఇందుకు వ్యతిరేకంగా అందరూ ఒక ఫ్రంట్‌గా ఏర్పడాలని తొలుత సూచించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో అందరూ కలిసి పోరాటం చేయడం జరిగిందని, కోదండరామ్ ప్రముఖ పాత్ర పోషించారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, అధికారంలో కుర్చున్నవారు అహాంభావంతో ఉన్నారని, తెలంగాణ ద్రోహులు మంత్రులుగా కొనసాగుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో కోదండరామ్ అందరం కలిసి మాట్లాడుకునేందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.



గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ చెరకు సుధాకర్, చిత్రంలో యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తెలుగు రాష్ట్రాలను విస్మరించారని, బడ్జెట్‌లో నిరాశపరిచారని, మోదీ గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల బహిరంగ సభల్లో మాట్లాడినట్లుగా బుధవారం పార్లమెంట్‌లో ప్రసంగించారని, గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నిజాం కళాశాల ప్రాంగణంలో జరిగిన బహిరంగ సభలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను యుపిఎ ప్రభుత్వం తల్లిగర్భం నుంచి బిడ్డను బయటకు చీల్చిందని ఆందోళన వ్యక్తం చేశారని, కాని నవ్యాంధ్రప్రదేశ్‌కు గాని, తెలంగాణకు బడ్జెట్‌లో కేటాయించింది ఎమిలేదని, విభజన హామీలను అమలు చేయలేదని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రం కోసం టిఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు ఇప్పటి వరకు పార్లమెంట్‌లో పోరాడి సాధించింది ఎమిలేదని, కెసిఆర్ ఢిల్లీకి వెళ్ళగానే నోరు ఎందుకు పడిపోతున్నదో అర్థం కావడం లేదని, మోదీతో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకునేందుకేనా ? అని డాక్టర్ చెరుకు సుధాకర్ ప్రశ్నించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శులు గౌని నర్సింహగౌడ్, దోమ్మాట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మోడీ వ్యాఖ్యలు తెలంగాణకే అవమానకరం

టిపిసిసి కోశాధికారి గూడురు నారాయణరెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:పార్లమెంట్‌లో జరిగిన తెలంగాణ బిల్లును అపహాస్యం చేస్తూ ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడిన తీరు యావత్ తెలంగాణ ప్రజలను అవమాన కరమని టిపిసిసి కోశాధికారి గూడురు నారాయణరెడ్డి విమర్శించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్‌లో కా ంగ్రెస్ పార్టీ తలుపులు మూసి బిల్లు పాస్ చేసిందని అన్నారని, అయితే పార్లమెంట్‌లో ఉన్న బిజెపి ఎలా మద్దతు ఇచ్చిందని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చే విషయంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో వ్యవహరించిందన్నారు. తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షలను నెరవేర్చేందుకు రాజకీయంగా నష్టపోతుందని తెలిసినా సిద్దపడిందన్నారు. వందలాది మంది యువకులు ప్రాణత్యాగాల ఫలితంగా తెలంగాణ ఇస్తే మోడీ ఇలా మాట్లాడడం దానికి టిఆర్ఎస్ ఎంపిలు అడ్డు చెప్పకపోవడం విచారకరమన్నారు.

కాంగ్రెస్ పార్టీపై కెటిఆర్ వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని ఇవమర్శించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడడం ఆయన కుటిల బుద్ధికి నిదర్శనమని అన్నారు. కెటిఆర్ మంత్రిగా ఉన్నాడంటే అది కాంగ్రెస్ పెట్టిన బిక్షేనని గుర్తెరిగి మాట్లాడడాలని హితవు పలికారు. కెటిఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు.


క్రీడలతో మానసిక ఉల్లాసం :రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బ్యాటింగ్‌చేసి క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించిన మంత్రి

శంషాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:తెలంగాణ వ్యవసాయశాఖ అధికారుల మొదటి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో ఉన్న వర్దమాన్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న స్పోర్ట్స్‌మీట్ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ ఎమెల్యే ప్రకాష్‌గౌడ్, మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిలతోకలిసి మూడు రోజులపాటు జరిగే టోర్నమెంటును ప్రారంభించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ క్రీడలకు వయస్సుతో నిమిత్తం లేదని ఏ వయస్సు వారైనా ఉల్లాసంగా ఆటలు ఆడవచ్చని అన్నారు. ఆటాపాటా మనసుసల్లో ఉల్లాసాన్ని శరీరంలో బలాన్ని నింపుతాయని అన్నారు. మూడు రోజులపాటు జాగ్రత్తగా క్రీడలలోపాల్గొని గెలుపుఓటములతో నిమిత్తం లేకుండా తిరిగి ఉత్సాహంగా విధులలో చేరాలని సూచించారు. అనంతరం ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ హయాంలో ఆడుతూ పాడుతూ పనులు చేసుకుంటూ అందరూ ఆనందంగా ఉండాలని సూచించారు. ఎప్పుడు కార్యాలయాలలో పంట పొలాల్లో ఉండే అధికారులు క్రీడాకారుల అవతారం ఎత్తడం సంతోషించదగిన విషయమన్నారు. మహేశ్వరం ఎమ్మెల్యే తీగల మాట్లాడుతూ గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని సూచించారు.

బ్యాటింగ్ చేసిన మంత్రి:క్రికెట్‌గ్రౌండ్‌లో మంత్రి పోచారం బ్యాటు పట్టుకోగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ బౌలింగ్ చేశారు. తీగల కృష్ణారెడ్డి కీపింగ్ చేసి ఆటను ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ అసోసియేషన్ నాయకులు కృపాకర్‌రెడ్డి, అనురాధ, శ్యాంసుం దర్‌రెడ్డి, సత్యనారాయణ, మైలారం ఉదయ్‌కాంత్, మండల టిఆర్ఎస్ నాయకులు కోడిగంటి చంద్రారెడ్డి, దూడల వెంకటేష్‌గౌడ్, మేకల వెంక టేష్ ముదిరాజ్, మహేందర్‌రెడ్డి, పారేపల్లి శ్రీనివాస్, జిట్టె సిద్దులు, బిక్షపతి, సుదర్శన్, సత్త య్య, చంద్రాచారి, సందనెల్లి శ్రీనివాస్, మెండె కుమా ర్‌యాదవ్, రాజేందర్, సంతోష్‌గౌడ్, మం చర్ల శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, మోహన్‌రావు, బండి వెంకటేష్‌యాదవ్, హన్మంతు, రమేష్, నీరటి శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గూగుల్‌పై రూ.136 కోట్ల జరిమానా



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 8: భారత్ ధరలపోటీ నియంత్రణ సంస్థ సిసిఐ గురువారం అంతర్జాతీయ నెట్‌సర్చింజన్ గూగుల్‌పై రూ.136 కోట్ల జరిమానా విధిస్తున్నట్లుప్రకటించింది. తనిఖీల్లో పారదర్శకత లోపించడం కొత్తగా వచ్చిన నిబంధనలకు అనుగునంగా నడుచుకోకపోవడంవల్ల గూగుల్ ఇతర సంస్థలపై మార్కెట్‌పరంగా అధిపత్యంచెలాయిస్తోందన్న అభియోగాలపై సిసిఐ ఈ జరిమానా వేసింది. అమెరికాలోని ఆల్ఫాబెట్ ఇంక్ విభాగం అయిన గూగుల్ తన ఆధిపత్యంకొనసాగిస్తూ ఆన్‌లైన్ వెబ్‌సెర్చ్, ఆన్‌లైన్ అడ్వర్టయిజింగ్‌మార్కెట్లపై గుత్తాధిపత్యంతో వ్యవహరిస్తోందని సిసిఐ అభియోగాలు నమోదుచేసింది. తనిఖీల్లో కూడా వివక్షాపూరితంగా ఉంటున్నదని అందువల్లనే పోటీ సంస్థలకు వినియోగదారులకుసైతం హానికలుగుతోందని సిసిఐ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. గూగుల్ భారత్ విభాగంనుంచి వచ్చే మొత్తం రాబడుల్లో ఐదుశాతం జరిమానా విధించింది. 135.86 కోట్ల రూపాయలుగా ఉంది. 2013,2014,2015 ఆర్థికసంవత్సరాలకు సంబంధించి ఈజరిమానా విధించింది. మాట్రిమనీ డాట్‌కామ్, కన్సూమర్ యూనిటీ అండ్‌ట్రస్టు సొసైటీ (కట్స్)వంటి సంస్థల ఫిర్యాదులపై విచారణజరిపిన సిసిఐ ఈ భారీ మొత్తం జరిమానా విధించింది. జరిమానా మొత్తం 60 రోజుల్లోపు డిపాజిట్‌చేయాలని కమిషన్ ఆదేశించింది.

11చైన్ స్నాచింగ్‌లకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

మొదటికేసులో 12 లక్షలు, రెండవ కేసులో 13 లక్షల సొత్తు స్వాధీనం

నాంపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : నగరంలో మూడు పోలీసు కమిషనరేట్ల పరిధిలో 11 గొలుసు దొంగతనాలకు పాల్పడిన నిందితుల్లో కరుడుకట్టిన నిందితుడిని తమకందిన విశ్వసనీయ సమాచారం మేరకు సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం దాడులు నిర్వహించి, అరెస్టుచేసి అతని వద్దనుండి సుమారు 311 గ్రాముల బంగారు నగలు, లక్షా25వేల నగదు, రెండు ద్విచక్రవాహనాలు వీటన్నింటి మొత్తం 12 లక్షల విలువచేసే సొత్తును స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన ప్రధాన నిందితుడు నగరంలో తలాబ్‌కట్ట నివాసి 29ఏళ్ల ఆటోడ్రైవర్ మీర్ అయ్యన్‌అలీఖాన్ అలియాస్ అబ్దుల్లా, సహనిందితులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన హారీందర్‌సింగ్ అలియాస్ బబ్లు, నగరంలోని తలాబ్‌కట్టకు చెందిన 27 ఏళ్ల క్యాబ్‌డ్రైవర్ సయ్యద్ అహ్మద్‌అలీ అలియాస్ అదిల్ (వీరిద్దరు తప్పించుకొన్నారు)లు ఉన్నారని గురువారం మధ్యాహ్నం బషీర్‌బాగ్‌లోని నగర పోలీసు కమిషనర్ కార్యాలయంలో హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వి.వి.శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. సిపి నిందితుడి నేరచరిత్రను తెలియజేస్తూ మహారాష్ట్రలోని జల్‌గాంవ్‌కు చెందిన ప్రధాన నిందితుడు అబ్దుల్లా చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి 12ఏళ్ల వయస్సువరకు అత్త సంరక్షణలో ఉండి 8వ తరగతి వరకు చదువుకున్నాడు. తర్వాత పాలరాళ్లు పరిచే పనిలో చేరాడు. 2010 సంవత్సరంలో హైదరాబాద్‌కు మకాంమార్చి కొంతకాలం పాలరాళ్లు పరిచే పనిచేస్తూ వచ్చాడని, 2011లో సైదాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో ఒక దొంగతనానికి పాల్పడి చంచల్‌గూడ జైలులో నిర్బంధంలో ఉండగా బోయిన్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో ఆటోమొబైల్స్ దొంగతనాలకు పాల్పడుతున్న సయ్యద్ అహ్మద్‌అలీతో స్నేహం ఏర్పడిందన్నారు. 2014 మరో నిందితుడు హారీందర్‌సింగ్‌తో పరిచయమయ్యింది. విలాస జీవితానికి అలవాటు పడ్డ వీరు సంతోష్‌నగర్, కార్ఖానా, ముషీరాబాద్, చిలకలగూడ, మారేడ్‌పల్లి, చందానగర్, మీర్‌పేట్, జీడిమెట్ల, జగద్గిరిగుట్ట, నల్లకుంట, టపాచబుత్ర పోలీసు స్టేషన్ల పరిధిలో 11 గొలుసు దొంగతనాలకు పాల్పడగా 2016లో అయ్యన్, అహ్మద్‌లపై పిడి చట్టం విధించడం జరిగిందన్నారు. 2017 ఫిబ్రవరిలో జైలునుండి విడుదలైన తర్వాత మళ్లీ కొన్నాళ్లకు బబ్లు, అహ్మద్‌లతో కలిసి హైదరాబాద్ నగర, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధుల్లో మే నెలనుండి గొలుసు దొంగతనాలు మొదలుపెట్టి లంగర్‌హౌజ్, ఉస్మానియా యూనివర్సిటీ, అంబర్‌పేట, గాంధీనగర్, మలక్‌పేట, నార్సింగి, ఉప్పల్, మారేడ్‌పల్లి, రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్ల పరిధి-కమిషనరేట్లు హైదరాబాద్‌లో 5, రాచకొండలో 4, సైబరాబాద్‌లో 2 దొంగతనాలకు పాల్పడినట్లు వివరించారు. ముందు వీరు ద్విచక్రవాహనాన్ని అద్దెకు తీసుకుని, తర్వాత సొంత వాహనాన్ని కొనుక్కొని దొంగతనాలకు పాల్పడుతున్నారని, తప్పించుకు తిరుగుతున్న మిగతా ఇద్దరు నిందితులను కూడా తప్పక అరెస్టు చేస్తామని సిపి శ్రీనివాసరావు విలేకరులకు తెలిపారు. నగర టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి ఎస్.చైతన్య కుమార్ నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ సౌత్‌జోన్ ఇన్స్‌పెక్టర్ కె.మధుమోహన్‌రెడ్డి, ఎస్ఐలు కె.ఎన్.ప్రసాదవర్మ, జి.వెంకటరామిరెడ్డి, ఎన్.శ్రీశైలం, మహ్మద్ తఖియుద్దీన్, సిబ్బందితో కలిసి చాకచక్యంగా నిందితుడిని అరెస్టుచేసి తదుపరి విచారణ నిమిత్తం ఎస్‌హెచ్‌ఓ మలక్‌పేట పోలీసు స్టేషన్‌కు అప్పగించినట్లు తెలిపారు.

రెండవ కేసులో ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు తమకందిన విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం కరడుకట్టిన ఇద్దరు ఇంటిదొంగల ముఠాను అరెస్టుచేసి వారి వద్దనుండి 36 తులాల బంగారునగలు, టీవి, లక్షరూపాయల నగదు మొత్తంగా 13 లక్షల విలువచేసే సొత్తును వారి నుండి స్వాధీనం చేసుకున్నట్లు నగర పోలీసు కమిషనర్ వి.వి.శ్రీనివాసరావు గురువారం మధ్యాహ్నం బషీర్‌బాగ్‌లోని నగర పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా సిపి నిందితుల వివరాలు, నేరచరిత్రను తెలియజేస్తూ మొదటి నిందితుడు రామగుండం, కరీంనగర్ వాస్తవ్యుడు 26 ఏళ్ల విక్కీ బిల్లా, రెండవ నిందితుడు షామీర్‌పేట నివాసి 24 ఏళ్ల రామ్‌ప్రసాద్‌లని చెప్పారు. విక్కీ నాలుగేళ్లపాటు సినీరంగంలో పనిచేసేవారని, ఆర్థిక సమస్యలతో 2016లో జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్ పరిధిలో ఇంటి దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. క్రితంలో విక్కీ జూబ్లీహిల్స్ పోలీసుస్టేషన్ పరిధిలో 5 కేసుల్లో నిందితుడని, తాజాగా జనవరిలో 3 కేసుల్లో నిందితులని, అందులో రెండు ఓయు పిఎస్ పరిధిలోకాగా ఒకటి నల్లకుంట పిఎస్ పరిధిలోనిదని, మూడవ కేసులో మేడారం జాతరకు 27/28 తేదీల్లో వెళ్లిన నల్లకుంట పిఎస్ పరిధిలోని దాసి సురేష్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 35 తులాల బంగారు ఆభరణాలు, 2.5 లక్షల నగదు దోచుకున్నట్లు పిఎస్‌లో కేసు నమోదైనట్లు తెలిపారు. డిఐ రమేష్‌నాయక్, ఎస్ఐలు రంజిత్, గంగాధర్‌రెడ్డి నేతృత్వంలోని ఓయు పిఎస్ క్రైమ్‌బృందం సిసి కెమెరాల సహాయం, సెల్‌ఫోన్ల టవర్స్ నుండి సేకరించిన సమాచారం మేరకు ఈరోజు ఉదయం హబ్సిగూడలో నిందితులను పట్టుకొన్నట్లు వివరించారు. తదుపరి విచారణ నిమిత్తం స్వాధీనం చేసుకున్న సొత్తు, నిందితులను ఎస్‌హెచ్‌ఓ ఓయు పిస్‌కు అప్పగించినట్లు నగర పోలీసు కమిషనర్ వి.వి.శ్రీనివాసరావు విలేకరులకు తెలుపుతూ పైరెండు వేర్వేరు కేసుల్లో ఆయా నిందితుల నుండి స్వాధీనం చేసుకొన్న వస్తువులను, నిందితులను విలేకరులకు చూపించారు.


రెండు కేసుల్లో స్వాధీనంచేసుకున్న సొత్తు

పాల్మాకుల ఉపసర్పంచ్ ఎన్నిక వాయిదా

శంషాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:పాల్మాకుల గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నికు నిలిపివేయాలని రాష్ట్ర హైకోర్టు గురువారం ఉత్తర్వులు జారీచేసింది. పాల్మాకుల ఉపసర్పంచ్‌గా ఉన్న హారిందర్‌గౌడ్‌ను సభ్యులు అవిశ్వాస తీర్మానం ద్వారా దించివేశారు. తిరిగి ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించాల్సి ఉండగా ఓ వార్డు సభ్యురాలు తనపదవికి రాజీనామా చేసింది. దీంతో గత నెల 29న పంచాయతీ సభ్యురాలి పదవికి ఉప ఎన్నిక నిర్వహించారు. ఈనెల తొమ్మిదవ తేదీన ఉపసర్పంచ్ పదవికి ఎన్నిక నిర్వహించాలని ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీచేసింది. కాగా ఆ ఉత్తర్వులు గ్రామ పంచాయతీకి చేరేలోగా మరో సభ్యుడు రాజీనామా చేస్తున్నట్లు అధికారులకు లేఖ అందచేశారు. దీంతో ఉపసర్పంచ్ ఎన్నికపై అయోమయం నెలకొంది. ఈనెల 9వ తేదీన ఎన్నిక యధావిధిగా నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీకాంత్‌రెడ్డి ప్రకటించారు. ఓ సభ్యుడి పదవి ఖాళీ ఉండగా ఉపసర్పంచ్ ఎన్నిక ఎలా నిర్వహిస్తారని ఈ ఎన్నిక నిలిపి వేయాలని కోరుతూ కొందరు హైకోర్టును ఆశ్రయించడంతో ఎన్నిక నిలిపివేయాలని గురువారం ఆదేశించింది.

క్రైస్తవులకు రక్షణ కల్పించలేని ముఖ్యమంత్రి కెసిఆర్ రాజీనామా చేయాలి

ఆల్ ఇండియా క్రిస్టియన్, దళిత సంఘా ల సమాఖ్య కార్యదర్శులు జెరుషాలెం మత్తయ్య,

సైఫాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవులకు, దళితులకు రక్షణ కల్పించలేని ముఖ్యమంత్రి కెసిఆర్ తన పదవికి రాజీనామా చేయాలని ఆల్ ఇండియా క్రిస్టియన్, దళిత సంఘాల సమాఖ్య కార్యదర్శులు జెరుషాలెం మత్తయ్య, ఈర్మియా డిమాండ్ చేశారు. రాష్ట్రంలో క్రైస్తవులకు, దళితులకు రక్షణ లేకుండా పోయిందని, దాడులు, హత్యలు, అత్యాచారాలు, చర్చిలు ధ్వంసం, ఫాదర్లను హత్య చేయడం, బైబుల్స్‌ను దగ్ధం చేయడం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నా రక్షణ కల్పించలేని స్థితిలో ప్రభుత్వం ఉందని గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేవంలో వారు ధ్వజమెత్తారు. మతోన్మాదరులు ఎన్నో దారుణాలకు పాల్పడుతన్నా ఒక్కరిని కూడా అరెస్టు చేయడం లేదని ఆరోపించారు. మైనారిటి సంక్షేమ శాఖ మంత్రి, హోం శాఖ మంత్రి, డిజిపి పట్టించుకోవడం లేదన్నారు. క్రైస్తవులను పట్టించుకోలేని ప్రభుత్వం పరోక్షంగా హిందూ మతోన్మాదులను ప్రోత్సహిస్తున్నదని వారు ఆరోపించారు.

భూ రికార్డుల తారుమారుపై తనిఖీలు నిర్వహించిన ఇంటెలిజెన్స్ అధికారులు

శంషాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:చిన్నగొల్లపల్లి గ్రామంలోని రెవెన్యూ రికార్డులలో సయ్యద్‌గూడలోని ప్రభుత్వ భూమి కబ్జా చేసినట్లు వచ్చిన కథనాలపై స్పందించిన ఇంటెలిజెన్స్ అధికారులు గురువారం శంషాబాద్ మండల రెవెన్యూ కార్యాలయంలో రికార్డులను తనిఖీచేశారు. ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్‌పి సుదర్శన్ నేతృత్వంలో ఆ శాఖ అధికారులు చిన్నగొల్లపల్లి, సయ్యద్‌గూడ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి. చిన్నగొల్లపల్లి గ్రామంలో మొత్తం భూములకు సంబంధించిన సర్వేనెంబర్లు ఒక్కటి నుంచి 260 వరకు ఉన్నాయి. ఈ గ్రామం పక్కనే ఎయిర్‌పోర్టు ప్రహరీ పక్కన సయ్యద్‌గూడ రెవెన్యూ భూములు ఉన్నాయి. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఆనుకుని ఉన్న ఈ భూమిలో ప్రభుత్వానికి సంబంధించిన భూములు ఉన్నాయి. రెండు గ్రామాల సరిహద్దులో ప్రభుత్వ భూమి ఉండటాన్ని ఆసరాగా తీసుకుని కొందరు రాజకీయ నాయకులు రెవెన్యూ రికార్డులలో లేని సరికొత్త సర్వేనెంబర్‌ను సృష్టించారు. కొత్తగా 261సర్వే నెంబర్‌ను సృష్టించి అందులో పది ఎకరాల భూమి ఉన్నట్లు 2013 సంవత్సరంలో దస్తావేజులు సృష్టించారు. వీటి ఆధారంగా ఆ భూములను నగరానికి చెందిన వారికి విక్రయించి ప్రభుత్వ భూమిలో అడ్డాబిటాయించారు.

ఈ విషయం గ్రామంలో తెలియడంతో గ్రామస్తులు అప్పట్లో ఆందోళన చేయడంతో రెవెన్యూ అధికారులు ఈ భూమి ప్రభుత్వానిదని పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేశారు. ఇటీవల కబ్జాదారులు బోర్డులనుతొలగించి భూమిని స్వాధీనం చేసుకున్నారు.


11న బిసి ఉపాధ్యాయుల రాష్ట్ర మహాసభ

బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త: బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేన్లు కల్పించాలని,బిసి ఉద్యోగులపై ఉన్న క్రిమిలేయర్‌ను పూర్తిగా ఎత్తివేయాలనే ప్రధాన డిమాండ్లతో ఈనెల 11న ఆదివారం బిసి ఉపాధ్యాయుల రాష్ట్రమహాసభను నిర్వహిస్తున్నట్లు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్,బిసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్ రెడ్‌హిల్స్‌లోని ప్యాప్సి ఆడిటోరియంలో ఆమహాసభలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈమహాసభకు ముఖ్యఅతిధులుగా రాష్ట్ర మంత్రులు,పార్లమెంట్ సభ్యులు,శాసన సభ్యులు హాజరవుతున్నారని వారు తెలిపారు. అదేవిధంగా బిసి ఉపాధ్యాయ సంఘం 2018డైరీ ని ఆవిష్కరిసున్నామని రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి బిసి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

పాక్ బాంబ్ దాడిలో మహిళ మృతి

-ఆర్మీ-సివిలియన్ల ప్రాంతమైన మెన్ధహార్‌లో ఘటన


సరిహద్ద రేఖ వెంబడి పహారా కాస్తున్న సైనికులు (ఫైల్ ఫోటో)

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8.ప్రభాతవార్త:గురువారం జమ్ము కాశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో సరిహద్దుల వద్ద పాకిస్థాన్ విసిరిన తేలికపాటి బాంబులకు ఒక మహిళ మృతి చెందింది. సైనికాధికారులు తెలిపిన వివరాల ప్రకారం... ఆర్మీ-సివిలియన్ల ప్రాంతమైన మెన్ ధహార్‌లో జైనాబ్‌బీ(45) తన ఇంటి ఆరవణలో కూర్చొని ఉండగా బాంబులు అమె సమీపంలో వచ్చి పడ్డాయని ఈ ఘటనలో ఆమె మృతి చెందిందని తెలిపారు. గత కొద్దిరోజులుగా పాకిస్థాన్ కాల్పుల ఒప్పందాలను ఉల్లంఘిస్తూ సరిహద్దు రేఖ వెంబడి తేలికపాటి బాంబులతోనూ మోటార్లతోనూ దాడులకు పాల్పడుతోంది.

అర్హులైన రైతులకు మద్దతు ధర చెల్లించాలి

భారీ నీటిపారుదల , మార్కెటింగ్ శాఖ మంత్రి హారీష్‌రావు

-31జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

-అధికారులు రైతులతో సున్నితంగా వ్యవహరించాలి

ప్రభాతవార్త - ప్రతినిధి, పెద్దపల్లి:అర్హులైన రైతుల వద్ద చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి పంటను కొనుగోలు చేయాలని భారీ నీటి పారుదల మరియు మార్కెటింగ్ శాఖమాత్యులు తన్నీరు హారీష్‌రావు అన్నారు. రైతులకు మద్దతు ధర చెల్లింపు, కేంద్ర ప్రభుత్వ సహకారం, మార్కెట్లలో జరుగుతున్న లోపాలు తదితర అంశాల పై వ్యవసాయ మరియు కార్పొరేటివ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ పార్థసారథితో కలిసి 31జిల్లాల కలెక్టర్లతో దూరదృశ్య సమీక్ష నిర్వహించారు. గత సంవత్సరం రాష్ట్రంలో 2లక్షల మెట్రిక్ టన్నుల కందులను కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేశామని, ఈ సంవత్సరం మద్దతు ధరకు కందుల కొనుగోలు పై 74,000 మెట్రిక్ టన్నులకు పరిమితం చేసిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 1,40,000 మెట్రిక్ టన్నుల కందులను కొనుగోలు చేసిందని తెలిపారు. రాష్ట్రంలో రూ.5450/- మద్దతు ధర అందించడం వల్ల కొన్ని చోట్ల దళారులు, మధ్యవర్తులు, వ్యాపారులు పెద్ద ఎత్తున కందులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయిస్తున్నారని, ఇలాంటి వాటిని గుర్తించి వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాలో పక్క రాష్ట్రాల నుండి కందులను, మిగిలిన పంటలను తెచ్చి అమ్ముతున్నారని వీటిని నిరోధించాలని, వ్యవసాయ విస్తరణ అధికారులకు రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారు గనుక, వారు రైతులను ప్రాంత రైతులుగా సర్టిఫై చేసే అంశాన్ని అధికారులు పరిశీలించాలని తెలిపారు. వ్యవస్థలో జరిగే ఇలాంటి అక్రమాలను నిరోధించకుంటే స్థానిక రైతాంగానికి అన్యాయం చేసిన వారమవుతామని, కావున కఠినంగా వ్యవహరించాలని తెలిపారు.

కందులను కొనుగోలు చేసే సొసైటీలను మూసివేయాలని, ఇక పై కేవలం మార్కెట్ యార్డులలో మాత్రమే రైతులకు మద్దతు ధర పై పంటను కొనుగోలు చేయాలని, అసలైన లబ్దిదారులకు లబ్దికూరాలని తెలిపారు. అధికారులు రైతులతో సున్నితంగా వ్యవహరించి సమస్య పరిష్కారానికి వారి సహకారం పొందాలని తెలిపారు.

జన సైనికుల ఆందోళన

విజయవాడ సిటీ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై జనసైనికులు గళం విప్పారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు వారు గురువారం విజయవాడలో నిరసన ప్రదర్శనలు చేశారు. భారీ ఎత్తున పార్టీ అభిమానులు, స్వచ్ఛందంగా నగర ప్రజలు ఈ నిరసనలో పాల్గొని బంద్‌ను పాటించారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో రాష్ట్రానికి నిధుల కేటాయింపులు చేయకుండా విభజన హామీలపై పిల్లిమొగ్గలు వేస్తూ రోజుకో మాట మాట్లాడుతున్న బిజెపి ప్రభుత్వంపై జనసైనికులు వినూత్న నిరసన చేపట్టారు. గురువారం రాష్ట్ర బంద్ సందర్భంగా విజయవాడ నాయకుడు పోతిన వెంకట మహేష్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ప్రదర్శనగా వెళ్తు ఆందోళన చేపట్టారు. మోకాళ్లపై నడుస్తూ వినూత్నంగా చేపట్టిన ఆందోళనకు ప్రజల మద్ధతు స్వచ్ఛందంగా లభించింది. జనసేన కు జై అంటూ స్వచ్ఛందంగా నగర ప్రజలు తరలివచ్చి ఈ నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ బంద్‌లు, నిరసనలకు పవన్ కళ్యాణ్ వ్యతిరేకమైనప్పటికి రాష్ట్ర ప్రజలకు జరిగిన అన్యాయాన్ని ఢిల్లీకి వినబడేలా నిరసన చేయమని ఇచ్చిన పిలుపు మేరకు తాము ఈ నిరసన చేపట్టామని పోతిన వెంకట మహేష్ పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై తాము గళం విప్పాల్సి వచ్చిందన్నారు.



గురువారం దుబాయ్‌లో షరాఫ్ గ్రూప్ ప్రతినిధులతో భేటీ అయిన ఎపి సిఎం చంద్రబాబు

పెట్టుబడులతో రండి

❖ సకల సౌకర్యాలు, సత్వర అనుమతులు ఇస్తాం..

❖ 'షరాఫ్ గ్రూప్'ను ఆహ్వానించిన ఎపి సిఎం చంద్రబాబు

అమరావతి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: భారత ప్రభుత్వం ఆహారశుద్ధి రంగంలో సరైన విధానం ప్రకటిస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని షరాఫ్ గ్రూపు ప్రతినిధులు దుబాయ్ పర్యటనలో వున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వెల్లడించారు. ఏపీలో ఫుడ్ ప్రాజెసింగ్ జోన్ నెలకొల్పే అంశంపై గతంలోనే ప్రతిపాదనలు ఇచ్చామని, ఇందుకు సంబంధించి ఎపిలో వివిధ ప్రాంతాలను పరిశీలించామని తెలిపారు. ప్రస్తుతం యూనిట్ నెలకొల్పేందుకు అవసరమైన భూసేకరణకు ఎదురుచూస్తున్నామని చెప్పారు.

లాజిస్టిక్స్ వ్యవహారాలలో భారత్ విధానాలు సరికాదు

లాజిస్టిక్స్ వ్యవహారాలలో భారత్ ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం తమకు అంత సానుకూలంగా, తమ అవసరాలకు తగ్గట్టుగా లేదని షరాఫ్ గ్రూప్ ప్రతినిధులు అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా, ఈ రంగంలో అత్యుత్తమ విధానం కోసం ప్రయత్నిస్తామని ముఖ్యమంత్రి బదులిచ్చారు. ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ఏర్పాటుతో పాటు ఆహార శుద్ధి పరిశ్రమలకు సంబంధించిన లాజిస్టిక్‌పైనా దృష్టి సారించినట్టు షరాఫ్ గ్రూపు ప్రతినిధులు చెప్పారు. ఆహార శుద్ధి పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా రవాణా సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఆహార శుద్ధి పరిశ్రమలకు సంబంధించి భూముల కేటాయింపు తదితర విషయాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇతోధికంగా సహకారం అందిస్తుం దని, దీనికోసం వెంటనే తమ ప్రభు త్వాధికారులతో సంప్రదింపులు జరప వచ్చని సిఎం వారికి సూచించారు. ఎలాంటి అనుమతులైనా సత్వర ఇవ్వడంలో తమ ప్రభుత్వం ముందుంటుందని హామీ ఇచ్చారు. అనేక అంశాల్లో ఏపీ ప్రభుత్వం చురుగ్గా వ్యవహారిస్తోందని షరాఫ్ గ్రూపు వైస్ ఛైర్మన్ షరాపుద్దీన్ మొహమ్మద్ హూస్సేన్ షరాఫ్ ప్రశంసించారు. త్వరలో తమ సంస్థ అత్యున్నత స్థాయి బృందాన్ని ఏపీకి పంపిసా_మని సిఎంకు తెలిపారు. దుబాయ్‌లో తమ ఆధ్వర్యంలో నిర్వ హించే వ్యాపారవేత్తల సద స్సుకు హాజరు కావాలని హుస్సేన్ షరాఫ్ ఆహ్వా నించారు. భారత్‌లో ఇప్పటికే 300మిలియన్ డాలర్ల పెట్టు బడులు పెట్టిన షరాఫ్ గ్రూప్, పుణె, లుథి యానాలో వ్యాపారాన్ని కేంద్రీక రించింది. సంస్థ విస్తరణకు తమిళనాడులో ఇప్పటికే భారీగా భూమిని సేకరించింది.



గురువారం సచివాలయంలో మిషన్ భగీరథ పనులపై సమీక్షా సమావేశంలో వైస్ ఛైర్మన్ ప్రశాంత్‌రెడ్డి

ఒఆర్ఆర్ లోపల అర్బన్ మిషన్ భగీరథ పనులు

సమాంతరంగా జరగాలి: భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: ఔటర్ రింగ్ రోడ్డు బయట జరుగుతున్న పనులకు సమాం తరంగా, రింగ్ రోడ్డు లోపల జరుగుతున్న అర బ్‌న్ మిషన్ భగీరథ పనులు సమాంతరంగా చేయాలని భగీరథ వైఎస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క గ్రామంలో ఈ వేసవికి తాగునీటి కొరత తలెత్తకుండా చూడాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా సచివాల యంలో ఆయన జలమండలి, ఆర్‌డబ్ల్యుఎస్ అధిక ారులతో సమావేశం అయ్యారు. ఓఆర్ఆర్ లోపలి గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న నీటి సరఫరా వ్యవస్థల పనితీరు, జనాభా వివరాలను ప్రశాంత్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరగా పూర్తి చేసేందుకు గ్రామీణ మిషన్ భగీరథలో అమలు చేస్తున్న విధానాలను జలమండలి అధికారులు వివరించారు. ప్రాధాన్యతలకు అనుగుణంగా పనులు చేస్తే అనుకున్న లక్ష్యాన్ని ఈజీగా చేరవచ్చునన్నారు. అర్బన్ మిషన్ భగీరథ పనులకు ఎక్కడైనా పైపులు, మెటిరియల్ అవసరమైతే అందిస్తామన్నారు. హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభా అవసరాలను పూర్తిస్థాయిలో తీర్చేలా నీటి సరఫరా వ్యవస్థ ఉండాలన్నదే కెసిఆర్ ఆలోచన అన్నారు. దీని కోసం కృష్ణా, గోదావరి నదులను అనుసంధానిస్తూ తాగునీటి గ్రిడ్‌ను ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా సిఎంకు ఉందన్నారు. ఈ వేసవికి ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న గ్రామాలకు బల్క్‌గా నీటిని సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో జలమండలి ఎండి దానకిషోర్, ఇడి సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఎన్‌సి సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

దేశమంతా తెలంగాణ వైద్యశాఖ పథకాల వైపే చూస్తోంది: మంత్రి లక్ష్మారెడ్డి



గురువారం గెజిటెడ్ అధికారుల డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: రాష్ట్రంలో అమలు చేస్తున్న అత్యున్నత పథకాల వల్ల దేశం చూపంతా వైద్య,ఆరోగ్య శాఖ వైపే ఉందని ఆ శాఖ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి అన్నారు. తక్కువ సిబ్బం దితో ఎక్కువ పని చేస్తున్న ఆ శాఖ ఉద్యోగులకు అభినం దనలు తెలిపారు. గురువారం వైద్య,ఆరోగ్య కటుంబ సంక్షేమ శాఖ గజిటెడ్ ఆధికారుల అసోసియేషన్ డైరీ, క్యాలండర్‌ను కోఠిలోని వైద్య సంచాలకుల కార్యాలయం ఆడిటోరియంలో జరిగిన కార్య క్రమంలో మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తాను వైద్య శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న కొత్తలో ఉద్యోగులను భయపెట్టాలని అంతా అనే వాళ్లనీ, కానీ తాను అలా చేయలేదన్నారు. మంచితోనే ఏదైనా సాధించగలమన్న నమ్మకంతో పని చేస్తున్నందునే ఇప్పుడు వైద్యశాఖ గాడిలో పడిందన్నారు. రెండుమూడు నెలల్లోనే వైద్య,ఆరోగ్య శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. దీంతో ఉద్యోగుల మీద ఉన్న భారాన్ని తగ్గిస్తామని చెప్పారు. గతంలో డైరీల ఆవిష్కరణలు ఉద్యమ వ్యాప్తికి ఉప యోగపడేవనీ, ఇప్పుడు తెలంగాణ పునర్నిర్మాణానికి దోహదం చేయాలని సూఇచంచారు. వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ గజిటెడ్ అధికారుల సంఘానికి జూపల్లి రాజేందర్ వంటి నాయకులు ఉండటం అభినందనీయమన్నారు. ఆయన ఆధ్వర్యంలో శాఖ ఉద్యోగులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని కొని యాడారు. టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ పర్యాద కృష్ణమూర్తి మాట్లాడుతూ వైద్య,ఆరోగ్య శాఖ అద్భుంతంగా పనిచేస్తున్నదనీ, సీఎం కేసీఆర్ మార్గనిర్దేశం, మంత్రి లక్ష్మారెడ్డి కృషి, ఉద్యోగుల పట్టుదల వల్లనే ఇది సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో మరింత కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఎమ్మెల్యే శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ గతంలో చేసిన ఉద్యమాలు గొప్పవనీ, ఇప్పటి ఉద్యోగులంతా అప్పటి ఉద్యమకారులనీ, మీ అందరిని కాపాడుకునే బాధ్యత తమపై ఉందన్నారు. సీఎం కేసీఆర్ వంటి నేత ఉండటం మన అదృష్టమనీ, బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. వైద్య,ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ గజిటెడ్ ఆధికారుల అసోసియేషన్ అధ్యక్షుడు జూపల్లి రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య,ఆరోగ్య శాఖలో కొత్తగా ఏ పథకం ప్రవేశపెట్టినా దానిని విజయవంతం చేయడానికి తామంతా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని చెప్పారు. ఉద్యోగుల సహకారంతోనే తెలంగాణ వైద్య,ఆరోగ్య శాఖ అన్ని పథకాల అమలులో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలచిందని తెలిపారు. తెలంగాణ గజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు మమత మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నేతలు, జిల్లాల నుంచి వచ్చిన ఆయా సంఘాల నేతలు పాల్గొనగా, అనుబంధ సంఘాల డైరీలను సైతం మంత్రి ఆవిష్కరించారు.

నెలరోజుల్లో భగీరథ అన్ని సెగ్మెంట్లను ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయండి: ఆర్‌డబ్ల్యుఎస్ ఇఎన్‌సి సురేందర్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: నెలరోజుల్లో భగీరథలోని అన్ని సెగ్మెంట్లను ప్రారంభోత్స వాలకు సిద్దం చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఈఎన్‌సి సురేం దర్‌రెడ్డి అన్నారు. గుట్టల దగ్గర పంపింగ్‌తో వచ్చే ఒత్తిడిని తగ్గించడానికి అవసరమైన సర్జ్ ప్రొటెక్షన్ డివైజ్‌లను ఈ నాలుగైదు రోజుల్లో బిగించాలని అధికారులను ఆదేశించారు. గురువారం ఎర్రమంజిల్ కార్యాలయంలో అన్ని జిల్లాల ఎస్ఈ, ఈఈలతో మిషన్ భగీరథ పనుల పురోగతిపై సురేందర్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. అన్ని జిల్లాల్లోని ట్రీట్ మెంట్ ప్లాంట్‌లలో విజయవంతంగా ట్రయల్ రన్ నడుసు_ందని, మిగిలిన పనులు ఉంటే త్వరిత గతిన పూర్తిచేయాలన్నారు. వాటిలో ఓఎఫ్‌సి డక్ట్ చాంబర్ పనులను సమాంతరంగా పూర్తిచేయాలని ఆదేశించారు. డక్ట్ పనులు పూర్తయితేనే ఇంటింటికి మంచినీటిత పాటు ఇంటర్నెట్‌ను కూడా అందించడం సాధ్యం అవుతుందన్నారు. పైప్ లైన్లతో పాటు పూర్తయి నిర్మాణాలన్నింటిని జిఐఎస్ ప్లాట్‌ఫాం మీద నమోదు చేయాలన్నారు. దీంతో భవిష్యత్తుతో భగీరథ ప్రాజెక్టును మెరుగైన రీతిలో నిర్వహిం చవచ్చునన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో చీఫ్ ఇంజనీర్లు కృపాకర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, విజయ పాల్‌రెడ్డి, విజయప్రకాష్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వైద్య,ఆరోగ్య శాఖ బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రి లక్ష్మారెడ్డి సమీక్ష

హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: 2018-19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సమర్పించాల్సిన వైద్య,ఆరోగ్య శాఖ బడ్జెట్‌పై ఆ శాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డి సమీక్షా సమావేశం నిర్వహిం చారు. గురువారం సచివాలయంలోని తన చాంబ ర్‌లో ఆ శాఖ ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రస్తు త, భవిష్యత్ అవసరాల దృష్ట్యా కనీసం 50 శాతం అదనపు నిధులు వచ్చే ఏడాదికి అవసరం అవుతాయని మంత్రి అభి ప్రాయపడ్డారు. ప్రస్తు తం వైద్య,ఆరోగ్య శాఖలో అమలవుతున్న వివిధ పథకాలు, వాటి భవిష్యత్ అవసరాలకు, అలాగే రాబోయే అవసరాలకు అను గుణంగా బడ్జెట్ రూపకల్పన చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం విజయవంతంగా అమలవుతున్న కేసీఆర్ కిట్ల పథకం కింద మరిన్ని మాతాశిశు ఆరోగ్య వైద్యశాలల నిర్మాణం అవసరం ఉందని, అందుకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించాలని సూచించారు. వైద్య,ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయనున్నందున కొత్తగా వచ్చే నియా మకాలకు నిధులుఎక్కువ కావాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రం లోని ప్రజలు అందరికీ కంటి, మధుమేహం, బీపీ, క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి అన్ని రోగ నిర్ధారణ పరీక్షలు, ఆధునిక పరి కరాలు, మరిన్ని మందులు, కొత్త భవనాలు ప్రాతిపదిక చేసు కోవాలన్నారు. సీఎం కేసీఆర్ వైద్య,ఆరోగ్య శాఖపై ప్రత్యేకంగా దృష్టి సారించారనీ, నిధులు ఎక్కువ ఇస్తామని హామీ ఇచ్చారని అందుకు తగినట్లుగా వైద్య,ఆరోగ్య బడ్జెట్ అంచనాలు ఉండాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో వైద్య,ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి శాంతికుమారి, డీఎంఈ రమేశ్‌రెడ్డి, డీహెచ్ లలితకుమారి, హెల్త్ వర్సిటీ వీసీ కరుణాకర్‌రెడ్డి, ఐపీఎం డైరెక్టర్ డా.శంకర్, ఆరోగ్యశ్రీ సీఈవో డా.మనోహార్, ఈజేహెచ్ సీఈవో డా.పద్మ, ఆయుష్ కమిషనర్ డా.రాజేందర్‌రెడ్డి, ఎంఎన్‌జే డైరెక్టర్ డా.జయలత, టీఎస్ఎంఎస్ఐడీసీ చీఫ్ ఇంజనీర్ లక్ష్మణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు సీనియర్ ఐఎఎస్‌లకు పదోన్నతులు

హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: రాష్ట్రంలో పనిచేస్తున్న పలువురు సీనియర్ ఐఏఎస్‌లకు ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. వీరిని ప్రస్తుత పోస్టింగ్‌లలోనే కొనసాగిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. 1993 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్‌లయిన వెంకటేశ్వరరావు, ఎన్.శివశంకర్, పార్థసారథి, విష్ణు, చంద్రవదన్‌లను ముఖ్య కార్య దర్శులుగా నియమించింది. అదే విధంగా 2004, 2005 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారులు కె.నిర్మల, గౌరవ్ ఉప్పల్, శరత్, ఇలంబర్తి, మాణిక్ రాజ్, శర్మన్‌లను సెలక్షన్ గ్రేడ్ అధికారులుగా అప్‌గ్రేడ్ చేసింది. అలాగే, 2008,2009 బ్యాచ్‌లకు చెందిన శ్రీదేవసేన, సర్ఫరాజ్ అహ్మద్, సత్య నారా యణ, అర్విందర్‌సింగ్, ఎం.ప్రశాంతిలను జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ అధికారులుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ఐఎఎస్ డా.ఎ.లక్ష్మీ

బిసిల బడ్జెట్‌లను రూ.10 వేల కోట్లకు పెంచాలి

చీఫ్ సెక్రెటరీతో బిసి సంఘాల నేతల చర్చలు

హైదరాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: వచ్చేఆర్థిక సంవ త్సరంలో బడ్జెట్‌లో బిసిల బడ్జెట్ పెంచాలని కోరుతూ బిసి సంక్షేమ సంఘం నాయకులు గురువారం చీఫ్ సెక్రెటరీ కె.జోషిని సచివాలయంలో కలిసి చర్చలు జరిపారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షులు, ఎమ్మెల్యే నేతృ త్వంలో..సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, నాయకులు గొరిగే మల్లేష్, జి. రమేష్, ఎస్ రామ లింగం, టిఆర్.చందర్ తదితరులు పాల్గొ న్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం 2018-19 వార్షిక బడ్జెట్ గురించి వివిధ శాఖల కసరత్తు చేస్తున్నట్లు తెలు స్తుందని, బిసి సంక్షేమ శాఖ బడ్జెట్‌ను కూడా పెం చాల్సిన ఆవశ్యకత ఉందని వారు సిఎస్‌ను కోరారు. అందుకోసం ఈ కింది పద్దుల వారీగా బడ్జెట్‌ను కేటయించాలని వారు ప్రభుత్వానికి బడ్జెట్ చేశారు. ప్రధానంగా బడ్జెట్‌లో బిసిల అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని సిఎస్‌కు ఆయా నాయకులు విజ్ఞ ప్తి చేశారు. అలాగే 20 వేల కోటల బిసి సబ్‌ప్లాన్ ప్రకటించి అందులో అన్ని ప్రభుత్వ స్కీముల్లో వ్యవ సాయ సబ్సిడి, నీటిపారుదల స్కీములు, డబుల్ బెడ్‌రూం, తదితర సంక్షేమ, అభివృద్ధి పథకాలల్లో బిసిలకు జనాభా ప్రకారం 52% లబ్దిదారులను, ఎంపిక చేసి ఇదేనిష్పత్తిలో బడ్జెట్ కేటాయించాల న్నారు. బిసి కార్పొరేషన్‌కు ఏటా 2 వేల కోట్లు, ఎంబిసి కార్పొరేషన్‌కు 2 వేల కోట్లు కేటాయిం చాల న్నారు. పరిశ్రమలు-యంత్రాలు రావడంతో కుల వృత్తులు దెబ్బతిన్నాయనీ, కులవృత్తులను కోల్పో యిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిం చాల్సిన అవసరముందన్నారు. బిసి కులవృత్తుల ఫెడరేషన్లు దాదాపు 14 ఉన్నాయని, వీటికి కులాల జనాభా నిష్పత్తిలో బడ్జెట్ కేటాయింపులు చేయాలన్నారు. బిసిలకు ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి 4 బిసి రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయాలనీ, రాష్ట్రానికి 500 బిసి రెసిడెన్షియల్ పాఠశాలలు, 100 బిసి డిగ్రీ, 100 జూనియర్ రెసిడెన్షియల్ కాలేజీలు మంజూరు చేయాలని సిఎస్‌ను కోరారు. ఇంజినీరింగ్, ఎంబిఎ, ఎంసిఎ, ఫార్మసీ, పిజి కోర్సులు చదివే విద్యార్థుల మొత్తం ఫీజును ప్రభుత్వమే భరించాలని బిసి నేతలు సిఎస్ జోషికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం విధించిన షరతులను ముఖ్యంగా 10 వేల ర్యాంకుల వరకు మొత్తం ఫీజులను చెల్లిస్తామని మిగతావారికి 35 వేలు చెల్లిస్తామని నిబంధన తొలగించి గతంలో మాదిరిగా 2008లో స్కీము ప్రవేశపెట్టినప్పుడు ఉన్నమాదిరిగా స్కీమును యదాతథంగా పూర్తి ఫీజులు మంజూరు చేస్తూ అమలు చేయాలన్నారు. రాష్ట్రంలోని 251 బిసి కాలేజీ హాస్టళ్లకు 124 బిసి రెసిడెన్షియల్ పాఠశాలలకు సొంత భవనాల్లేవని, వీటి నిర్మాణానికి 20 వేల కోట్లు బడ్జెట్ కేటాయిం చాలన్నారు. ఇంటర్, డిగ్రీ పిజి ఇంజినీరింగ్ తదితర కోర్సులు చదివే కాలేజీ విద్యార్థుల డే-స్కాలర్ షిప్‌లకు నెలకు అర్హులైన వారికి ప్రతి ఒక్కరికి 2 వేలను మంజూరు చేయాలని, యూనివర్సిటీ, ప్రభుత్వ హాస్టల్స్‌కు గతంలో మాదిరిగా పాకెట్ మనీను బాలికలక నెలకు రూ.600, బాలురకు రూ.500 ఇవ్వాలనే తదితర 16 డిమాండ్ల వినతి పత్రాన్ని ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య నాయకత్వంలోని ప్రతినిధి బృందం సిఎస్ జోషికి అందజేసింది.



గురువారం సచివాలయంలో సిఎస్ జోషికి వినతి పత్రం అందజేస్తున్న బిసి సంఘం నేతలు

రుణమాఫీ అందని రైతులను ఆదుకోండి

స్పీకర్‌కు టిడిపి నేతలు సండ్ర, ఎల్.రమణ, రావుల విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: ప్రభుత్వం రుణమాఫీ పథకాన్ని ప్రకటించి నాలుగు విడతలుగా రైతుల రుణాలు మొత్తం లక్ష వరకు ఒక్కొక్కరికి మాఫీ పూర్తి_గా చేసినట్లుగా శాసనసభలో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించారనీ..కానీ రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా వందలాది మంది రైతులు ఉన్నారనీ, వారి వివరాలు తమకు అందజేస్తున్నామని, వారికి వెంటనే రుణమాఫీ నిధులు ఇచ్చేలా ప్రభు త్వాన్ని ఆదేశించాలని టిడిపి-టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్. రమణ నేతృ త్వంలోని పార్టీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అమర్‌నాథ్‌బాబు తది తరులు గురవారం మధ్యాహ్నం శాసనసభలో స్పీకర్ ఎస్. మధుసూధనాచారిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు రుణమాఫీ పొందని రైతుల వివరాలతో కూడిన ఫైళ్లను..వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఎల్. రమణ, రావుల, అమర్‌నాథ్‌బాబులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ వాస్తవంగా నాలుగు విడతలుగా రుణమాఫీ డబ్బు విడుదల చేసినట్లుగా చెప్పినప్పటికీ వడ్డీకి ఈ డబ్బు జమైపోవటం వల్ల అనేకమంది రైతుల అప్పు అసలు అట్లే బ్యాంకుల్లో ఉండిపోయిందని స్పష్టం చేశారు. దీనివల్ల రుణమాఫీ పథకం నీరుగారిపోయిం దని విమర్శించారు. రైతుల పాసు పుస్తకాలు, యాజమాన్యపత్రాలు, బ్యాంకుల్లోనే ఉండిపోయా యన్నారు. దీనివల్ల రైతులకు పంట రుణాలు దొరక్క పెట్టుబడికి డబ్బుల్లేక రైతులు నానా ఇబ్బందులు పడుతన్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం చెప్పి నట్లుగా కిందిస్థాయిలో జరగటం లేదన్నారు. ఖమ్మం జిల్లాలో కొందరు రైతులకు సంబంధించిన రుణ వివరాలను తాము స్పీకర్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. వారికి ఉన్న ఇబ్బ ందులు మీరు ఈపత్రాలను చూసినట్లయితే ప్రభుత్వం చెబుతున్న విషయాలు వాస్తవ విరుద్ధమని అర్థమవుతుందన్నారు.



గురువారం స్పీకర్ మధుసూదనాచారికి వినతి పత్రం అందజేస్తున్న టిడిపి నేతలు ఎల్.రమణ, రావుల, సండ్ర వెంకటవీరయ్య

సఫారీ గడ్డపై కోహ్లీ రికార్డుల మోత



ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ రికార్డుల మోత మోగిస్తున్నాడు. ఆరు వన్డేల సిరీస్‌లో భాగంగా కేప్‌టౌన్ వేదికగా ఆతిథ్య దక్షిణాఫ్రికాతో బుధవారం అర్ధరాత్రి ముగిసిన మూడో వన్డేలో భారీ శతకం బాదిన విరాట్ కోహ్లీ (160 నాటౌట్)రికార్డుల మోత మోగించాడు. వన్డేల్లో అత్యధిక సెంచరీలు సాధించిన భారత కెప్టెన్‌గా రికార్డు నెలకొల్పాడు. ఈవన్డేలో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 303 పరుగులు చేయగా...ఛేదనలో దక్షిణాఫ్రికా 179 పరుగులకే కుప్పకూలిపోయింది. దీంతో 124 పరుగుల భారీ తేడాతో గెలిచిన టీమిండియా...ఆరు వన్డేల సిరీస్‌లో 3-0తో ఆధిక్యంలో నిలిచింది. వ్యక్తిగతంగానే కోహ్లీ కొన్ని రికార్డులు అందుకున్నాడు.

- మూడ వన్డేలో తన కెరీర్‌లో 34వ సెంచరీ నమోదు చేశాడు. భారత కెప్టెన్‌గా 12వ శతకం సాధించిన కోహ్లీ మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ 11 శతకాల రికార్డుని అధిగమించాడు. ప్రపంచ క్రికెట్‌లో కోహ్లీ కంటే ముందు వరుసలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ (22శతకాలు) మా త్రమే ఉన్నాడు. అంతేగాకుండా టెస్టుల్లో అత్యధిక సెంచరీలు చేసిన భారత కెప్టెన్ రికార్డు కూడా విరాట్ కోహ్లీ (14) పేరిటే ఉన్న సంగతి తెలిసిందే.
- భారత దిగ్గజ క్రికెటర్, అత్యధిక వన్డే శతకాలు (49) బాదిన సచిన్ టెండూల్కర్ తన 34 శతకాన్ని 298 ఇన్నింగ్స్‌ల్లో అందుకుంటే ...విరాట్ కోహ్లీ తాజాగా 205 ఇన్నింగ్స్‌ల్లోనే ఆ మార్క్ చేరుకున్నాడు.
- దీంతో పాటు వన్డేల్లో 100 సిక్సర్లు పూర్తి చేసుకున్న భారత ఎనిమిదో బ్యాట్స్‌మెన్‌గా కోహ్లీ నిలిచాడు. కేప్ టౌటన్ వన్డేలో రెండు సిక్సర్లు సాధించిన తర్వాత వన్డేల్లో 100 సిక్సర్ల మైలు రాయిని అందుకున్నాడు. ఈజాబితాతో అతని కంటే ముందు వరుసలో టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని (216), తర్వాత రోహిత్ శర్మ (165) ఉన్నారు.
- తన కెరీర్‌లో 34వ వన్డే సెంచరీ చేసిన క్రమంలో దక్షిణాఫ్రికాలో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన భారత బ్యాట్స్‌మెన్‌గా విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. అంతకుముందు సఫారీ గడ్డపై సచిన్ (152) సాధించిన స్కోరే ఇప్పటివరకు అత్యధికం. బయట చూస్తే, ఈ మ్యాచ్‌లో కోహ్లీ చేసిన 160 పరుగులు వన్డేల్లో సఫారీలపై భారత బ్యాట్స్‌మెన్‌కు రెండో అత్యుత్తమం.
- మూడో వన్డేలో కోహ్లీ మరో అరుదైన ఘనత సాధించాడు.వన్డేల్లో బౌండరీల ద్వారా కాకుండా...కేవలం వికెట్ల మధ్య పరుగెత్తుతూ 100 పరుగులు చేసిన భారత తొలి క్రికెటర్‌గా విరాట్ కోహ్లీ నిలిచాడు. ప్రపంచ వ్యాప్తంగా వన్డే చరిత్రలో ఐదో బ్యాట్స్‌మెన్.కోహ్లీ ఈ మ్యాచ్‌లో 75 సింగిల్స్, 11సార్లు 2 పరుగులు, ఒకసారి 3 పరుగులు చొప్పున తీశాడు.
- ప్రస్తుతం జరుగుతున్న వన్డే సిరీస్‌లో కోహ్లీ ఇప్పటివరకు చేసిన పరుగులు 318. దక్షిణాఫ్రికా జట్టుపై దక్షిణాఫ్రికాలో ఓ పర్యాటక బ్యాట్స్‌మెన్ ద్వైపాక్షిక సిరీస్‌లో ఇన్ని పరుగులు చేయడం ఇదే తొలిసారి.
- కోహ్లీ 160 పరుగులు నాటౌట్...దక్షిణాఫ్రికా జట్టుపై దక్షిణాఫ్రికాలో ఓ భారత బ్యాట్స్‌మెన్ అత్యధిక స్కోరు ఇదే. గతంలో 2001లో సౌరవ్ గంగూలీ 127 పరుగులు చేశాడు.
- దక్షిణాఫ్రికాతో జరుగుతోన్న ఆరు వన్డేల సిరీస్‌లో విరాట్ కోహ్లీ మరో రెండు వన్డే సెంచరీలు సాధిస్తే అత యధిక సెంచరీలు కొట్టిన కెప్టెన్ల జాబితాలో ఏబి డివిలియర్స్ రికార్డును బద్దలు కొడతాడు. వన్డేల్లో ప్రస్తుతం ఎబి డివిలియర్స్ (13) రెండో స్థానంలో ఉన్నాడు. మొత్తంగా చూస్తే, కెప్టెన్‌గా అత్యధిక వన్డే సెంచరీలు సాధించిన జాబితాలో రికీ పాంటింగ్ (22) అగ్రస్థానంలో ఉన్నాడు

సింధు గెలిచినా భారత్‌కు తప్పని ఓటమి



మలేషియాలోని అలోర్ సెటార్ వేదికగా జరుగుతోన్న ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో స్టార్ బ్యాడి మ్రంటన్ క్రీడాకారిణి పివి సింధు గెలిచినా భారత్ ఓటమి పాలైంది. టోర్నీలో భాగంగా గ్రూప్-డబ్ల్యులో గురువారం భారత మహిళల జట్టు లీగ్‌లో భాగంగా జపాన్‌తో తలపడి 1-4తేడాతో ఓటమి పాలైంది. మహిళల సింగిల్స్‌లో తొలి మ్యాచ్‌లో సింధు 21-19, 21-15 పాయింట్ల తేడాతో ప్రపంచ నంబర్ 2 క్రీడాకారిణి యమగూచిపై వరుస సెట్లలో విజయం సాధించి భారత్‌కు 1-0తో ఆధిక్యాన్ని అందించింది. ఆ తర్వాత జరిగిన మరో సింగిల్స్ మ్యాచ్‌లో శ్రీకృష్ణ ప్రియ 12-21, 10-21 తేడాతో సయాక సాటో చేతిలో పరాజయం పాలైంది. అనంతరం జరిగిన రెండు డబుల్స్ మ్యాచుల్లో భారత్ ఓటమి పాలైంది. ఒక్క మ్యాచ్‌లో కూడా గెలవలేదు. దీంతో జపాన్ చేతిలో 1-4తేడాతోఓటమిచవిచూసింది.అయితే ఇక్కడ ఊరట కలిగించే విషయం ఏమిటంటే జపా న్‌చేతిలోఓడినప్పటికీభారత్‌కుక్వార్టర్స్‌లో చోటు దక్కడం విశేషం. ఎందుకంటే అంతకుమందు చైనా,హాంకాంగ్‌లతో జరిగిన మ్యాచుల్లో భారత్ విజయం సాధించడంతో గ్రూప్ పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది. దీంతో గ్రూప్- డబ్ల్యు నుంచి జపాన్‌తో పాటు భారత్ క్వార్టర్స్ చేరుకుంది.

యార్కర్ల మలింగ మళ్లీ ఐపిఎల్‌లోకి



న్యూఢిల్లీ: బెంగుళూరు వేదికగా గత జనవరి లో ఐపిఎల్ 2018 ఆటగాళ్ల వేలంలో అమ్ముడుపోని క్రికెటర్‌గా నిలిచిన యార్కర్ల స్టార్ లసిత్ మలింగ మళ్లీ ఐపిఎల్‌లోని రానున్నాడు. అతడ్ని ముంబయి ఇండియన్ బౌలింగ్ మెంటార్‌గా నియమిస్తూ ఆ జట్టు ఫ్రాంచైజీ తాజాగా నిర్ణయం తీసుకుంది. సుదీర్ఘకాలం ముంబయి ఇండియన్స్ తరుపున ఐపిఎల్ ఆడిన మలింగ...110 మ్యాచుల్లో 154 వికెట్లు పడగొట్టారు. టోర్నీలో అతని బౌలింగ్ బెస్ట్ 5/13. అయితే...గత ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ ముగిసిన తర్వాత శ్రీలంక క్రీడల మంత్రిని తూలనాడిన మలింగ జట్టులో చోటు కోల్పోయాడు. అప్పటినుంచి ఫిట్‌నెస్, ఫామ్ అంటూ సెలెక్టర్లు అతనికి మొండిచెయ్యి చూపిస్తున్నారు. శ్రీలంక తరుపున ఆడలేకపోయినా...కనీసం ఐపిఎల్‌లోనైనా ఆడుదామని ఆశించిన మలింగకి వేలంలో చుక్కెదురైంది. ముంబయి ఇండియన్స్‌తో పాటు టోర్నీలోని ఏడు ఫ్రాంచైజీలు సైతం ఈ యార్కర్ల స్టార్‌ని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపలేదు. దీంతో అమ్ముడుపోని ఆటగాళ్ల జాబితాలో చేరిన ఈ పాస్ట బౌలర్‌కు ఎట్టకేలకి మళ్లీ ముంబయి ఫ్రాంచైజీనే అవకాశం కల్పించింది. ఇటీవల మీడియాతో మలింగ మాట్లాడుతూ...నాలో ఇంకా క్రికెట్ మిగిలి ఉంది. ఆటగాడిగా కాకపోయినా బౌలింగ్ కోచ్‌గా ఉండమని ఎవరైనా అడిగితే సంతోషంగా ఒప్పుకుంటా అని ప్రకటించాడు.

త్వరలో రిటైర్మెంట్ ప్రకటిస్తా

త్వరలో అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తా అంటున్నారు శ్రీలంక పేసర్ లసిత్ మలింగ. తాజాగా మలింగ ముంబయి ఇండియన్స్ బౌలింగ్ మార్గనిర్దేశకుడిగా ఎంపికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ...క్రికెట్‌కు దూరం అయ్యేందుకు మానసికంగా సిద్ధమవుతున్నా. భవిష్యత్తులో అంతర్జాతీయ మ్యాచ్ ఆడాలన్న దాని గురించి ఆలోచించడం లేదు. నా రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించేందుకు ప్లాన్ చేసుకుంటున్నాను. అందరూ ఏదో ఒక రోజు ఆటకు దూరం కావాల్సిన వారేనని మలింగ అన్నాడు. దీనిపై ఇంకా శ్రీలంక బోర్డుతో మాట్లాడలేదు. దేశవాళీ క్రికెట్ ఆడేందుకు నా శరీరం ఏ విధంగా సహకరిస్తుందో చూడాలి. ఐపిఎల్‌లోనూ నా కెరీర్ ముగిసింది. ముంబయి ఇండియన్స్‌తో కలిసి కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతున్నాను. మళ్లీ ఆడాలని మాత్రం అనుకోవట్లేదు. ముంబయి ఇండియన్స్ నన్ను రిటెన్షన్‌లో తీసుకోలేదని నేను ఈ నిర్ణయం తీసుకోలేదు. ముంబయి తరుపు 10ఏళ్లు ఆడాను. ఎన్నో సాధించాను. ఈ ఏడాది ఐపిఎల్ వేలానికి ముందే యాజమాన్యం నాతో సంప్రదింపులు జరిపింది. వచ్చే మూడేళ్ల కోసం మంచి జట్టును తయారు చేయాలనుకుంటున్నట్లు తెలిపారు.యువ ఆటగాళ్లతో పోటీ పడే సామర్థ్యంలో నాలో తగ్గిపోయిందని నాకు అర్థమైంది. ఇప్పుడు నా వయసు 34. నేను ఏమి యువకున్ని కాదు కదా. నేను రిటైర్మెంట్‌యోచనలో ఉన్నప్పుడు ముంబయి ఇండియన్స్‌కు బౌలింగ్ మెంటార్‌గా ఎంపికవ్వడం చాలా సంతోషంగా ఉందని మలింగ వివరించాడు.

మణికట్టు స్పిన్నర్లు ఛాన్సివ్వట్లే: డుమిని

కేప్‌టౌన్: భారత మణికట్టు స్పిన్నర్లు చాహల్, కుల్దీప్ యాదవ్‌లు దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్‌లకు స్వేచ్ఛగా ఆడే అవకాశం ఇవ్వడం లేదని జెపి డుమిని ఆవేదన వ్యక్తం చేశాడు. బుధవారం అర్ధరాత్రి కేప్‌టౌన్ వేదికగా ముగిసిన మూడో వన్డేలో 304 పరుగుల లక్ష్య ఛేధనకి దిగిన దక్షినాఫ్రికా జట్టులో జెపి డుమిని (67బంతుల్లో 4ఫోర్లతో 51 పరుగులు) మాత్రమే భారత బౌలర్లని ఎదుర్కొని చెప్పుకోదగ్గ స్కోరు చేశాడు. అయితే...చివరికి అతను కూడా చాహల్ బంతిని అర్థం చేసుకోలేక వికెట్ల ముందు అడ్డంగా ఎల్‌బిడబ్ల్యూ రూపంలో దొరికిపోయాడు. ఈ మ్యాచ్‌లో కుల్దీప్, చాహల్ చెరో నాలుగు వికెట్లు తీయగా...భారత్ 124 పరుగుల తేడాతో గెలుపొంది ఆరు వన్డేల సిరీస్‌లో 3-0తో ఆధిక్యంలో నిలిచింది. మ్యాచ్ అనంతరం డుమిని మాట్లాడుతూ ఇక్కడి పిచ్‌ల తీరుని దక్షిణాఫ్రికా జట్టు కంటే...టీమిండియానే బాగా అంచనా వేస్తోంది. ముఖ్యంగా ఆ జట్టు మణికట్టున స్పిన్నర్లు చాహల్, కుల్దీప్ యాదవ్‌లు...అద్భుతంగా బౌలిం గ్ చేస్తున్నారు. వారు మా జట్టు బౌలర్లకంటే తక్కువ వేగంతో బంతులు విసురుతున్నారు. అయినా...సఫారీ బ్యాట్స్‌మెన్ వాటిని నేలపై బౌండరీకి తరలించలేక గాల్లోకి లేపేస్తున్నారు. దీంతో క్రమంగా ఒత్తిడికి గురవుతూ క్రీజులోకి స్వేచ్ఛగా ఎక్కువ సేపు నిలవలేకపోతున్నారు. ఒక్కసారి...వారి బౌలింగ్‌ని అర్థం చేసుకుని నిలబడగలిగితే...స్కోర్లు వాటంతటే అవే వస్తాయి.



నాన్న నాకిచ్చిందే నా కొడుక్కి నేనిస్తా

సచిన్ టెండూల్కర్

ముంబయి: నాన్న నాకిచ్చిందే నా కొడుక్కి ఇస్తానంటూ తన అభిప్రాయాన్ని బయటపెట్టాడు సచిన్ టెండూల్కర్. ఈ మధ్యనే యువ క్రికెటర్లు మంచి ఫామ్‌తో దూసుకొస్తున్న తరుణంలో సచిన్ తన కొడుకుపై ఒత్తిడి పెట్టదలుచుకోవట్లేదంటూ పేర్కొన్నాడు. తన తండ్రి రమేశ్ టెండూల్కర్ నుంచి తను ఏ విధంగానైతే ఫ్రీడం పొందానో అదే తన కొడుక్కి ఇస్తానని తెలిపాడు. ఇటీవలే ఆస్ట్రేలియాలో జరిగిన మ్యాచ్‌లో అర్జున్ 24 బంతులకు నాలుగు వికెట్లు తీసి 48 పరుగులిచ్చాడు. గతేడాది డిసెంబర్‌ల జరిగిన కోచ్ బెహార్ అండర్ 19 ట్రోఫీలో ఐదు వికెట్లు తీసి కేవలం 44 పరుగులు మాత్రమే ఇచ్చాడు.దీంతో ప్రత్యర్థి జట్టు రైల్వేస్ 103 పరుగుల తేడాతో విజయానిన కైవసం చేసుకుంది. అర్జున్ ఆడుతున్న తీరును సచిన్ టెండూల్కర్ ప్రతిభను పోలుస్తూ మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సచిన్ ఇలా స్పందించాడు. అతను ఎప్పటికీ అర్జున్ అంతే...ఎటువంటి పోలికలు వద్దు. నాకు ఎలా అయితే నా తండ్రి ఫ్రీడం ఇచ్చారో...నేను నా కొడుక్కి అలానే ఫ్రీడం ఇస్తాను. నా అంత అవ్వాలని...ఇలానే చేయాలని తనకు నేనెప్పుడూ చెప్పనని సచిన్ తన కొడుకు ఎదుగుదల గురించి మాట్లాడాడు. మీడియా నుంచి, దగ్గర వాళ్ల నుంచి విమర్శలు వస్తూనే ఉంటాయి. నువ్వేం చేయాలనుకుంటున్నావో కేవలం దాని మీదే ధ్యాసపెట్టు అని, మిగతా వి అవే సర్దుకుపోతాయి అని తన ముద్దుల క్రికెటర్ కొడుకుని సచిన్ సూచనలిస్తున్నాడు. తాను ఈ స్థాయికి రావడానికి చాలాకాలంప పట్టిందని ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న అతని కొడుకుని తనతో పోల్చడం సరికాదనే వ్యంగ్యాస్త్రం విసిరాడు.

ఆర్చరీలో వెంకటాద్రికి స్వర్ణం

ఢిల్లీ, ఫిబ్రవరి 8: ఇక్కడి జవహర్‌లాల్ నెహ్రూస్టేడియంలో జరుగుతున్న ఖేలో ఇండియా జాతీయ స్కూల్‌గేమ్స్‌లో ఆంధ్రప్రదేశ్ ఆటగాళ్లు మొత్తం ఏడు పతకాలను తమ ఖాతాలో వేసుకున్నారు. చివరి రోజున ఆంధ్రప్రదేశ్‌కు ఒక స్వర్ణం, ఒక రజత పతకం దక్కాయి. గురువారం జరిగిన ఆర్చరీ కాంపౌండ్ విభాగంతో వెంకటాద్రి ప్రథమ స్థానంలో నిలిచి స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు.బాలికల వెయిట్ లిఫ్టింగ్ 69 కేజీల క్లీన్‌అండ్ జర్క్ విభాగంలో గ్రేసీ షహానా రజత పతకాన్ని చేజిక్కించుకుంది. వెయిట్ లిఫ్టింగ్‌లో మరో రజతపతకాన్న రాష్ట్ర క్రీడాకారులు చేజిక్కించుకున్నారు.

సఫారీ గడ్డపై ఓ చెత్త రికార్డుని నమోదు చేసిన రోహిత్ శర్మ



కేప్‌టౌన్: సఫారీ గడ్డపై దక్షిణాఫ్రికాతో జరుగుతోన్న ద్వైపాక్షిక సిరీస్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ వరుసపెట్టి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తుంటే, ఓపెనర్ రోహిత్ శర్మ మాత్రం ఫామ్ కోసం నానా తంటాలు పడుతున్నాడు. క్రీజులో కుదురుకోవడానికే ఆపసోపాలు పడుతున్నాడు. ముఖ్యంగా కేప్‌టౌన్ వేదికగా జరిగిన మూడో వన్డేలో రోహిత్ శర్మ ఔటైన తీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత దక్షిణాఫ్రికా పర్యటనలో ఆతిథ్య జట్టు పేస్ బౌలర్ కగిసో రబాడ బౌలింగ్‌లో రోహిత్ శర్మ ఐదు సార్లు ఔటయ్యాడు. ఈ క్రమంలోనే ఒక చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. ఒక ద్వైపాక్షిక సిరీస్‌లో దక్షిణాఫ్రికాలో ఆ జట్టుపై అత్యంత చెత్త యావరేజీ నమోదు చేసిన భారత బ్యాట్స్‌మెన్‌గా రోహిత్ శర్మ నిలిచాడు. ఆరు వన్డేల సిరీస్‌లో భారత్ గెలిచిన మూడు వన్డేల్లో ఆడిన రోహిత్ శర్మ మొత్తం 35 పరుగులు మాత్రమే చేశాడు. తొలి వన్డేలో 20 పరుగులు చేసిన రోహిత్...రెండో వన్డేలో 15 పరుగులు చేశాడు. ఇక మూడో వన్డేలో డకౌట్‌గా పెవిలియన్‌కు చేరాడు.

వన్డే పర్యటనకు ముందు జరిగిన మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో కూడా రోహిత్ శర్మ ఆశించిన స్థాయిలో రాణించలేదు. దీంతో ఒక ద్వైపాక్షిక సిరీస్‌లో కనీసం ఏడు ఇన్నింగ్స్‌లు ఆడిన భారత ఆటగాళ్లలో సఫారీ గడ్డపై చెత్త యావరేజీ నమోదు చేసిన క్రికెటర్‌గా రోహిత్ శర్మ నిలిచాడు.

ప్రపంచంలోనే మేటి బ్యాట్స్‌మన్ కోహ్లీ

పాకిస్థాన్ మాజీ కెప్టెన్ జావెద్ మియందాద్

కరాచీ: భారత కెప్టెన్ విరాట కోహ్లీ ప్రపంచంలోనే మేటి బ్యాట్స్‌మెన్ అని పాకిస్థాన్ మాజీ కెప్టెన్ జావెద్ మియందాద్ ప్రశంసించాడు. దక్షిణాఫ్రికాతో బుధవారం జరిగిన మ్యాచ్ మూడో వన్డేలో విరాట్ కోహ్లీ (160 నాటౌట్)కెరీర్‌లో 34వ శతకం బాది భారత్‌కు భారీ స్కోరు అందించిన విషయం తెలిసిందే. దక్షిణాఫ్రికా పిచ్‌లపై కోహ్లీ ఆడుతున్న తీరు అతని అమోఘమైన బ్యాటింగ్ టెక్నిక్‌కి నిదర్శనమని జావెద్ అభిప్రాయపడ్డాడు. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు కోహ్లీ క్రీజులో నిలుస్తున్న తీరు...ఛేదనలో అతను జట్టుని విజయ తీరాలకి చేర్చుతున్న విధానం దిగ్గజాల సరసన నిలబెడుతోందన్నారు. విరాట్ కోహ్లీ బ్యాటింగ్ టెక్నిక్ ఒక్కసారి కాదు ప్రతిసారి అతడికి భారీ స్కోర్లు అందిస్తోంది. అదే..టెక్నిక్‌లేని బ్యాట్స్‌మెన్ ఏదో ఒక్కసారి మాత్రమే స్కోరు చేయగలడు. కోహ్లీ లాంటి గొప్ప బ్యాట్స్‌మెన్ ప్రత్యర్థి బౌలర్ల బలాలు, బలహీనతల్ని వేగంగా అంచనా వేసి వారిపై ఆధిపత్యం చెలాయిస్తారు. ఇలా అంచనా వేయడంలో కోహ్లీ జీనియస్‌గా చెప్పుకోవచ్చు. అందుకే అతను ప్రపంచలోనే మేటి బ్యాట్స్‌మెన్ అని మియాందాద్ కితాబిచ్చాడు. వన్డేల్లో అత్యధిక శతకాలు సచిన్ టెండూల్కర్ (49)తర్వాత విరాట్ కోహ్లీనే ఉండటం విశేషం.

రిటైరైనా పవర్ తగ్గని సెహ్వాగ్

సెయింట్ మోర్టిజ్: రిటైర్ అయినా వీరూ పవర్ తగ్గలేదు. మామూలు మైదానంలో కాదు ఐస్ స్టేడియంలోనూ సెహ్వాగ్ చెలరేగుతున్నాడు. స్విట్జర్లాండ్‌లోని సెయింట్ మోర్టిజ్‌లో జరుగుతున్న ఐస్ టీ20 టోర్నీ ఆరంభ మ్యాచ్‌లో వీరూ సత్తా చాటాడు. షాహిద్ అఫ్రిది నాయకత్వంలోని రాయల్స్ ఎలెవన్‌తో జరిగిన మ్యాచ్‌లో సెహ్వాగ్ తన దైన శైలిలో రెచ్చిపోయాడు. ప్యాలెస్ డైమండ్స్ ఎలెవన్ టీమ్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న సెహ్వాగ్ 31బంతుల్లో 4ఫోర్లు,5 సిక్సర్లతో 62 పరుగులు బాదాడు. సిక్సర్‌తో అర్థ సెంచరీ పూర్తి చేశాడు. సైమండ్స్ 40 పరుగులు సాధించాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన డైమండ్స్ టీమ్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 164 పరుగులు చేసింది. 200స్ట్రైక్ రేటుతో సెహ్వాగ్ విజృంభించడంతో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. అతడి ఫోటోలు షేర్ చేసి కామెంట్లు పెట ఆటరు.

కోహ్లీ, యువీలతో పోల్చొద్దు: మన్‌జోత్

న్యూఢిల్లీ: తనను భారత స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, యువరాజ్ సింగ్‌లతో పోల్చవద్దని కోరుకుంటున్నాడు అండర్ 19 ఆటగాడు మన్‌జోత్ కల్రా. ఐసిసి అండర్ 19 ప్రపంచకప్ ఫైనల్లో మన్‌జోత్ కల్రా శతకం సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడికి ఒక్కసారిగా అభిమానులు పెరిగిపోయారు. ఫైనల్లో కల్రా ఇన్నింగ్స్ చూసిన అభిమానులు అప్పటి నుంచి విరాట్ కోహ్లీ, యువరాజ్ సింగ్‌తో పోల్చు తున్నారట. దీనిపై అతడు తాజాగా స్పందించాడు. దయచేసి నన్ను కోహ్లీ, యువీలతో పోల్చొద్దు. వారు దిగ్గజ ఆటగాళ్లు. నేను ఇప్పుడిప్పుడే క్రికెట్‌లో కీలక అడుగులు వేస్తున్నారు. ఇలాంటి సమయంలో నన్ను వారితో పోల్చి ఒత్తిడికి గురి చేయవద్దని కల్రా కోరాడు.

బ్యాట్మింటన్‌లో 2 పతకాలు సాధించిన రాష్ట్ర క్రీడాకారులు

ఫతేమైదాన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: ఢిల్లీలో జరుగుతున్న ప్రథమ ఖేలో ఇండియా స్కూల్‌గేమ్స్ జాతీయ పోటీలలో రాష్ట్ర క్రీడాకారులు బ్యాట్మింటన్ విభాగంలో 2 పతకాలు సాధించారు. గురువారం ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన అండర్ -17 బాలుర బ్యాట్మింటన్ డబుల్స్ విభాగంలో రాష్ట్రానికి చెందిన విష్ణువర్ధన్ గౌడ్, నవనీత్, స్వర్ణ పతకాలు సాధించారు. సింగిల్స్ బ్యాట్మింటన్ విభాగంలో రాష్ట్ర క్రీడాకారులు సాయిచందు కాంస్య పతకం సాధించాడు. ఇక్కడ జరిగిన డబుల్స్ ఫైనల్‌లో విష్ణువర్ధన్ గౌడ్, నవనీత్ 23-21,21-16 స్కోర్‌తో కేరళ రాష్ట్రానికి చెందిన యడ్విన్, అరవింద్‌లపై గెలిచి ప్రథమ స్థానం సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. సింగిల్స్ విభాగంలో 3,4 స్థానాల్లో జరిగిన మ్యాచ్‌లో రాష్ట్రానికి చెందిన సాయిచందు 21-13,21-17స్కోర్‌తో గెలుపొంది కాంస్య పతకంతో సంతృప్తి చెందాడు. మొత్తం రాష్ట్ర స్కూల్‌గేమ్స్ క్రీడాకారులు ఈ ఖేలో ఇండియా స్కూల్‌గేమ్స్‌లో రాష్ట్ర క్రీడాకారులు మొత్తం 5 పతకాలు సాధించారు. పతకాలు సాధించిన వారిలో వెయిట్‌లిఫ్టింగ్‌లో సి.హెచ్.కార్తీక్, ఏ. శివలింగేశ్వర, బ్యాటింటన్స్ డబుల్స్ విభాగంలో విష్ణువర్ధన్ గౌడ్, నవనీత్ స్వర్ణ పతకాలుసాధించగా, అథ్లెటిక్స్ 400 మీటర్లలో శ్రీకాంత్ రజత పతకం, బ్యాటింటన్ సింగిల్స్ విభాగంలో సాయిచందు కాంస్య పతకం సాధించారు. ఢిల్లీలో జరుగుతున్న ఖేలో ఇండియా స్కూల్‌గేమ్స్‌లో మొత్తం తెలంగాణ రాష్ట్రం నుంచి 70 మందికి పైగా క్రీడాకారులు ఈ పోటీలలో పోటీపడారు. కానీ కేవలం రాష్ట్రానికి 5 పతకాలు మాత్రమే సాధించారు. పతకాలుసాధించిన క్రీడాకారులను గురువారం నాడు ఢిల్లీలో శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, వి.సి.ఎండి ఏ.దినకర్‌బాబుక్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూఖేలో ఇండియా నేషనల్స్ స్కూల్‌గేమ్స్ 2017లో పతకాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ స్కూల్‌గేమ్స్ తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు పతకాలు సాధించడం పతకాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి పతకాలు సాధించాలని ఆయన అన్నారు. క్రీడాకారులకు ఎల్లవేళల సహాకరిస్తుందని ఆయన చెప్పారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 Air Surcharge: Delhi : 40 Ps.